అపరాధ పరిశోధన

2 రూ. అక్టోబర్ '73



Blank Page

సంపుటి_16 ఫోన్ నెం: 36959
సంచిక — 3

...puram, Bangalore-21

అపరాధ పరిశోధన

సచిత్ర డిటెక్టివ్ మాస పత్రిక

ఏడాది చందా (పోస్టేజితో సహా) 26 రూపాయలు.
30-11-73 తేదీలోగా చేరేవారికి 18 రూపాయలు.
ఉచిత చందా (డిపాజిట్టు) 120 రూపాయలు.

అక్టోబర్, 1973

S. K. Gupta
1020/1, 7th Main Road,
Srirampuram, Bangalore-21

మేనేజింగ్ ఎడిటర్:
శ్యామ దామోదర్ రెడ్డి

అసిస్టెంట్ ఎడిటర్:
కె. ధరణి

సీనియర్ ఎడిటర్స్:
వి. ఎస్. చెన్నూరి
ఎ. వీ. మోహన్రావ్
వాసవదత్త
కె. శివరామ్

ఆర్టు ఎడిటర్:
సి. ఏ. అంబాదాస్

తొలిమాట

నమస్కారము. ఈ నెల "అపరాధ పరిశోధన"లో కొన్ని మార్పులు తెచ్చాము ముఖ్యంగా చిన్ననవల ప్రచురణను పత్రికలో నిలిపివేస్తూ, ఎక్కువ కథలు అందించటానికి, మరింత ఎక్కువ మంది రచయితలకు అవకాశం కల్పించటానికి ప్రయత్నించాము. పాఠకుల కోరిక మేరకు చిన్ననవలలకు ప్రత్యేకంగా ఒక సప్లి మెంట్‌ను ప్రతి నెలా తీసుకు రావటానికి ప్రయత్నాలు చురుకుగా కొనసాగుతున్నాయి.

ఈ సప్లిమెంట్‌లో మీ అభిమాన రచయితలు—మల్లాది వెంకట కృష్ణ మూర్తి, కంచర్ల రమణ, కె. శివ రామ్, ఉప్పలూరి ఉషారాణి గారల నాలుగు చిన్న నవ లలు వుంటాయి. ప్రతి నెలా 224 పేజీలకు తగ్గకుండా యీ సప్లిమెంట్ వెలువడుతుంది. ఇతర వివరాలు వచ్చే సంచికలో ప్రకటించ గలము.

"అపరాధ పరిశోధన" నిర్వహించే పోటీలలో నెల నెలా అసంఖ్యాకంగా పాఠకులు పాల్గొంటున్న దృష్ట్యా, సకాలంలో మేము వాటిని పరిశీలించి, ఫలితాలు ప్రకటించటము మాకు కష్టసాధ్య మవుతుంది. అందువలన వాటిలో కూడా మరికొన్ని మార్పులు చేయక తప్పలేదు.

మా పాఠకులకు మరొక ముఖ్య గమనిక. యీ నెలలో 'అపరాధ పరిశోధన కార్యాలయం' చిరునామాలో చిన్న మార్పు జరిగినది. ఇంటి నెంబరు 3-4-612/2 అని వ్రాయటానికి బదులుగా ఇకపైన 3-4-554 అని వ్రాయ గోర్తాము.

నెలవామరి—మీ

శ్యామ దామోదర్ రెడ్డి.

ఈ సంచికలో

కథలు

4. నరుడూ—వానరుడూ—సుజనశ్రీ.
32. పారిపోయిన ఖైదీలు-మల్లాది వెంకటకృష్ణమూర్తి.
64. ఆఖరి ఫజిల్—వాసవదత్త.
92. ఫలించని ప్లాను—ఎమ్. ఎస్. నారాయణ.
117. మంచుకొండలలో 78 రోజులు—కె. శివరామ్.
122. అదృష్టం వెదుక్కుంటూ వచ్చింది—వసుంధర.
154. ప్రాణం తీసిన పదివేలు—ఎస్. వాహిద్.
177. హంతకుడితప్పటడుగులు-సి. హెచ్. దుర్గావరప్రసాదు.
184. జేబుదొంగ?—మల్లాది వెంకటకృష్ణమూర్తి.
200. కిరాయి మనుషులు—కె. శివరామ్.

శీర్షికలు

11. అపరాధ పరిశోధన పోటీ-63.
20. మీ తీర్పు ఏమిటి?
27. క్రైమ్‌లో తమాషాలు.
41. గోపికార్టూన్లు.
55. ఈనెల జోక్స్—ఏ. కళ్యాణి.
68. మీకు తెలుసా?
80. హమేషా-హంగామా.
91. అపరాధ పరిశోధన పోటీ—61 (ఫలితాలు)
107. చెప్పుకోండి చూద్దాం?
145. ఈనెల జోక్స్—బద్దిగం పాండురంగారెడ్డి.
169. ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ.
177. పాఠకుల పరిశోధన పోటీ.
198. లీడర్స్ క్లబ్.
219. పాఠకుల ప్రశ్నలు?
221. లేఖలు.

—ఇంకా మరెన్నెన్నో ఆకర్షణలు !!!

GUPTA CIRCULATION 1020/1, 7th

Phone: 33170
G. M. M. Gupta Stores
1020/1, 7th Main Road,

మా బావగారు ఫారెస్టు ఆఫీసర్‌గా పనిచేస్తుండే వారు. ఆయనకు ఒకసారి ఉత్తరం రాస్తూ ఉదహరించాను. అందులో, వన్యమృగాలను వాటి సహజమైన ప్రదేశాల్లో చూడాలని ఉందని వీలు చూసుకుని ఒకసారి వస్తే చూపిస్తానని జవాబు వ్రాశాడు.

వేసవి సెలవుల్లో ఆయన ఉండే ఊరికి వెళ్ళాను.

"మేమేమో సిటీ లైఫ్ కోసం తహతహ లాడు తుంటాం! నీకేమో సీతా అమ్మవారి కోరికలా అడవిలో క్రూరమృగాల్ని చూడాలని ఉందా?" అంటూ నవ్వాడు మా బావగారు.

జీప్ వేసుకుని ఫారెస్టు లోపలికి చొచ్చుకు పోయాం. లేడ్లూ, అడవి పందులూ, ఎలుగుబంట్లనూ, కొండ చిలవనూ చూశాం. మత్తుగా పడుకుని ఉన్న పెద్ద పులిని చూపించాడు. జీప్ వెళ్ళి వెళ్ళి అడవి మధ్యలో ఒక బంగళా ముందు ఆగింది.

"మీట్ మై బ్రదర్ ఇన్-లా!" అనంటూ నన్ను ఆ బంగళాలో ఉంటున్న వ్యక్తికి పరిచయం చేశాడు.

"ఆయన పేరు నరేన్ బాబు. జియాలజిస్టు. ఇక్కడ వన్య మృగ కేంద్రాన్ని నడుపుతున్నాడు ప్రైవేట్‌గా. ఇక్కడ ఈ రాత్రికి ఉండు. నేను వెళ్ళిపోయి రేపు పొద్దున జీప్ పంపుతాను...నరేన్ బాబు విల్ గివ్ యూ గుడ్ కంపెనీ?" అని చెప్పి, మా బావగారు నన్నక్కడే విడిచి వెళ్ళిపోయాడు.

నిజంగానే నరేన్‌బాబు ఎంతో కలుపు గోలు వ్యక్తిగా కనిపించాడు. విసుగు కలగకుండా అనేకమైన వింత విషయాలు చెప్పాడు అడవి మృగాల గురించి. అతని బంగళాలోనే భోజనం చేసేశాను ఆ రాత్రి.

వరండాలో కుర్చీలు వేసుకుని కూర్చున్నాం.

నౌకరు రెండు బ్రాందీ సీసాలను, గ్లాసులూ తెచ్చి బల్ల మీద పెట్టాడు. షాట్ గన్ ఒకదాన్ని తెచ్చి నరేన్ బాబు కుర్చీ ప్రక్కనే పెట్టాడు. మరో పిస్టల్ తెచ్చి డ్రాయరు లాగి, అందులో భద్రం చేసి, వెనుక గదుల్లోకి వెళ్ళిపోయాడు.

చెట్ల ఆకుల సందుల్లోంచి పున్నమి చంద్రుని వెలుగు పడి నరేన్ బాబు బట్టతల మెరుస్తున్నది తెల్లగా. నాతో మాట్లాడుతూనే మధ్య మధ్యలో అతడు అడవి మధ్యలోకి చూస్తున్నాడు. ఏదో శబ్దాన్ని వింటున్న వాడిలా అతని చెవులు రిక్కించి వింటున్నాడు. బంగ శాకు వచ్చే తెల్లని తాట పండు వెన్నెలలో నిగ నిగ లాడుతూ చుట్టూ ఆవరించి ఉన్న నీలినీడల్లో ఎంతో అందగా కన్పిస్తున్నది.

నరేన్ ఆత్రుతని చూసి ఆగలేక అడిగేశాను. "ఏమిటి మీరు అదోలా ఉన్నారు?" అని.

అతను నవ్వాడు. "అబ్బే! ఏం లేదు!" అని అన్నాడు.

కాని అంతలోనే కుర్చీ మీద తేలికగా ఆన్చిన చేతులు బిగుసుకున్నయ్ మరుక్షణంలో కుర్చీని వెనక్కు నెట్టి కుర్చీలో కూర్చున్న వాడల్లా గభాలున పైకి లేచాడు. తెల్లగా మెరుస్తున్న కాలి తాట మీద ఏదో లత లాంటి సన్నని నీడ కదిలినట్టనిపించింది. మరుక్షణంలో నరేన్ అక్కడ వాలడం, ఎలకని పట్టిన పిల్లిలా, దోను లోంచి పారిపోతున్న పాముని ఒడిసి పట్టి, దాన్ని దోనులో పెట్టేశాడు.

"అదో ప్రమాదం లేని సర్పం. ఇది రెండోసారి

తప్పించుకోవటానికి ప్రయత్నించటం!" అన్నాడు మళ్ళీ వచ్చి కుర్చీలో కూర్చుంటూ.

"అది పారిపోవటాన్ని మీరు కళ్ళతోనే గమనించారా?'' అని అడిగాను.

"లేదు లేదు! నాకు ఏదో వెలితిగా ఉన్నట్టు గోచరించింది. అంతే! ఎలా గంటారా? ఆ పాము దాని బోను లోంచి బయటకు వచ్చే సరికి అదో రకమయిన స్తబ్దత ఏర్పడి అంతవరకూ వినబడుతూ వచ్చిన పక్షుల,మృగాల అరవులనూ ఆపు చేసింది. అదే సంకేతం!''

అడవిలో ఆ బంగళా చుట్టూ రకరకాల బోనుల్లో అనేక రకాల జంతువులు, పక్షులూ'పాములూ ఉన్నయ్. కొన్ని జంతువుల అరుపులూ, రాత్రిళ్ళు మేలుకునే పక్షుల అరపులూ, నిద్రిస్తూ కొత్త ధ్వనులకు అప్పుడప్పుడు అలజడి రేపే ఇతర రకాల పక్షులూ.... ఆ ధ్వనులన్నీ వింటుంటే నాకే ఏదో కొత్త అనుభూతి కలుగుతోంది. వల్ల కొండ ముచ్చు కిచకిచలు, వాటి బోనుతో చుట్టూ తిరుగుతూ బుసలు కొట్టే మృగాలూ,ఇవన్నీ నరేన్ బాబు బందీలయిన వాటి యొక్క శబ్దాలు.

"అల్ రైట్! ఇప్పుడంతా సద్దు మణిగింది!'' అంటూ చిన్నగా నవ్వాడు నరేన్.

"అవలా పాము తప్పించుకున్నదని మీరు ఎలా పసిగట్టగలిగారు? పారిపోయేటప్పుడు అదేం సవ్వడి చెయ్యలేదుకదా?'' నా కూతుహలాన్ని చంపుకోలేక అడిగాను.

నా ప్రశ్నలోని అతని ప్రతిభ యొక్క పొగడ్తకు నరేన్ మెచ్చుకోలుగా నవ్వాడు.

"ఎలా గంటారా? ఆ కొండముచ్చు కిచకిచలు

చూడండి. అది నిద్రపోతే తప్ప మిగతా సమయాల్లో శబ్దం చెయ్యకుండా ఉండలేదు. అప్పటిదాకా కిచకిచలాడుతూ ఉన్నట్టుండి ఒక్కసారి ఆగిపోయిందంటే ఏదో ప్రమాదాన్ని అది పసిగట్టిందన్నమాట. భయంతో కిచకిచ లాట్టం మానేసి, అలే చూస్తూ ఉండి పోయింది. దాని మౌనమే, అప్పటిదాకా అరుస్తూ ఉన్న మిగతా ప్రాణులకు సూచన. అవి మౌనం వహించి ఎటు నుంచి ప్రమాదం ముంచుకొస్తున్నదో అని అవి నిరీక్షిస్తున్నయ్

ఈ అటవీ ప్రాణులకు చీకటిలో జాగ్రత్త హెచ్చు. అవి కళ్ళు మూసుకుని నిద్రపోతున్నా వాటి శరీరంలోని అణువణువూ ప్రమాదాన్ని పసిగట్ట గలిగి ఉంటయ్. ప్రతి రోమమూ కొత్త శబ్దానికి నిక్కబొడుచుకుంటయ్. అంతే...వాటి నుంచి వచ్చే అరుపుల్లో లయ మారుతుంటుంది. ఇప్పటిదాకా మనకు వినిపిస్తున్న శబ్దాల లయ తప్పడంతో నాలో జాగ్రత్తని రగిలించింది. అంతే.... నేను మేలుకున్నాను, ఊహల్లోంచి...ఇప్పుడు చూడండి. ఆ పాముని నేను యథా ప్రకారం బంధించానని మిగతా ప్రాణులకు నేనేమీ చెప్పలేదుగదా! కాని అవన్నీ ఇప్పుడు యథా ప్రకారంగా ఉన్నయ్."

మధ్య మధ్యలో తెలుగు పదాల కోసం వెతుక్కుంటూ నరేన్ చెప్పిన మాటలు నాలో కొంచెం భీతిని కలిగించినయ్. ఆ బంగళా ఆ క్షణంలో భీతావహమయిన ప్రదేశంగా, మనుష్యుల చేత విసర్జించ బడినదిగా తోచింది. కీచురాళ్ళ అరుపులూ, రాత్రివేళ తిరుగాడే పక్షుల వికృతారవాలూ, గర్జనలూ, ఘీంకారాలూ, పెద్ద పెద్ద వృక్షాల క్రింద ఆవరించిన భయంకరమైన చీకటి, ఆ నీడల్లో పొంచి ఉన్న క్రూరమృగాల, విష

సర్పాల ప్రమాదాలూ, ఇవన్నీ తల్చుకునే సరికి ఇక్కడికి ఎందుకు వచ్చానా అనిపించింది.

"అయినా అసలు స్వేచ్ఛగా తిరిగే ప్రాణుల్ని ఇలా బంధించి ఉంచటం అన్యాయం గదండీ!'' అన్నాను గొంతు పెగుల్చుకుని.

సిగరెట్ వెలిగించి ఒకసారి గట్టిగా పీల్చి పొగను గాలితోకి వదిలాడు నరేన్ బాబు.

"ఎంత మాత్రం అమానుషం కాదు...అటు చూడండి....ఆ కారడవిలో....కటిక చీకటిలో ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయ్. హాయిగా ఆదమరచి నిద్రించే పశువుల్ని కబళిస్తున్నయ్ విష సర్పాలు బలహీన వర్గాల్ని బలంగల జంతువులు భక్షిస్తున్నయ్. ఇక్కడ నా పెంపకంలో చూడండి....శత్రుభయం లేకుండా, ప్రాణ భయం లేకుండా అన్నీ నిశ్చితంగా ఉన్నయ్. ఆ పాము బయట పడ్డప్పుడు ఆ క్రొంత ముచ్చు ఎలా భయపడిందో చూశారుగా! ఇప్పుడది హాయిగా ఉంది. బలహీన ప్రాణులకు అడవి క్షేమకరమయిన ప్రదేశం కాదు."

నిశీధిలోని నిశ్శబ్దాన్ని చీలుస్తూ నరేన్ మాటలు వినిపిస్తున్నయ్.

"కేవలం వాటిని బంధించినంత మాత్రాన అవి అమానుషంగా చూడబడుతున్నాయంటే నేను ఒప్పుకోను ఎవరన్నా జువాలజీ శాస్త్రవేత్తలు జంతువులకు హాని చేసినట్టు చెప్పగలరా? లేరు. సంఘంలో మనుష్యుడు తోటి మనిషిని కించ పరచిన దానికన్నా గౌరవంగా చూస్తాడు జంతు శాస్త్రపరిజ్ఞుడు, తన పెంపకంలో ఉన్న పశుపక్ష్యాదుల్ని."

కొత్త చోటు అవటం, అదీ భయంగలిగించేదిగా

ఉండే వాతావరణం అవటం వల్ల నిద్రరావటం లేదు. ఆదమరచి నిద్రిస్తే నా పక్కలోకి ఏ కొండచిలువైన పాకి వచ్చి నా బెడ్‌లోనే నిదురించ వచ్చు. లేదా ఏ ఎలుగు బంటి అన్నా వచ్చి నా మంచం ప్రక్కనే కూర్చో వచ్చు.

"ఈ భయానకమైన ఊహాలే నా నిద్రను చెడగొడుతున్నయ్. అప్పటికే రెండుసార్లు నిద్రపోవడానికి ప్రయత్నించి విఫలుడైన్నై వరండాలోకి వస్తే నరేన్ బాబు ఇంకా మెలకువగానే కూర్చున్నాడు. ఎలాగోలాగు నరేన్‌ని మాట్లాడుతూ ఉండేట్టు చెయ్యాలనిపించింది కాలక్షేపం కోసం.

అందుకని పెద్ద సమాధానం వచ్చేట్టుగా చిన్న ప్రశ్న వేశాను.

"మీ అనుభవంలోకెల్లా సంచలనాత్మకమయిన సంఘటన ఏదన్నా చెప్పగలరా?" అని అడిగాను.

నరేన్ బాబు మరో సిగరెట్ వెలిగించాడు. టేబిల్ మీద బిస్కట్ బ్రాండ్ బ్రాందీ సీసా మూత తీసి రెండు గ్లాసుల్లోకి వంచాడు. ఒక గ్లాసు నా చేతికిచ్చి, రెండో దాన్ని తను తీసుకుని కొద్ది కొద్దిగా సిప్ చేస్తూ పది నిముషాలో త్రాగాడు.

నేను అతని సమాధానం కోసం ఎదురు చూస్తూ కూర్చున్నాను.

"ష్యూర్! ష్యూర్! నా జీవితంలోనే మరపురాని సంఘటన ఒకటి ఉంది. అదేమిటంటే...ఇది వరకూ మా బ్రదర్-ఇన్-లా....బావ మరది...ఉండేవాడు. అతను నాలుగేళ్ళ క్రితం ఇక్కడకు వచ్చాడు.

అదేదో ఇంగ్లీషు సినిమాలో చింపాంజీని చూశా

అపరాధ పరిశోధన పోటీ-63

ఈ క్రింద కొన్ని ప్రశ్నలు, వాటి ప్రక్కనే జవాబులు కూడా ఉన్నవి. మీరు సరియైనదని వూహించిన జవాబును, నెంబరు వారీగా ఒక తెల్ల కాగితంపై వ్రాసి, దానితో 50 పైసల విలువగల పోస్టలు స్టాంపులు జతపరిచి పంపండి. ఆల్ కరెక్టుగా పంపినవారికి ఒక సంవత్సరముపాటు "అపరాధ పరిశోధన" మాస పత్రిక ఉచితంగా పంపగలము. (చందాదారులైతే వారికి మరొక సంవత్సరముపాటు చందా పొడిగించ బడుతుంది.)

ఒక్కొక్కరు మూడుకూపన్లకు మించిపంపరాదు. ప్రతికూపనుకి 50 పైసల పోస్టలుస్టాంపులు జతపరచాలి. స్టాంపులు వేటికీ అతికించకూడదు. ప్రతి కూపను వెనక మీ పూర్తిచిరునామా స్పష్టంగా వ్రాయాలి. కూపను లన్నీ ఒకేకవరులో పంపవచ్చును.

మీ కూపనులు 30-10-'73 తేదీ లోగా మాకు చేరేటట్లు పంపండి. తుది నిర్ణయం సంపాదకులదే. ఫలితాలు డిసెంబర్ '73 నెల సంచికలో ప్రకటిస్తాము. ❁

1. దీని కొరత ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఎర్పడది—? (న్యూస్‌ప్రింట్, పెట్రోల్.)

2. ఈ సమస్యకు అతిత్వరలో పరిష్కారం కుదరవచ్చునంటున్నారు—? (రాష్ట్ర విభజన, రాష్ట్రపాలన.)

3. అమెరికాలో వీటి సంఖ్య ఎక్కువ—? (కార్లు, కుక్కపిల్లలు.)

4. వీరిని కఠినంగా శిక్షించాలంటున్నారు—? (దొంగ వ్యాపారస్తులను, అస్పృశ్యత పాటించేవారిని.)

5. ఇది చేసేవారు మంచి యుక్తిపరులై యుండాలి? (దొంగతనం, మోసం.)

దట. అది సైకిల్ స్వారీ చేస్తుందిట, సిగరెట్ త్రాగు తుందిట...మనిషిని పరిచయం చేస్తే షేక్‌హాండ్ ఇచ్చి నవ్వుతుందిట. సరిగ్గా అదే రకంగా ఒక చింపాంజీకి శిక్షణ ఇచ్చి శాంతేకి సినుకు వెళ్తే కొన్ని వేల రూపాయలిచ్చి దాన్ని కొంటారని చెప్పాడు. అట్లాంటి ప్రయత్నం మీదనే తను అక్కడకు వచ్చినట్లు చెప్పాడు.

అతడు ఇంతుకాన్త్రంతో ఉగ్రీవుచ్చుకున్న వ్యక్తి. కాని ఇలా వన్యమృగ కేంద్రాన్ని నడపాలంటే అతనికి సహనమూ, సహృదయమూ, విశాల దృక్పథం, తెలివి తేటలు ఉండాలి. కాని ఇవేవి మా బావమరది సురేష్‌కు లేవు.

వాడిలో అణువణువునా ధనాపేక్ష జీర్ణించుకుని ఉంది. వాడు ఇక్కడకు దూరంగా కోయివాళ్ళ గూడేనికి ఒక అరమైలు దూరంలో పాడుబడ్డ బంగళాలో ఒక గదిని బాగు చేయించి,అందులో మకాం పెట్టాడు. ఒక రోజు నన్ను పిలుచుకు వెళ్ళి ఒక ఆల్బమ్ చూపించాడు.

అందులో చింపాంజీ ఒకటి మనిషిలాగా దుస్తులు తొడుక్కుని, హేట్ పెట్టుకుని, సిగరెట్ త్రాగుతూ, కుర్చీలో కూర్చుంది మరో దానిలో సైకిలు తొక్కుతూ ఉంది మరో ఫోటోలో టాయ్‌గన్ పుచ్చుకుని పోజు పెట్టింది.

"ఎలా ఉంది నా అయిడియా?" అనడిగాడు తన ఊహాల్ని వివరించి.

"నాకేం నచ్చలేదు!"

"మీ ముసలాళ్ళెప్పుడూ ఇంతే! యువకుల భావాల్ని ప్రోత్సహించలేరు. ఆ చింపాజీ ఒనరు సంవత్స రానికి ఆరువేల రూపాయలు సంపాదిస్తున్నాడు."

1020/1, ... Srirampuram, Bangalore-21

"ఏటీకాదులే!" అని చప్పరించాను.

"అంటే బతికున్నంత కాలం ఒక సినిమా గాని, ఒక సుఖంగాని నోచుకోకుండా, ఈ అడవిలో మృగాల మధ్య మనుష్యా ఒక మృగంలా బతుకుతానంటావ్!ని ఖర్మ అది. నేను మాత్రం ఎంత శ్రమ పడి అయినా సరే,ఒక చింపాంజీ పిల్లను సంపాయిస్తాను. దానికి బాగా ట్రయినింగ్ ఇస్తాను ఆ తర్వాత వేలు గడించి బొంబే 'రెడ్ లైట్ సిటీ'లో ఎయిర్ కండిషన్డ్ గదులో ప్రియురాండ్ర కౌగిళ్ళలో గడుపుతాను"

"ఛీ! సిగ్గులేదూ ఆ మాట చెప్పుకోవటానికి! హాయిగా అడవిలో తిరిగే ప్రాణిని తీసుకెళ్ళి దాన్ని నానా బాధలు పెట్టి,దాని సంపాదన మీద నీవు భోగా అనుభవిస్తావా?"

"అయితే,సురేష్ ఒకళ్ళు చెబితే వినేరకం కాదు. వాడు పట్టణాల మోజులో,అక్కడ ఉండే కుళ్ళునంతా ఒంట బట్టించుకున్నాడు. వాడికి ఈ అడవి తగదు"

నరేన్ బాబు తన ప్రసంగాన్ని ఆపి వాచీ వంక చూసుకున్నారు. వెంటనే లేచి లోపలికి వెళ్ళి మెడికల్ బ్యాగ్‌లోంచి ఇంజెక్షన్ సిరెంజ్ తీసి దాంట్లోకి మందు ఎక్కించి గబగబా చీకట్లోకి నడిచి వెళ్ళారు.

సీసా వంచి గ్లాసులోకి కొంచెం బ్రాందీని వంచుకుని ఒక్క గుక్కలో త్రాగేశాను రిలీఫ్ కోసరం.

అయిదు నిముషాల్లో నరేన్ బాబు తిరిగి వచ్చారు.

"కోడిపిల్ల ఒక దానికి సుస్తీ చేసింది. అదే అడవిలో గనక అయితే అది ఈ పాటికి చచ్చి పోయేది రోగంతో. కాని మా రక్షణలో ఉండటం వల్ల, సమయానికి మంచి ట్రీట్‌మెంట్ ఇవ్వటంవల్ల అది బ్రతికింది. రేపి

పాటికి దానికి వ్యస్తత చేకూరుతుంది...అ.... ఇక మావాడి సంగతికి వద్దాం...వాడు తనతో తెచ్చిన చింపాంజీ ఫోటోను గోడకు తగిలించి తన ఆదృష్టం అదే అన్నట్టుగా ప్రతి రోజూ దాని వంకే చూస్తూ ఉండేవాడు.

"సంవత్సరానికి ఆరువేల రూపాయలు అంటే నెలకు అయిదు వందలు సంపాదన ఒక్కటంటే ఒక్క వానరానికి శిక్షణ ఇస్తే చాలు!" అనేవాడు.

"వానరాన్ని వానరంగా ఉంచటమే నా కిష్టం. దానికి మనిషి చేష్టల్ని నేర్పితే ఇక దాని స్వభావాన్ని మార్చటమేగదా! భగవంతుడిచ్చిన ఆకారగుణాలను మార్చటం పాపం!" అన్నాను నేను.

నా మాటలకు సురేష్ బాధపడి ఆ తర్వాత నాతో మాట్లాడడమే మానేశాడు.

అటు తర్వాత వారం రోజులకు కోయవాళ్ళు కొందరు ఒక చింపాంజీ పిల్లను వలవేసి పట్టితెచ్చి, సురేష్‌కు యాభై రూపాయలకు అమ్మారు.

దాన్ని తీసుకు వెళ్ళి, దానికి వేళకు ఆహారం, నీళ్ళూ ఇచ్చి, దాన్ని మచ్చిక చేసుకున్నాడు. ఆ తర్వాత దాన్ని బోనులోంచి బయటకు తీశాడు. పెంపుడు కుక్కలా అది అతని వెంటే తిరుగుతుండేది.

అసలు చింపాంజి చెట్లమీద గెంతుతూ ఉత్సాహంగా గడిపే ప్రాణి. దాన్ని జనం మధ్యకు తీసుకు వెళ్ళి బల వంతంగా దానిచేత సర్కస్ చేయించడమంటే నా దృష్టిలో అది చాలా నేరం.

సురేష్ భోగలాలసుడు. అడవిలో భోగాలకు తావు లేదు. హాయిగా చెట్ల నీడను ఎటువంటి ఉద్వేగమూ లేకుండా గడపడానికి ఇది అమనైన చోటు. చింపాంజీని

కొన్నప్పట్నుంచి సురేష్...మీ తెలుగు వాళ్ళు చెప్పుకునే 'వేలపిండి' కథలోలాగ పగటి కలలు కనసాగాడు. కొంతమంది ఆశల హార్మ్యాలలో ఉండిపోయి వాస్తవాన్ని గమనించటానికి ఒప్పుకోరు. అటువంటి వ్యక్తే సురేష్.

చిన్న చిన్న సర్కస్ ఫీట్లు చేయడం. కుర్చీలో కూర్చొని కలం చేతిలో పుచ్చుకుని రాస్తున్నట్టుగా నటించటం వరకు దానికి నేర్పాడు. అతడు భోజనం చేసేటప్పుడూ, రెస్ట్ తీసుకునే టప్పుడూ ఆ చిన్ని చింపాంజీ తన యజమాని బుర్రలో ఏమాలోచన ఉన్నదో పసిగట్టేదానిలా అతని వంకే దృష్టినిలిపి కూర్చునేది. కాని దానికి తన యజమాని కడ్తూన్నగాలి మేడల్ని గ్రహించే శక్తి లేదు.

తను నేర్చుకోబోయే చేష్టల్ని చూసి మానవులు డబ్బు పారేస్తారని, డబ్బుతో తన యజమాని అనేక సుఖాల్ని కొనుక్కుంటాడని దానికి తెలీదు

ఆ తర్వాత సురేష్ దానికి సిగరెట్ త్రాగడం నేర్పించాలని ప్రయత్నించాడు. అయితే అది అడవిలో పుట్టి పెరిగినది కావటం వల్ల, దానికి నిప్పును చూస్తే భయం వేసింది. అందుకని ఎంతభయ పెట్టినా, ఎన్ని కొట్టినా అది కాలుతున్న సిగరేట్ని చూస్తేనే అరుస్తూ పారిపోవటానికి ప్రయత్నించేది.

సురేష్ శతవిధాల ప్రయత్నించాడు. చివరకు విసుగెత్తి పోయాడు. అతనిలో సహనం చచ్చిపోయింది.

వాడుండే బంగళాకు ఒక ఫర్లాంగు దూరంలో పెద్దమడుగు ఉంది. దాంట్లో ఒకటి రెండు మొసళ్ళు ఉండేవి. ఆ మడుగు వేరే మొసళ్ళ మడుగు. వీడు ఆ

చింపాంజీని తీసుకు వెళ్ళి, ఆ మడుగు ఒడ్డునే ఉన్న చెట్టుకు దాన్ని కట్టేశాడు. నీళ్ళలో మొసలి కళ్ళు మాత్రం పైకి కనబడు తున్నాయ్.

అయినా, చింపాంజీ దాని కదలికనుబట్టి దాన్ని గుర్తించింది. ప్రాణ భీతితో చింపాంజీ పెడబొబ్బలు పెట్టసాగింది.

అయితే, ఆ మొసలి నీళ్ళలోంచి పైకి రాకుండా ఒడ్డునే ఉండి చెట్టుకు ఉన్న చింపాంజీని గమనిస్తూ ఉండి పోయింది. అలా ఒకగంట నిరీక్షించింది.... రెండుగంటలు గడిచాయి...తన కోసం మాటు వేయడానికి చింపాంజీని ఎరగా కట్టారేమోనని పసిగట్టిందేమో అది నీళ్ళను వదిలి గట్టు పైకి రావడానికి సందేహిస్తోంది.

ఆ మూడుగంటలూ చింపాంజీ ప్రాణభయంతో విలవిల్లాడి అరచి అరచీ దాని ప్రాణం కడబట్టి పోయింది - వాడు.... బ్రూట్ ....సురేష్...ఆమూడు గంటలసేపు ఏం చేశాడనుకున్నావ్....డబుల్ బారల్ గన్ తీసుకుని, చింపాంజీకి ఎదురుగా కాచుకుని ఉన్నాడు. అతడు చింపాంజీకి ఎదురుగా ఉన్నాడు. ఆతగాడు చింపాంజీకి కేవలం గుణపాఠం నేర్పడానికి మాత్రమే దాన్ని కట్టే కాడు గదా, అందుకని మొసలి గనుక నీళ్ళలోంచి బయటకు వచ్చి చింపాంజీని పట్టుకునే పతంలో మొసలిని కాల్చిపారెయ్యటానికి సిద్ధంగా ఉన్నాడు.

తన యజమాని ఆశలన్నీ తనమీదనే ఉన్నాయని, ఏ పరిస్థితుల్లోను తన ప్రాణానికేం అపాయం రానివ్వడనీ ఆ అమాయక జీవికేం తెల్సు?

మూడు గంటలు నిరీక్షించిన తర్వాత ఆ మొసలికి ఆకలి వేసినట్టుంది. అది తెగించి గట్టు మీదకు ఎక్కిందో

లేదో సురేష్ చేతిలో షాట్ గన్ ప్రేలి మొసలి కన్ను పోయింది. అర్రున వెనుదిరిగి మొసలి మళ్ళీ నీళ్ళలోకి జారగిలబడి నీళ్ళను అల్లకల్లోలం చేస్తూ నీటిలో మునిగి పోయింది.

ఈ సంఘటనతో ఆ చింపాంజీ తన యజమానికి పూర్తిగా లొంగిపోయింది. భయంతో.

సురేష్ గనక దాని కళ్ళలోకి సూటిగా చూశాడంటే సరి, మళ్ళీ తనను మొసలికి వేస్తాడేమోనని భయంతో వణికిపోయి, వాడు చూపించినట్లల్లా చేసేది. అలమారలో బ్రాందీ చూపిస్తే సరి. నిండు సీసా తెచ్చి బల్లమీద పెట్టేది. గ్లాసు వంక చూడంగానే దాన్నిగూడ తెచ్చి సీసా ప్రక్కన పెట్టేది. అతని కనుసన్నల్లో అతని చూపుల వెంట పరుగెత్తేది. వినయ విధేయతలు గల నౌకరు కన్న ఎక్కువగా పని చేసేది.

సురేష్ చెప్పిన ఫీట్లు అన్నీ చేసింది, సలాం చెయ్యటం, అగ్గిపుల్ల గీచి సిగరెట్ వెలిగించటం, కలం చేతిలోకి తీసుకుని లెటర్ పాడ్ ముందేసుకుని రాస్తున్నట్టు నటించటం, నిక్కరు ష్లాకు ధరించటం, చేతికర్రను స్టైల్ గా పట్టుకుని నెత్తిన ఫెల్ట్ హాట్ పెట్టుకుని నవ్వటం ఇవన్నీ సురేష్ ఆజ్ఞతో చేసేది.

పోతే, సురేష్ ఆశయాల్లో చివరిది కష్టతరమైనదీ సైకిలు త్రొక్కడం నేర్పవలసి ఉంది. అది గూడ ఒక నెలలో నేర్పి ఆ తర్వాత బొంబే, ఢిల్లీ, కలకత్తా తీసుకు వెళ్ళి ప్రదర్శన లిద్దామనుకున్నాడు.

ఒక వారం గడచిన తర్వాత నేను వాణ్ణి చూద్దామని వెళ్ళాను. పేరు పెట్టి పిలిచినా వాడు పలకలేదు

బహుశా అడవి లోపలకు వెళ్ళేడేమో అను కున్నాను. కాని నా మనసు ఏదో కీడుని శంకించింది. అడవి అంతా ప్రశాంతంగా ఉంటేనే మామూలు ధ్వనులు విన్పిస్తుంటయ్. అలా కాకుండా ఏ శబ్దాలు లేకుండా ఉంటే అందులోని ప్రాణులు దేనికో వెరచి భయంతో ఉన్నాయని అర్థం.

సరిగా అప్పుడు గూడ నాకు ఏదో జరగరానిది జరిగినట్టు తోచింది. అలా నాలుగడుగులు వేశానో, లేదో నా కళ్ళకు నే శంకించిన ప్రమాదం కన్పించింది.

మొసళ్ళ మడుగుకు కొద్దిదూరంలో చింపాంజీ చేతిలో తూటాలు లేని పాట్ గన్ ని పట్టుకుని ఉంది.

విచిత్ర మేమంటే అది మనిషిలా కళ్ళవెంట నీళ్ళు కారుస్తూ ఏడుస్తున్నది. చేతితో కళ్ళుతుడుచు కుంటున్నది.

దాని దగ్గరకు వెళ్ళి సురేష్ ఏడన్నట్టు సంజ్ఞ చేశాను కాని అంతలోనే నాకు సమాధానం తెలిసి పోయింది.

సురేష్ చింపాంజీని లొంగ దీసుకోవటం కోసం ఆ రోజు చెట్టుకు కట్టి వేయటం, మొసలి మడుగు లోంచి మెల్ల మెల్లగా పైకి రావటం, దాన్నుంచి రక్షించేందుకు సురేష్ గన్ తో కాపలాగా నిలబడి ఉండటం ఈ దృశ్యా లన్నీ దాని మనసులో బాగా హత్తుకు పోయినయ్.

అడవి మృగాలను మనం ఎంత మచ్చిక చేసుకున్నా సరే, అవి వాటి పూర్వపు స్వేచ్ఛను తిరిగి సంపాదించు కోవటం కోసం తగిన అదనుకై ఎప్పుడూ నిరీక్షిస్తుంటయ్.

ఆ రోజు సురేష్ రెండు బుడ్లు బ్రాందీ త్రాగి, మత్తులో కుర్చీలో కూలబడి పోయాడు.

తన యజమాని అచేతనంగా పడిపోవటం చూసింది చింపాంజీ. దానిలో నిద్రణమై ఉన్న ప్రతీకార వాంఛ మేలుకుంది.

పరిగ్గా తనను మొసళ్ళ మడుగు దగ్గర కట్టేసిన చెట్టు దగ్గరకే తన యజమానిని మోసుకెళ్ళింది. స్పృహ లేని ఆ మనిషిని చెట్టుకు కట్టేసింది. పరిగ్గా తన యజమాని లాగే నిల్చుని, చేతిలో గన్ పట్టుకుని ఎదురుగా నిలబడింది.

చెట్టుకు కట్టి ఉన్న మనిషిని చూసిన మొసలి అతి వేగంగా ఒడ్డు చేరి, గుహలాంటి నోరు తెరచి, సురేష్‌ని వళ్ళ సందున ఇరికించుకుని, మళ్ళీ ఒక్క ఊపులో మడుగు లోకి దూకింది.

చెట్టుకు కట్టి, తాడువై వేలాడుతున్న సురేష్ ధరించిన జీర్ణవస్త్రాలే దానికి నిదర్శనం. మడుగు ఒడ్డున బురదలో తేలుతున్న సురేష్ మొండి చెయ్యి దానికి తార్కాణం. చింపాంజీకి తుపాకీ పేల్చడం రాని గనుక అది సమయానికి మొసలిని అడ్డుకోలేక పోయింది.

"మరి, మీరేం చేశారు ఆ చింపాంజీని? చంపే శారా?" అని అడిగాను ఆత్రం ఆపుకోలేక.

"లేదు! నేను జరిగిన దాన్ని ఊహించుకుని ఆలో చనల్లోంచి తేరుకునే లోపలే చింపాంజీ గన్‌ని అక్కడ పారేసి, కళ్ళు తుడుచుకుంటూ, వెనక్కి వెనక్కి చూస్తూ, అడవిలోకి వెళ్ళిపోయింది. కనుమరుగయ్యే దాకా చూసి ఆ తర్వాత నేను వెనక్కు తిరిగి వచ్చేశాను."

"హారిబుల్! రియల్లీ థ్రిల్లింగ్, ఈ సంఘటన విన్న వాళ్ళెవరూ జన్మలో దాన్ని మరిచిపోలేరు!" అన్నాను.

(బహుమతి రు. 50/- లు)

I

రాజు, రాణి భార్యాభర్తలు. రాజు యాభై వేలకు లైఫ్ ఇన్సూర్ చేశాడు. అతడు ప్రమాద వశాత్తూ మరణిస్తే ఆ డబ్బు రాణికి వస్తుంది.

ఆ డబ్బును పొందే ఉద్దేశ్యంతో, రాణి టిఫిన్‌లో విషం కలిపి ఇచ్చింది. రాజు మామూలుగా టిఫిన్ బాక్స్ తీసుకుని ఆఫీసుకు వెళ్ళిపోయాడు.

ఆ టిఫిన్ కొంచెం తిని సహించక అవతల పారేశాడు. ఇద్దరు అడుక్కుతినే పిల్లలు వచ్చి అది తిన్నారు.

రాజుకు కొద్ది జబ్బు చేసి కోలుకున్నాడు. కాని ఆ బిచ్చగత్తెలిద్దరూ విషం ప్రభావల్ల మరణించారు.

పరిశోధనలో రాణిని అరెస్ట్ చేసి హత్యా నేరం ఆరోపించారు.

"నేను ఆ బిచ్చగత్తెల ముఖాలు కూడా ఎరగను.

వారిని నేనెందుకు చంపుతాను? ప్రమాదవశాత్తూ మరణించారు." అని వాదించింది రాణి.

న్యాయాధికారిగా మీరేం తీర్పు చెప్తారు?

2

గోపాల్, సీతారాం బద్ధ విరోధులు. సీతారాం వ్యాధిగ్రస్తుడు. అతన్ని ఒక రోజు గోపాల్ బలంగా కొట్టాడు. దెబ్బలు ప్రాణాపాయకరమైనవి కాకపోయినా, వ్యాధిగ్రస్తుడు కావటంవల్ల సీతారాం వెంటనే మరణించాడు.

గోపాల్ అరెస్టయాడు

"గోపాల్ కొట్టిన దెబ్బల కారణంగా సీతారాం మరణించాడు కనుక, గోపాల్ హత్యా నేరం క్రింద శిక్షార్హుడు. అని ప్రాసిక్యూషన్ వాదించింది.

"నేను కొట్టిన మాట నిజమే. కాని ఆ దెబ్బలు ప్రాణాపాయకరమైనవి కావు. నేను నిర్దోషిని." అన్నాడు గోపాల్. మీరు తీర్పెలా ఇస్తారు?

3

రామారావు, మధుమూర్తి ఇద్దరు వేటగాళ్ళు. ఒకనాడు ఇద్దరూ కలిసి వేట కెళ్ళారు. అకస్మాత్తుగా ఒక పులి వీరి మీద పడి, మధుమూర్తిని గాయపరిచి, నోటిలో కరిచి పట్టుకుని, అరణ్యంలోనికి వెళ్ళిపో సాగింది.

రామారావు, మధుమూర్తిని రక్షించుదామనే సదుద్దేశ్యంతో తుపాకి కాలు చేసి కాల్చాడు. అయితే దురదృష్టవశాత్తూ ఆ గుండు మధుమూర్తికి తగిలి అతడు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.

మధుమూర్తి తల్లిదండ్రులు రామారావుపై కేసు

పెట్టారు. కేసు కోర్టు కెక్కింది.

రామారావు తుపాకి కాల్చి ఉండకపోతే తన వద్ద నున్న రివాల్వర్‌తో మధుమూర్తి, పులిని చంపి ఉండేవాడని, మధుమూర్తి తల్లిదండ్రుల వాదం.

తాను కేవలం మధుమూర్తిని రక్షించడానికే తుపాకి పేల్చాననీ, దురదృష్టవశాత్తూ అది మధుమూర్తికి తగిలిందనీ, రామారావు వాదించాడు.

న్యాయమూర్తిగా మీరేమంటారు?

* * *

[పై మూడు కేసులకు మీరు ఏవిధంగా తీర్పు ఇస్తారో, సవివరంగా ఒక (పోస్ట్) కార్డుపై వ్రాసి, యీ నెల 15 వ తేదీలోగా మాకు చేరేటట్లు పంపండి. సరియైన తీర్పు ఇచ్చిన పాఠకుల పేర్లు డిసెంబర్ '73 నెల సంచికలో ప్రకటిస్తూ, అత్యుత్తమ తీర్పునిచ్చిన న్యాయనిర్ణేత ఒకరికి రు 50/-లు బహుమతి పంపగలము. తుది నిర్ణయం సంపాదకులదే. —ఎడిటర్.]

గతనెల మీ తీర్పు?

1 ప్రేమకు ఆస్థి అప్పగించ బడదు!

వైద్య పరిశోధన, డాక్టర్ అభిప్రాయం మున్నగు వాటికంటె, పుట్టిన తేదీ రికార్డ్‌లో వ్రాయబడినది అతి ప్రాముఖ్యమైనది. మునిసిపాలిటీలో వ్రాయించబడిన పుట్టిన తేదీ చట్టప్రకారం స్వీకరించ తగినది. ఆస్తి హక్కులు ఇంకనూ ప్రేమ మేనమామ వద్దనే వుంటాయి.

2 అద్దె డబ్బులో మనియార్డర్ కమిషన్ మినహాయించ కూడదు!

అద్దె డబ్బును మనియార్డర్ చేయడానికి, మని

యార్డర్ కమీషన్‌ను అద్దె డబ్బులో మినహాయించడానికి అహమ్మద్‌కు అధికారం లేదు. అద్దె డబ్బు పూర్తిగా ఇంటి యజమానికి చేరి తీరాలి.

3 నందకుమార్, ఉషను పెళ్ళి వేసుకోనవసరం లేదు!

వివాహ ఒప్పదం విషయంలో, వయసుకు వచ్చిన ఉషా, నందకుమార్‌తో ఎటువంటి ఒప్పందమూ చేసుకో లేదు ఉషా తరపున తల్లి అనంతమ్మకు వివాహ విష యంలో ఎటువంటి ఒప్పందం కుదుర్చుకోవడానికి అధి కారము లేదు.

పై విధంగా అత్యుత్తమ తీర్పు నిచ్చిన పాఠక న్యాయ నిర్ణేత—శ్రీమతి కె. అరుణ, కేరాఫ్—కె. వి. ఎస్. అప్పారావు, ఎమ్. ఇ., రీడర్, సివిల్ ఇంజనీరింగ్, ఆంధ్రా యూనివర్శిటీ, విశాఖపట్టణం-530001 గారికి బహుమతి పైకం రు. 50/లు యీ నెలాఖరువరకు అందజేయ బడుతుంది.

పై మూడు తీర్పులూ సరిగ్గా చెప్పగలిగిన ఇతర పాఠక న్యాయనిర్ణేతలు:

1. రంకిరెడ్డి రాము, (బి.కాం.) కాకినాడ. 2. డాక్టర్ ఐ.ఎస్ మూర్తి, (డివిజినల్ ఇంజనీర్, మింట్ కంపౌండ్) హైదరాబాదు. 3. శ్రీమతి పి. సుశీలారాణి, (లెక్చరర్) సికింద్రాబాదు. 4. కుమారి కె. శశికళ, (రచయిత్రి) గుంటూరు. 5. కొండవీటి సుధాకర్ రెడ్డి, హైదరాబాదు. 6. ఇ.ఎస్.ఆర్. మూర్తి, (బి.ఏ., ఎల్. ఐ. సి. ఆఫ్ ఇండియా) కాకినాడ. 7. ఆర్. లక్ష్మినారా యణ, (ఎం.ఏ.) గుంటూరు. 8. శ్రీమతి ఎమ్.వి. సుబ్బ లక్ష్మి, (బి.ఏ.) చిక్కడపల్లి. 9. ఎన్.ఏ.పి.శర్మ, వాల్తేరు

10. ఎస్. వెంకటేశ్వరరావు, (బి ఎస్.సి.) నందిగామ.

11. శ్రీమతి పి. మైథిలి నారాయణబాబు, (పి. యు.సి.) అకివీడు. 12. పి. గోపాలరావు, (బి ఏస్. సి., బి ఎల్., అడ్వొకేట్) నెల్లూరు. 13. డాక్టర్ బి. కేశవ రావ్, సికింద్రాబాద్. 14 శ్రీమతి చింతకింది లలితా దేవి, చోడవరం. 15. సి. రామకృష్ణ, (బి కాం.) నెల్లూరు. 16 చుండి సుబ్బారావు, (బి. కాం) కందు కూరు. 17. తెక్కెం రామారావు, (టెలిఫోన్ ఆపరేటర్) ఖమ్మం. 18. యం. సామేలు వెస్లీ, (ఇంటర్మీడియెట్) మెదక్. 19. శ్రీమతి బి. కమల, బాపట్ల. 20. శ్రీమతి ఎమ్.ఆర్.కె. తులసి, (లెక్చరర్) మలక్ పేట.

21. ఆర్. నరసింహం, (బి. ఏ., ఎల్. ఎల్. బి., అడ్వొకేట్) 22. శ్రీమతి టి స్వరాజ్యలక్ష్మి, సికింద్రా బాద్. 23. మిస్ సి.హెచ్. శోభారాణి,(బి ఎస్.సి.)రాజ మండ్రి. 24. శ్రీమతి సి.హెచ్. బాలా త్రిపుర సుందరి, తెనాలి. 25 కాపూరి భాస్కరరావు, (రచయిత) సికిం ద్రాబాదు 26 శ్రీమతి పొన్ననగడ్డ రమాదేవి (బి.ఎస్. సి. టీచర్, రచయిత్రి) రాజమండ్రి 27 జె. క్రిష్ణా రావు, (ఇంటర్మీడియెట్) అశ్వారావుపేట. 28 కె. లక్ష్మా రెడ్డి, (బి ఏ., ఎల్ ఎల్ బి., అడ్వొకేట్) వల్లగొండ. 29. కేశిరాజు క్రిష్ణ, (బి. కాం.) దొడ్డిపట్ల. 30. డి ప్రభు దాస్, (హెడ్ మాస్టర్) విద్యానగర్.

31. డాక్టర్ కె. నరోత్తమరావు, (ఎమ్. బి. బి. ఎస్.) హైద్రాబాదు. 32. శ్రీమతి విమలా యెల్యూకర్, మద్రాసు. 33. శ్రీమతి జి. కె. శైలా, (టీచర్) రాజ మండ్రి. 34 జె.ఎస్. ఆర్. మూర్తి, (బి ఇ., జూనియర్ ఇంజనీర్) రాజమండ్రి. 35. సి. హెచ్. నాగయ్య, (ఎమ్.

బి. బి. ఎస్) ఒలెటివారి పాలెం. 36. ఏ. వెంకట్ రెడ్డి, (ఇంటర్మీడియెట్)నాగర్ కర్నూల్. 37. శ్రీమతి దొడ్ల సంజీవి కాళిదాసు, సికింద్రాబాద్. 38. కె. పురుషోత్తం పాత్రో, (ప్రైమ్ కీపర్) విశాఖపట్టణం. 39. జి.వి. రాఘ వేంద్రరావు. విజయవాడ. 40 శ్రీమతి సి. స్వరాజ్య లక్ష్మి. (స్టెనో) గుడివాడ

41. కె. విశ్వనాధం, (బి. ఎస్. సి., రచయిత) తెనాలి 42. శ్రీమతి కె. మాధవి, వైజాగ్. 43. వసు మర్తి గురుమూర్తి, (బి.కాం.) విజయనగరం. 44. ముద్దా రమేశ్, (బి.ఎస్.సి.) కాకినాడ. 45 కె కె. ప్రసాద్ (డిప్యూటీసూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్) 46. కందుకూరు. పి. సాంబశివరావు, (ఎమ్ బి బి ఎస్) హైద్రాబాద్. 47. కరణం శివానందరావు: బెక్కెం. 48 ముత్యాల సుబ్బ రాజు, మండపేట. 49. బులుసు రాధాకృష్ణమూర్తి, (బి.ఇ) కాకినాడ. 50. శ్రీమతి భమిడిపాటి శ్యామలా గాంధీ, భీమవరం. 52. కొమ్మారెడ్డి రాయపరెడ్డి (బి.కాం.) ఫిరంగిపురం. 53. బి. రామాంజనేయులు, (బి. ఎస్. సి.) ముదిరెడ్డిపల్లి 54. ఎస్ ఆర్ కె జగపతి (రాజబహదూర్) నర్సాపూర్. 55 ఎమ్. రాజేష్ కుమార్, (బి.ఎస్.సి.) నాగరాజు పేట 56. సయ్యద్ హుసేన్. పెడన. 57. పోర్ణపూడి భాస్కర రావు, (ఆఫీస్ అసిస్టెంట్) వైజాగ్. 58. ఎస్. వాసుదేవాచార్ అలూరు 59. ఏ. వెంట కేశ్వరరావు, (బి.కాం.) తెనాలి. 60. కేప్టెన్ జి వెంక టేశ్వరరావు; (బి.ఎస్.సి., బి టెక్., ఏ. ఎమ్. ఐ. ఇ.) కేరాఫ్—56ఏ.పి.ఓ 60: శ్రీమతి పి రత్నకుమారి. ఆకివీడు.

61. కుమారి ఆర్. మీనా. (టైపిస్ట్) కాకినాడ. 62. వి.ఎన్. మూర్తి, (బి.ఇ.) పాల్వంచ. 63. పి. వి. పి.

రావు, (బి.కాం.) జనగాం. 64. ఎస్.ఆర్.ఆంజనేయులు, (కండక్టర్) గౌలిగూడ. 65. వి. కె. అశోక్ కుమార్, వికారాబాద్. 66. శ్రీమతి కూచిపూడి సుగుణావతి, ఓలేటివారి పాలెం. 67. పి.సి. వెంకటేశులు, (బి. కాం., పి. అండ్ టి. క్లర్క్) బెంగుళూరు 68. పూసర్ల శ్రీరామ మూర్తి, (ఎల్.పి.ఇ.) పార్వతీపురం. 69. కె.ఎన్.రావు, గుడివాడ. 70. శ్రీమతి కె. కళ్యాణి. (సేల్స్ గరల్) హిమాయత్‌నగర్.

71. కె. స్టాలిన్, (ఎల్. డి.సి.) వైజాగ్. 72. జి. ఎస్. బాబు, (బి. ఎస్. సి.) గుంటూరు. 73. కోయిలాడ సూర్యనారాయణ (బి ఏ.) అరబుపాలెం 74. బి. శ్రీరామ చంద్ర ప్రభు, కాకినాడ. 75. ఆర్. సాంబశివరావు. (బి.ఎస్.సి.) బొంబాయి. 76. శ్రీమతి కోకా అన్నపూర్ణ. బి. ఎస్. సి. (టీచర్) ఖైరతాబాద్. 77. జి. శ్రీహరి, క్రాప. 78. కె. వి. గుప్త, విశాఖపట్టణం. 79. ప్రభు, (బి.టి.) బనగానపల్లె. 80 ఎన్ రామమూర్తి, (విజయా మెడికల్ షాప్) కోరాపుట్

81. ఎమ్. పూర్ణచంద్రరావు, (ఎల్. ఎమ్. ఇ.) వడ్లాది. 82. మిస్. సరస్వతి, కడప. 83. కోనే నాగ వెంకట ఆంజనేయులు, (బి కాం.) ఏలూరు. 84. జి. వర ప్రసాద్, (బి ఎస్.సి.) కాకినాడ. 85 ఎమ్. వెంకటరత్నం చౌదరి, వందలపాక 86. ఏ. శ్రీరాములు, గోల్కొండ. 87. శ్రీమతి పి సుందరమ్మ (ఎం.ఏ.) బర్కత్‌పురా. 88. జి వి. మురళీధర్ రావు, (బి ఎస్. సి) వోముల. 89. ఏ. రామమూర్తి, (బి.ఎ స్.సి.) పాలకొల్లు. 90. భీమయ్య, (బి.కాం.) నిర్మల్. 91. సి. సురేందర్ రావు, (బి.కాం.), గుంటి అండ్ కం.) సికింద్రాబాద్. —తదితరులు ✻

క్రైమ్‌లో తమాషాలు

తప్పులెన్నువారు ?

(మొదటి బహుమతి రు. 10/-లు పొందిన రచన.)

ప్రైవేటు డిటెక్టివ్ సుబ్బారావు అష్టకష్టాలు పడి పోలీసు స్టేషను చేరుకున్నాడు. తనుండే వీధిలో క్రొత్తగా 'డాక్టరు' బోర్డు కట్టిన వ్యక్తి నిజంగా డాక్టరు కాదని, అతను తనతో బాటే బి. యస్సి. తప్పాడని, ఇన్స్పెక్టరు గారికి వివరంగా తెలియ పరిచాడు సుబ్బారావు. శ్రద్ధగా ఆలకించాడు ఇన్స్పెక్టరు.

"నేనీ కేసును ఎంక్వయిరీ చేసి ఆ డాక్టరు సంగతేమిటో తెలుసుకుంటాను. ఈ విషయాన్ని తెలియచేసి, ఒక నేరస్థుణ్ణి పట్టించిన మీకు చాలా థాంక్స్" అన్నాడు ప్రశంసా పూర్వకంగా ఇన్స్పెక్టరు.

'నో మెన్షన్' అన్నాడు సుబ్బారావు గర్వంగా ఫీలవుతూ.

"ఆఁ! చూడండి, సుబ్బారావుగారూ! మీరు ప్రైవేటు డిటెక్టివ్ బోర్డు కట్టానన్నారు గదూ?" ఇన్స్పెక్టర్ కొంచెం అనుమానంగా అడిగాడు.

"అవునండి" అంటూ గర్వంగా శ్వాస పీల్చాడు సుబ్బారావు.

"మీరు బోర్డు కట్టేముందు ఎవరికైనా.... ఐమీన్ ఉన్నత పోలీసు అధికారులకు తెలియచేశారా-?" ఇన్స్

పెక్టర్ ప్రశ్నించాడు.

"లే... ల్లేదండి" అనుమానంతో కూడిన జవాబు.

"అయితే, చట్ట ప్రకారం మీరూ నేరస్థులే...." ఇంకా ఏదో అంటున్నాడు ఇన్స్పెక్టరు.

సుబ్బారావు ముఖకవళికలు చెప్పలేనంతగా మారి పోయాయి. మొట్ట మొదటి కేసు విజయవంతమవుతుంది గదా అని ఆశ పడ్డ సుబ్బారావు నిరాశతో, నీరసంగా అయిపోయాడు.

—'ఎర్ర గులాబీ', నాగిరెడ్డిపల్లె.

బాబోయ్ రక్షించండి!!

(రెండవ బహుమతి రు. 5/-లు పొందిన రచన.)

ఏమీ తోచక ఏటి ఒడ్డునకు షికారు కెళ్ళాడు ప్రైవేట్ డిటెక్టివ్ విజయచంద్ర. ఏరు నిండుగా పారుతుంది.

ఉన్నట్లుండి "బాబోయ్! రక్షించండి!" అన్న కేకలు విన్పించాయి.

విజయచంద్ర ఆవైపు చూశాడు. ఎవరో ఒకతను ప్రవాహంలో కొట్టుకు పోతున్నట్లు కన్పించాడు.

వెంటనే డిటెక్టివ్ ఆలస్యం చేయకుండా నదిలో దూకి అతడ్ని బలవంతంగా లాగుకొని వచ్చి ఒడ్డున పడ వేసి, 'హమ్మయ్య' అని నిట్టూర్చి, తడిసిన బట్టలు పిండు కొంటున్నాడు.

మళ్ళీ "బాబోయ్! రక్షించండి!" అన్న కేకకు ఆశ్చర్యంగా ఆవైపు చూస్తే, తను తీసి కొచ్చిన వ్యక్తి మళ్ళీ ప్రవాహంలో దూకడం గమనించాడు.

విజయచంద్రకు వళ్ళు తెలియని కోపం వచ్చింది.

మళ్ళీ ప్రవాహంలో దూకి అతడ్ని బలవంతంగా ఈడ్చు కొచ్చి ఒడ్డున పడవేశాడు.

కాని అతడు తిరిగి లేచి ప్రవాహం వైపు పరిగెత్త బోయాడు. విజయచంద్ర ఈసారి అతన్ని గట్టిగా పట్టుకొని, "ఏయ్, మిష్టర్! నీకేమైన పిచ్చా? నీవే వెళ్ళి నీళ్ళలో దూకి, అలా అరుస్తా వెందుకు? ఈసారి దూకా వంటే నిన్ను నేను రక్షించను" అన్నాడు కోపంగా.

అందుకా వ్యక్తి "అయ్యబాబోయ్! రక్షించాల్సింది నన్ను గాదయ్యా, నా భార్య ఆత్మహత్య చేసుకుందుకు నదిలో దూకింది." అంటూ మళ్ళీ నదిలో దూకాడు.

విజయచంద్ర నిశ్చేష్టుడై నోటమాటరాక నిలబడి పోయాడు.

—ఏ. బాలసుబ్రహ్మణ్యం, నెల్లూరు–1.

మఫ్టీ-దొంగలు?

ఇన్స్పెక్టర్:—ఏయ్, 203! నేను చెప్పినవి ఎం చేశారు?

పో. 203:— చిత్తం సార్! మీరు చెప్పినట్లే మన వాళ్లు మఫ్టీలో ఆ దొంగతనం జరిగిన ఇంటి పరిసర ప్రాంతాలలో తిరిగారట! వీళ్లే దొంగలని అనుమానించి, ఆ వీధిలో వాళ్ళందరూ ఏకమై చితక తన్నారట మన కానిస్టేబుల్సుని!! ప్రస్తుతం అందరూ హాస్పటల్‌లో క్షేమంగానే ఉన్నారు సార్!

—ముద్దా సురేష్, కాకినాడ–2.

చూసిపోటానికి వస్తా!!

సూర్యకాంతమ్మ, అండాళమ్మ వీధినపడి పెద్దగా పోట్లాడుకుంటున్నారు.

"అవ్వ! అవ్వ!! యిన్ని అబద్దాలా? నీవు నరకానికి పోతావ్" దవడలు నొక్కుకుంటూ అండాళమ్మ అంది.

"ఇరుగు పొరుగు వాళ్ళం. నిన్ను చూడటానికైనా ఓసారి నరకానికి వస్తాను. తప్పుతుందా మరి." ఎత్తిపొడుస్తూ అంది సూర్యకాంతమ్మ.

కురుమద్దాలి విజయలక్ష్మి, విజయవాడ.

అతి తెలివి?

ఇద్దరు స్నేహితులు ఒకచోట కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు.

మొదటి స్నేహితుడు:– నిన్న గమ్మత్తు దోపిడి జరిగిందిరా!

రెం. స్నే:– ఏమిటి? ఏమైంది?

మొ. స్నే:– నేను కార్లో యమ స్పీడుగా పోతున్నాను. ఓ చోట నలుగురు దారికి అడ్డంగా నిలబడి న్నారు. ఎవరో పెద్దమనుష్యులనుకొని కారు ఆపాను. తీరా చూస్తే వాళ్ళు దోపిడి దొంగలు. నా దగ్గరున్న డబ్బు, వాచీ, ఉంగరాలు, ఆఖరికి కారుకూడా తీసుకు పోయేరువాళ్లు.

రెం. స్నే:–పరేగాని, మరి నీ దగ్గర ఓ రివాల్వర్ ఉండాలిగదా?

మొ స్నే:-లేకపోలేదు, ఉంది. అది వాళ్ళకి కనిపించకుండా దాచేసాను. లేకపోతే అదికూడా ఎత్తుకు పోయేవారే!?

—వి. అప్పారావు, తాడేపల్లిగూడెం.

ఇండియన్ జాక్-ది-రిప్పర్?

మహారాష్ట్రలోని, మరాట్ వాడ్ ప్రాంతంలో పర్ భాని జిల్లా లోని మన్ వాత్ గ్రామంలో ఓ జాక్-ది రిప్పర్ వుద్భవించాడు.

10–12 సంవత్సరాల వయస్సు పిల్లల్ని నలుగురిని, ఇద్దరు 30 సంవత్సరాల పెళ్ళయిన యువతుల్ని, గత ఆరు నెలల్లో ఎవరో బలవంతగా అనుభవించి, హింసించి, చంపటం జరిగింది. ఆ శవాల్ని పొలాలలో మన్ వాత్ గ్రామం పూరి పొలి మేరల్లో పార వేయటం జరిగింది.

చంపబడ్డ ఆరుగురు దురదృష్టవంతులు బీదవాళ్ళే.

ఈ హత్యల గురించి అనేక పుకార్లు వున్నాయి. ఎక్కడో దాగి వున్న లంకె బిందెలను మొదలయిన వాటిని కనుగొనడానికి, ఈ విధంగా మనుష్యులను బలి ఇస్తున్నాడని, మరో రెండు హత్యలు తప్పక జరుగుతాయని చాలా మంది నమ్మకం. పిల్లలు కలగడానికి ఈ బలులు చేయబడుతున్నాయని కొందరి నమ్మకం. అంటుకున్న సుఖ వ్యాధులు వదిలించు కోవడానికి ఈ విధంగా కన్యలను అనుభవించి, తమ దుర్మార్గం బయట పడకుండా వుండేందుకు చంపుతున్నారని మరి కొందరి వూహ.

అయినా, హంతకుడెవరు అన్నది ఇంకా తెలీలేదు. ఎందుకు ఈ హత్యలు చేసాడన్నది కూడా స్పష్టమవలేదు.

'సెక్స్ మేనియాక్' అయి వుండచ్చని పోలీసుల భావన. అయివుంటే 'జాక్—ది—రిప్పర్' మళ్ళీ భారత దేశంలో పుట్టాడా, మన్ వాత్ గ్రామంలో? బ్రిటన్‌లో చాలా దశాబ్దాల క్రితం ఇదే విధంగా అనేక మందిని రేప్ చేసి, చంపి, పోలీస్‌లను తికమక పరచి, చివరికి దొరక లేదు. అతనికి 'జాక్—ది—రిప్పర్' అనే పేరు వచ్చింది.

త్వరలోనే యీ ఇండియాన్ జాక్—ది—రిప్పర్ పట్టు పడతాడని ఆశిద్దాం.

('ఇవీస్ వీక్లీ' సౌజన్యంతో)

Phone: 3170
G. M. Gupta Stores
Main Road,
Sriran

మల్లాది
వెంకట కృష్ణమూర్తి

సీరియల్

[జరిగిన కథ: అబ్దుల్, రాజారావ్, మహేశ్వర్ పశుపతి—నలుగురు ఖైదీలు కలిసి, ఒక పటిష్టమైన ప్లాను వేసి జైల్లోంచి తప్పించుకున్నారు. వారితో పాటు మరో వ్యక్తి కూడా తప్పించుకున్నట్లు జైలు అధికారులు గుర్తించారు. నలుగురు ఖైదీలు పోలీసులు వెంట తరుముగా 'శాలివాహన' టూరిస్ట్ బస్‌లో పారిపోసాగారు. అయితే పోలీసులు రోడ్‌ను బ్లాక్ చేసి బస్‌ని ఆపారు —ఇక చదవండి.]

(గతసంచిక తరువాయి)

9

పోలీస్ వేన్‌కున్న మైక్‌లోంచి చెప్పారు పోలీస్ ఇన్‌స్పెక్టర్.

"రాజారావ్, అబ్దుల్.... మరి ఇద్దరు వున్నారు శాలివాహన బస్ లోపల. వెంటనే బస్ దిగి వచ్చి లొంగి పోండి"

మౌనంగా అలాగే కూర్చుండి పోయాడు రాజారావు స్టీరింగ్ ముందు.

"మిమ్మల్నే! వచ్చి లొంగిపోండి. బల ప్రయోగం ఏమీ జరగకుండా" చెప్పాడు పోలీస్ ఇన్‌స్పెక్టర్

మైక్ ఎడ్జస్ట్ చేసి, వాల్యూం పెంచి, చెప్పాడు రాజారావు గట్టిగా.

"రాజారావే కాదు. అబ్దులే కాదు మరో..."

వెనక్కి తిరిగి లెక్క పెట్టాడు బస్‌లో ఎంత మంది వున్నదీ

"...మరో పద్నాలుగు మంది వున్నారు ఈ బస్‌లో. అంతే కాదు మా దగ్గర ఒక తుపాకీ, ఒక

పిస్తోలు వున్నాయి. రెండిట్లో కలిపి పన్నెండు గుళ్ళు వున్నాయి.

"అయితే?" అడిగాడు ఇన్‌స్పెక్టర్.

"జాగ్రత్తగా వినండి. మాకేం హాని జరిగినా వీళ్ళందర్నీ షూట్ చేసి చంపి బయట పారేస్తాం"

"బెదిరింపా?"

"కాదు. బేరం. మా ప్రాణాలకి, ఈ బస్‌లోని మిగతా ప్రాణాలకి. ఎర. మమ్మల్నేమయినా చేస్తే వీళ్ళని చంపి తీరతాము."

నిశ్శబ్దంగా వుండి పోయింది పోలీస్ మైక్.

"అంతేకాదు. సరిగ్గా మరో నిముషంలో అడ్డంగా వున్న మీ రెండు పోలీస్ వేన్స్ కదలకపోయినా, ఈబస్సు నడవడానికి వీలులేకుండా టైర్లు షూట్ చేసినా, ఈ బస్‌లోని వారిని ఒక్కొక్కరినే షూట్ చేసి క్రింద పారేస్తాం!!"

మైక్‌లోంచి ఖంగున వినపడ్డాయి రాజారావు మాటలు.

"సరిగ్గా ఒక నిముషం టైం ఇస్తున్నాను. నేను అరవై లెక్క పెట్టేలోగా మీరు అడ్డు తప్పుకోక పోతే మొదటి శవం బయట పడుతుంది."

బస్‌లోని ప్రయాణీకులంతా భయంగా చూసారు రాజారావు వైపు, మిగతా ఇద్దరు నేరస్థులవైపు.

"లెక్క పెడుతున్నాను. ఒకటి.... రెండు..." మూడు..."

పోలీస్ వేన్‌లో కూర్చున్న, ఇన్‌స్పెక్టర్‌కి ఏం చెయ్యాలో తోచలేదు. చేతిలో పిస్తోలుతో అలాగే కూర్చుండి పోయాడు.

"నాలుగు....అయిదు.....ఆరు."

లెక్క పెడుతున్నాడు రాజారావు. నవ్వుతున్నాడు బిత్తపతి అందరి వంకా చూస్తూ. పిస్తోలుతో పైర్లు కాల్చేస్తే బస్ కదలలేదు ఇక కాని నిజంగా అన్నంత పనీ చేస్తే? ఆ కోపంతో అందరినీ చంపేస్తే?

"పదహారు...పదిహేడు"

"కంట్రోల్ రూంని కాంటాక్ట్ చేద్దాం" అన్నాడు ఇన్‌స్పెక్టర్ రేడియో మేన్‌తో, ఓ నిర్ణయానికి వచ్చి.

కొన్ని క్షణాల్లో పోలీస్ రేడియో ఆపరేటర్ కంఠం వినపడింది.

ఇన్‌స్పెక్టర్ క్లుప్తంగా పరిస్థితి వివరించి చెప్పాడు రేడియో ఆపరేటరకి.

"వెంటనే ఐ.జి.కి ఫోన్ చేసి, అవసరమయితే అపై అధికారికయినా ఫోన్ చేసి, నేను ఏం చెయ్యాలో అడిగి నాకు తెలియ చెయ్యి వెంటనే.

"అలాగే"

"ఇరవై తొమ్మిది...ముప్పై. అర నిముషం అయిపోయింది...ముప్పై ఒకటి....."

రాజారావు లెక్క పెడుతున్నాడు సెకన్స్ ఎదురుగా కనపడుతున్నాడు ఇన్‌స్పెక్టరికి రాజారావు స్పష్టంగా. కాని మిగతా ముగ్గురూ కనబడటం లేదు. ఒక వేళ రాజారావుని గాయపరచినా ప్రయోజనం వుండదు. మిగతా వాళ్ళు కసి తీర్చుకోవచ్చు."

"నలభై ఆరు...నలభై ఏడు"

"ఐ.జి. ఇంటి దగ్గర లేరుట" చెప్పాడు రేడియో ఆపరేటర్.

"డామిట్. క్లబ్‌లో వున్నారేమో ప్రయత్నించ

మను. వాళ్ళని వదిలితే తర్వాత నాకు ముప్పువస్తుంది, పై అధికారి అనుమతి లేకుండా నలుగురు నేరస్థులని వదిలేసినందుకు."

"నంబరు తెలియదుట'' కొన్ని క్షణాల తర్వాత రేడియో మేన్ చెప్పాడు కంట్రోల్ రూమ్‌లోని అతను చెప్పింది విని.

''ఏభై ఆరు...ఏభై ఏడు"

''క్విక్ మైక్"

"అరవై"

రాజారావు లెక్క పెట్టడం ఆపి, వెనక్కి తల తిప్పి బస్సులోని ప్రయాణీకులందరినీ చూసాడు పరీక్షగా.

విసురుగా కోపంగా అన్నాడు: పోలీసులు అడ్డు తొలగలేదనే కోపంతో.

''మీలో ఆ దురదృష్టవంతులెవరో చెయ్యెత్తండి ఓసారి."

ఎవరూ అంగుళం కూడా కదలలేదు. బిర్ర బిగుసుకుపోయారు ఎవరివట్ల వాళ్ళు ఒక్కొక్కరి గుండెల్లో రైళ్ళు పరుగెత్తుతున్నాయి

"తిరుపతీ నువ్వే ఎన్నిక చేయి"

''రాజారావ్. ఎవరినీ చంపక. కాస్సేపాగు'' మైక్‌లో చెప్పాడు పోలీస్ ఇన్‌స్పెక్టర్.

తిరుపతి ఆకలి కళ్ళు చాలా సేపటి నుంచి ముందు సీట్‌లో కూర్చుని వున్న రమణి మీదే వున్నాయి తల దించుకుంది రమణి, తిరుపతిని చూడటం అసహ్యం వేసి.

"ఎన్నుకున్నా." అన్నాడు వుత్సాహంగా.

"వీళ్ళకి రుచి చూపించాలి మన తడాఖా" తిరుపతి అని, మైక్‌లో చెప్పాడు రాజారావు బిగ్గరగా.

"మీరు తప్పుకోలేదు. మేమూ మాట తప్పము."

"రాజారావ్! మేం ఇక్కడ నుంచి వెళ్ళాల్సింది, లేనిదీ నిర్ణయించేది మా పై అధికారులు. వాళ్ళని వైర్ లెస్ ద్వారా కాంటాక్ట్ చేస్తున్నాము వాళ్ళు తప్పుకో మనగానే తప్పుకుంటాము. కాస్సేపు ఆగు. ఎవరికీ హాని చెయ్యకు."

భిక్షుపతి, రాజారావు దగ్గరకి వెళ్ళి చెవిలో ఏదో చెప్పాడు, ముసి ముసిగా నవ్వుతూ.

"గుడ్. అలాగే చెయ్యి."

మైక్‌లో గట్టిగా చెప్పాడు రాజారావు.

"దయ తలచి మరో నిముషం ఆస్తున్నాము. మీ దగ్గరనుంచి సమాధానం వచ్చేదాకా చిన్న తమాషా విని ఆనందించండి"

భిక్షుపతి, రమణి వంక చూసి వెకిలిగా నవ్వాడు. దగ్గరికి వెళ్ళాడు

"లే!"

"ఎందుకు?" బింకంగా నేలడిగింది రమణి.

"పనుంది లే."

"ఏం పని?"

"ఏదో"

"నన్ను చంపకు"

"చంపడానికి కాదులే. లే ముందు. నీలాంటి వాళ్ళని చంపను" జబ్బ పట్టుకుని లాగాడు రమణిని.

"ఛీ! వదులు" అన్నది రమణి వెంటనే లేచి నిల బడి.

"రా, నాతో"

"ఎక్కడికి?"

"మైక్ దాకా"

లాక్కొచ్చాడు రమణిని మైక్ దగ్గరికి.

కెవ్వున అరచింది రమణి.

అదిరిపడి చూసారు పోలీస్‌లు బస్‌లోకి ఏం జరుగుతోందోనన్నట్లుగా.

మైక్‌లోంచి వినబడుతున్నాయి పెనుగులాట శబ్దాలు, గాజులు చిట్లిన చప్పుడు, భిక్షపతి నవ్వు, రమణి ఏడుపు. బస్‌లోని మిగతా ఆడవాళ్ళ, చిన్న పిల్లల ఏడుపులు

"రామ. రామ."

ముసలాయన, ముసలావిడా కళ్ళు మూసుకున్నారు ఆ ఘోరం చూడలేక.

"డామిట్. హోమ్ మినిష్టర్ ఇంటికి ఫోన్ చేయమను" అరిచాడు పోలీస్ ఇన్‌స్పెక్టర్.

"ఆయన వూళ్ళో లేరుట. వన మహోత్సవానికి వెళ్ళారుట ఏదో వూరు."

బస్‌లో కూర్చోలేక పోయాడు సాగర్. యువక రక్తం చిందులు తొక్కింది ఆవేశంతో.

"రాస్కెల్. వదులు"

ఒక్కసారిగా ఎగిరి భిక్షపతి మీద పడ్డాడు, రమణిని అతని చేతుల్లోంచి దూరంగా నెడుతూ.

"బద్మాష్! తప్పుకో"

అబ్దుల్, సాగర్‌ని మోదాడు చేత్తో. చటుక్కున రాజారావు సీట్‌లోంచి లేచి. అబ్దుల్‌కి సహాయం వచ్చాడు. సాగర్‌ని ఇద్దరూ చెరో రెక్కా పట్టుకుని ఆపారు.

"జాగ్రత్త! ఎవరయినా సీట్‌లోంచి కదిలారా,

గుండు గుండెల్లోంచి సూటిగా దూసుకు వెళ్ళిపోతుంది."

"ఆల్ రైట్. రాజారావు మేం వెళ్ళిపోతున్నాం. ఎవరికీ హాని చెయ్యకు."

వేన్ మీద వున్న స్పీకర్ లోంచి వినిపించింది ఇన్ స్పెక్టర్ కంఠం.

"ఆపు" అన్నాడు రాజారావు, భిక్షపతితో.

భిక్షపతి-ఆపలేదు. ఇంకా రమణితో పెనుగులాడుతూనే వున్నాడు ఆవేశంగా.

"ఆపు" అరిచాడు అబ్దుల్.

రాజారావు, అబ్దుల్ కలసి బలవంతంగా భిక్షపతిని వేరు చేసారు రమణి నుంచి. రమణి ఏడుస్తూ వెళ్ళి తన సీట్లో కూర్చుంది, ముఖాన్ని చేతుల్తో కప్పుకుని.

"ఏడవకు. ఏం జరగలేదు"

రమణి తల నిమురుతూ అన్నాడు సాగర్.

"నిన్ను వదలనులే" అన్నాడు భిక్షపతి రొప్పుతూ. రాజారావు మళ్ళి డ్రయివింగ్ సీట్ లో కూర్చున్నాడు. పోలీస్ వేన్ స్టార్ట్ అయింది. రెండూ బస్ పక్కనుంచి వెళ్ళిపోయాయి.

పోలీస్ వేన్ లు బస్ పక్క నుంచి వెళ్ళేటప్పుడు భిక్షపతి, అబ్దుల్ బోర్లా పడుకున్నారు నేల మీద, పోలీసులు ముగ్గురినీ ఒకేసారి కాల్చేస్తారనే భయంతో.

రాజారావు బస్ స్టార్ట్ చేసి పోనిచ్చాడు. ఒకే వేగంతో పోవటం లేదు. అయిదు, పది పదిహేను మైళ్ళ వేగంకంటె ఎక్కువ స్పీడ్ అందుకోవటం లేదు బస్సు.

"బస్సు చెడిపోయిందా?" అడిగాడు అబ్దుల్.

"కాదు. పోలీస్ లు వెనకాతే వస్తే గమనించవచ్చు హెడ్ లైట్స్ ఆర్పేసి మన వెనకే రావచ్చుగా జాగ్రత్తగా

చూస్తూండండి."

ఓ గంటప్రయాణం జరిగాక అడిగాడు రాజారావు.

"ఎంతయింది టైం?"

"పన్నెండు కావస్తోంది"

"నిద్ర వస్తోంది. మీ ఇద్దరిలో ఎవరికయినా వచ్చా డ్రైవింగ్?" అడిగాడు రాజారావు

రాదన్నట్లుగా తలలూపారు అబ్దుల్, ఖితపతి.

రాజారావు బస్‌ని. రోడ్డు ప్రక్కన చాలా దూరంలో వున్న ఓ చెట్టు వెనకాలకి తీసుకు వెళ్ళి ఆపాడు.

"మీరిద్దరూ మేలుకోండి మూడు గంటలకి నన్ను లేపండి. వంతుల ప్రకారం నిద్రపోదాం. లేకపోతే మనల్ని బస్‌లో కట్టేసి పారిపోతారు అంతా"

10

మర్నాడు పుదయం ఎనిమిది గంటలకి సిద్ధమయారు ప్రయాణానికి మళ్ళీ సిగరెట్ వెలిగించి అడిగాడు రాజారావు, ఖితపతిని.

"నువు కూడా మా వెంటే వస్తున్నావా?"

"అవును" చెప్పాడు ఖితపతి. "కాలు బాగా వాచింది. కుడికాలు కదల నివ్వటం లేదు బాగా సలుపుతోంది"

"ఆకలి వేస్తోంది నాకు" చెప్పాడు అబ్దుల్.

"అవును. నాకు కూడా" చెప్పాడు ఖితపతి.

"వెతుకు. వాళ్ళ దగ్గర దొరుకుతాయి" సలహా ఇచ్చాడు రాజారావు ఇద్దరికి.

ఖితపతి, అబ్దుల్ వరసగా అందరి సామాను వెతికి


ఇన్‌కం టాక్స్ కట్టడానికేడుస్తున్నావు

మీ నెత్తిమీద
తేళ్ళేలండీ..!
బాబాబూ మీ
చేత్తోనే - కాస్తా తీసేద్దురూ..!

ఏపిల్ పండ్లు, మోడరన్ బ్రెడ్. పులిహోర, బిస్కెట్ పాకెట్స్, బాయిల్డ్ ఎగ్స్ మొదలయినవి తీసారు. మూడు ఫ్లాస్కుల నిండా కాఫీ కూడా దొరికింది.

"ముందర మనకి. తర్వాత వాళ్ళకి మిగిలితే"

మర చెంబు, వాటర్ కేన్స్‌లోని నీళ్ళతో ముఖం శుభ్రం చేసుకుని. ఏపిల్ పండ్లు; బ్రెడ్ మొదలయినవి తిన్నారు ముగ్గురూ కడుపు నిండా.

భిక్షపతి ఓ చిన్న ఫ్లాస్కులోని పాలు తాగ బోతూంటే అన్నది అంతవరకు భయంతో సీటుకు అంటుకుపోయిన పసిపిల్లలతల్లి

"ఎనిమిది నెలల పసిబిడ్డ ఆ పాలు లేకపోతే బ్రతకదు. గుక్కపెట్టి ఏడుస్తాడు."

"వూహు ఇవ్వను"

భిక్షపతి త్రాగబోతూంటే చెయ్యి పట్టుకుని ఆపాడు రాజారావు.

"ఆ పాలు ఇచ్చెయి వాళ్ళకి"

"ఇవ్వను"

మరి డేళ్వర్ తెచి నించుని అన్నాడు.

"భిక్షపతీ! ఆ పాలు నీకు కాదు."

"నాకే."

"మరీ దుర్మార్గుడిగా ప్రవర్తించకు." చిరాకుగా అన్నాడు అబ్దుల్. భిక్షపతితో.

"సరే. నువు చెప్తే అలాగే ఇస్తాను. కాని కాసిని తాగి."

"మొత్తం ఇచ్చేయి" అజ్ఞాపిస్తున్నట్లుగా అన్నాడు రాజారావు.

"వూహు"

శిశుపతి చెయ్యి పట్టుకున్నాడు రాజారావు. మెలి పెట్టాడు గట్టిగా. బాధగా అరిచాడు శిశుపతి అబ్దుల్, శిశుపతి చేతిలోని ఫ్లాస్క్ అందుకుని తీసుకు వెళ్ళి ఇచ్చాడు ఆ పిల్ల తల్లికి.

శిశుపతికి బాగా కోపం వచ్చింది. మారు మాట్లాడకుండా కూర్చున్నాడు అలాగే చిన్నగా నవ్వుకున్నాడు రాజారావు.

కృతజ్ఞతగా చూసింది ఆ పిల్ల తల్లి.

"జైల్లోంచి తప్పించుకునే దాకా నా సహాయం కావాలి. తర్వాత నా మాట వినరా?" అన్నాడు శిశుపతి కాస్సేపాగి వ్యంగ్యంగా.

ఎవరూ మాట్లాడ లేదు.

"వెధవది! ఈ కాలు బాగాలేదు కాని, లేకపోతేనా?"

"దిగిపోయి వుండుతావా?" అడిగాడు రాజారావు.

"కాదు! తిరగబడే వాణ్ణి!"

"దేముడు కొన్ని పనులు ఆలోచించే చేస్తాడు." అన్నాడు రాజారావు నవ్వి

"ఇంక బయల్దేరదాం" గట్టిగా అన్నాడు మరిదేశ్వర్. తమలో తాము పోట్లాడుకుంటే ఇబ్బంది వస్తుందని. ఇలా మాటా, మాటా పెరిగితే కొట్టుకో వచ్చు కూడా వాళ్ళు.

"వీళ్ళని ఇలాగే కూర్చోనిస్తే లాభం లేదు." అన్నాడు రాజారావు ప్రయాణీకుల వంక చూస్తూ.

"ఏం చేద్దాం మరి? వదిలేద్దామా?"

"అలా అనలేదు. మనకి అనువయిన పద్ధతిలో కూర్చోబెడదాం"

"మనకి అనువయిన పద్ధతి అంటే?''

"మొగవాళ్ళని, తిరగబడే వాళ్ళని, చివరి సీట్లలో కూర్చో బెడదాం ఆడవాళ్ళని, చిన్న పిల్లలని ముందు సీట్లలో కూర్చో బెడదాం. మనకి రక్షణగా వుంటుంది వాళ్ళు దూరంగా వుంటే''

అబ్దుల్ బస్‌లోని మనుష్యులనీ, మొత్తం సీట్లనీ లెక్క పెట్టి అన్నాడు.

"ఇరవై సీట్లు వున్నాయి మొత్తం. వున్నది పద్నాలుగు మందే. అంటే ఆరుసీట్లు ఖాళీగా వున్నాయి ఖాళీ సీట్లని ముందర వదిలి, చివరి సీట్లలో కూర్చో బెడదాం వాళ్ళని.''

"మొగవాళ్ళు అయిదుగురు ఆఖరి సీట్లలో కూర్చోండి. ఆడవాళ్ళు తర్వాత, చిన్న పిల్లలు ఆ తరువాతి సీట్లలో కూర్చోండి.''

రాజారావు కూర్చోబెట్టాడు అంతరినీ. సాగర్, డాక్టర్, ముసలాయన, మరో ఇద్దరు, చివర సీట్లలో, వాళ్ళ ముందు రమణి, పిల్లతల్లి, పిల్లలు లేనావిడ, వాళ్ళ ముందు పద్నాలుగేళ్ళ పాప, ఆరేళ్ళ బాబు, తర్వాత మహేశ్వర్.

"మీలో ఎవరయిన లేచి ముందరే మాతో చెప్పకుండా ఈ ఖాళీ సీట్లు దాటి మావైపు వస్తే తల తెగి కింద పడుతుంది. మేం రమ్మంటేనే ఎవరయినా సీటులోంచి కదలాలి. తెల్సిందా?''

పెద్దవాళ్ళందరూ తలలూపారు అర్థమయిందన్నట్లుగా.

"మీ ప్రాణాలతో మావి ముడిపడి వున్నాయి. మిమ్మల్ని జాగ్రత్తగా చూస్తాము. మా ప్రాణాలతో

సమానంగా. తిరగబడాలని ప్రయత్నించినా,పారి పోవా
అని ప్రయత్నించినా మాత్రం సహించము."

"ఎప్పుడు వదులుతావు మమ్మల్ని? అడిగింది
రమణి.

"సమయం వచ్చినప్పుడు."

"ఎప్పుడు వస్తుంది సమయం?"

"వచ్చి నవుడు చెప్తాను."

"మరి మా కడుపుల సంగతేమిటి?" అడిగాడు
డాక్టర్.

"తొందర పడకండి. మీ ప్రాణాలు మా ప్రాణా
లతో సమానంగా చూస్తామని చెప్పాముగా. మాకే
బాల్లేము సరిగా మీరు తెచ్చినవి"

"పోలీసుల సంగతేమిటి?" అడిగాడు అబ్దుల్
కొంచెం ఇబ్బందిగా.

"చూద్దాం. ఇప్పటిదాకా ఫర్వాలేదుగా. వీళ్ళు
న్నంత సేపు మనకి ఏ ప్రమాదం వుండదు."

రాజారావు స్టార్ట్ చేసాడు బస్‌ని. రెండు నిము
షాలతో బస్‌ని ట్రంక్ రోడ్ మీదకి తీసుకు వచ్చాడు.

భీతుపతి, అబ్దుల్ అన్నింటికన్నా ముందరవున్న
ఖాళీ సీట్లలో కూర్చున్నారు, వెనకాల కూర్చున వాళ్ళ
మీద కన్ను వుంచి.

భీతుపతి కుడి కాలు బాగా వాచింది.

"డాక్టర్ వున్నారా ఈ బస్‌లో?" అడిగాడు
అబ్దుల్ ప్రయాణీకుల నుద్దేశించి

డాక్టర్ చెయ్యెత్తాడు పైకి, వున్నానన్నట్లుగా.

"ఈ కాలు చూడు. ఏదయినా మందు ఇవ్వు"

డాక్టర్ లేవబోయాడు.

"వద్దు మందని చెప్పి ఏ విషమన్నా ఇస్తే... కాలుపోతే పోయింది. మనిషి మిగులుతాగా"

"నీకాలేమయినా అయితే ఆ డాక్టర్‌ని ప్రాణాలతో వుండనిస్తామా?" అన్నాడు అబ్దుల్, భిక్షుపతి భయానికి నవ్వి.

"వద్దు. అక్కరలేదు."

"ఫర్వాలేదు. నీ కాలు బాగావకపోతే ఇంక ఎక్కడికీ కదలలేవు తెలుసా?"

కాస్సేపు ఆలోచించి అన్నాడు భిక్షుపతి.

"సరే అయితే. కాని నాకేమయినా అపుతే..."

"మేం చూసుకుంటాంగా"

డాక్టర్‌ని పిలిచారు ఇద్దరూ.

"వద్దు. అక్కరలేదు" అన్నాడు భిక్షుపతి వెంటనే.

"ఏం? ఇంకా కోపం తగ్గలేదా?" అడిగాడు అబ్దుల్ నవ్వి

మాట్లాడలేదు భిక్షుపతి

"ఫర్వాలేదు. ముందరే వైద్యం చేయించుకోకపోతే, తర్వాత కాలు తీయించాల్సి వస్తుంది. అప్పుడు బాధపడతావు

డాక్టర్ వచ్చి భిక్షుపతి కాలు పరీక్ష చేసి చూసాడు రెండు నిముషాలసేపు.

"ఇంజెక్షన్ ఇస్తాను. ఇలా అశ్రద్ధగా వదిలేస్తే కష్టం. సెప్టిక్ అవుతే ప్రమాదం. ఎక్సరే తీయించాలి వెంటనే."

"ఏం ఇంజక్షన్?" అడిగాడు భిక్షుపతి.

"నొప్పి తగ్గడానికి. అపాయం ఏం వుండదు" అన్నాడు డాక్టర్ నవ్వి.

వెంటనే మెడిసన్ ఛస్ట్ అందుకుని అందులోంచి ఇంజక్షన్ సిరంజి తీసి,నీడిల్ అమర్చాడు ప్లాస్టిక్ సిరంజికి, ఓ ఇంజక్షన్ బాటిల్ తీసి ఇంజక్షన్ సిరంజిలోకి ఎక్కించాడు, బాటిల్ లోని మందుని.

దూదిని స్పిరిట్ లో తడిపి కాలు పిక్క మీద వెనక వైపు ఆ దూదితో రుద్ది నీడిల్ గుచ్చి ఇంజెక్షన్ చేసాడు. బాధ అనిపించలేదు అట్టే భిక్షపతికి.

ఖాళీ ఇంజక్షన్ బాటిల్ ని జేబులో వేసుకుని, సిరంజని నీళ్ళతో శుభ్రంగా కడిగి, మెడిసన్ ఛస్ట్ లో పెట్టి, వెళ్ళి తన సీట్ లో కూర్చున్నాడు డాక్టర్.

పావు గంట దాకా భయ పడ్డాడు భిక్షపతి, ఇచ్చిన ఇంజక్షన్ విషమేమోనని కాదని తెలిసాక మనసు తేలిక పడింది. రమణి వంక చూస్తూ కూర్చున్నాడు.

"రమణీ" డాక్టర్ పిల్చాడు రహస్యంగా.

ఏమిటన్నట్లుగా వెనక్కి తిరిగి చూసింది రమణి డాక్టర్ వంక.

ఖాళీ ఇంజక్షన్ బాటిల్ రమణి గుప్పిట్లోకి నెట్టి అన్నాడు నెమ్మదిగా.

"కిటికీలోంచి దీన్ని సరిగ్గా చక్రం కింద పడేలా విసురు, బస్సు ఆగినప్పుడు."

రమణికి అర్ధమయింది డాక్టర్ ఆలోచన. బస్సు బయల్దేరగానే, బస్సు రబ్బర్ టైర్ ఆ గాజు సీసా మీద నుంచి వెళ్తుంది. సీసా పగిలి ముక్కలయి టైర్ లో గుచ్చుకుంటే, టైర్ బరస్ట్ అవుతుంది. ఇంక బస్సు కదల లేదు"

చేతిలో బాటిల్ ని భద్రంగా పట్టుకుని సమయం కోసం ఎదురు చూస్తూ కూర్చుంది రమణి

ట్రాన్సిస్టర్ అందుకుని పెట్టాడు అబ్దుల్. పాటలు వస్తున్నాయి.

"ఏదో పల్లెటూరులాగా వుందే?" అన్నాడు రాజా రావు బస్సు వేగం తగ్గిస్తూ.

అబ్దుల్ కిటికీలోంచి బయటకి చూసి అన్నాడు.

"అవును. కాస్సేపాగుదాం."

"పాలు దొరుకుతాయేమో ఇక్కడ?" అన్నది పసిపిల్ల తల్లి " ఇంకో రెండు గంటలుపోతే మళ్ళీ పాలు కావాల్సి వస్తాయి."

"మాకు ఆకలి వేస్తోంది భోజనం కూడా కావాలి మాకు" చెప్పాడు ముసలాయన

బస్ ఆపాడు రాజారావు ఓ చెట్టు కింద, రోడ్ మీద. చుట్టూ చూసాడు. ఇంజన్ ఆపలేదు రాజారావు. న్యూట్రల్‌లో వుంచాడు.

"మంచి నీళ్ళు కావాలిదాహం వేస్తోంది"అన్నాడు శితపతి.

"ఎవరిని పంపుదాం?" అడిగాడు అబ్దుల్.

రాజారావు ఆలోచనగా చూసాడు అందరి వంకా. తమ నలుగురిలో ఎవరు దిగి వెళ్ళినా కష్టమే. పోలీసులు ఎక్కడయినా పొంచి వుండచ్చు.

"నేను వెళ్ళనా?" అడిగాడు మరిడేశ్వర్.

"వద్దు"

"నేను వెళ్తాను" అన్నాడు పిల్లలు లేని అతను.

"పారిపోతే నువ్వు?"

"నా భార్య వుందిగా? దాన్నేమయినా చేస్తారు ఎందుకు పారి పోతాను."

"వూహు. నిన్ను నమ్మటానికి వీల్లేదు. ఒక భార్య

పోతే ఇంకో భార్యని తెచ్చుకోవచ్చు. ప్రాణాలుపోతే మళ్ళీ ఎలా వస్తాయి. మళ్ళీ నువ్వు తిరిగి వస్తావని నమ్మకం లేదు."

రాజారావు దృష్టి ఆ చంటి పిల్ల తల్లి మీద పడింది. సిగరెట్ వెలిగించి అన్నాడు, చేత్తో చూపిస్తూ.

'ఆవిడని పంపండి'

"ఆవిడ మాత్రం తిరిగి వస్తుందని నమ్మకం ఏమిటి?" అడిగాడు భిక్షపతి

సిగరెట్ ఓ దమ్ములాగి అన్నాడు రాజారావు.

"తప్పకుండా తిరిగి వస్తుంది. కూతురుని, కొడుకుని, ఆ చంటిపిల్లని వదిలి వెళ్తుందిగా. తన ఒక్క ప్రాణం కోసం వాళ్ళ ముగ్గురి ప్రాణాలను బలి ఇచ్చుకోదు ఏ తల్లీ."

అబ్దుల్ సౌంజ్ఞ ననుసరించి లేచి నిలబడింది ఆవిడ, ఒంటి నిండా కొంగు కప్పుకుని. చంకలో పిల్లాడిని రమణికి అందించింది భిక్షపతి ఆజ్ఞ ననుసరించి.

కొద్దిగా తడబాటుతో, వణుకుతో వచ్చింది.

"అందరి దగ్గర ఎంత వుందో చూడు" చెప్పాడు రాజారావు, అబ్దుల్ కి.

అబ్దుల్ అందరి జేబులు వెదికి రెండు వేల రూపాయల చిల్లర తీసుకు వచ్చాడు. ఏభై రూపాయలు ఆవిడకి అందించాడు రాజారావు, ఖాళీ ఫ్లాస్క్, మర చెంబులతో పాటు.

"అందరికీ తినడానికి భోజనం తీసుకురా. మాకు నాలుగు పేకెట్స్ సిగరెట్స్ తీసుకురా, ఏవి దొరికితే అవి."

తల వూపింది ఆవిడ.

రాజారావు గొంతు కఠినంగా మార్చి చెప్పాడు.

"మీ చంటి పిల్లవి మేం చంపక్కరలేదు. నువ్వు రాకపోతే పాల కోసం ఏడ్చి ఏడ్చి.... ఒక్క రోజు కంటె ఎక్కువ బ్రతకదు"

"తిరిగి వస్తాను" చెప్పింది దృఢంగా.

"అక్కడో హోటల్ బోర్డ్ వుంది. దాంట్లోకి వెళ్ళు. త్వరగా వచ్చేయాలి"

"అలాగే."

ఆ రేళ్ళ బాబు ఏడుపు మొదలు పెట్టాడు బస్సు దిగి వెళ్తున్న తల్లిని చూసి.

"ఏడవకు బాబు. వచ్చేస్తాను ఇప్పుడే"

బస్సు దిగి వెళ్తున్న ఆవిడ వంక చూసారు అంతా.

ఏడుస్తున్నాడు బాబు భయంతో. అక్క సముదాయిస్తోంది బిక్క మోహం వేసుకుని.

"ఛత్. ఏడవక."

కసురుకున్నాడు భీమపతి.

"ఏడవకు బాబు వచ్చేస్తుంది. మనకి తినడానికి ఏదయినా తెస్తుంది" అనునయంగా అన్నాడు అబ్దుల్, బాబుతో.

భీమపతి, అబ్దుల్ ఆవిడ వెళ్ళిన హోటల్ వైపు చూడసాగారు. చిన్న పెంకుటిల్లు అది. ముందరో బోర్డు వ్రేలాడుతోంది, భోజనం హోటల్ అని సూచిస్తూ.

రాజారావు మాత్రం జాగ్రత్తగా అన్ని వైపులా చూస్తున్నాడు సిగరెట్ తాగుతూ. ఈ బస్ వదలటమా, మానడమా? ముందు ముందు ఏం చెయ్యాలి, మిగతా ఇద్దరినీ ఎలా వదిలించుకోవాలి, అబ్దుల్ నుంచి ఆ ధనం

రహస్యం ఎలా రాబట్టుకోవాలి, అని ఆలోచిస్తున్నాడు.

దూరంగా ఓ ఇంటి పై భాగంలో, మేడ మీద ఏదో మసలినట్లుగా గమనించాడు లీలగా.

చిన్నగా నవ్వి చెప్పాడు.

"పోలీసులు వున్నారు చుట్టు ప్రక్కల"

"ఏదీ?" ఆతృతగా అడిగాడు అబ్దుల్.

"మనకి కనపడకుండా దాక్కున్నారు ఇళ్ళ మీద అక్కడక్కడా. మనం అంతా కలిసి దిగితే కాత్యాయని డానికి అనుకుంటాను. ఆహారం కోసం మనం దిగుతా మనుకుని వుంటారు పిచ్చివాళ్ళు"

భిక్షుపతి, అబ్దుల్ వెంటనే సీటు మీద నుంచి నేల మీదకి దిగారు, బస్సు కిటికీ లోంచి గురి చూసి తమని కాల్చవచ్చనే భయంతో.

"ఎలా తప్పించు కోవటం?" అడిగాడు భిక్షుపతి కొద్దిగా భయంగా.

"మనల్ని వాళ్ళు పట్టుకునేందుకు ప్రయత్నిస్తేగా అసలు తప్పించుకునే ప్రశ్న? ఏం కాదు."

"ఆవిడా రాలేదు ఇంకా?"

"వస్తుంది తప్పకుండా."

రమణి తన చేతిని కొంచెం కొంచెం కదిపి కిటికీ లోంచి బయటకి జార్చింది. కిందకి చూసింది. ఆగివున్న టైర్ ఎక్కడ వుందో, ఆ బాటిల్ విసిరితే సరిగ్గా టైర్ ముందు పడాలి. పడుతుందా?

"ఏయ్! చెయ్యి బయటకి తియ్యి" అరిచాడు భిక్షుపతి, రమణిని చూసి. "కిటికీ తలుపు ఎందుకు తీసావ్?"

చటుక్కున బాటిల్ విడిచి, చెయ్యిని లోపలకి తీసుకుంది రమణి. బాటిల్ ఎక్కడ పడిందో చూడలేదు.

మణిదేశ్వర్, భిక్షపతి, రాజారావు, అబ్దుల్ నాలుగు వైపులా చూస్తున్నారు. బస్సులో ఆ పదార్నాలుగు మంది కూర్చున్న సీట్స్ ప్రక్కన వున్న గాజు తలుపులు మూసే సారు. ఎవరూ చేతులు బయట పెట్టి, బయట నుంచి ఏమీ అందుకోడానికి వీలులేకుండా ఆ ప్రాంతం రాత్రి

గాలి కోసం మిగతా ఖాళీగా వున్న సీట్ల ప్రక్కన తలుపులు మాత్రం తెరిచి వుంచారు.

"గాలి కోసం తెరిచాను"

తలుపు మూసేసింది రమణి వెంటనే.

ఆవిడ వచ్చింది చేతిలో సిగరెట్ పాకెట్స్‌తో..

"భోజనం సంగతి ఏమయింది?" అడిగాడు రాజారావు ఆవిడని సిగరెట్ పేకెట్స్ అందుకొని

"రెడీగా లేదుట. ఓ గంటలో తయారు చేసి ఇస్తానుట అందరికీ. ఆగమన్నాడు."

వినుకున్నాడు అబ్దుల్ తనలో తను గొణుక్కుంటూ.

"ఆగుదాం" అన్నాడు రాజారావు.

"పైన ఎక్కడయినా తినుకోవచ్చేమో? ఉండటం దేనికీ. బెంగుళూరు ఇంకా మూడువందల మైళ్ళ పైనేవుంది."

"ఫర్వాలేదు ఆగుదాం"

సిగరెట్ పాకెట్ విప్పి తీసి, కొత్త సిగరెట్ అంటించాడు రాజారావు ఆలోచిస్తూండి పోయాడు. రాజారావు చేతిలోంచి సిగరెట్ పాకెట్ అందుకున్నాడు భిక్షపతి.

రాజారావు జేబులో వున్న ఆ రెండువేలు తను తీసుకునివుంచుకుంటే బాగుణ్ణు అనుకున్నాడు మణిదేశ్వర్.

ఆవిడ రమణి దగ్గర నుంచి చిన్నపిల్లని అందుకొని తను కూడా తెచ్చిన పాలని ఫీడర్‌లో పోసి పట్టసాగింది

చంటిపిల్లకి.

రాజారావు పెట్రోల్ ఎంతుందో చూసాడు, ఫ్యూయల్ డయల్‌లో. ఇంకో మాటయ్యాభై కిలో మీటర్ల దాకా సరిపోతుంది. ఆర్పేసాడు ఇంజన్.

నలుగురూ ఎవరి ఆలోచనలలో వాళ్ళున్నారు. నిశ్శబ్దం ఆవరించింది బస్‌లో.

గంట తర్వాత మళ్ళీ ఆవిడని పంపారు, భోజనం సంగతి ఏమయిందో చూసి రమ్మని ఆవిడ వెళ్ళి అయిదు నిముషాల్లో తిరిగి వచ్చింది. ఆవిడ వెంట మరోకతను వచ్చాడు చేతిలో చిన్న గంగాళం లాంటి దాంతో.

"ఎవరు నువ్వు?"

రాజారావు చేతిలో మెరుస్తున్న పిస్తోలు వంక చూసి వణికిపోయాడు అతను.

"ఇతనే హోటల్ మనిషి" చెప్పింది ఆవిడ.

అబ్దుల్ లేచి వెంటనే అతని పేంట్ జేబులు, చొక్కా జేబులు తడిమి రెండు బీడీ కట్టలు తీసి తన జేబులో వేసుకున్నాడు.

ఆ పాత్రనిండా అన్నం వుంది. వుట్టి అన్నంకాదు, కూరలు కలిపి వుడకేసిన అన్నం."

"వెజిటబుల్ బిర్యానీనా?"

"చిత్రాన్నం అంటారు దీన్ని"

"ఎంతయింది మొత్తం?"

"ఇరవై రూపాయలు"

"ఇరవై రూపాయలు కావాలా, ప్రాణాలు కావాలా?" అడిగాడు భిక్షపతి.

తెల్లబోయి చూసాడు అతను.

"ఇరవై కావాలంటే ఇచ్చి తర్వాత కాల్చేస్తాం

నిన్ను. అక్కరలేదంటే వెళ్ళిపో. ఏం ఇవ్వం. కావాలో, అక్కర లేదో తేల్చుకో ఇరవై రూపాయలు"

బస్‌లోంచి బయటికి గెంతి పరిగెత్తాడు అతను భయంగా. అతని జీవితంలో అలాంటి సంఘటన జరగ లేదు అప్పటిదాకా. దానికి తోడు పేపర్‌లో చూసాడు ఆ నలుగురి ముఖాలు అంత క్రితమే. భయిపడుతూనే వచ్చాడు అసలు.

"మరో చోట తినచ్చు. పోదాం ముందు ఇక్కడ నుంచి"

రాజారావు స్టీరింగ్ వీల్ ముందు కూర్చుని స్టార్ట్ చేసాడు ఇంజన్‌ని. రమణి గుండెలు కొట్టుకుంటు న్నాయి టైర్ కింద పడిందో, లేదో ఆ బాటిల్

బస్ కదిలింది ఏం కాలేదు టైర్‌కి అంటే టైర్ కింద పడలేదు. చిన్నగా నిట్టూర్చింది వెనక్కి తిరిగి డాక్టర్ వంక చూసి.

ఓ ఫర్లాంగు దూరం వెళ్ళాక పెద్ద శబ్దం విని పించింది 'ఢాం' అని. చటుక్కున బ్రేక్ వేసి ఆపాడు రాజారావు బస్‌ని, తల పూర్తిగా కిందకి వంచి.

"ఎవరికయినా దెబ్బ తగిలిందా?" అడిగాడు శివపతి ఖంగారుగా.

"పోలీసులు కాల్పులు మొదలు పెట్టారు" అరి చాడు ఇబ్బుల్.

"వెనకాల టైర్ బరస్ట్ అయింది" చెప్పాడు రాజా రావు కంగారుగా.

"టైర్ బరస్ట్ అయిందా?" అందరూ ఆశ్చర్యంతో ఒకరి మొహాలొకరు చూసుకున్నారు.

—[సశేషం]

ఈనెల జోక్స్

ఎ. కళ్యాణి.

క్రొత్తగా పర్ చేజింగ్ ఆఫీసర్‌గా చేరిన వ్యక్తికి, కంపెనీ మేనేజర్ వృత్తి సూక్ష్మాన్నిలా వివరించాడు.

"చూడూ! మన మేదైన కొనటానికి బజారు వెళ్ళామనుకో! వస్తువు ధర రూ. 10- అని సేల్సుమన్ చెప్పాడనుకో. మనం 8 రూపాయలకు బేరమాడతామని అతడనుకుంటాడు. కనీసం 6 రూపాయలైనా రావాలని అతని కోరిక. అంటే వస్తువు అసలు ధర 4 రూపాయలుంటుంది. అందువల్ల మనం ఆ వస్తువుని 2 రూపాయలకే అడగాలి."

X X X

'జూ'లో ఒక కొండముచ్చుకి డార్విన్ రచించిన

"థియరీ ఆఫ్ ఎవలుషన్" అభించింది. దాన్ని చదవగానే తోటి జంతువులను పిలచింది. "మీకీ విషయం తెలుసా? నా యజమాని నాకు తమ్ముడు." అంది సగర్వంగా.

X X X

డాక్టరుగారు వేటనుంచి తిరిగొచ్చారు "దేన్నీ చంపలేక పోయాను." అన్నారు భార్యతో.

"మీ ప్రాక్టీసు నిర్లక్ష్యం చేస్తే ఏమవుతుంది?" అంది భార్య.

X X X

ఒక రైతుకు బాగా పాడి ఉంది. తన కుటుంబా నికి సరిపోగా మిగిలిన వెన్నను పట్టణంలో ఓ వ్యాపారికి అమ్ముతూండేవాడు.

"నిన్న నీ విచ్చిన వెన్న బరువు తగ్గింది." అన్నాడు వ్యాపారి ఓ రోజు.

"అరె! అలాగా! నా కిలోరాయి కన్పించక మీ్వచ్చిన కిలో పంచదారను తూకానికి ఉపయో గించాను." అన్నాడు రైతు.

X X X

మేయర్:—పార్కునిండా ఇన్ని కాగితాలున్నా యేం? ఎప్పుడూ ఇన్ని లేవు

తోటమాలి:—నిన్న కమిషన్ గారు, పార్కులో కాగి తాలు పడేయవద్దని పిఛ్తి ఉన్న కరపత్రాలు పంచి పెట్టారు లెండి!

X X X

డిటెక్టివ్ సస్పెన్స్ టాక్సీలో వెడుతున్నాడు. హఠాత్తుగా టాక్సీ కంట్రోలు తప్పి పోయింది. విపరీత

మైన స్పీడులో పోవడం మొదలు పెట్టింది.

"ఏమైంది?" అన్నాడు సస్పెన్స్ కంగారుగా.

"ఏమో తెలియదు. కారు ఆపడం నా తరం కావటం లేదు."

"కనీసం ఆ మీటరన్నా ఆపవయ్యా!" అన్నాడు సస్పెన్స్ కోపంతో.

X X X

దట్టమైన మంచు పట్టి ఉండడంవల్ల దారి కనపడక స్టీమ్ బోట్‌ను నది మధ్యలో ఆపు చేశారు

"ఏమైంది? అడిగాడు ఒక ప్రయాణీకుడు.

"ముందు దారి కన్పించటంలేదు" అన్నాడు కెప్టెన్.

"పైన నక్షత్రాలు కన్పిస్తున్నాయిగా?"

"బాయిలర్ బద్దలైతే తప్ప, మనం అటువైపుకు పోము." అన్నాడు కెప్టెన్ తాపీగా.

X X X

రాజారావు ఒక ఫర్మ్‌లో ఆఫీసరుగా పని చేస్తున్నాడు. అతనికో దురలవాటుంది ఫైలులో ఏముందో చూడకుండానే సంతకం పెట్టేస్తాడు. అతని ఆఫీసులో వారందరూ కలిసి అతనికి బుద్ధి చెప్పడానికి నిశ్చయించుకున్నారు.

ఒక రోజు రాజారావుకు పోస్టులో ఓ ఉత్తరం వచ్చింది అందులో ఇలా ఉంది—

"శ్రీ రాజారావుగారు ఫైల్స్ చదవకుండానే సంతకం చేస్తుంటారు. అందుకు ఉదాహరణ ఈ ఉత్తరమే. భవిష్యత్తులోనైనా జాగ్రత్త చూపగలరని ఆశిస్తాము"

దాని క్రింద రాజారావు సంతకం ఉంది.

X X X

బావమరది తన రెయిన్ కోట్ ధరించటం చూసి బావగారికి కోపం వచ్చింది

"బావా! నా రెయిన్ కోట్ ఎందుకు తొడుక్కున్నావు?"

"ఏం చేయను బావా! అది తొడుక్కోపోతే నీ షర్టే తడసిపోతుంది."

X X X

డాక్టర్:—మీ వంట్లో జబ్బేం లేదు. కుడి కాలి నొప్పి కేవలం ముసలితనం వల్ల.

పేషంట్:—మరి నా ఎడమ కాలుకు అదే వయస్సు కదా! అది నెప్పి పెట్టడం లేదే!

X X X

భార్య:-ఏమండీ! ఈ త్రాగుడు మానండి! కనీసం నా కోసం!

భర్త:-నేను నీ కోసం త్రాగుతున్నానా? నీ కోసం మానటానికి.

X X X

పిచ్చాసుపత్రి డాక్టరు ఒక రోగిని పరీక్షిస్తున్నాడు.

"నువ్వెవరు?" అని అడిగాడు రోగిని.

"నేను అశోక చక్రవర్తిని."

"అలా అని ఎవరన్నారు?

"దేవుడే చెప్పాడు"

"అబద్ధం! నేను ఎప్పుడూ వాడితో అలా చెప్ప లేదు." కేక పెట్టాడు ప్రక్క గదిలో నున్న ఓ పేషంటు.

X

నగరంలో ఒక ముఖ్యమైన ప్రదేశంలో, ఒక

గుడ్డివాడు పెన్సిళ్ళు అమ్ముకునేవాడు. ఒక్కొక్క పెన్సిలు 20 పైసలు. రోజూ అనేక మంది అతని దగ్గర పెన్సిళ్ళు కొనేవారు. ఒక వ్యాపారస్థుడు అతని స్థితికి జాలిపడి రోజూ 20 పైసలు ఇచ్చి ఒక పెన్సిలు కూడా తీసుకోకుండానే వెళ్ళేవాడు.

ఇలా కొంత కాలం జరిగింది.

ఒకరోజు మామూలుగా 20 పైసలు ఇచ్చి వ్యాపారస్థుడు వెళ్ళిపోతుండగా గ్రుడ్డివాడు పిలిచాడు.

"రోజూ 20 పైసలు ఇచ్చి పెన్సిలు కొనకుండానే వెళ్ళిపోయేది మీరేగా?" అని అడిగాడు.

"అవును నేనే!"

"ఏం లేదు. ఈ రోజు నుంచి పెన్సిలు ధర 30 పైసలకు పెరిగింది" అన్నాడు గ్రుడ్డివాడు

X X X

డాక్టర్ :—మీరిలా ఆడవాళ్ళ వెంట తిరుగుతుంటే ఎక్కువ కాలం బ్రతకరు.

పేషంట్ :—నాకేం? ఉక్కు ముక్కలా ఉన్నాను.

డాక్టర్ :—అది కావచ్చు! కాని అందులో ఒకామె నా భార్య.

X X X

ఒక పేషంట్ హాస్పిటల్ లోని అందమైన నర్స్‌ను ప్రేమించాడు.

"నర్స్! నిన్ను నేను ప్రేమిస్తున్నాను. నాకి హాస్పిటల్ నుండి త్వరగా బయటపడాలని లేదు."

"మిమ్మల్ని డాక్టరు త్వరగా పంపరు లెండి. ఆయన నన్ను ప్రేమిస్తున్నారు. మీ ప్రేమను వెల్లడించ

డం ఆయన ఇప్పుడు మామారు కూశాము."

X X X

మేజర్:-హావల్దార్! మన కంపెనీలోని వెధవలంతా ఎక్కడకు తగలడ్డారు?

హావల్దార్:-నాకు తెలియదుసార్! మన మిద్దరమే మిగిలి ఉన్నాము.

X X X

మేనేజర్:-నీ పేరేమిటి?

మోహన్:-మొ... మొ.... మొ.... మోహన్

మేనేజర్:-షార్ట్‌గా "మోహన్" అని పిలుస్తాను.

X X X

చాలా శాంతమూర్తి అయిన చీఫ్ ఇంజనీర్ గారు హఠాత్తుగా మండి పడి, స్టెనో మీద కేకలు వేస్తుంటే, ఆఫీసులో అంతా ఆశ్చర్యంగా చూస్తున్నారు.

"ఏమైంది?" అని అడిగారు ఆ స్టెనో ఇవతలకు రాగానే.

తన చేతిలో ఉన్న టైపు చేసిన కాగితం చూపించింది స్టెనో.

ఆ కాగితం మీద ఎర్ర గీత ఉన్నచోట చూసిన వారికి నవ్వాగలేదు. చీఫ్ ఇంజనీర్, ధీఫ్ ఇంజనీర్ అని టైప్ చేయబడి ఉంది

X X X

సరస్వతి:-నా భర్త ఒక పెద్ద కంపెనీలో ఎఫిషియన్సీ ఎక్స్‌పర్ట్.

సీత:-ఎఫిషియన్సీ ఎక్స్‌పర్ట్ అంటే ఏం పని?

G. M. R. GUPTA CIRCULATION LIBRARY
102 Main Road, BANGALORE-2
Triumph

సరస్వతి:—అదే మనం చేస్తే "సాధింపు" అంటారు.

X X X

రి పేరుకోసం విమానాన్ని ఆపివేశారు. ఒక ప్రయాణికుడికి చాలా కోపం వచ్చి సరాసరి విమానాశ్రయం అధికారి దగ్గరకు వెళ్ళాడు

"ఈ ప్లేన్ టైమ్‌కు కదిలితే నేను మా ఇంట్లో ఉండేవాడిని."

"హోటల్‌లో ఉండండి ఈ రోజుకు. మీకు బస ఉచితంగా ఏర్పాటు చేస్తాము."

"హాయిగా భోజనం చేసేవాడిని."

మీల్ టికెట్ తీసిచ్చాడు ఆఫీసర్. "విమానాశ్రయం కాంటీన్‌లో భోజనం చేయండి."

"రాత్రికి మా ఆవిడతో సుఖంగా గడిపేవాడిని."

అంతే! తెల్లమొహం వేశాడు విమానాశ్రయం అధికారి.

*

మీకు తెలుసా?

1. ఒక పౌను తేనె తయారు చేయడానికి తేనె టీగలు సుమారు 12 లక్షల మైళ్ళు తిరగాలి. ఇది భూమి చుట్టుకొలతకు 5 రెట్లు.

2. 10 టేబుల్ స్పూనుల తేనె ఇచ్చే శక్తి 1.15 లీటర్ల పాలుగాని 1.6 కి. గ్రా. జున్నుగాని, 330 గ్రా. మాంసంగాని, 8 నారింజపండ్లుగాని, 10 గ్రుడ్లుగాని ఇచ్చే శక్తికి సమానం.

3. సూర్యుని కాంతి తీవ్రత, వెన్నెల కాంతి తీవ్రత కన్న 50,000 రెట్లు ఎక్కువ.

4. ఇండియాలో కల్తీ చేయటంలో బీహారుదే అగ్రతాంబూలం. ఆంధ్రప్రదేశ్‌ది 8 వ స్థానం. ఉత్తర ప్రదేశ్‌ది ఆఖరు స్థానం.

5. మన గుండె రోజూ దాదాపు 20,000 లీటర్ల రక్తాన్ని పంపు చేస్తుంది.

6. చిత్రాలలో మొట్టమొదటి ముద్దు దృశ్యం అమెరికాలో 1896 లో జాన్ రైస్, మేరీ ఇర్విన్‌ల మధ్య చిత్రీకరించారు. ఎంతో ఫార్వర్డ్ అని చెప్పబడే అమెరికాలోనే ఈ విషయం అప్పుడు పెద్ద సంచలనం కలిగించింది

7. బంగారం, వెండి, ప్లాటినమ్ ఇత్యాది లోహాలకు వాసన ఉందిట. కొంత బంగారాన్ని వాసన చూపి అల్సేషియన్ కుక్కను వదిలి పెడితే, రహస్యంగా దాచిన బంగారాన్ని కనుక్కోగలదు. ఈ విషయాన్ని సోవియట్ పరిశోధకుడు వాసిలీవ్ నిరూపించారు. తక్కిన రకాల కుక్కలకు కూడా రెండు వారాల ట్రెయినింగ్ ఇస్తే అవి ఇలానే లోహాలు, వాటి ఖనిజాలనూ పసిగట్టగలవట.

—ఎ. కళ్యాణి.

వాసవదత్త

R. GUPTA ...
1020 ...
Phone: 33170
...ATION LIBRARY
...ain Road
...NGALORE-21.
MTKS

Sriramapuram, Bangalore

అది సాయంత్రం నాలుగు గంటల సమయం. నీరెండ బంగారు కాంతులను వెదజల్లుతోంది. ఒక దృఢ కాయుడు ఆ బిల్డింగ్ ముందాగి కాంపౌండ్ వాల్ మీదుగా చూసేడు. అతను ఆరడుగుల రెండంగుళాల ఎత్తు ఉంటాడు. లాంగ్ కోట్, ఈవెనింగ్ కాప్ ధరించేడు.

కాంపౌండ్ వాల్ మీదుగా చూడగానే పచ్చగా కలకలలాడుతున్న తోట, రంగు రంగుల ఆకర్షణీయమైన పూల మొక్కలు, మధ్యగా నీటిని పైకి చిమ్ము తున్న ఫౌంటెన్ కనిపించేయి. తోటకు ముందుగా కాంపౌండ్ వాల్ నానుకుని చిన్న అవుట్ హౌస్ ఉంది.

గేట్ ని తెరుచుకుని సింహద్వారం ముందాగి, కాలింగ్ బెల్ నొక్కేడతను. బెల్ మ్రోగలేదు. బహుశా కరెంట్ లేదు కాబోలు.

ఈసారి అతను పిడికిలి బిగించి మెల్లగా తలుపు తట్టి నేమ్ ప్లేట్ వైపు చూసేడు.

డాక్టర్ రాజశేఖర్, ఎమ్. డి. డి. సి. హెచ్. (చిల్డ్రన్ స్పెషలిస్ట్) అని ఉంది.

తలుపు తెరచుకుని బయటికి వచ్చిన యువకుడు ఆ అపరచితుని ఎగాదిగా పరిశీలించి "ఎవరు కావాలి" అని ప్రశ్నించేడు.

"మీరు డాక్టర్ రాజశేఖర్ అనుకుంటాను" అన్నాడతను.

"అవును. మీ పేరు" అడిగాడు యువకుడు. లాంగ్ కోట్ వ్యక్తి పర్స్ తెరచి విజిటింగ్ కార్డుని తీసి రాజశేఖర్ కిచ్చేడు.

విజిటింగ్ కార్డ్ని చూడగానే అతని కళ్లు క్షణ కాలం చిట్లించేయి. మరుక్షణంలో పెదవులు చిరునవ్వుని చిందించేయి.

"ఓ. మీరు ప్రొఫెసర్ వామ్. కమింగ్ ఫ్రమ్ స్పెషల్ బ్రాంచ్. రండి ప్రొఫెసర్. లోనికి వెళ్లి మాట్లాడుకుందాము" అంటూ ఆహ్వానించేడు.

అతన్ని అనుసరిస్తూ ప్రొఫెసర్ వామ్ లోనికి నడిచేరు.

డాక్టర్ రాజశేఖరం పాతికేండ్ల యువకుడు.స్ఫుర ద్రూపి. ఆకర్షణీయమైన రూపం. ఎల్లప్పుడూ చిరునవ్వు చిందించే ముఖం.

అతని క్లినిక్ అంతా కలిపి మూడుగదులు. మొట్ట మొదటి గది విజిటర్స్ రూమ్. సాయంత్రం ఆరు గంటలకి గాని క్లినిక్ని తెరవని కారణం చేత పేషంట్స ఎవరూ రాలేదు. మధ్య గది డిస్పెన్సరీ. చివరి గదిలో డాక్టర్ విశ్రాంతి తీసుకుంటాడు.

డిస్పెన్సరీలోకి అడుగు పెట్టగానే రక రకాల మందుల వాసన, ఫినైల్‌తో వాష్ చేసినందువలన ఒక రకమైన హాస్పిటల్ వాతావరణం కమ్ముకుంటుంది.

"కూర్చోండి ప్రొఫెసర్. ఏం తీసుకుంటారు" అడిగాడు రాజశేఖర్.

"నో, థాంక్స్. నేనొక అవసరమయిన పని మీద వచ్చేను మీ సహాయం కావాలి" అన్నారు ప్రొఫెసర్ వామ్.

ఏమిటి-అన్నట్లు ప్రశ్నించేయి రాజశేఖరం కళ్లు.

ప్రొఫెసర్ కోట్ జేబులో నుండి ఒక కవరు తీసి అందులో నుండి ఒక దళసరి కాగితం తీసేరు. తెల్లని

మిల మిల లాడుతున్న కాగితం పై ఏవేవో బొమ్మలు గీసి ,ఉన్నాయి.

"అంతా గజిబిజిగా ఉంది ప్రొఫెసర్" అన్నాడు. రాజశేఖర్

ప్రొఫేసర్ పైప్‌తో పొగాకు నింపుతూ కాగితాన్ని తట్టి "ఆ కాగితాన్ని చూసేరుగా డాక్టర్" అన్నారు

"యస్!" అన్నాడు శేఖర్.

"ఆ కాగితంని నోట్లు ముద్రించేందుకు ఉపయోగిస్తారు" అన్నాడు ప్రొఫెసర్ పైప్ ముట్టిస్తూ

కాసేపు ఎవరూ మాట్లాడలేదు. శేఖర్ టేబుల్ మీద ఉన్న కాలింగ్ బజర్‌ని మునివ్రేళ్ళతో తట్టుతూ ఆలోచించ సాగేడు.

"ఈ మధ్య పిటీలో దొంగనోట్లు రవాణా మొదలయింది. దాని గురించి నెల రోజులుగా పరిశోధన జరుగుతోంది. ఆ విషయమై నేను బాంక్స్ చుట్టూ తిరుగుతున్నాము" అంటూ శేఖర్‌ని చూసేరు ప్రొఫేసర్.

వింటున్నట్లు తలూపేడు శేఖర్ "మొన్న కాంటినెంటల్ బాంక్‌కి రెండు పది రూపాయల నోట్లకట్టలు వచ్చేయి. ఆ రెండు కట్టల్ని నేను చూడడం తటస్థించింది. రెండు కట్టల పైన ఉన్న మీద నోట్లు రెండూ ఒకే నంబర్‌వి. నాకు అనుమానం కలిగి కట్టల్ని తెరిచేను. అన్ని నోట్లు ఒకే నంబర్‌వి." అన్నాడు ప్రొఫెసర్.

"అయితే అవి నకిలీవా?" రాజశేఖర్ అడిగేడు.

"అందుకు సందేహం లేదు. నోట్లు ముద్రించేందుకు ఉపయోగించిన బ్లాక్ మీద ఏదో ఒకటే నంబర్ చెక్కి ఉంటుంది. అందువలన నకిలీ నోట్లు అన్నీ ఒకే నంబర్‌విగా

అచ్చు అయ్యేయి." అన్నారు ప్రొఫెసర్ పొగ పీలుస్తూ.

"చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంది. చెప్పండి" అన్నాడు రాజశేఖర్ ఉత్సాహంగా.

"ఈ వీధిలో ఒక పోస్టాఫీసు, స్కూల్, హాస్పటల్ మీరుంటున్న బిల్డింగ్ మాత్రమే ఉన్నాయి. మిగతావన్నీ దుకాణాలు, ఆఫీసులు"

తలాడించేడు రాజశేఖర్.

"ఈ కవరు మీద పోస్టల్ ముద్రని చూసేరా డాక్టర్. ప్రతి కవరు మీద రెండు పోస్టల్ ముద్ర లుంటాయి. ఒకటి ఉత్తరం పోస్ట్ చేయబడిన ప్రాంతంది. రెండవది డిస్పాచ్ చేయబడవలసిన ప్రదేశంది. ఈ కవరు మీద రెండుముద్రలు ఒకేపోస్టాఫీసువి." అన్నారు ప్రొఫెసర్.

"అంటే ఎవరో ఉత్తరాన్ని ఈ పోస్టాఫీస్‌లో వేసేరు. తిరిగి ఇదే పోస్టాఫీసు నుండి అది డిస్పాచ్ చేయ్యబడిందన్న మాట" రాజశేఖర్ అన్నాడు.

"కరెక్ట్" అన్నారు వామ్.

ఉత్సాహంగా ఈలవేసి, టేబిల్ మీదున్న కాలింగ్ బజర్‌ని నొక్కేడు శేఖర్. గంట గణగణ మోగడంతో ఆఫీస్ బోయ్ లోనికి వచ్చేడు.

"పీచ్ మల్బా, జీడి పప్పు, రెండు బోర్నవిటా తీసుకురా" ఆర్డరిచ్చేడు రాజశేఖర్.

కొద్ది క్షణాల్లో ఫలహారాలు ముందుకొచ్చేయి.

"తీసుకోండి ప్రొఫెసర్" శేఖర్ పీచ్ మల్బా ప్లేట్‌ని వామ్ కందించేడు.

ప్రొఫెసర్ స్పూన్‌తో పీచ్ మల్బా తీసుకుని "మీ సహాయం కావాలి డాక్టర్. ఈ యింట్లో మీరు కాక ఇంకా ఎంత మంది ఉంటున్నారు" అడిగేరు

"దాదాపు డజన్ మంది ఉంటున్నారు అందరూ ఉద్యోగస్థులు మేడ మీద భాగమంతా అద్దె కిచ్చేరు" అన్నాడు శేఖర్.

"ఉత్తరం ఈ పోస్టాఫీసు నుండి వచ్చింది. అందు వలన మొకటి ప్రయత్నంగా ఈ వీధిని గాలిస్తున్నాను. ఈ ఒక్క బిల్డింగ్ మాత్రమే వాసయోగ్యమయినది. ఈ ఉత్తరాన్ని యీ బిల్డింగ్‌లోని వారెవరో పోస్ట్ చేసేరని ఊహ" అన్నాడు ప్రొఫెసర్.

"అందరూ ఆఫీసులకి వెళ్ళేరు ప్రొఫెసర్. సాయంత్రం ఆరు గంటల వరకు ఎవరూ రారు" అన్నాడు రాజ శేఖర్.

ఇద్దరూ కొంత సేపు మౌనంగా ఉండి పోయేరు. కిటికీలో నుండి సూర్యుని బంగారు కిరణాలు టేబుల్ మీద పడి ప్రతిఫలిస్తున్నాయి టేబుల్ మీద ఒక మూల టెలిఫోన్, ఇంక్ స్టాండ్, కొన్ని కాగితాలు ఉన్నాయి. పేపర్ వెయిట్‌గా ఉపయోగించ బడుతున్న కాలింగ్ బజర్ మీద నీరెండ కాంతులు పరావర్తనం చెందు తున్నాయి.

ప్లేటులో ఉన్న వేడి వేడి కారపు జీడిపప్పు నుండి కమ్మని నేతి వాసన గుబాళిస్తోంది. -

టిఫిన్ పూర్తి కాగానే శేఖర్ కాలింగ్ బజర్ నొక్కేడు. అది ఎందుచేతనో మ్రోగలేదు. అతడు విసుక్కుని కాలింగ్ బజర్‌కి కీ యిచ్చి తిరిగి మ్రోగించేడు. ఈసారి బెల్ మ్రోగింది. ఆఫీస్ బాయ్ లోనికి వచ్చేడు.

"మంచి నీళ్ళు తీసుకురా" అన్నాడు శేఖర్. తిరిగి బెల్‌కి కీ యిస్తూ.

బోయ్ మంచి నీళ్ళు తెచ్చి యిచ్చాడు.

"ప్రొఫెసర్ ఏదీ ఆ ఉత్తరాన్ని ఇలా ఇవ్వండి" అని అడిగాడు శేఖర్.

ప్రొఫెసర్ ఆ కవర్ని శేఖర్ కి ఇచ్చేడు. శేఖర్ ఆ కాగితాన్ని మరోసారి పరీక్షగా చూసేడు. కొన్ని క్షణాలసేపు ఏదేక దీక్షగా పరిశీలించి తలాడించేడు. "నాకేమీ అంతు పట్టడం లేదు. దీనిలో బొమ్మలు రెండు వరుసలుగా గీసి వున్నాయి క్రింది వరుసలో ఒక కిరీటం, దాని ప్రక్కనే చిన్న పాము బొమ్మ, ఒక మనిషి తల, కపాలం, ఒక సుత్తి, ఒక బొమికి, మరో కపాలం ఉన్నాయి. దీని అర్థం మీకేమైన తెలిసిందా?"

"బహుశా, అవి కోడ్ లో వ్రాసిన అక్షరాలు అని నా ఊహ" అన్నారు నామ్

"కావచ్చును పై వరుసలో కూడా ఇంగ్లీషులో 'సి' అని వ్రాసి దాని ప్రక్కనే బాణం గుర్తు ఉంది. దాని ప్రక్కన ఓడబొమ్మ గీసి,మళ్ళీ బాణం గుర్తు ఉంది. ఆ తర్వాత వరుసగా కిరీటం, పాము, మనిషి తలలు రెండు, ఒక కపాలం వున్నాయి."

ప్రొఫెసర్ మౌనంగా పైప్ పీల్చ సాగేరు. కరెంట్ లేనందు వలన సీలింగ్ ఫాన్ తిరగడం లేదు. ఉక్క పోస్తోంది. గది వెచ్చగా ఉంది.

"ఉండండి ప్రొఫెసర్. చల్లని ఆరంజ్ జ్యూస్ తెస్తాను." అంటూ ముందు గదిలోకి వెళ్లేడు శేఖర్.

ప్రొఫెసర్ దీక్షగా కవర్ ని, అందులోని ఉత్తరాన్ని చూడ సాగేరు.

ఇంతలో బయట బెల్ మ్రోగింది.

"ఉండండి ప్రొఫెసర్. బయట పోస్ట్మాన్ వచ్చేడు. రెండు నిముషాల్లో వస్తాను" అంటూ

వెళ్ళారు శేఖర్.

టేబుల్ మీదున్న అలారం క్లాక్ టిక్, టిక్ మంటూ క్షణాల్ని లెక్క పెడుతుంది.

మేడ పై భాగం నుండి చెవులు చిల్లులు పడే చావు కేక వినిపించింది.

అంతలో, "వెంటనే రండి ప్రొఫెసర్" అంటూ శేఖర్ అరిచేడు.

ప్రొఫెసర్ గబ, గబ మెట్లు ఎక్కి పైకి వెళ్లేరు. పై భాగంలో ఒక గది మినహా మిగతా అన్నిటికి తాళాలు వేసి ఉన్నాయి.

ఆ గది ముందు శేఖర్ నిలబడి ఉన్నాడు. అతని చేతిలో అప్పుడే పోస్ట్‌లో వచ్చిన ఉత్తరాలు ఉన్నాయి.

"ప్రొఫెసర్ ఈ రూమ్‌లో వ్యక్తిని ఎవరో పొడిచి చంపేరు" అన్నాడు శేఖర్.

ప్రొఫెసర్, లోనికి వెళ్ళేరు. గదిలో ఉన్న శవం గుండెల్లో పిడి చాకు దిగబడి ఉంది. హృదయానికి రెండంగుళాల క్రిందుగా చాకు దిగింది. ఇంకా రక్తం బయటకి ఎగతన్నుతూ వస్తోంది. గదికి ఉన్న ఒకే ఒక కిటికీ తెరచి ఉంది. ప్రొఫెసర్ చటుక్కున కిటికీ వద్దకి వెళ్ళి తొంగి చూసేరు. ఏదో కారు రోడ్డు మలుపు తిరుగుతూ కనిపించింది.

"వెంటనే పోలీసులకి ఫోన్ చెయ్యాలి" అన్నారు ప్రొఫెసర్.

"క్రింద నా ఆఫీస్‌లో ఉంది" అన్నాడు శేఖర్.

రూమ్ అంతా బట్టలు చిందర వందరగా పడి ఉన్నాయి. హతుడి ఒంటి మీద చారల పైజామా, ఫుల్ స్లీవ్స్ షర్ట్ ఉన్నాయి. అతడి వయస్సు నలభై రెండు

పళ్లింటుంది. నెరసిన వెంట్రుకలు, గుబురుగా ఉన్న కను బొమలు, గడ్డం మీద ఒక గాటు ఉన్నాయి.

అతని శరీరం ఇంకా వెచ్చగా ఉంది. హత్య జరిగి కొద్ది నిముషాల కంటె హెచ్చు కాలేదు.

"ఇతడేం చేస్తూంటాడు?"

"మార్నింగ్ స్టార్ పేపర్‌కి అసిస్టెంట్ ఎడిటర్. స్పోర్ట్స్ సెక్షన్, పజిల్స్ అన్నీ రాస్తూ ఉంటాడు" చెప్పేడు శేఖర్.

"పేరు?"

"నాగభూషణం"

ప్రొఫెసర్ గదంతా కలయ జూచేరు. ఒక మూలగా రెండు ట్రంక్‌లు ఉన్నాయి.

'చూసేరా ప్రొఫెసర్. ఇతడు చనిపోతూ ఏదో రాశేడు" అన్నాడు శేఖర్.

హతుడి కుడి చేయి చూపుడు వ్రేలు మడచి ఉంది.

నేల మీద రక్తంతో అక్షరాలు వ్రాసి ఉన్నాయి.

C—M T K S

చివరి అక్షరం రాస్తూండగా ప్రాణం పోయి ఉండాలి. సగం మాత్రమే రాసి ఉంది.

ప్రొఫెసర్ హతుడి జేబులు వెదికేరు. కొద్ది చిల్లర, రెండు ఆస్ప్రిన్ మాత్రలు తప్ప ఇంకేమీ లేవు.

హేంగర్‌కి తగిలించిన కోటు జేబులో తాళం చెవుల గుత్తి, కొంత డబ్బు, ఏవో రసీదులు ఉన్నాయి.

ప్రొఫెసర్ కళ్లు మూలనున్న పెట్టె మీద పడ్డాయి. ట్రంక్ పెట్టె మీద రక్తం మరక ఉంది.

ఆయన దాని మూత తెరచి చూసేరు.

డార్లింగ్-ఇదే డైమండ్ నెక్లెసని నువ్ నమ్మకపోతే- వాపసిచ్చేసి, ఆ పాతిక- రూపాయలు పట్టుకొచ్చేస్తాను!

EMERGENCY

ఆ పెట్టెలో రెండు పుస్తకాలు, ఒక కాగితంతో చేసిన పడవ మాత్రం ఉన్నాయి.

కాగితం పడవ మీద రక్తపు మరకలు ఉన్నాయి.

"నాగభూషణం చనిపోతూ చిన్నపిల్లలు తయారు చేసే పడవ తయారు చేసి చనిపోయేడు."

"చాలా చిత్రంగా ఉంది'' అన్నాడు శేఖర్.

"అవును హాతుడి చూపుడు వేలు దేనినో నిర్దేశిస్తోంది.'' అన్నారు వామ్.

"ఆ అక్షరాల అర్థం ఏమిటి? కాగితపు పడవ ఎందుకు తయారు చేసేడు'' అన్నాడు శేఖర్.

''నాగభూషణం ఆ ఉత్తరాన్ని నాకు పోస్ట్ చేసేడు. అతను చెప్పలేకపోయే రహస్యం అతని తోటే అంతమయింది.'' అన్నారు ప్రొఫెసర్.

"పదండి. క్రిందికి వెళ్లి పోలీసులకి ఫోన్ చేద్దాం" అన్నాడు శేఖర్.

"నాగభూషణం చేసే పని ఏమిటి?"

"అసిస్టెంట్ ఎడిటర్"

''అతడు పేపర్లో వచ్చే పజిల్స్‌ని తయారు చేసేవాడు. అవునా?"

అవునన్నట్లు తలూపేడు శేఖర్.

''అయితే చనిపోతూ కూడా పజిల్స్ చేయడం మరిచి పోలేదు. అతని పజిల్ అర్థమయిందా డాక్టర్?''

"లేదు ప్రొఫేసర్." పెదవి విరిచేడు శేఖర్.

"హాతుడు చూపుడు వేలుతో చూపించేడు. తెలుసా?"

"అవును. కాని దేనిని?''

"C—M T K S. అంటే 'సీ ఎమ్ టీ కేస్"

"అంటే!" అడిగాడు శేఖర్.

"సి ఎంప్టీ కేస్"

శేఖర్ ముఖంలో ఆశ్చర్యం ద్యోతక మయింది.

"అంటే! ప్రొఫేసర్! ఖాళీ ట్రంక్‌లో చూడమని అర్థం."

"కరెక్ట్." అన్నారు ప్రొఫెసర్.

"నాగభూషణం కోటు జేబులో ఈ డైరీ దొరికింది. పదండి డాక్టర్ క్రిందికి వెళ్దాం. ఈ డైరీలో కోడ్‌కి గల అంతరార్థం తెలియజేసే విషయం ఉంటుందేమో చూద్దాం" అరువుతూ క్రిందికి నడిచేరు.

"చూడండి డాక్టర్! ఈ కోడ్‌లో కొన్ని బొమ్మలున్నాయి. వాటి ముందు 'C' వ్రాసి ఉంది. అంటే దేనినో చూడమని అర్థం" అన్నారు ప్రొఫెసర్ ఆఫీసులోకి అడుగు పెడుతూ.

"అవును ప్రొఫెసర్ నాగభూషణం ప్రతి ఆదివారం పేపర్లో బొమ్మల పజిల్స ప్రకటించేవాడు"

"వాటిని రిబస్ అంటారు. రిబస్ అంటే బొమ్మల పజిల్ అని అర్థం". ఈ బొమ్మలు ఏవో అక్షరాలకి గుర్తులు" అన్నారు ప్రొఫెసర్, హతుడి డైరీ పేజీలు తిప్పుతూ.

మొట్ట మొదటి పేజీ మీద నాగభూషణం పేరు పెద్ద అక్షరాలలో నగిషీలుగా రాసి ఉంది.

"నాగభూషణంకు అక్షరాలని బొమ్మలుగా వ్రాసే అలవాటుంది" అన్నారు వామ్.

"అవును. U అక్షరాన్ని పాములా వ్రాసేడు అన్నాడు శేఖర్.

"కవర్‌తో పంపిన కోడ్‌లో పాము బొమ్మ ఉంది"

అన్నారు వామ్

"అంటే కిరీటం బొమ్మకి కూడా ఏదో అక్షరం ఉంది." అన్నాడు శేఖర్.

"మొదటి అయిదు అక్షరాలతో వచ్చేమాటకి కిరీటం అని అర్థం వచ్చే మాట ఏమిటి?" స్వగతంగా అన్నారు వామ్.

"క్రౌన్, CROWN. కాని వాటిలో U లేదు." అన్నాడు.

"క్వీన్ అనే మాట వాడితే రెండవ అక్షరం U వస్తుంది. అంటే కిరీటాన్ని Q గా ఉపయోగించేడు. రెండవ మాట ఏడు అక్షరాలది. అందులో కూడా Q ఉంది." అన్నారు వామ్.

"రెండు మాటలకి చివర మనిషి తల ఉంది. అంటే రెండింటి చివర N ఉంది" అన్నాడు శేఖరం "E కూడా రెండుమాటలలో వుంది. మొదటి 3 అక్షరాలూ రెండింటిలో ఒకటే. రెండవ మాటలో నాలుగవ అక్షరం N. అంటే ఇప్పటి వరకు QUEEN QUEN-N అని తేలింది. దీని అర్థం ఏమిటి.

"చూడండి డాక్టర్. ఖాళీ ట్రంక్ పెట్టెలో రెండు పుస్తకాలున్నాయి. వాటిని తెస్తారా?'' అన్నారు వామ్ సడన్‌గా.

శేఖర్ తలూపి బయటికి వెళ్ళేడు.

ప్రొఫెసర్ వామ్ కిటికీ వద్ద నిలబడి బయటకు చూడ సాగేరు. ఎవరుగా సైకిళ్ళు, రిక్షాలు రోడ్డు మీద తిరుగుతున్నాయి. ఎదురుగా ఉన్న ఎలక్ట్రిక్ స్తంభం మీద వైర్‌మాన్ తీగెల్ని సరి చేస్తున్నాడు.

ప్రొఫెసర్ వామ్ చటుక్కున ఫోన్ ఎత్తి ఏదో అడిగి, తృప్తిగా రిసీవర్ దించేరు.

డిస్పెన్సరీ అంతటా కలయ జూచేరు. టేబుల్స్ మీద రకరకాల మెడిసిన్స్ వరుసగా తీర్చి దిద్ది ఉన్నాయి. చాలా నీటయిన మనిషి శేఖర్ అనుకున్నారు ప్రొఫెసర్. నేల మీద టైల్స్ తళ, తళ మెరుస్తున్నాయి.

మెడిసన్స్ ఉంచిన టేబుల్‌కి దగ్గరగా వెళ్ళి చూసేరు. సీసాలపై మూతల్ని వ్రేలితో తుడిచేరు. వాటి మీద ధూళి పొర పేరుకుని ఉంది. "వెరీ కేర్ లెస్! నీట్ నెస్ కొంత లోపించింది'' అన్నాడు స్వగతంగా.

టేబుల్ మీద ఉన్న కాలింగ్ బెల్‌ని వ్రేలితో నొక్కేరు. అది మ్రోగలేదు. అఫీసులో ఉన్న బెల్ మాదిరిగానే దీనికి కూడా ఒకసారి మ్రోగించగానే స్ప్రింగ్‌కి తిరిగి కీ యివ్వాలి. కీ యిచ్చి మ్రోగించారు వామ్. ఈసారి కాలింగ్ బెల్ మ్రోగింది. దానిని తిరిగి యథాస్థానంలో ఉంచి ఆఫీసు గదిలోనికి వచ్చి టేబుల్ దగ్గర కూర్చుని శేఖర్ కోసం ఎదురు చూడ సాగేరు.

మెట్ల మీద శేఖర్ వస్తున్న అడుగుల శబ్దం అయింది. ప్రొఫెసర్ మరోసారి కవర్ తెరిచి చూసేరు. టేబుల్ సొరుగు తెరిచి ఓ నిముషం చూచి తిరిగి సొరుగుని మూసి వేసేరు, ఇంతలో శేఖర్ లోనికి వచ్చేడు.

''ఇదిగో ప్రొఫెసర్ ఆ పుస్తకాలు''

ఒక పుస్తకం రైల్వే టైమ్ టేబుల్. రెండవది షిప్స్ రాక పోకల్ని తెలిపే గైడ్.

రెండవ పుస్తకాన్ని తీసుకుని టేబుల్ మీద ఉంచేరు వామ్. పుస్తకాన్ని టేబుల్ మీద నిలువుగా

ఉంచి, రెండు అరిచేతుల మధ్య పట్టుకుని పుస్తకాన్ని తెరిచేరు. పుస్తకం బాగా నలిగిన ఒక చోట తెరచుకుంది.

"చూడండి డాక్టర్. పజిల్‌లో ఉన్న మొట్టమొదటి బొమ్మ ఏమిటో తెలుసా? షిప్. ట్రంక్ కేస్‌లో దొరికినది కాగితపు పడవ. ఈ గైడ్‌లో ఉన్న షిప్స్ పేర్లు చదవండి" అన్నారు. శేఖర్ చదవ సాగేడు.

"మెగాంటిక్, జలఉష, జలకన్య, క్వీన్ క్వెంటిన్ ......" ఆగిపోయేడు.

"ప్రొఫెసర్ ఇదిగో దొరికింది. QUEEN QUENTIN అనే షిప్ ఉంది." అన్నాడు శేఖర్ ఉత్సాహంగా.

"క్వీన్ క్వెంటిన్‌లో దొంగనోట్లు నింపిన బాక్స్‌లు, ముద్రించే మెషీన్‌లు ఉన్నాయి అని ఈడైరీలో ఉంది అదీ కాక మీ పేరుతో తయారయిన పాస్‌పోర్ట్ ఈ సొరుగులో ఉంది. డాక్టర్, మీరు చేసిన పెద్ద తప్పు ఏమిటంటే, మెడిసిన్స్ బాటిల్స్ మీరు క్లీన్ చెయ్యలేదు. వాటి మీద ధూళి పేరుకుని ఉంది. వాటిని వాడుతూ ఉంటే ధూళి ఉండదు అదీకాక అక్కడ ఉన్న కాలింగ్ బెల్‌కి మీరు కీ ఇవ్వలేదు. దాన్ని ఒకసారి ప్రయోగించి, మీరు పోస్ట్‌మాన్ వచ్చేడంటూ, మేడ మీదికి పరుగెత్తారు. నాగభూషణాన్ని చంపి తిరిగి కిందికి వచ్చి నన్ను పిలిచేరు. కాని ఒక సంగతి మీరు గమనించలేదు. సాయంత్రం నాలుగు గంటల నుండి కరెంట్ లేదన్న సంగతి. నేను ఫోన్ చేసి కనుక్కున్నాను. మీ చేతిలో ఆ సమయాన ఉన్నవి మొన్న వచ్చిన ఉత్తరాలు," అంటూ శేఖర్ ముఖం లోకి చూసేరు ప్రొఫెసర్ వామ్.

శేఖర్ ముఖం తెల్లగా పాలి పోయింది.

"ఈ రూమ్ దాటి బయటకి పోవద్దు డాక్టర్. కాస్సేపటిలో పోలీసులు వస్తారు. మరో సంగతి నాగ భూషణం ఆఖరి వజీల్ లో ఉపయోగించిన కిరీటం రాజుది. క్వీన్ ఉపయోగించే కిరీటం ముళ్లు ముళ్లుగా ఉంటుంది. రాజు కిరీటం అంటే అనుమానితుడి పేరు రాజుతో మొదలవుతుంది."

రాజశేఖర్ పెదాలు వణుకుతున్నాయి.

ప్రొఫెసర్ వీధిలోకి అడుగు పెట్టి ద్వారం వద్ద నిలబడ్డారు. కొద్ది క్షణాల తర్వాత ఢామ్మని పిస్టల్ ప్రేలిన శబ్దం వినిపించింది.

"ఆత్మహత్య చేసుకున్నాడు. పూర్ ఫెలో" అనుకుంటూ ప్రొఫెసర్ డైరీని పక్కనే ఉన్న చెత్త కుండీలో గిరవాటు వేసేరు ఎందుకంటే డైరీలో ఏమీ వ్రాసి లేదు.

ప్రొఫెసర్ శామ్ రోడ్డు మీదికి అడుగు పెట్టేరు. ఎదురుగా ఎలక్ట్రిక్ పోల్ నుండి వైర్‌మాన్ దిగేడు. దీపాలు వెలిగేయి.

ఒకామె బట్టలూడదీసుకుని నగ్నంగా కోర్టు హాలులోకి ప్రవేశించేసరికి అందరూ విస్తుపోయారు! గుడ్లప్పగించి చూస్తూ తలో రకంగా ఆలోచించసాగారు!

చివరికి జడ్జీగారు తేరుకుని "ఏమ్మా! కోర్టులోకి నగ్నంగా రావచ్చా? తప్పుకదూ?" అని మందలించగా ఆమె "అయ్యో! కోర్టుకు చెవులేగాని కళ్ళు లేవని, అంటూంటారు కదా?" అందామె విస్తుపోతూ!

—కె. పురుషోత్తం పాత్రో, విశాఖపట్నం

హమేషా హంగామా

వింతమనుషులు ?

రచన: న్యూటన్.

ఎయిర్ హోస్టెస్ అందరినీ మరొకమారు హెచ్చరించింది. అందరూ తమ బెల్టులు సరిగ్గా ఉన్నవీ, లేనివీ చూసుకున్నారు. మరొక అయిదు నిమిషాల అనంతరం జెట్ ప్లేన్ రన్–వే పై బయలు దేరింది.

ఆ విమానంలో దాదాపు అరవై సీట్లున్నాయి. అందులో రక రకాల వ్యక్తులున్నారు, మంత్రులు, వర్తకులు, దంపతులు, యువకులు, వృద్ధులు, స్త్రీలు, పిల్లలు, రకరకాల అలంకరణాలతో మెరసి పోతున్నారు.

సుమారు గంటన్నర గడిచింది. బెంగుళూరు నుండి బయలు దేరిన విమానం హైదరాబాద్‌లో ఆగింది. అక్కడ ఇద్దరు యువకులు, ఇద్దరూ ఎర్రటి డ్రస్ ధరించి ఎక్కారు కొలదిసేపటికి జెట్ ప్లేన్ తిరిగి బయలు దేరింది. ఎయిర్ హోస్టెస్ అందరిని పలకరిస్తూ ఏమేమి, ఎవరెవరికి కావాలో కనుక్కొంటుంది.

ఒక మూలగా కిటికి ప్రక్కనే కూర్చున్న మంత్రివర్యుడు. తమ విదేశాలలో దర్శించ బోయే విచిత్రాలనొకసారి మననం చేసుకుంటున్నాడు. ఒకానొక నాటి మంత్రి తననుభవించిన భోగభాగ్యాలు తలుచుకొని, ఈ సారి మంత్రి కావడానికి ఏమేమి చేయాలో ఆలో

చిస్తున్నాడు.

కొత్తగా పెళ్ళయిన ఆ దంపతులు ఏమిటో చెప్పుకుని నవ్వుకుంటున్నారు. కిటికిలో గుండా చూపిస్తూ, దాటిపోయే పట్టణాలను, కొండలను గురించి వర్ణిస్తున్నాడు భర్త. ఆ లలనామణి ఊరికే తోల్లు సిగ్గు పడిపోతోంది.

తమ ముందు కూర్చున్న క్రొత్త దంపతులను చూచి, తమకు కొత్తగా పెళ్ళయిన రోజుల్ని తలుచుకుంటు, ఒకరి వేపొకరు ఆప్యాయంగా చూసుకుంటున్నారిరువురు దంపతులు వారి పిల్లలు వారి నవ్వులాగే ఉత్సాహంగా ఉన్నారు.

కిటికీ ప్రక్కనే కూర్చున్న మరో ఇంజనీర్, మధ్యలో కన్పిస్తున్న చిన్న చిన్న కాలవలను, నదులను చూస్తు, వంతెనలు. ఎలాకట్టాలో, దానికి ఎంత వ్యయ మవుతుందో ఆలోచిస్తున్నాడు. ఆయన వెనక కూర్చున్న ఓ కంట్రాక్టరు సరిగ్గా అదే సమయానికి, ఆ వంతెనకు ఎంత టెండరు పెట్టాలో ఆలోచిస్తున్నాడు. సిమెంటును, ఇసుకను ఎన్నిపాళ్ళలో కలిపితే తనకు ఎన్ని రెట్లు లాభం వస్తుందో అంచనా వేసు కుంటున్నాడు. ఆయన ప్రక్కనే కూర్చున్న సేఠ్ జీ వడ్డీలను ఎలా రాబట్టు కోవాలో ఆలోచిస్తున్నాడు

ఇహ అటువైపు వరుసలో కూర్చున్న యువతి, తనను గమనించక కబుర్లు చెప్పుకుంటున్న ఆ అబ్బాయిలను తన వైపుకు ఎలా ఆకర్షించాలో ప్రాక్టీసు చేస్తుంది.

వారి వెనుక కూర్చున్న ముసలాయన వేదాంతాన్ని నెమరు వేసుకుంటూ "విమానం మధ్యలో కూలిపోతే?

"ఇంజన్ ఆగిపోతే?", "పైలట్ గుండె ఆగిపోతే?" ఇత్యాది ప్రశ్నలకు వేదాంత పరంగా జవాబులు ఎలా ఇవ్వాలో ఆలోచిస్తున్నాడు.

ఆయన ప్రక్కన కూర్చున్న మరోయువకుడు కాస్సేపు తనముందున్న యువతి వంక కన్నార్పకుండా, చూసి, బోరుకొట్టిందేమో, జేమ్స్‌బాండ్ నవలొకటి తీసుకున్నాడు చేతిలోకి.

అతని వెనుకమున్న సినిమా డైరెక్టర్ కిటికీలో కనబడుతున్న లొకేషన్స్ చూస్తు, అక్కడేయే సీన్లు పిక్చరైజు చేస్తే బాగుంటుందో అంచనా వేస్తున్నాడు. ఆయన ప్రక్కనే కూర్చున్న సినిమా తార, తను వేసుకున్న లిప్‌స్టిక్, జాగ్రత్తగా ఉందో లేదో మాటి మాటికి అద్దంలో చూసుకుంటుంది. మనసులో నల్లధనాన్ని ఎక్కడెక్కడ దాచాలో ఆలోచిస్తూంది.

ఉన్నట్టుండి డైరెక్టరు చెయ్యి సినిమాతార ఒళ్లో పడింది. ఆమె గమనించింది. కాని తనకి అవకాశం. మామూలు అవకాశం కాదు. గోల్డెన్ అపర్చ్యూనిటి! డైరెక్టర్ తన బుట్టలో పడితే, సైడ్ హీరోయిన్ కాస్త, హీరోయిన్ అయిపోవచ్చును.

ఇలా రకరకాలుగా ఆలోచిస్తున్నారు ఎవరికి వారే. ఇంతలో ఎర్రనూట్లు లేచి నుంచున్నాయి. వారి చేతుల్లో మిషన్‌గన్స్ తళతళ మెరిశాయి.

"హేండ్సప్" కేక విన్పించింది. ఎయిర్ హోస్టెస్ కంగారు పడింది. కేబిన్ రూం వైపు పరుగెత్తబోయింది. కాని వారామె ప్రయత్నాన్ని గమనించి, ఖాళీగా మున్న ఒక సీటులో కూలేశాడొకడు

ఒక సూట్‌వాలా ఇలా అన్నాడు, "మైడియర్

Sriramapuram, Bangalore-21

ఫ్రెంక్స్! మేము చెప్పినట్లు వింటే మీకేమి అపాయం రాదు. కాని పిచ్చి పిచ్చి పనులు చేశారో మీ ప్రాణాలు దక్కవు, జాగ్రత్త! మీరనుకుంటున్నట్లు మీ పైలెట్స కాదీ విమానాన్ని నడుపుతుంది! మా అనుచరులు. మాకు అర్జంటుగా ఒక విమానం కావల్సివచ్చింది. అందుకని మా స్థావరం దగ్గర మిమ్మల్ని దింపి, మేము వెళ్ళి పోతాము. అంతవరకు మీరు మా ఆధీనంలో ఉండాలి.

అందరి గుండెల్లో విమానాలు, రైళ్లు, కార్లు వంద మైళ్ల వేగంతో పరుగెత్తాయి.

దేశంలోని కరువు కాటకాలను ఎలా ఎదుర్కోవాలో న్యూయార్క్‌లో చర్చించటానికై బయలు దేరిన కొత్త మంత్రి డీలాపడి పోయాడు. తన సేవను కోల్పోయిన దేశ ప్రజల మీద జాలి పడ్డాడు.

నూతన దంపతుల విషయం తను ఎలా తప్పించుకోవాలో ఆలోచిస్తున్నాడు భర్త. భయంతో భర్తనే అంటి పెట్టుకొంది భార్యామణి

ఆ వృద్ధ దంపతులు, తమ పిల్లలను ఎలా కాపాడాలో ఆలోచిస్తున్నారెవరికివారే! ఆ పిల్లలు ఏదో తెలుగు డిటెక్టివ్ సినిమా చూస్తున్నంతగా ఆనందపడుతున్నారు

ఆ ఇంజనీర్ మూలన దాక్కున్నా డేమిటి? ప్రభుత్వాన్ని మోసగించి, లంచాలిచ్చిన కంట్రాక్టర్ల టెండర్లనే అనుమతించినందుకా?

ఆ వెనక కంట్రాక్టరు. తన చేతుల మీద జరిగిన పాఠశాల నిర్మాణం, ప్రారంభోత్సవంనాడు కూలిపోతే అందులో చచ్చిన చిన్నపిల్లల్ని తలుచుకుంటున్నాడు.

అరె! ఆమె ఏమిటలా వణికి పోతుంది.! పైపై

మెరుగులతో యువతులను, పురుషులను ఆకర్షిస్తున్న తమ తన నలభై ఏళ్ళ జీవితంలో యింతటి విపరీతాన్ని చూడ లేదవా?

ఈయనేమిటి కళ్లు మూసుకొని కూర్చున్నాడు? అందరికీ వేదాంతం వల్లిస్తూ, చావండే భయమవా?

ఆయన ప్రక్కనున్న యువకుడేమిటలా గంభీరంగా ఉన్నాడు. బహుశా యీ పరిస్థితుల్లో జేమ్స్ బాండ్ ఏమి చేస్తాడో ఊహిస్తూ ఉండాలి.

అరె! ఆ డైరెక్టర్ చెయ్యి చల్ల బడిందేమిటి? మొహంనిండా చిరు చెమటలు

పాపం! ఆ సినిమాతార తన బ్లాక్ మనీనంతా పట్టుకున్నట్లు బాధపడి పోతుంది.

ఆ సేట్ జీ ఏమిటో రాస్తున్నాడు. బహుశా డబ్బయి ఉండవచ్చు. ఆశ! ప్రపంచమంతా ఆశమీదే ఆధారపడి బ్రతుకుతుంది.

ఇంతలో ఒక సూట్ వాలా కిటికిలకు గల కర్టెనమ మూసేశాడు. ఢిల్లీకి ఇంకా అరగంట ప్రయాణముంది. పెట్రోలు అంతవరకే సరి పోతుంది. కాని వీరు దింపే స్థావరం ఎక్కడో? ఖర్మం చాలక మధ్యలో ఏదన్నా అయితే? తామంతా గోవింద!— ఇలా ప్రతి ఒక్కరూ ఆలోచిస్తు న్నారు.

ఇంతలో హెచ్చరిక విన్పించింది. అందరు బెల్ట్స కట్టుకున్నారు. జెట్ ప్లేన్ రన్ వే మీదకు వచ్చి, ఆగింది. ఆ యిద్దరు సూట్ వాలాలు గన్స క్రిందికి దించారు. ఇద్దరు యువకులు అదను కోసం చూస్తున్నారు కాబోలు. ఎగిరి వారి మీదపడి పట్టుకున్నారు

ఎయిర్ హోస్టెస్ తలుపు తెరిచింది.

అంతే!

అందరూ ఆశాక్కయి పోయారు. ఎదురుగా పాలం విమానాశ్రయం.

"మైగాడ్! ఇవి చిన్న పిల్లలాడుకునే బొమ్మలు" ఒక యువకుడు మెషిన్ గన్స్ పరిశీలించి అన్నాడు అందరూ ఆశ్చర్యపోయారు. తాము చూస్తుంది నిజమేనా అన్న అనుమానం అందరికి వచ్చింది.

విమానంలో తమకు కలిగిన ఆలోచనలు, ఊహాలు తలచుకొని సిగ్గు పడ్డారు కొందరు. కొందరు దిగి పోలీసులకై పరుగెత్తారు. అలవాటుగా టైం చూసుకున్న ఎయిర్ హోస్టెస్ ఉలిక్కి పడింది.

తరువాత ఆశ్చర్య పోయింది. తలెత్తి చూసేటప్పటికి ఆ యిద్దరు మాట్ వాళ్ళు పోలీసుల వెమ్మటే వెళ్ళటం కన్పించింది వారిని వారించబోయింది. కాని ఏదో గుర్తుకు వచ్చింది. అవును! అది తన కర్తవ్యం. చట్ట ప్రకారం వారిని శిక్షించ వలసినదే!

ఆమెకొక్కదానికే తెలుసు. మిగతావారందరూ ఆ రోజు 'ఏప్రెల్ ఫస్ట్' అని మరచి పోయారు. ఆమె వారి వంకే చూస్తూ నిలుచుండి పోయింది. ✿

ఆశకు పోతే శిక్ష తప్పదు!

రచన: పనామా.

సమయం ఉదయం ఏడు గంటలు.

అప్పుడే లేచిన మూర్తికి ఎదురుగా "టీపాయి" మీద ఆ రోజు పేపరు కన్పించింది. ఆ ప్రక్క నున్న "సోఫా"లో కూర్చుని పేపరు తిరగ వేస్తున్న మూర్తికి

పేపరులో కన్పించిన ఒక ప్రకటన అతనిని ఆకర్షించింది. వెంటనే అతని బుర్రలో ఒక ఆలోచన తళుక్కుమంది. టెలిఫోన్ రిసీవర్ తీసుకొని "హల్లో! సేట్ చమన్‌లాల్ గారూ మీకు ఉదయాన్నే ఒక గుడ్ న్యూస్." అన్నాడు.

"మా అబ్బాయి కన్పించాడా?" అవతలి కంఠం పలికినది.

"అవును! మీ అబ్బాయి కన్పించాడు. ఈ రోజు రాత్రి పది గంటలకు డబ్బు తీసుకొని దెయ్యాల మేడ వద్దకు రండి. మీరిస్తానన్న ఐదు వేలు కాదు. యాభై వేలు తీసుకు రావాలి! తెలిసిందా? ఈ విషయం రెండో ప్రాణికి తెలియ కూడదు యాభై వేలకు ఏ మాత్రం తక్కువ తీసుకొచ్చినా, పోలీసులకు తెలియబరచినా మీ అబ్బాయి మీకు దక్కడు." అని రిసీవర్‌ను క్రేడిల్ పై ఉంచాడు

ఆహా! ఈ వేళ ఎంత సుదినం. లేస్తూనే ఎవరిని చూచానో కదా! అదృష్టం పట్టబోతుంది రాత్రి పది గంటలకు యాభై వేలు తన వశం కానున్నాయి. ఈ ప్రకటన నాలుగు రోజుల నుంచీ పడుతున్నా చూడలేదు. అయినా దేనికైనా టైమ్ రావాలికదా! యిలా ఊహించుకొంటూ, రాత్రి పది ఎప్పుడవుతుందా! అనుకుంటూ చాలా హుషారుగా ఉన్నాడు

* * *

"చంచలా! అబ్బాయి దొరికాడు. కాని..."

"కానీ! ఏమిటండీ? నా బాబు ఎక్కడున్నాడు, ఏం చేస్తున్నాడు. వెంటనే వెళ్ళి తీసుకురాక ఎందుకండీ సందేహిస్తున్నారు ఐదువేలూ యివ్వాలనే కదూ? ఐదు వేలూ పోతేపోయాయి. వెంటనే వెళ్ళి అబ్బాయిని తీసు

కురండి.'.

"అది కాదు!...."

"ఏమిటండి అలస్యం వెంటనే వెళ్ళక?"

"ఐదువేలు కాదే! యాభై వేలు కావాలిట అవతలి వాళ్ళకు.

"పోతే పోయాయి యాభై వేలూ. యాభై వేలూ యిచ్చి తీసుకు రండి. మన బాబు క్షేమంగా వస్తే అదే చాలు."

"అది కాదే నీ తొందర నీదే కాని. నా మాట కాస్త వింటావు?"

"వింటాను చెప్పండి మరి?"

"యాభై వేలూ తీసుకుని రాత్రి పదింటికి దెయ్యాల మేడ వద్దకు రమ్మన్నాడు. అతని ఎడ్రసు చెప్పలేదు. ఎక్కడ నుండి ఫోన్ చేసాడో తెలీదు. యాభై వేలూ యిచ్చే తీసుకొస్తాను. కాని రాత్రి పదింటిదాకా ఆగాలి."

క్షణమొక యుగంగా గడుపుతున్నారు వారు.

* * *

దెయ్యాల మేడ వద్ద యిరవై ఏళ్ళ యువకుడు మూర్తి నిలబడి ఉన్నాడు చాలా అందంగా ఉంటాడు. నొక్కుల జుట్టు, కోల ముఖం, మరీ అంత పొడుగు గాక సమానమైన ఎత్తు ఎత్తుకు తగిన లావు చూస్తేనే చాలా అందంగా ఉంటాడు.

నిముష నిముషానికి 'టైమ్' చూస్తూ అటు,ఇటూ పచార్లు చేస్తున్నాడు మూర్తి.

సరిగ్గా పది గంటలైంది.

సేట్ చందన్‌లాల్ యాభై వేలూ చిన్న సూట్

కేసులో పెట్టుకుని వచ్చాడు.
"యా... ట్టుకొచ్చారు కదూ!"
"అవును."
"ఎవరికి చెప్పలేదుకదూ!"
"తెచ్చాను"
"అయితే ఆ యాభైవేలూ యిలా యివ్వండి."
"మా అబ్బాయి ఏడి?"
"మీరిప్పుడు యాభై వేలూ యిస్తే మీరు యింటికి వెళ్ళేటప్పటికి మీ యింట్లో మీ అబ్బాయి సురక్షితంగా ఉంటాడు."
"మీ మాట నమ్మేదేలా!"
"నా మాట నమ్మకపోతే మీ అబ్బాయి మీకు దక్కడు. మీ వద్ద నుంచి యాభైవేలూ బలవంతముగా నైనా తీసుకోగలను. మర్యాదగా యిస్తే సరి తేకపోతే డబ్బుదక్కదు. మీ అబ్బాయి దక్కడు."
"ఇదిగో డబ్బు."
"అంతా సరిగ్గా ఉందా?"
"లెక్క చూచుకోండి!"
"దొంగనోట్లు కాదుకదా!"
"ఇవాళే బ్యాంకులో డ్రా చేసి తెచ్చాను."
"అయితే వెళ్ళండి? మీరు యింటికి వెళ్ళేటప్పటికి మీ అబ్బాయి మీ యింట్లో ఉంటాడు."
"మా అబ్బాయిని వెంటనే పంపించేయండి" అని చెప్పి వెళ్ళిపోయాడు సేట్ చమన్ లాల్.
"హహ్హాహ్హా?" ఎగిరి గంతేశాడు మూర్తి.

* * *

"సయ్యద్‌గారూ! మీరు ఆ దొంగ శాన్కేల్‌ను

ఎలాగైనా పట్టుకోవాలండి! వాడు నన్ను నమ్మించి, నా దగ్గర నుండి యాభై వేలూ తీసుకుని, మా అన్యాయిని మా కప్పగించలేదు. నన్ను నమ్మించి నా దగ్గర నుండి యాభై వేలు కొట్టేశాడు అసలు తప్పంతా వాడే నండి. మిమ్మల్ని సంప్రదించకుండా వెళ్ళినందుకు వాడిని ఎలాగైనా పట్టుకోవాలండి!"

"వాడు ఎలా ఉంటాడో చెప్పగలరా?"

"వాడికి దాదాపు యిరవై యేళ్ళు ఉంటాయి. చాలా అందంగా ఉంటాడు నొక్కుల జుట్టు, కోల ముఖం. అంత పొడుగు కాక, పొట్టి కాక, సమానమైన ఎత్తు. ఎత్తుకు తగినలావు. చూస్తే నే అందంగా ఉంటాడు."

"ఈ వివరాలతో వాడిని పట్టుకోవడం చాలా కష్టం. యింకే వివరాలన్నా చెప్పగలరా!"

"అంతేనండి అతన్ని చూస్తే మాత్రం గుర్తుపట్ట గలను."

"సరే! మీరతనికి అన్నీ వంద రూపాయల నోట్లోయిచ్చినా నన్నారు కదూ."

"అవునండి."

"అయితే వాటి నెంబర్లు మీ దగ్గర ఉన్నాయా!"

"ఉన్నాయండి. యివిగో అంటూ ఒక కాగితం తీసి యిచ్చాడు. అన్నీ సీరియల్ నెంబర్లేనండి. ఆ రోజే బ్యాంక్ నుండి తీసి ఇచ్చాను"

"ఒన్ నాట్ వన్, అండ్ ఒన్ నాట్ టూ! మీరు పట్ట ణంలోని అన్ని దుకాణాలకు వెళ్ళి, ఈ నెంబర్లు గల వంద రూపాయలనోట్లు వస్తే వెంటనే మనకు తెలియ జేయమని, చెప్పి రండి."

* * *

"అతనేనండి. మీరు చెప్పిన నెంబరుకల నోట్లిచ్చి నది." అని ఒకతనిని చూపించినాడు ఆ షాపు యజమాని.

ఆతను చందన్‌లాల్ చెప్పినట్లే అందముగా ఉన్నాడు. అతనిని సమీపించి, "మిస్టర్, యూ ఆర్ అండర్ అరెస్ట్" అన్నాడు సయ్యద్.

"ఎందుకు నన్నరష్టు చేయడం"

"ఎందుకా? సేఠ్ చందన్‌లాల్‌ను మోసం చేసి యాభై వేలు తీసుకొన్నందుకు? ఎక్కడ దాచావ్ యాభై వేలూ, మర్యాదగా చెప్పు."

"మీరంటున్నది నాకేమీ అర్థం కావడం లేదు."

"అర్థం కావడంలేదా! సరే విను ఈ మధ్యన ఆయన అమ్మాయి కన్పించుటలేదు. ఆ అమ్మాయిని తీసు కొచ్చిన వారికి ఐదువేలు యిస్తానని ప్రకటన చేసారు. ఆ ప్రకటన చూచి, నీవు చక్కగా ప్లాను వేసి, ఆయనను యాభైవేలు తీసుకుని దెయ్యాల మేడ వద్దకు వస్తే, వారమ్మాయిని అప్పగిస్తానన్నావు. నీ మాట నమ్మి ఆయన యాభై వేలు తీసుకుని వచ్చాడు. ఆయన దగ్గర నుండి యాభైవేలు తీసుకొన్నావు. వారమ్మాయిని వారికి అప్పగించ లేదు. చందన్‌లాల్ నా దగ్గరకు వచ్చి, యీ విషయం చెప్పినాడు. నీకే కాదు తెలివి, చందన్ లాల్‌కు ఉంది. ఆయన నీకిచ్చినవన్నీ వంద రూపాయల నోట్లు. అనన్నీ సీరియల్ నెంబర్లు కలవి. ఆ నెంబర్ల సాయంతో నిన్ను పట్టిద్దామనుకున్నాడు. అలాగే చేసాడు. మిస్టర్ అశకు పోతే, దక్కే ఫలితం యిదే. పద స్టేషనుకు."

పోలీస్ జీప్ మూర్తి నెక్కించుకొని, కదిలి పోయింది.

⚙

అపరాధ పరిశోధన పోటీ–61 [ఫలితాలు]

ఆగసు '73 నెల "అపరాధ పరిశోధన" లో నిర్వహించబడిన 'అపరాధ పరిశోధన పోటీ– 61'కి సరియైన సమాధానాలు:

1. సర్దార్ దావూదుఖాన్.
2. బల్లి.
3. ఆశలు.
4. దొంగ.
5. గ్రహబలం.

పై జవాబుల ప్రకాం ముగ్గురు మాత్రం ఆల్ కరెక్టుగా పంపారు. వీరికి నవంబరు '73 నెల నుండి సంవత్సరముపాటు "అపరాధ పరిశోధన" సచిత్ర డిటెక్టివ్ మాసపత్రిక ఉచితముగా పంపబడుతుంది.

(1) శ్రీ టి. గిరినాథ్,
తండ్రి పేరు-టి. వి. రావ్,
ట్రెజరర్, హెడ్ పోస్టాఫీసు,
కర్నూలు–518001.

(2) శ్రీ పెంటకోట ఆదినారాయణ,
కేరాఫ్–డి. బ్రహ్మాజీరావు,
యలమంచిలి,
విశాఖపట్నం జిల్లా.

(3) శ్రీమతి ఎమ్. రామమ్మ,
19/285–డి, బండిమెట్ట,
కర్నూలు–518001.

ఘలించారిస్తాను

Phone: 33270
M. R. GUPTA CIRCULATION LIBRARY
20, 4th Main Road,
Srirampuram, BANGALORE-21.



యం.ఎస్.నారాయణ

"డిక్లేరెడ్ టు బి నాట్ గిల్టీ" (transliteration uncertain)

"డిక్లేరెడ్ టు స్టేనో రైపిస్ట్, ట్రాన్ స్క్రి- ప్టెడ్ బై హిమ్, కరక్టెడ్ అండ్ ప్రొనౌన్స్‌డ్ బై మి యిన్ దిస్ ఓపెన్ కోర్ట్ ఆన్ తర్టీఫస్ట్ డిసెంబర్, 1972."

కోర్టు హాలంతా సెషన్స్ జడ్జి తీర్పు ఆఖరు మాట లతో మార్మోగింది

ఒక్కసారిగా అనేక ముఖాలు బోనులో నిల్చున్న నా ముఖాన్ని అదే పనిగా చూడటం ప్రారంభించేయి. మౌనంగా తల దించుకున్నాను.

తన కళ్ళజోడు సవరించుకుంటూ సెషన్స్ జడ్జి లేచి నిల్చుని, తన ద్వారం గుండా ప్రైవేట్ రూంలోకి దారి తీశారు

బోను ప్రక్కనే నిల్చున్న యిద్దరు పోలీస్ గార్డులు ఇనస్పెక్టర్ రావ్ ఆజ్ఞపై నా రెండు చేతులకు బేడీలు తగిలించే పనిలో వున్నారు

కోర్టు హాలులో ప్లీడర్లంతా తమ తమ ఫైళ్ళు మూసుకునే పనిలో వుండగా, విజిటర్స్ గాలరీ నుండి డిటెక్టివ్ శ్రీకాంత్, అసిస్టెంట్ సతీష్ నావేపుగా రావ టం గమనించేను

మరో రెండు క్షణాలకు పోలీస్ గార్డ్స్ నన్ను బోను మండి క్రిందికి దించారు.

డిటెక్టివ్ లిరువురూ నా ఎదురుగా రెండు క్షణాల పాటు మౌనంగా నిల్చున్నారు

వారితో ఏమిటేమిటో చెప్పాలని ఉరకలు వేస్తుంది నా మనసు. కానీ గొంతు పెగలి మాట రావ టం లేదు,

"మీరంత పేరుగల డిటెక్టివ్ రచయితలై యుండి, యావజ్జీవితం అనుభవించ బోతున్నారంటే....నాకెందుకో

బాధగా వుంది. అయినా నా డ్యూటీ నేను నిర్వర్తించక తప్పలేదు'' అతి నెమ్మదిగా అన్నాడు డిటెక్టివ్ శ్రీకాంత్, తన క్రింది పెదవి పంటి గరుస్తూ.

''ప్చ్.'' ఫేలవంగా నవ్వాన్నేను.

"డిటెక్టివ్ జీ! రకరకాల దుష్ట పాత్రలు చిత్రించి, వాటిచేత ఘోరమైన నేరాలు చేయించే నేను, నిజ జీవితంలో ఓడిపోవటం గొప్పగాను. కానీ, నా వ్యూహాన్ని ఛేదించిన మీ అపారమైన మేధస్సును నేను జోహారులర్పిస్తున్నాను. చరిత్రలో నా కేసు తరతరాలుగా ఓ హెచ్చరికగా వుండిపోయేలా చిత్రించిన మీ యుక్తి అమోఘం. నాకు న్యాయమైన శిక్ష లభించింది." అన్నాను నా చేతుల్ని బంధించిన బేడీలవేపు చూస్తూ.

''జీవితంలో కొన్ని క్షణాలపాటు తీసుకున్న తొందరపాటు నిర్ణయాలు ఒక్కొక్కప్పుడు విపరీత పరిణామాలవేపు తీసుకు పోతాయి." శూన్యంలోకి చూస్తూ అన్నాడు డిటెక్టివ్ శ్రీకాంత్.

'ఔను' అన్నాను. కానీ నా శబ్దం వారెవరికీ వినిపించి వుండదు.

మాకు కొద్ది గజాల దూరంలో ఒక గుంపును త్రోసుకుంటూ ఎవరో కొంత మంది వ్యక్తులు నావేపుకు రావటానికి ప్రయత్నిస్తున్నారు.

అంతలోనే ఓ సూటులో గల వ్యక్తి ఇనస్పెక్టర్ రావుతో ఏదో రిక్వెస్ట్ చేస్తున్నట్టనిపించింది. ఆ తరువాత గుంపును త్రోసుకుంటూ కొందరు పత్రికా విలేఖరులు నా చుట్టూ మూగారు.

"క్షమించండి. మీ ఆఖరు మాటలు విందామని వచ్చాం" అన్నాడో విలేఖరి.

"ఆఖరు మాటలా? నాకు ఉరి శిక్ష పడలేదే! కేవలం యావజ్జీవితం" తెచ్చిపెట్టుకున్న నవ్వుతో అన్నాను. నా మాటలు పూర్తిగాక ముందే విలేఖరుల కలాలు కాగితాల మీద పరుగులు ప్రారంభించాయి.

"చాలా మంది మీ అభిమాన పాఠకులు ఇకనుండి మీ రచనలు చదివే భాగ్యం కోల్పోయామని విచారిస్తున్నారు" మరో విలేఖరి.

"న్యాయమూర్తుల దయవల్ల శిక్ష కాలంలో నేను మామూలుగా రచనలు చేసుకునే అవకాశం ప్రసాదించారు. దాన్ని నూటికి నూరుపాళ్ళూ సద్వినియోగ పర్చుకుంటాను. ముందుకంటె మరింత వేగంతో రచనలు చేస్తాను. నా అభిమాన పాఠకుల కందిస్తాను. రచనలు చెయ్యకుండా శిక్షను సోమరిలా అనుభవించ లేను. నాకు నాలుగు గోడల మధ్య ఎవ్వరికీ లభించని ప్రశాంత వాతావరణం లభించింది. అందుకు నేనెం ఆనందిస్తున్నాను"

"అభిమాన పాఠకులకు మీరిచ్చే సందేశం?"

"నా జీవితమే ఒక గొప్ప సందేశం. డిటెక్టివ్ సాహిత్యాన్ని మదించి అపరాధాలకు పాల్పడితే-శిక్ష... తప్పదు"

ఇనస్పెక్టర్ రావ్ హెచ్చరించటంతో పత్రికా విలేఖరులు తమ కలాలు మూసి, అనేక ఫ్లాష్ లు తళుక్కుమనిపించారు.

కోర్టు హాలు దాటి ఆవరణలోని పోలీస్ వాన్ చేరుకునే దారి పొడవునా...అనేక వందల కళ్ళు నన్ను దోలా పరీక్షించాయి. మరెన్నో కేమేరాలు నా చేతులకున్న బేడీల్ని క్లోజప్ తో ముద్రించుకున్నాయి.

పోలీస్ గార్డ్స్ తో వాన్ ఎక్కాను. వాన్ తలు

పులు మూసుకున్నాయి.

కోర్టు ఆవరణ విడిచి నేవెక్కిన సర్కారు శకటం సెంట్రల్ జైలు వేపు దారి తీసింది

* * *

సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ నా సివిల్ దుస్తులు తీసుకుని జైలు దుస్తులిచ్చారు. ధరించాను. నా రొమ్ము మీద నంబర్ బిళ్ళ తగిలించారు. చూసుకున్నాను. ఖైదీ నంబర్ 444. చిన్నగా నవ్వుకున్నాను నాలుగంకె నా అదృష్టానికి చిహ్నం

సెంట్రీలు నన్ను కొంత దూరం నడిపించుకుపోయి ఓ గదిలో ప్రవేశ పెట్టారు

గదిలోకి ప్రవేశిస్తూనే ఓమారు గదంతా కలయజూశాను. ఏముంది? నా జీవితానికా. జైలు గది క్రొత్తయినా....నా శలానికి పాతపాటే.

గదిలో మరో ఖైదీ మూల కూర్చుని చిన్న కునుకు తీస్తున్నాడు. నా అలికిడికి నెమ్మదిగా కళ్ళు తెరిచాడు.

పాతికేళ్ళుంటాయి అతడికి. అందగాడే. యౌవ్వనంలో వుండి వెలుగు జీవితాన్ననుభవించక,చీకటిలోకి తల దూర్చాడు.

రెండు నిముషాలపాటు మేం ఒకరినొకరు చూసుకుంటూ వుండి పోయాం.

సెంట్రీలు తాళం వేసుకుని వెళ్ళి పోయారు.

"మీ పేరు?" అన్నాడతను నన్నుద్దేశించి.

"ఇప్పుడే సెషన్స్ కోర్టు నుండి వచ్చాను" నా సమాధానం కొంచెం వంకరగా చెప్పాను—అతని వునికిని గ్రహించాలని.

"ఐసీ. ప్రఖ్యాత డిటెక్టివ్ రచయిత......"

"చాలు గుర్తించారుగా" అన్నాను నవ్వుతూ అతను చదువుకున్న వాడని యిట్టే తెలిసింది నాకు.

"మీ పేరు?" తిరిగి అన్నాన్నేను.

"నేషన్స్ విధించిన ఉరిశిక్ష నుండి హైకోర్టు కెగిరి యావజ్జీవంతో వచ్చి పడ్డానిక్కడిక" నా కంటె ఓమెట్టెక్కువుండ చుట్టచ్చినట్టు చెప్పాడు సమాధానం. అఖండుడే.

"ఐసీ విఠల్ రావ్ – అఫ్ ...."

"చాలు గుర్తించారుగా"

ఇద్దరం ఒకేమారు నవ్వుకున్నాం.

విఠల్ రావ్ బాగా చదువుకున్న వాడే. ఆ మధ్య అతని కేసు పేపర్లో పరిశీలించాను.

"అన్నట్టు మరచాను మీరు..."

"యావజ్జీతం" అతని వుద్దేశం గ్రహించి మధ్యలోనే అన్నాను.

"మీరు నాతో కలిసుండటం...నా అదృష్టంగా భావిస్తాను." అన్నాడు విఠల్ రావ్.

నవ్వుకున్నాను.

"మీరెందుకు నవ్వుకుంటున్నారో....?"

"ఏముంది? యిక్కడ గూడా నాకు గౌరవం కట్టబెట్టే జత దొరికినందుకు".

జైలు సైరన్ మధ్యాహ్నం పన్నెండు గంటల కూత మొదలు పెట్టింది

*　　*　　*

ఆ రాత్రి....

నాలుగు గోడల మధ్య తొలి చీకటి రాత్రి....

భూత కాలాన్ని నెమరు వేసుకుంటూ చింత రహి

తంగా పడి వున్నాను.

"మీ భార్య హేమలతకి ఆ మధ్య మీ యింటి వంట గదిలో జరిగిన కాల్ గాస్ అగ్ని ప్రమాదానికి గురయి మరణించారని పేపర్లో చదివాను." విఠల్ రావ్ అంటున్నాడు.

అతనికేమీ జదులు చెప్పలేదు. అతను చెప్పేది వింటున్నట్టు కళ్ళు తెరచి చూశానంతే.

మరో రెండు నిముషాలు మౌనంపాటించి అన్నాడతను తిరిగి

"మీకు....పిల్లలా?"

"లేరు" తల అడ్డంగా వూపాను.

"ప్రమాదం జరిగినపుడు..."

"నేనింట్లో లేను. అరగంట ముందే పని మీద బయటి కెళ్ళాను. రెండు గంటల తరువాత యింటి-కొచ్చే సరికి...డిటెక్టివ్ (శ్రీ)కాంత్ తన పరిశోధన ముగించి, యిన స్పెక్టర్ రావ్ కు తన పరిశోధన ఫలితం వివరించి, బేడీలు సిద్ధం చేయించాడు."

"వ్వాట్! రెండు గంటల్లో అపరాధి దొరికిపోయాడా? చాలా విచిత్రంగా వుందే!" విఠల్ రావ్ ఆశ్చర్య పోయాడు.

నవ్వాను. "అపరాధ పరిశోధకుల మేధస్సు ఒక్కొక్కప్పుడు కాంతి వేగంతో సమానంగా పరుగులు తీస్తూ ఆలోచిస్తుంది. అందుకే ఫలితాలు కొన్ని గంటల్లో నిముషాల్లో గూడా తెలుస్తాయి"

వారి పరిశోధన ఎలా జరిగిందో మీకు తెలిసిందా?"

"ఆఁ! తు. చ. తప్పకుండా వూసలన్నీ దారంలోకి జొనిపి వివరించారు డిటెక్టివ్ లు. వెంటనే చేతులం

దించాను.''

''మీరు మరోసారి భావించకుంటే...నాకా వివరాలు చెప్పగలరా?''

''చెప్తాను కానీ....ఈ రాత్రికి నన్ను మాత్రం డిస్టర్బ్ చెయ్యకండి. వుదయమే ప్రారంభిస్తాను''

''ఆల్ రైట్. కేవలం కేసును గురించి తెలుసుకోవాలన్న కుతూహలం తప్ప వేరే ఏంలేదు'' అన్నాడు విఠల్ రావ్.

* * *

ఆ రాత్రి నేనింటికి తిరిగి చేరే సరికి దాదాపు పన్నెండు గంటలవుతుంది.

విజయనగర్ కాలనీలో చుట్టూ ప్రహరీ గల డాబా యిల్లు మాది. యింటి చుట్టూ పోలీసు కాపలా చూసే సరికి నా గుండెలు గుభేలు మన్నాయి నా కలం ఎందరో పోలీసాఫీసర్లని సృష్టించింది. వారిని నడిపించింది. నిజ జీవితంలో నా యింటి చూట్టూ పోలీసులుండే సరికి భయపడ్డాను.

టాక్సీ దిగి, బాడుగ చెల్లించి గేటు దాటుతుండగా, నాకెదురొచ్చాడు యినస్పెక్టర్ రావ్.

ఇనస్పెక్టర్ రావ్ ని ఏం జరిగిందోనని వాకాత్తుగా పలకరిద్దామనుకున్నాను. కానీ.... నా గొంతు వెంటనే పెగల్లేదు. నోటమాట బయటికిరాని పరిస్థితిని గ్రహించిన యినస్పెక్టర్ రావ్ అన్నాడు.

''గాభరాపడకండి మిస్టర్ రవి! లోపలికి రండి. మాట్లాడుకుందాం'' ప్రశాంత కంఠ స్వరంతో యినస్పెక్టర్ రావ్ గొంతు నా యింటికి నన్నే ఆహ్వానించింది.

జేబురుమాలుతో ముఖం తుడుచుకుంటూ

రావ్‌తో లోపలికెళ్ళేను.

నా గుండె మరో మారు వేలిపోయింది

హాలులో కుర్చీల మీద అనేక మంది కూర్చొనుండటం, హాలు నిండా కాకీ దుస్తుల మనుష్యులు నిండి వుండటం నా కళ్ళు...సూర్యకిరణాల్ని సూటిగా చూడలేని విధంగా చటుక్కున మూతలు బడిపోయాయి.

కకావికలై చెదిరి పోర్లిపోతున్న గుండెను ఓచేత్తో కూడదీసుకుంటూ, మరో ప్రక్క ధైర్యంగా నిల్చోవాలన్న ఉద్దేశంతో హాల్లో యినస్పెక్టర్ రావ్ ప్రక్క కుర్చీలో కూర్చొన్నాను.

"మీ వంట గదిలో కాల్ గాస్ అగ్నిప్రమాదానికి మీ భార్య హేమావతి గురయి గంట క్రితం...మరణించారు" నెమ్మదిగా అన్నాడు యినస్పెక్టర్ రావ్.

"ఏమిటి ఘోరం..." నేనెంతో అస్తృతపడుతూ అడగాలనుకున్న మాటలు వినిపించుకోకుండా తిరిగి అన్నాడు యినస్పెక్టర్ రావ్.

"మీరెక్కువగా మాట్లాడకండి మిస్టర్ రవీ! వీరు ప్రఖ్యాత డిటెక్టివ్ శ్రీకాంత్. వారి అసిస్టెంట్ సతీష్. వారు డి యస్. పి. వారు డి.వై. ఎస్. పి. యింకా... తదితర ఉన్నతాధికారులూ....వగైరా...వగైరా...."

"ఇనస్పెక్టర్‌గారూ! మీరంతా ఎందుకొచ్చివట్టు? ఏం జరిగింది? అంతా నా కయోమయంగా వుంది. నా హేమ ఎక్కడుంది చెప్పండి"

"మీ భార్య శవం ఆ ప్రక్క గదిలో వుంది ఓమారు చూసిరండి. మరో విషయం. నా ఉద్దేశంలో మీరు చూడకుండుటే నే...బావుంటుంది డాక్టర్లు సహితం... ఆమెను చూసి కళ్ళు మూసుకున్నారు. అపైన మీయిష్టం"

అన్నాడు యిన్స్పెక్టర్ రావ్.

చటుక్కున ప్రక్క గదివేపు దారి తియబోయి.... అక్కడే నిలబడి పోయాను. నా మెదడు మొద్దుబారిపోయి నట్టనిపించింది. ఏమీ ఆలోచనలు రావటంలేదు. మాట్లాడటానికి గొంతైనా విడటం లేదు.

"మిస్టర్ రవీ! మీరు కొంతసేపు యిక్కడ విశ్రాంతి తీసుకోవటం మంచిది. అన్ని విషయాలు మీకే తెలుస్తాయి" డిటెక్టివ్ శ్రీకాంత్ అన్నాడు.

వెను దిరిగి వచ్చి కుర్చీలో చతికిలబడి తల మీద రెండు చేతులూ వేసి రుద్దుకున్నాను.

"మీ భార్య హేమావతిగారిచ్చిన మరణ వాఙ్మూలం చూడండి. కొంతవరకూ మీ కర్థమౌతుంది" అసిస్టెంట్ సతీష్ ఏదో ఫైలు నా ముందుచుతూ అన్నాడు.

చటుక్కున ఫైలందుకుని చూశాను.

"మా గోడ గడియారం పది గంటలు కొట్టిన కొంచెం సేపటికి మా యింట్లో లైట్లారిపోయాయి. అప్పటికి హాలులో గల సోఫాలో కూర్చుని నవల చదువుకుంటున్నాను. మా వారు బయటికెళ్ళి అరగంట కావస్తుంది. దీపం వెలిగించటానికి హాలులో టేబిల్ వద్దకు నెమ్మదిగా చీకట్లో తడుముకుంటూ వెళ్ళాను. ఎప్పుడూ అక్కడ అగ్గిపెట్టె...కిరోసిన్ దీపం సిద్ధంగా వుంటాయి. కానీ...నాకప్పుడు అగ్గిపెట్టెగానీ....దీపంగానీ టేబిల్ మీద కనుపించలేదు. చీకట్లో తడుముకుంటూ నెమ్మదిగా వంట గదివేపు దారి తీశాను. వంట గది తలుపులు తీసి లోనికి ప్రవేశించే సరికి ఒక్కసారిగా ఘాటిగా ఏదో వాసన వేసింది నాకు. సహజంగా మా వంటగది ఎప్పుడూ ఏదో మందు వాసన వేస్తుంటుంది. అదే వాసన మరింత

ఘాటుగా వేసింది—ఏమోలే అనుకున్నాను. తలుపులు తెరచి చెయ్యిపెట్టి గోడ మీద తడిమి చూశాను. మేకున దీపం వుంది. తీసి మరో రెండడుగులు ముందుకేసి ప్రక్కకు తిరిగి వంట చేసుకునే కాంక్రీటు మిద్దె మీద చెయ్యిపెట్టి తడిమాను అగ్గిపెట్టె కనుపించింది అంతే. పెట్టె తెరచి పుల్ల గీసేసరికి గదంతా ఒక్కమారుగా కాంతివంతంగా ప్రకాశించింది. గాలిలో మంటలు లేచినట్టు గదంతా దట్టమైన ఎర్రని, నీలం రంగు మంటలలో వ్యాపించి పోయింది నేను కట్టుకున్న టెర్లిన్ బట్టలు అంటుకుని నా శరీరాన్ని కాల్చేస్తుంటే...గదిలో లేచిన మంటలకు నా కళ్ళు....పోయాయేమో.... ఏమీ కనపించకుండా పోయింది. అంతా రెప్పపాటు కాలంలో జరిగేసరికి...కెవ్వుమని కేకవేసి క్రిందపడి పోయాను. ఆ తరువాత నాకేం తెలియదు

ఫైలు మూసి భారంగా కళ్ళు మూసుకుని కుర్చీలో వెనక్కి జారగిలి బడ్డాను.

"నా హేమకు సకాలంలో వైద్య సహాయం జరగలేదా? నేనింట లేని తరుణంలో ఎంత ఘోరం జరిగిపోయింది? మీరంతా..."

నా మాటలకడ్డు తగిలాడు డిటెక్టివ్ శ్రీకాంత్.

"ఓ రకంగా చెప్పాలంటే హేమవతిగారి మండి మరణ వాజ్ఞ్మూలం లభించటం అదృష్టమే"

డిటెక్టివ్ శ్రీకాంత్ వేపు తినేసేలా చూశాన్నేను. నా భార్య మరణించి నేనఘోరిస్తుంటే... మరణ వాఙ్మూల్యం అంటూ సంతోషిస్తున్నాడతను. ఈ పోలీసుల కెన్నడూ ఏకేసులోనూ విచారం అంటూ తెలీదు. ఎదుటివారి బాధను ఏమాత్రం అర్థం జేసికోకుండా, రాశిపడిన

సిగరెట్ బూడిద మీద పరిశోధనలు సాగిస్తూ ప్రాణాలు తోడేస్తుంటారు.

"వన్నపార్థం చేసుకోకండి మిస్టర్ రవీ! మీ భార్య మరణ వాఙ్మూలం లేకుంచే మేం కేవలం చేతులు కట్టుకు కూర్చునే వాళ్ళం"

డిటెక్టివ్ శ్రీకాంత్ మాటలు నాలో కలవరం కలిగించాయి. ఈ పోలీసులంతా కలసి నా మీద ఏదో కుట్రపన్నారని బోధపడుతుంది నాకు. ఓమారు గది వంక చుట్టూ కలయ జూశాను. నా గుండెలు కొట్టుకునే వేగం మరింత అధికమైంది.

"సరిగా పది గంటల పది నిముషాలకు మీ యింటి నుండి పెద్దగా మంటలు, దట్టమైన పొగ ఒక్కుమ్మడిగా లేచాయని, తామెంతో భయపడి ఏం చేయటానికీ పాలు పోక మీ యింటి చుట్టూ మూగామని, వారిలో కొందరు ఫైర్ సర్వీస్ ఆఫీసుకు, పోలీస్ కంట్రోలుకూ, మాకు ఫోన్లు చేశామని ప్రత్యక్ష సాక్షుల కథనం.''

ఇనస్పెక్టర్ రావ్ చెప్తున్నాడు యింకా. వాళ్ళంతా నన్ను ఆలోచించుకోటానికి గానీ, ఏమీ మాట్లాడడానికిగానీ చోటివ్వటం లేదు.

"మంటలు రెండు నిముషాలనంతరం క్రమస్య తగ్గి పోయినవని, దట్టంగా అలుముకున్న పొగ మాత్రం చాలా సేపటి వరకూ యిల్లంతా చుట్టుముట్టి వదల్లేదని, అందువల్ల ధైర్యం చేసి సాక్ష్యులెవరూ లోపలికి ప్రవేశింప భయపడ్డారని కొందరి వాదం."

వింటున్నాను. రెండు క్షణాలాగి "యాదృచ్ఛికంగా జరిగిన అగ్ని ప్రమాదానికి డిటెక్టివ్‌ల ఆగమనం నాకర్థంగావటం లేదు" అన్నాను డిటెక్టివ్ శ్రీకాంత్

వేపు చూస్తూ.

అయన ఫక్కున నవ్వాడు. ఏదో సమాధానం చెప్పబోతుండగా మధ్య యినస్పెక్టర్ రావ్ కలగ జేసుకున్నాడు "పోలీస్ కంట్రోల్ రూంకు ఈ ప్రమాద వార్త చేరే సమయానికి డిటెక్టివ్‌లు అక్కడే వున్నారు. వారిని నేనే ఆహ్వానించాను"

నా దృష్టి యినస్పెక్టర్ రావ్ మీదికి మళ్ళింది.

"ఫైర్ సర్వీస్ వాళ్ళు యింట్లో ప్రవేశించే సరికి మంటలేమాత్రం లేవు. కేవలం పొగ మాత్రం గూడు కట్టుకుంది. వాళ్ళు యిల్లంతా గాలించారట. వంట గదిలో నేల మీద హేమవతి నల్లగా మాడిపోయి పడి వుందట వెంటనే డాక్టర్‌గారికి ఫోన్ చెయ్యటం జరిగిందట" అని సైలెంట్ నటిస్ అన్నాడు.

వెను వెంటనే యినస్పెక్టర్ రావ్ అందుకున్నాడు. "మేం మా నేసరికి యింటి చుట్టూ జనం. యింట్లో ఫైర్ సర్వీస్ మనుషులు. ప్రమాదం ఏవిధంగా జరిగింది పాటు లను విచారించాం ఈలోపున డాక్టర్ గిరిధర్ వచ్చాడు. ప్రాధమిక చికిత్స అనంతరం ఆమె నెమ్మదిగా మాట్లాడ సాగింది. పరిస్థితి విషమించక ముందే...మరణ వాఙ్మూలం రికార్డ్ చేశాం. ఆ తరువాత డిటెక్టివ్ శ్రీకాంత్ తన పరిశోధన ప్రారంభించాడు"

"ఇందులో పరిశోధించటానికి ఏముంది? అంతా యాధృచ్ఛికం కేవలం నా దురదృష్టం" అన్నాను యిన స్పెక్టర్ రావ్ మాటల కడ్డు తగిలి.

"అలా అనకండి. ప్రమాదం యాధృచ్ఛికంగా జరిగినా... పరిశోధనలో తెలియాలిగా" డి. వై. ఎస్.పి అమకుంటూ అన్నారు.

"బావుంది. యింతకు మీ పరిశోధన ఫలితాలు తెలుసుకోవచ్చా?" అన్నాను.

"తప్పకుండా. డిటెక్టివ్ శ్రీకాంత్ వాటిని మరి కొద్దిసేపట్లో మీ ముందుంచుతారు" అన్నాడు యిన స్పెక్టర్ రావ్.

"మరో విషయం. మీరు మాకొన్ని వివరాలుచెప్ప వలసి వుంది" అసిస్టెంట్ సతీష్ అన్నాడు.

"అడగండి. చెప్తాను" కుర్చీలో ముందుకు వంగి కూర్చున్నాను

"మీ వివాహం జరిగి ఎంత కాలమౌతుంది?"

"సుమారు ఆరు సంవత్సరాలు"

"పిల్లలు?"

"యింతవరకూ లేరు"

"క్షమించండి. మీ మధ్య ఏవైనా దాంపత్య వివా దాలున్నాయా?"

"లేవు."

"ఆల్ రైట్. మీరు యింటి నుండి సరిగా ఎన్ని గంటలకు బయట కెళ్ళారు?"

"తొమ్మిదిన్నర"

"అంటే...మీ గోడగడియారం అరగంట కొట్టిన తరువాతనేగదూ!"

"ఔను. నేను మెట్లు దిగుతుంటే అరగంట విన్పిం చింది."

"మీరు ఎక్కడికెళ్ళారో వివరించగలరా? ఏమైనా అభ్యంతరమా?"

"ఓ స్నేహితురాలింటికి వెళ్ళాను."

"ఆమెను గురించి...."

"ప్రస్తుతం అప్రస్తుతం తరువాత మీకు అంత రంగికంగా చెప్తాను"

"థేంక్స్. మీరు ఎన్ని గంటలవరకూ ఆమె వద్ద ఐ....మీన్...ఆమె యింటి వద్ద గడిపారు?"

"పదకొండూ వలశై. వెంటనే టాక్సీ ఎక్కి యింటికి వచ్చేశాను"

"అంటే...యిరవై నిముషాలపాటు టాక్సీలో ప్రయాణించారన్నమాట"

"ఔను."

"మీరు యిల్లు విడిచేముందు మీ యింటి నుండి మీరేమైన వస్తువులు కూడా పట్టుకెళ్ళారా?"

"లేదు. వట్టి చేతులతో వెళ్ళాను"

"మీకు సిగరెట్లుగానీ సిగార్స్‌గానీ కాల్చే..."

'అటువంటు వేమీ లేవు. గంటకోమారు కాఫీ మాత్రం తాగుతాను?"

"థేంక్స్. మరో విషయం. మరణ పాఝ్మాలంలో హేమావతి-యింట్లో లైట్లారిపోయిన కారణంగా లోషిన్ దీపం వెలిగించటానికి ముందర హాలులోగల టేబిల్ మీద దీపం, అగ్గిపెట్టె కోసం వెతికినట్టు, అవి కనపించ లేదని చెప్పారు. ఎప్పుడూ టేబిల్ మీదనే వుండే....ఆ రెండు వస్తువులూ వంటగదిలోకెలా వెళ్ళాయో మీకు తెలుసా?"

"తెలీదు, యింట్లో ఏ వస్తువులూ ముట్టుకునే అవసరం నాకుండదు హేమ ప్రతిక్షణం నా అవసరాలేమిటో గమనిస్తూనే వుంటుంది. కాబట్టి యింటి మీద నాకేమాత్రం శ్రద్ధ వుండదు"

"మీరు తొమ్మిదిన్నర గంటల వరకు యింట్లో

చెప్పుకోండి చూద్దాం?

—సేకరణ: కె. చందర్ రావు

1. ఒక మనిషి వెంట్రుక ఒకటి దొరికింది. ఆ వెంట్రుక ఆ మనిషిలోని ఏ భాగం లోనిదో తెలుసుకో వచ్చునా?

2. కోర్టులో సాక్ష్యం చెప్పడానికి ముద్దాయి భార్యనే ప్రవేశ పెట్టవచ్చా?

3. గుడ్డపై పడ్డ రక్తంలో హంతకుని వేలి ముద్రలు పడ్డాయి. ఆ రక్తంలో వేలి ముద్రలున్నట్లు కనుగొన వచ్చునా?

4. హత్యా ప్రదేశంలో కారు యొక్క టైరు గుర్తులు అగుపించాయి. వాటిని బట్టి అది ఏ కారో గుర్తించ వచ్చునా?

5. పిచ్చివాని రక్తాన్ని ఇతరులకు ఎక్కించ వచ్చునా?

6. హతుని శరీరంలో దొరికిన ఒక బుల్లెట్ ను బట్టి అది ఎటువంటి పిస్తోలునుండి రిలీజ్ అయిందో తెలుసుకో వచ్చునా?

7. పిస్తోలునుండి రిలీజ్ అయిన బుల్లెట్ స్పీడెంత?

8. ఒక వ్యక్తి శరీరాన్ని చీల్చుకొని బుల్లెట్ బయటకు రావడానికి పిస్తోలును ఎంతదూరం నుండి పేల్చాలి?

9. మన దేశంలో మొట్టమొదటి హైకోర్టు ఎక్కడ నెలకొల్పబడింది?

10. పరుగెడుతూనే ఒక వ్యక్తి, పరిగెడుతున్న మరొక వ్యక్తిని కత్తితో పొడిచి చంపగలడా?

(జవాబులు 207 వ పేజీలో)

ఏమేం చేశారు?''

"ఏడుగంటలకు యిద్దరం కలిసే భోజనం చేశాం. నేను నా డ్రాయింగ్ రూంలో ఏదో వ్రాసుకుంటున్నాను. అరగంట తరువాత యింటిపని ముగించుకుని హేమ నా గదిలో కొచ్చింది. ఏదైనా చదువుకునే పుస్తకం యిమ్మంది, యిచ్చాను"

"అదేం పుస్తకమో?"

"ఖైదీల తిరుగుబాటు నేను వ్రాసిందే. కేవలం స్క్రిప్ట్"

"ఐ. సీ. నీవు బయటకు వెళ్ళే వరకూ ఆమె పుస్తకాన్ని చదువుతూనే వుందా?"

"ఔను."

"అల్ రైట్. ఆఖరు విషయం. సాయంత్రమీ దంపతులు ఏదైనా ప్రోగ్రాం నిర్ణయించుకున్నారా?"

"ఔను."

"ఏమిటో చెప్పగలరా?"

"పిక్చర్ కు వెళ్దామనుకున్నాం. కానీ... మా ప్రోగ్రాం రేపటికి వాయిదా పడింది."

"కారణం?''

"నేనో పనిమీద బయటకు వెళ్ళవలసిన అవసరం వచ్చింది"

"మరి... మీరు తొమ్మిదిన్నర వరకూ యింటి వద్దనే వుండి పోయారే. మీరనుకున్న పనికూడా వాయిదా పడిందేమిటి?"

"నేను ఏదో వ్రాసుకుని తొమ్మిదిన్నరకు బయలుదేరాను."

"మరోలా భావించకండి! హేమవతిగారు కట్టు

కున్న ఊర్లిన్ చీరె...మీ సెలతనే నటగా"

"ఔను"

"థాంక్స్ మరికొద్ది సేపట్లో దోషిని మీకు వివరిస్తాను." అంటూ డిటెక్టివ్ శ్రీకాంత్ తన అసిస్టెంట్ సతీష్ చేతనున్న ఫైళ్ళు తీసుకుని ఏవేవో తిరిగేశాడు కొంత సేపు

"ఈ ఫైలు చూడండి. హేమవతి గారు మరణ వాఙ్మూలంలో నేనడిగిన కొన్ని ప్రశ్నలకు జవాబులు చెప్పారు" అంటూ డిటెక్టివ్ శ్రీకాంత్ తన చేతిలోని ఫైలు నా ముందుంచాడు.

పరుగులు పెడుతున్న గుండెల్ని వగ్గంచేసి అవుతూ నెమ్మదిగా దృష్టి ఫైలుమీదికి సారించాను.

"రవి గారిపై మీ అభిప్రాయం?" ప్రశ్న.

"ఆయన చాలా మంచివారు వారిపై నాకెటువంటి దురభిప్రాయమూ లేదు" జవాబు.

"గత కొద్ది రోజుల్లో మీమధ్య ఏవైనా అభిప్రాయ భేధాలొచ్చాయా?"

"లేదు. మామధ్య ఎప్పుడూ కలతలు రేగేవిగాదు. ఒకవేళ అలా జరిగితే....మాలో ఎవరో ఒకరం వెంటనే తగ్గిపోతాం"

"ఈ మధ్య మీ శ్రీవారి దినచర్యలో ఏమైనా మార్పు గోచరించిందా మీకు?"

"లేదు. వారెప్పటిలా వ్రాసుకుంటున్నారు. చదువుకుంటున్నారు. అన్నీ పాత అలవాట్లే."

"సాయంత్రం ఫస్ట్‌షో సినిమాకు వెళ్దామన్న కోరిక మీకే కలిగిందా?"

"ఉహూ. వారే అన్నారు"

"ఎన్ని గంటలకు?"

"సాయంత్రం నాలుగు గంటలకు."

"అప్పటికేం చేస్తున్నారు?"

"తన రూంలో వ్రాసుకుంటూ మధ్య నన్ను పిలిచి మరీ చెప్పాడు. సరే నన్నాను."

"తరువాత మీపిక్చర్ ప్రోగ్రాం ఎందుకు కాన్సిల్ అయింది?"

"ఆరు గంటలకు యింటిపనంతా ముగించుకుని, బట్టలు మార్చుకుని సిద్ధమయాను 'హేమా! మొన్న తీసిన టెర్లిన్ చీరె కట్టుకో' అన్నారు వారు. తీసిన రోజునె కట్టుకుని విప్పేశాను బాగులేదు అన్నాను. తరువాత చీరె గురించి పట్టుబట్టారు. సరేనని మార్చుకున్నాను."

"తరువాత?"

"వారు తన రూంలో మంచంమీద పడుకున్నారు ఏమయిందని అడిగాను. తలపోటు వస్తుందని పిక్చర్ కెళితే యింకా ఎక్కువౌతుందేమోనని అనుమాన పడుతున్నాను. అన్నారు వేసే ప్రోగ్రాం కాన్సిల్ చేశాను."

"మరి...మీరు తిరిగి మామూలు బట్టలు వేసుకో లేదా?"

"లేదు"

"క్షమించండి కారణం మాకు చాలా అవసరం"

రెండు నిముషాల పాటు మౌనం తరువాత......

"వారందుకు ఒప్పుకోలేదు"

"థేంక్స్! మరో ప్రశ్న బాగా జ్ఞాపకం తెచ్చుకుని చెప్పండి. మీ వంట గదిలో కాల్ గాస్ సిలిండర్ క్రొత్తది మార్చి ఎన్ని రోజులవుతుంది?"

"నిన్న ఉదయమే మార్చాం''

"అంతకుముందున్న సిలిండర్‌లో గాస్ పూర్తిగా అయిపోయిందా?''

"ఏమో? ఆ విషయం నాకు తెలీదు. వారే క్రొత్త సిలిండర్ తెప్పించి వేయించారు.''

"సాధారణంగా మీకు ఒక సిలిండర్ ఎన్ని రోజు లొస్తుంది?

"నెల రోజులు''

"నిన్న మార్చిన సిలిండర్ తెచ్చి ఎన్ని రోజులవుతుంది?''

"సుమారు ఇరవై రోజులు."

"మరి....ఇరవై రోజులకే రవిగారు క్రొత్త సిలిండర్ ఎందుకు మార్చినట్టు?"

"ఏమో? టౌన్‌లో గాస్ సిలిండర్లు దొరకటం లేదని, అందుకే సిలిండర్ మార్పించానని చెప్పారు".

"థేంక్స్ చిన్న ప్రశ్న. రవిగారి డ్రాయింగ్‌రూంలో ఓ ట్రంకుపెట్టె వుంది. దాన్నెప్పుడు కొన్నారు?"

"వారుకొనలేదట. ఓ బీద విద్యార్థి...అంటే మా వారు చదువుకునే రోజుల్లో స్నేహితులో కాయన దాన్ని కొంతకాలం పాటు మాయింట దాచి పెట్టమని కోరారట."

"ట్రంకుపెట్టె తెచ్చి.......''

"నాలుగు రోజులవుతుంది,''

"దాన్ని వుపయోగిస్తున్నారా?''

"లేదనుకుంటాను.''

"చాలు.''

—ఫైలు మూసి రెండు నిముషాలపాటు కళ్ళు

కూడా మూసుకున్నాను డిటెక్టివ్‌ల దృష్టి నా ఉనికిని ఎప్పట్నుంచో రికార్డ్ చేస్తుందనుకుంటాను.

"శ్రీకాంత్ జీ! నాకంతా అయోమయంగా వుంది. హేమకు పిచ్చి పట్టిందేమోనన్న అనుమానం కూడా...."

"అటువంటి వేమీ పెట్టుకోవద్దు. మీరు చూడవలసిన ఫైలింకొకటి వుండిపోయింది అదికూడా చూచి..." డిటెక్టివ్ శ్రీకాంత్ నన్ను ఊపిరి పీల్చుకో నీయటం లేదు. మరో ఫైలందుకుని నాముందుంచాడు.

"నేనిప్పుడివన్నీ చదివే స్థితిలో లేను డిటెక్టివ్ జీ. క్షమించండి" అన్నాను నుదుటి మీద వ్రేళ్ళతో రాసుకుంటూ.

"డోన్ట్ వర్రీ మైడియర్ రవీ! ఈ ఫైలు చూడండి చాలు. విషయం మీకే అర్థమౌతుంది."

ఇక ఫైలు తెరవక తప్పలేదు. నా గుండెలు పరుగులు పెడుతూ వుండి వుండి ఒక్కసారి సడన్‌గా ఆగిపోతాయేమో ననిపించింది

"హేమాపతిగారూ! బాగా జ్ఞాపకం తెచ్చుకుని సమాధానం చెప్పండి. తొందరేమీ లేదు. రవిగారు తన రూంలో కూర్చొని వ్రాసుకుంటున్నారు. అప్పుడు మీరు 'ఖైదీల తిరుగుబాటు' అనే నవల స్క్రిప్ట్ హాలులో కూర్చుని చదువుకుంటున్నారు. టైము తొమ్మిదిన్నరయింది. మీవారు తమ రూంలో నుండి హాలులో కొచ్చి సరాసరి బయటకెళ్ళిపోయారా? లేక మరో గదిలో కెందుకైనా వెళ్ళారా?" ప్రశ్న.

....

"బాగా ఆలోచించుకుని చెప్పండి."

1020/2, 7th Main Road,
Srirampuram, Bangalore-21

"వారు తన రూంలో నుండి బట్టలు మార్చుకుని వచ్చారు. 'హేమా! అరగంటలో తిరిగి వచ్చేస్తాను. ఓపని మీద బయటికెళ్తున్నాను' అన్నారు. నవలలో మునిగి నేను 'ఊ' అన్నాను. తరువాత వారు వంట గదిలోకెళ్ళటం గుర్తుంది నాకు. నవల చదువుకుంటూనే పరధ్యానంగా 'ఏం కావాలండీ?' అన్నాను. 'మంచి నీళ్ళు తీసుకుంటున్నాను. నువ్వు చదువుకో. ఫరవా లేదులే, అన్నారు."

"వంట గది నుండి బాగా ఆలస్యంగా వచ్చారా?"

"లేదు. వెంటనే వచ్చేశారు."

"తరువాత ?"

"వారు వెళ్ళిపోతూ 'యింట్లో జాగ్రత్త' అన్నారు అంతే. నేను లైట్లారిపోయే వరకూ చదువుతూనే వున్నాను"

"థేంక్స్."

ఫైలు మూశాను. డిటెక్టివ్‌ల వేపు చూస్తూ అన్నాను.

"ఇవన్నీ రికార్డ్ చేసి ప్రయోజనం ఏమిటని?"

"హంతకుణ్ణి పట్టుకోవటానికి."

"హంతకుడా?"

"ఔను. అగ్ని ప్రమాదం కల్పించిన హంతకుడు"

"ఎవరు?"

"చెప్పుకోండి చూద్దాం. మీరు డిటెక్టివ్ రచయితలేగదూ? రకరకాల ఫైల్సు చదివారు. వాటన్నింటిని బట్టి మీకేమీ అర్థంగావటంలేదా?"

"డిటెక్టివ్ జీ! మీరంతా నన్ను గాభరా పెట్టిస్తున్నారు"

"లేదు. మీరే కంగారు పడుతున్నారు. మైడియర్ సతీష్. ట్రంక్ పెట్టె తెచ్చి చూపించు." అన్నాడు డిటెక్టివ్ శ్రీకాంత్.

అసిస్టెంట్ సతీష్ నా గదిలోకి పోయి ట్రంక్ పెట్టె తెచ్చి టీపాయ్ మీదుంచాడు.

పెట్టెకు నేను వేసిన తాళం లేనే లేదు. మూత తెరచి చూపించాడు నాకు. లోపల ఓ పరికరం వుంది.

"డిటెక్టివ్ జీ! మీరే గెలిచారు. యినస్పెక్టర్ రావ్ గారూ! నన్నరెస్ట్ చెయ్యండి. నేరం ఒప్పుకుంటు న్నాను." అన్నాను పగిలి పోతున్న నా గుండెల్ని అదుపు చేసుకుంటూ. రెండు చేతులతో ముఖం కప్పుకున్నాను.

* * *

"తరువాత ఏం జరిగింది?" అన్నాడు విఠల్ రావ్.

"ఇంకేం జరుగుతుంది? కోర్టు, శిక్ష, జైలు." అన్నాను.

"సరేగానీ...యిందాక చెప్పిన కథలో మీరు హంతకులెలా అయ్యారో నాకర్థంగాలేదు. ట్రంక్ పెట్టెలో ఏదో పరికరం అన్నారు అదేమిటో?" అన్నాడు విఠల్ రావు.

"కరెంటు అరగంట తరువాత దానికదే ఆగి పోవటం"

"ఎలా ఆగి పోతుంది? ఎవరైనా ఆపుజేయాలిగా"

"అక్ఖర్లేదు. ఫ్యూజ్ లు పోతే"

"ఫ్యూజ్ లు మాత్రం ఎలా పోతాయి?"

"అరగంట తర్వాత ఫ్యూజ్ లు పోవటానికే ఆ పరికరం తయారు చేశాను"

"ఎలా?"

"ఏముంది? ఓ డబ్బాకు అడుగున చిల్లిపెట్టి నీళ్ళు పోశాను చుక్కలు చుక్కలుగా నీళ్ళు డబ్బా క్రింద గల గ్లాసులో పడతాయి. గ్లాసులో చల్ల చిలికే కవ్వంతూదిరి బెండు పెట్టాను. గ్లాసులో నీళ్ళు పైకుబుకుతుంటే కవ్వం పైకి తేలుతుంది. విద్యుచ్ఛక్తి గల రెండు వైర్లలో ఒక దాన్ని స్థిరంగా కట్టిపెట్టాను. రెండవ వైరును కవ్వం పై భాగాన అమర్చాను. గ్లాసు నిండే సరికి కవ్వం పైకి తేలి రెండు వైర్లూ అంటుకుంటాయి. అంతే, ఫ్యూజు పోతుంది"

"ఐడియా! మీరు కేవలం రచయితలే అనుకున్నాను. యింజనీరింగ్‌లో గూడా అనుభవముందన్న మాట" విఠల్ రావ్ ఆశ్చర్యపోతూ అన్నాడు.

"అంతా ప్రీ ప్లాన్డ్ ప్రకారం జరిగింది. టేబిల్ మీద గల కిరోసిన్ లైటు, అగ్గిపెట్టె వేనే తీసి వంట గదిలో దాచాను. పెర్లిన్ చీరెవల్ల ఆమె మరింత ప్రమాదానికి గురి కాగలదనే ఆమె చేత బలవంతంగా కట్టించాను. తొమ్మిదిన్నరకు నా గదిలో గల ట్రంక్ పెట్టె డబ్బాలో నీళ్ళుపోసి, వైర్లకు విద్యుత్తు కలిగించాను. వంట గదిలో కెళ్ళి మంచి నీళ్ళు త్రాగుతున్నట్టు నటించి, కాల్‌గాస్ సిలిండర్ ఆన్ చేసి తలుపులు మూసి వచ్చాను. తిరిగి పన్నెండు గంటలకి చేరే సరికి వేడిలతో పోలీసు బలగం వన్నాహ్వానించింది"

"ఒక్క సందేహం." అన్నాడు విఠల్ రావ్.

"అడగండి చెప్తాను"

"డిటెక్టివ్ శ్రీకాంత్ ఎలా పరిశోధించాడంటారు?"

"అతనికి కొన్ని అనుమానాలు కలిగాయి. వాట న్నింటికి సమాధానాల కోసం పరిశోధించాడు. యిల్లంతా గాలించాడు. ట్రంక్ పెట్టె తెరచి నేనమర్చిన పరికరం అర్థం చేసుకున్నాడు. హేమను రకరకాలుగా ప్రశ్నించాడు. ఫలితం సులభంగా తేల్చేశాడు."

"మీరు యిలా జరుగుతుందని ముందుగా ఊహించ లేదా?"

"లేదు. హేమ ప్రమాదవశాత్తు మరణించిందని లోకం నమ్ముతుందనుకున్నాను. డిటెక్టివ్‌కు ముఖ్యంగా ఒకే ఒక్క అనుమానం బలంగా నాటింది"

"ఏమిటది?"

"కరెంటు ఉండి ఉండి అకస్మాత్తుగా మాఇంట్లో ఆగిపోవడంఎలా జరిగిందాని పరిశోధించాడు. నేనెన్నో రోజులుగా ఆలోచించి తయారు చేసిన పథకాన్ని రెండు గంటల్లో కనిపెట్టిన ఘటికుడాయన. నేను చేసిన సరికొత్త హత్యకు సరికొత్త పరిశోధన చేశాడు."

విఠల్ రావ్ ఆశ్చర్యపోతూ వుండి పోయాడు. ✻

✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻

ఇనస్పెక్టర్ :-మీ ఇంట్లో రాత్రి దొంగలుపడ్డారట ఏమేమి ఎత్తుకు పోయారో చెప్పండి. నేను ఈ కేసును దర్యాప్తు చేస్తున్నాను!

మంత్రి:-దొంగనోట్లు! నల్లమందు!!!

కె. సుభాష్, సికింద్రాబాద్-3.

✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻✻

యథార్థ గాథ :

మంచుకొండలలో 73 రోజులు!

—కాళహస్తి శివరామ్.

గత సంవత్సరం అక్టోబరు నెల 13 వ తేదీన, మామూలుగా రెండున్నర గంటల కాలం పట్టే ప్రయాణం 73 రోజులు పట్టుతుందని యెవరూ వూహించి వుండరు.

దక్షిణ అమెరికా మాన్టివిడియో నుంచి శాంటియాగోకు ఎఫ్-27 విమానం బయలు దేరింది.

ఆ విమానంలో కాలేజీ విద్యార్థులైన రగ్బి క్రీడాకారులు 16 మంది, వాళ్ళ బంధువులు, స్నేహితులు 24 మంది, వైమానిక సిబ్బంది 5 గురు ప్రయాణీకులున్నారు. అందరి వయసూ 26 లోపు

చిలీ క్రీడోత్సవంలో పాల్గొని తిరుగు ముఖం పట్టాలని అనుకున్నారు.

వాతావరణం సరిగా లేని కారణంగా విమానం అర్జంటైవాలో కాసే పాగింది. ఆ సమయంలో క్రీడాకారులందరూ పంచి పెట్టడానికి చాక్లెట్లు పెట్టెలు పెట్టెలుగా కొని విమానంలోకి యెక్కించారు.

విమానం బయలుదేరు సమయంలో తుఫాను తగ్గిపోయి వుంది. అన్డీస్ పర్వతాలను దాటు సమయంలో విమానం అటుయిటు వూగి పోయింది. దానిని గురించి ప్రయాణీకుల్లో యెవరూ అంతగా పట్టించుకోలేదు.

కాని, ఒక యువకుడు హఠాత్తుగా అరిచాడు. అరుపుకు అందరూ భయభ్రాంతులై గాజు కిటికీల గుండా బయటికి చూశారు.

చేతితో అందుకో గలిగినంత దగ్గర్లో పర్వత శిఖరం దర్శన మిచ్చింది!

మరుక్షణం విమానం పర్వత శిఖరాన్ని గుద్దుకుని మంచు మీదుగా అరమైలు వరకు జారుకుంటూ వెళ్ళి మంచు గడ్డలో ఆగి పోయింది.

ఆ ప్రదేశం 11, 900 అడుగుల ఎత్తులో వుంది.

ప్రయాణీకులలో చనిపోయిన వారు 18 మంది!!

"ఎవరి వద్దనైనా రివాల్వర్ వుంటే యివ్వండి. ఆత్మహత్య చేసుకుని చస్తాము. ఈ బాధను భరించలేక పోతున్నాము." అని ఒక పైలెట్ బాధతో సుడులు తిరిగిపోతూ అరుస్తున్నాడు.

అప్పుడు సమయంసాయంకాలం నాలుగు గంటలు. ప్రమాదం నుండి బ్రతికి బయట పడిన వారికి చలి నుండి తప్పించుకోడానికి పగిలి, నుగ్గైపోయిన విమాన లోపలి భాగం ఆశ్రయం యిచ్చింది. చావలేక బ్రతికిన వారంతా ఆ భాగంలో ముడగ దీసుకుని పడుకుని ఆ రాత్రి గడిపే వారు.

తెల్లవారింది.

ఎముకలు కొరికే చలిని భరించలేక, విమాన సీట్లను చింపి. ప్లాస్టిక్ షీట్లను కప్పుకున్నారు. రక్పి ఆట యూనిఫారాలను ధరించు కున్నారు.

విమానంలో చెడిపోని ఒకే ఒక బాటరీని కనుగొని ట్రాన్సిస్టర్ని పని చేయించగా, ప్రమాదానికి గురైన విమానాన్ని వెతకడానికి బయలు దేరినట్టు సువార్త అందింది.

వెదక డానికి వచ్చిన విమానానికి, ప్రమాదానికి

గుర్తైన విమానం కనబడలేదు. కారణం ఈ విమానం తెలుపు. తెలుపు రంగు మంచులో కలిసిపోవడం మూలంగా గుర్తించలేక పోయారు!!

అలా 16 రోజులు గడిచి పోయాయి.

హఠాత్తుగా మంచు గాలుల తుఫాను చెలరేగింది. ఆ మంచు గాడ్పులకు విమాన ప్రమాదంలో నుండి బ్రతికి బయట పడ్డ వారిలో ఎనమండుగురు బలి అయిపోయారు పాపం!

చనిపోయిన వారి మృతదేహాలను మంచులో పాతి పెట్టారు.

తమ జాగేటిలను కనుగొనడానికి అయత్నమై మొలలోతు మంచులో వెతకడం ప్రారంభించారు కొందరు.

తమ తమ కష్టాలను, బాధలను, కూడా తెచ్చుకున్న కెమేరాలతో ఫోటోలు తీసుకున్నారు మరి కొందరు.

అల్యూమినియం రేకుల్ని వంచి మంచులో నడవడానికి వీలుగా తయారు చేసుకుని కాళ్ళకు తగిలించుకున్నారు ఇంకొందరు.

స్పాంజ్ 'ఇన్సులేషన్'తో నిద్రించడానికి వుపయోగకరంగా దుప్పట్లను తయారు చేసుకున్నారు కొందరు.

విమాన రేకుల మీద ఎండ వేడికి మంచుగడ్డల్ని కరిగించి ఉప్పు అవసరాన్ని సమాళించుకున్నారు కొందరు.

తినడానికి యేదైనా లభిస్తుందేమో నన్న ఆశతో పగిలిన విమాన భాగాలను వెలికారు కొందరు. ఆశ్చర్యం!

చాక్‌లెట్ల డబ్బాలు బయట పడ్డాయి. పడి పడి నవ్వుకున్నారు, విధి చేష్టలకు! ఎవరికోసమో కొన్న చాక్లెట్లు తమకు ఉపయోగమైనాయి.

అలా మంచు కొండల మధ్యనే వాళ్ళకు రెండు నెలలు గడిచాయి. కాని బయట పడే మార్గం మాత్రం వాళ్ళకు గోచరించలేదు.

డిసెంబరు 13 వ తేదిన ఇద్దరు యువకులు గట్టి నిర్ణయానికి వచ్చారు. తాము ఆ కొండకు పశ్చిమంగా పయనించి ఊరేదైనా కనబడుతుందేమో చూడాలి. 15 రోజుల లోపు తమ వద్ద నుండి యెటు వంటి సమాచారం అందకపోతే మరి యిద్దరు యువకులు బయలు దేరాలని తీర్మానించుకున్నారు. బయలు దేరారు.

పదవ రోజు యువకు లిరువురు ఒక నదిని చూశారు. నది గట్టువే నడవగా గొర్రెల మందమ తోలు కెళ్ళు గొర్రెల కాపరి కనబడ్డాడు. అతని సాయంతో చిలీ ప్రభుత్వ రక్షక దళాల సహాయం లభించింది.

ప్రమాదానికి గురైన విమానం వద్దకు హెలికాప్టర్ లు పరుగులు తీసినవి. ఆరోజు వాళ్ళకు73 వ రోజు!!

అప్పటికి ఇంకా 16 మంది మాత్రం బ్రతికి వున్నారు!!

రెండు నెలలకు పైగా దిక్కూ మొక్కూ లేని మంచు ప్రదేశంలో ఆ పదహారు మంది 73 రోజులు గడిపారు.

అయితే, ఆ 16 మంది బక్క చిక్కి పోలేదు. పైపెచ్చు ఆరోగ్యంగా దర్శన మిచ్చారు. రక్షక దళాల అధికారులకు ఆశ్చర్యమేసింది.

చనిపోయిన వారి మృతదేహాలను పరీక్షించగా

భయంకరమైన విషయం తెలియ వచ్చింది. 9 మృత దేహాలలో కొన్ని కొన్ని భాగాలను నరికినట్లు తెల్పిపోయింది. విమాన ప్రమాదంలో ఏర్పడిన గాయాలు కావవి. అధికారులు అనుమానించి ఆ 16 మందిని ఆరా తీయగా నిజం ఒప్పేసుకున్నారు.

"చాక్‌లేట్స్ అయిపోగానే మమ్మల్ని ఆకలి దహించేసింది. చనిపోయిన వారి మృత దేహాలు మంచులో వుండడం మూలంగా చెడిపోలేదు పైగా మురికి సోక లేదు. చిన్న చిన్న ముక్కలుగా నరికి ఎండకు వేడెక్కిన విమాన రేకుల మీద పొర్లించి పచ్చిగానే తిన్నాం. అందుకే చావక బ్రతక గలిగాం"

పదహారు మందిలో ఒకతను, "చనిపోయిన వారి గుండెను తీసి మరొకరికి అమర్చి ప్రాణం యిస్తున్నారు కదా! అదే విధంగా చనిపోయిన వారి శవాలు మేము బ్రతకడానికి వుపయోగ పడ్డాయి!" అని చెప్పాడట.

మరో విశేషం యేమిటంటే ఆ బ్రతికిన వారి బంధువులదో, స్నేహితులదో, సంబంధించిన మృత దేహాన్ని తాకకూడదని కట్టుబాటు చేసుకున్నారట!!

నరమాంస భక్షణ వార్త అందగానే ఊరువూరే అట్టుడికి పోయింది. చాలా మంది వ్యతిరేకించారు. తమ తమ నిరసనలను తెలిపారు. ముఖ్యంగా చనిపోయిన వారి బంధుమిత్రులుపై చర్యకు ఆగ్రహావేశాలను, నిరసనను తెలిపారు.

వారి కందరకూ జవాబుగా చిలీ దేశ వార్తా పత్రిక ఒకటి, "మీరే అటువంటి పరిస్థితుల్లో చిక్కుకుని వుంటే, ఏం చేసి వుండేవారు?!" అని అడగడంతోనే సమాధాన మిచ్చింది.

అదృష్టం వెతుక్కుంటూ వచ్చింది!

వసుంధర

... GUPTA CIRCULATION LIB...
1020/1, 7th Main Road,
Srirama puram, Bangalore-...

అతను తమాషాగా ఈల వేశాడు.

ముందు నడుస్తున్న అందమైన అమ్మాయి వెనక్కి తిరిగింది. వెనక్కి తిరిగిన ఆమె ముఖం నిండా కోపం ఉంది.

ఈల వేసిన అబ్బాయి ఆకాశంలోకి చూస్తున్నాడు.

అమ్మాయి కొంతెం కోపంగా "ఏయ్ మిస్టర్!" అని పిలిచింది.

అబ్బాయి ఉలికిపాటు నటించి,ముందడుగు వేసి, అమ్మాయిని సమీపించి, "నా పేరు సుబ్బారావు" అన్నాడు.

"మీ పేరుతో నాకేం పని?" అందామె.

"మరి పిలిచా రెందుకు?' అన్నాడతను.

"నన్నుద్దేశించి ఈలెందుకు వేశారు?"

"సరిగానే ఊహించారు. నేను నిజంగా మిమ్మల్ని ద్దేశించే ఈల వేశాను. అందులో తప్పేమైనా ఉందా?"

"ఉందో, లేదో మీకు తెలుసును కాబట్టే నేను వెనక్కి తిరగ్గానే ఆకాశంకేసి చూడ్డం మొదలెట్టారు"

"నేను చేసింది తప్పని గ్రహిస్తే వేసినట్లెందుకు ఒప్పుకుంటాను? ఇంకా ఆకాశం కేసి చూద్దమంటారా! మీ అందం చూసే సరికి కళ్ళు చెదిరి పోయాయి. మరి ఎటు చూడాలో తెలియక......"

ఆమె ముఖం కొద్దిగా ఎర్రబడింది. మాట కూడా కాస్త మెత్తబడింది "పరాయి ఆడదాన్ని అలా ఈలవేసి పిలవ్వచ్చా?" అంది నెమ్మదిగా.

"ఎలా పిలవాలో చెప్పండి!" అన్నాడతను.

ఆమెకు నవ్వు వచ్చింది.

"ఆ నవ్వే నన్ను పిచ్చివాణ్ణి చేస్తుంది. ఇందాక

మీరు నవ్వడం చూసి పిచ్చివాడినై మీ వెంట బడ్డాను ఆ నవ్వు మీ అందమైన ముఖానికి అలంకారంగా ఉంది. ఇది మీకు తెలుసుననుకుంటాను. అందుకే......"

"కాదు. నగలు ధరించే కావాతు నాకు లేదు"

"నేను ఒప్పుకోను" అని "ఇలా రోడ్డు మీద ఆగి పోవడం బాగుండదు. పదండి, నడుస్తూ మాట్లాడు కుందాం!" అన్నాడతను.

అతని చనువుకామె ఆశ్చర్యపోయింది. దెబ్బలాడా అనే ఉద్దేశ్యంతో అతన్ని పలకరించింది. కానీ పరిచయం కొత్తదారులు తొక్కుతోంది. ఆమె అప్రయత్నంగానే అతనితో నడచింది. కానీ ఏ మూలో ఆమెలో ఇంకా కోపం లేక పోలేదు. "మీరు ఈల వేయడం నాకు నచ్చ లేదు. ఎవడైనా మీ చెల్లెలు వెంటబడి అలా ఈల వేస్తే మీరేం చేస్తారు చెప్పండి?" అందామె.

"తెలియదు. అన్నా చెల్లెళ్ళ అనుబంధాలూ, అను భూతులూ ఎలాగుంటాయో నాకు తెలియదు" అతని ముఖంలో విచారం కనిపించింది. "నాకే బంధాలూ తెలి యవు. ఎవ్వరూ లేరు నాకు" అన్నాడు.

"ఈజిట్?" అందామె ఆశ్చర్యంగా.

"అవును. ఈ విశాల ప్రపంచంలో నేను ఏకాకిని" అన్నాడతను.

ఆమెలో కొద్దిగా సానుభూతి చోటు చేసుకుంది. కానీ అంతలోనే అతని ఈల ఆమె చెవిలో మ్రోగింది. "బహుశా, అందుకే ఇందాకా అంత అసహ్యంగా ప్రవ ర్తించారనుకుంటాను" అందామె కసిగా.

"మీకు నా మీద చాలా కోపం వచ్చినట్లుంది. నా స్నేహితుల్లో నాకు చాలా మర్యాదస్తుడన్న పేరుంది.

నేనెన్నడూ ఆడ పిల్లల వెంటపడ్డ వాణ్ణి కాదు. కానీ మీ అందం చూసి నేను వెర్రివాడినై పోయాను. వెర్రిగా ఈల వేశాను"

ఆమె మాట్లాడలేదు

"మేడమ్! మీ పేరు చెప్పరూ?" అన్నాడతను.

"చెప్పను"

"ఓ.కే. చెప్పకండి. కానీ నేను తెలుసుకోగలను. రేపు సాయంత్రం మీరు పార్కుకి రండి. అక్కడ మీ పేరే కాదు, ఇంకా ఇంటరెస్టింగ్ విషయాలు చెబుతాను..."

ఆమె కోపంగా అతని వంక చూసి "నేను రాను. అయినా మీతో మాట్లాడవలసిన అవసరం నాకేముంది?" అంది.

"అది తెలుసుకుందుకే రేపు గాంధీ పార్కుకి రండి!" అన్నాడతను.

* * *

"చాలా థాంక్స్ మిస్ సుజాతా! మీరు వస్తారా అని అనుమాన పడ్డాను. కానీ వచ్చేశారు నా మీద మీకు కొంచమైనా గౌరవముందన్న మాట!"

ఆమె ఆశ్చర్యంగా అతని వంక చూసి. "ఎలా తెలుసుకున్నారు నా పేరు?" అంది.

"వెరీ సింపుల్! మీరు పని చేస్తున్న ఆఫీసులో ఎంక్వయిరి చేశాను." సుబ్బారావు నవ్వి, "ఈ దీనుడి కోరిక మన్నించి ఇంత వరకూ వచ్చారు. మరి కొంత దూరం రాగలరా?" అన్నాడు.

"కొంత అంటే ఎంత?"

"చాలా మంచి ప్రశ్న అడిగారు మీరు నా ప్రక్క నుంటే ఎంత దూరమైనా కొంత దూరమే అవుతుంది."

అతనేతో అనబోతూండగా ఆమె కోపంగా "మిస్టర్ మరి నేను వెళ్తున్నాను" అంది.

"నేను మిమ్మల్ని నా జీవితంలోకి ఆహ్వానిస్తూంటే వెడతానంటారేమిటి సుజాతా?" అతను బాధగా అన్నాడు.

ఆమె అతని మాటలు వింది. అయినా వెళ్ళిపోయింది.

2

హరినారాయణ ఆశ్చర్యంగా అతని వంక చూసి "ఏమిటి నువ్వు మా అమ్మాయిని కట్నం అక్కరలేకుండా పెళ్ళి చేసుకుంటావా?" అన్నారు. ఆయన జీవితకాలంలో ఇంతకు మించిన ఆశ్చర్యకరమైన సంఘటన మరేదీ జరిగినట్లు లేదు.

"అవునండీ. పదేళ్ళ నుంచి ఒంటరి బ్రతుకు నడుపుతున్నాను. జీవితం చప్పగా నిస్సారంగా ఉంటోంది. పెళ్ళి చేసుకోవాలని ఏడాది నుంచి అనుకుంటున్నాను. కానీ నా బోటి ఏకాకి మనిషికి పిల్ల నెవడిస్తాడు? అదలా గుంచితే నా మటుక్కు నాకు పెళ్ళి చేసుకుని సుఖావడాలని వుంది అందుకని శాస్త్ర సంప్రదాయమైన కుటుంబం లోంచి వచ్చిన పిల్లను చేసుకోవాలనుకుంటున్నాను. కాబోయే భార్య అందమైనది కావాలని ఏ మొగాడైనా అనుకుంటాడుగదా అందువల్ల నా ఈ కోరికలకూ, నేనున్న పరిస్థితులకూ పొసగడం లేదు. ఇన్నాళ్ళకు నా అదృష్టం కొద్దీ సుజాత నా కళ్ళ బడింది. ఆమె లేకపోతే నా జీవితం వ్యర్థమనిపిస్తోంది"

సుబ్బారావు మాట్లాడుతూన్నంతసేపూ హరినారా

మంత్రులందరూ నాచేతిలోనే

యణగారు తీక్షణంగా అతని వంకే చూస్తున్నారు. అతని మాటల్లోని నిజాన్ని, సిన్సియారిటీనీ అంచనా వేయడానికి ప్రయత్నిస్తున్నారాయన. ఆయన చూపు లకు సుబ్బారావు నమ్మదగ్గ వాడిలాగే కనిపించాడు.

సుబ్బారావు గురించిమరి కొన్ని వివరాలు రాబట్టే డాయన. వాటిలో ఆయనకు అందిన సమాచారం ప్రకా రం సుబ్బారావు, హరినారాయణగారి కులానికి చెందిన వాడే! తర్వాత సుబ్బారావు పనిచేస్తున్న ఆఫీసు చిరు నామా నోట్ చేసుకున్నాడాయన.

ప్రస్తుతం సుబ్బారావు, సత్యనారాయణ అనే అత నితో కలసి ఉంటున్నాడు. రెండు వారాల క్రితమే సత్య నారాయణ తల్లి కూడా వచ్చింది. సత్యనారాయణకూ పెళ్ళి కాలేదు. అతను సుబ్బారావు లాగే కట్నం తీసుకో కుండా వివాహం చేసుకోవాలనుకుంటున్నాడట. మిత్రు లిద్దరూ ఒకే ఆఫీసులో పని చేస్తున్నారు.

సుబ్బారావు వెళ్ళిపోయేక ఆయన భార్య సూర్యా వతితో ఈ విషయం గురించి చర్చించాడు.

హరినారాయణగారి కింకా బోలెడు సర్వీసుంది. కానీ ఆ సర్వీసులో నువ్వు సంపాదించబోయేది ఎంతో ఉండదు. అని ప్రతి నెలా ఒకసారి వచ్చే జీతం గుర్తు తెస్తూంటుంది ఆయన వయస్సు నలభై రెండు. ఆయన కూతురు సుజాత వయస్సు పద్దెనిమిది. ఆర్నెల్ల క్రితమే ఆమె ఉద్యోగంలో చేరింది.

సుజాత తర్వాత హరినారాయణగారికి మరి ఇద్దరు మాత్రమే పిల్లలున్నారు. పదిహేనేళ్ళ మహాలక్ష్మి, పద కొండేళ్ళ ఆదినారాయణరావు.

పెద్ద కూతురు సుజాత అంటే ఆయన కెంతో

ప్రేమ. ఆమెకు మంచి సంబంధం చూసి పెళ్ళి చేయాలని ఉందాయనకు. కానీ మంచి సంబంధాలకు తూగేటంత డబ్బు ఆయన దగ్గర లేదు. అయితే సుజాత చాలా అందంగా ఉంటుంది. ఆ అందమే ఆమెకేదైనా మంచి సంబంధాన్ని తీసుకురాదా, అని ఆయన ఆశపడుతూండే వాడు. ఆ ఆశ నిజమయే ఘడియలు ఇప్పుడొచ్చాయి.

భార్యతో చర్చించాక సుబ్బారావు గురించి మరి కొన్ని ఆరాలు తీసి అన్నీ సక్రమంగా ఉంటే ఒక వారం రోజుల్లో ముహూర్తం పెట్టేసేయాలన్న నిర్ణయానికొచ్చే రాయన.

సుబ్బారావు రావడమూ, వెళ్ళడమూ తలిదండ్రుల చర్చలూ ఇవన్నీ సుజాతలో కొత్త ఆశలు రేకెత్తించాయి. సుబ్బారావునో రోడ్డు సైడు రోమియోగా ఆమె మొదట్లో భావించింది. కానీ ఇప్పుడతనిలా తిన్నగా తన తండ్రి వద్దకే రావడంతో అతని మీద గౌరవభావం కలి గిందామెకు.

3

ఒక మారుమూల సందులో ఉన్న ఆ ఆఫీసు హరినారాయణగారొకసారి తన చేతిలో ఉన్న కాగితంలో పేరూ, ఆ ఆఫీసు ముందున్న బోర్డు మీది పేరూ సరి పోయాయో, లేదోనని చూశారు.

'యునైటెడ్ బిజినెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో.'

పేరు సరిపోయింది. ఆ ఆఫీసు గురించి అక్కడున్న రిసెప్షనిస్టుని అడిగి కొంత సమాచారం సేకరించా డాయన.

పెద్ద పెద్ద పరిశ్రమలకూ, వ్యాపారసంస్థలకు ముఖ్యమైన సమాచారాన్ని సంపాదించి అందజేసే సంస్థ అది. మరీ అంత పెద్ద సంస్థ కాకపోయినా, అది చేసేపని ముఖ్యమైనది కావడం వల్ల, అందులో పని చేసే ఉద్యోగు లందరికీ మంచి జీతాలు వస్తాయి. ఈ సంస్థకు దేశమంతటా బ్రాంచిలున్నాయి.

సుబ్బారావుకి నెలకు ఏడొందల యాభై రూపా యలు జీతం వస్తుందని తెలియగానే హరినారాయణ గారికి కళ్ళు తిరిగినంత పనయింది. ఆయన తర్వాత ఆపీ సులో అడుగు పెట్టేడు. అక్కడి వాతావరణం ఆయనకు నచ్చింది. అక్కడి స్టాఫ్ సుమారు పది పదిహేను మంది వరకు ఉంటారేమో, అందరూ ఎవరిపని వారు చకచకా చేసుకుపోతున్నారు. అప్పుడే దీర్ఘంగా ఆలోచిస్తూ ఒక ఫైల్లోకి చూస్తూ హుందాగా కూర్చున్న సుబ్బారావు ఆయన కళ్ళ బడ్డాడు.

హరినారాయణగారు తన వంక చూసే సమయా నికే అనుకోకుండా సుబ్బారావు కూడా అయన వంకచూడ డం జరిగింది ఆయన్ను చూస్తూనే అతను లేచి "నమస్కా రమండీ. ఇలా వచ్చారేమిటి?" అన్నాడు.

"కాబోయే అల్లుడి ఆపీసు చూద్దామని" అన్నాడు హరినారాయణగారు తృప్తిగా నవ్వుతూ.

సుబ్బారావు ఆపీసులో అందరికీ హరినారాయణ గారిని పరిచయం చేశాడు. అతని మిత్రుడు సత్య న్నారాయణను కూడా అప్పుడే చూశారు. "ఈ ఆపీ సులో కుర్రాళ్ళందరూ చలాకీగా, అందంగా ఉన్నారు. ఒక్కొక్కళ్ళవీ వివరాలు సంపాదించి ఎవరికైనా చెబితే చాలా సంతోషిస్తారు. అందరూ ఫస్ట్‌క్లాసు పెళ్ళి కొడు

కులు'' అనుకున్నారాయన. అప్పుడే ఆయనకు తెలిసింది. అక్కడున్న వాళ్ళందరూ ఆదర్శ యువకులు. కానీ కట్నం లేకుండా పేద ఇంటి పిల్లను పెళ్ళి చేసుకోవాలనే ఆశయంతో ఉన్నవారు....

హరినారాయణగారికి కలిగిన సంతృప్తి అంతా ఇంతా కాదు. ఆ సాయంత్రమే ఆయన సత్యన్నారాయణ ఇంటికి వెళ్ళారు. ఆయన వెళ్ళేసరికి కుటుంబ సభ్యులు ముగ్గురూ ఇంట్లోనే ఉన్నారు.

సత్యన్నారాయణ తల్లి పార్వతీదేవిలా నిండుగా, చూడముచ్చటగా ఉంది. ఆవిడ భర్త గుంటూరులో ఇంకా ఉద్యోగం చేస్తున్నారుట. ఆవిడ ఇక్కడికి వచ్చి పదిహేను రోజులయిందిట. కొడుకెవరో అమ్మాయిని ప్రేమించానని ఇంటికి ఉత్తరం రాస్తే కాబోయే కోడలిని చూసుకుందుకు వచ్చిందట. పిల్ల ఆవిడకు అన్ని విధాలా నచ్చిందట.

సుబ్బారావు అంటే ఆవిడకు ఎంతో అభిమానం. తల్లిదండ్రులు లేని సుబ్బారావు వాళ్ళింట్లోనే చదువుకుని పైకి వచ్చాడుట. సుబ్బారావు లాంటి బుద్ధిమంతుడు స్నేహం వల్లనే తన కొడుకు కూడా బాగుపడ్డాడని ఆవిడ చెప్పింది. ఇప్పుడు సుబ్బారావు కూడా పెళ్ళి చేసుకోదల్చినట్టు ఆవిడకు తెలిసింది. వీలయితే ఇద్దరకూ ఒకేసారి పై వారంలో వివాహం జరిపించాలని ఆవిడ అనుకుంటుంది.

పెళ్ళి గురించిన ఆవిడ అభిప్రాయాలు కూడా హరినారాయణగారికి తెలిశాయి. పెళ్ళి అన్నది నూరేళ్ళ జీవితపు పంట. దానిలో ముఖ్యమైన వధూవరులకు చక్కగా ఈడూ జోడూ కుదరడం. అది జరిగినప్పుడు మిగతా అర్భాటాలనవసరం. ఈ కరువు రోజుల్లో వీలయి

నంత సింపుల్‌గా వివాహం జరిపించడం మంచిది. అందుకే సత్యన్నారాయణ, సుబ్బారావుల పెళ్ళిళ్ళు గుళ్ళో జరిపించాలని ఆవిడ అభిప్రాయ పడుతోంది. పెళ్ళి సమయానికి గుంటూరు నించి ఆమె భర్త కూడా వస్తాడు.

"మగ పిల్లల తల్లిదండ్రులందరూ ఇలాగే ఉంటే ఎంత బాగుండును?" అనుకున్నారు హరినారాయణ గారు. సత్యనారాయణ తల్లి ఇచ్చిన అమృత తుల్యమైన కాఫీని సేవించి అభివర్ణించి బయట పడ్డారాయన. బయట పడే ముందు "నీ జాతకమేదైనా ఉంటే ఇయ్యవోయ్. ముహూర్తానికి అవసరం" అనడిగారాయన సుబ్బారావుని.

"జాతకమంటూ నా దగ్గర ఏదీ లేదు. కావాలంటే దరఖాస్తుల కోసం వాడుతున్న నా పుట్టిన తేదీ ఇవ్వగలను. అదీ సరయినదవునో, కాదో నాకు తెలియదు" అన్నాడు సుబ్బారావు.

అతని పుట్టిన తేదీ వివరాలు నోట్ చేసుకున్నారు హరినారాయణగారు.

4

ముహూర్తం పెట్టించి విషయం సుబ్బారావు చెవిలో వడవేసి తిరిగి ఇంటికి వచ్చే సమయానికి సుజాత ఒంట్లో నలతగా ఉన్నట్లు తెలుసుకున్నారు హరినారాయణగారు. ఒళ్ళు చూస్తే కొంచెం వేడిగా ఉంది. సూర్యవతి కూతురికి మిరియాల కషాయం ఇచ్చింది

మర్నాటికి కూడా ఆ జ్వరం తగ్గలేదు. అయినా హరినారాయణగారంతగా పట్టించుకోలేదు. సుజాతకు నాటువైద్యమే జరిగింది.

ఆ మర్నాటికి సుజాత పరిస్థితి మరింత తీవ్రంగా తయారయింది. ఆమె శరీరపు వేడి హరినారాయణ గారిలో కూడా వేడి పుట్టిచ్చింది. ఇంక ముహూర్తం ఆరు రోజులుంది. సుజాత ఇలాగుంటే ఎలా?

ఆయన వెంటనే డాక్టర్ని తీసుకు వచ్చారు. డాక్టర్ రకరకాల పరీక్షలు చేశాడు.

"ఆ రోజులో దీనికి పెళ్ళి కావలసి ఉంది. ఈ మాయదారి జ్వరం తగ్గుతుందంటారా డాక్టర్'' అనడిగాడు హరినారాయణగారు.

డాక్టర్ అదోలా నవ్వాడు "అమ్మాయికి అట్టే ఫరవాలేదు కానీ, పెళ్ళి ముహూర్తం కాస్త వాయిదా వేయడానికి ప్రయత్నించండి"

"అంటే?" అన్నాడాయన అర్థంకాక.

డాక్టర్ జవాబివ్వలేదు. "సాయంత్రం మళ్ళీ వస్తానుగా" అని వెళ్ళిపోయాడు.

సుజాతకు ప్రస్తుతం హైఫీవర్! డాక్టర్ చెప్పినట్లు ముహూర్తం వాయిదా వేయించడమే మంచిదేమో! అయితే ఈవిషయం సుబ్బారావు చెవిని వేయాలి ఆ రోజు ఆదివారం కాబట్టి ఆపీసు ఉండదు. అతని ఇంటికే వెళ్ళాలి.

హరినారాయణగారు సుబ్బారావు ఇంటికి వెళ్ళాడు. కానీ ఆ ఇల్లు తాళం వేసి ఉంది ఆ రోజు రెండు మూడు సార్లయినా ప్రయత్నించాడు కానీ ఆ ఇంటి తాళం అలాగే ఉంది.

ఆయనకు కొద్దిగా కంగారు పుట్టింది. సుజాత దురదృష్టవంతురాలేమోనని ఆయనకు లీలగా అనిపించింది. లేకపోతే ముహూర్తం ముందు దానికి జ్వరం

రావడమేమిటి? వచ్చిన జ్వరం వెంటనే తగ్గక పోవడమేమిటి? ముందుగా ఈ సంగతి చెబుదామంటే సుబ్బారావు దొరక్క పోవడమేమిటి?

హరినారాయణగారికి మనస్సు స్థిమితం లేదు. ఈలోగా డాక్టరు అసలు సంగతి బైటపెట్టాడు. సుజాతకు టైఫాయిడ్ అట!

మరునాడు ఉదయం సుబ్బారావే ఆయని ఇంటికి వచ్చాడు.

హరినారాయణగారి ముఖంలో విషాదం అలముకుంది. "ముహూర్తం వాయిదా వేయాలి. అమ్మాయికి టైఫాయిడ్ వచ్చింది." చెప్పాడు.

"వ్వాట్" ఉలిక్కి పడ్డాడు సుబ్బారావు. అతని కళ్ళలో ఆశాభంగం పొందిన లక్షణాలు కనబడ్డాయి.

తర్వాత అతను సుజాతను చూశాడు. ఆ కొద్ది రోజుల జ్వరానికే సుజాత ఎండి పోయింది. నీరసం వల్లనయితేనేం, రోగంవల్లనయితేనేం ఆమె ముఖం కొద్దిగా నల్లబడింది. సుబ్బారావు కంటికి కనపడుతున్నది సౌందర్యమూర్తి సుజాత కాదు. ఒక రోగి!

అతను నిట్టూర్చి సుజాత తండ్రితో అన్నాడు. "మీ అమ్మాయి చాలా అదృష్టవంతురాలు. అందువల్లనే నావంటి దౌర్భాగ్యుడితో వివాహం తప్పిపోయింది" అన్నాడు.

హరినారాయణగారు కంగారుగా "అలా అనకు బాబూ! ముహూర్తం మారినంత మాత్రాన వివాహమే తప్పిపోతుందా?" అన్నాడు.

"నా విషయంలో అంతే" అదోలా నవ్వాడు సుబ్బారావు. "కనీసం ఒక ఏడాది వరకూ మళ్ళీ నేను

పెళ్ళి ప్రయత్నాలు చేయను."

అతను తన గోడు హరినారాయణగారి ముందు వెళ్ళబోసుకున్నాడు. ఎంత సంపాదించుకున్నా జాతక రీత్యా అతని జీవితం సాఫీగా నడవదట. ఒక ఏడాది క్రితమే అతను జ్యోతిషం చెప్పించుకున్నాడుట. జ్యోతిషం మీద అతనికి నమ్మకం లేకపోలేదు. జ్యోతిష్కుడు చెప్పిన ప్రకారం అతనికి వివాహమయేక ఏడాది తిరక్కుండా భార్య చనిపోతుందిట. అందుకే అతను వివాహం గురించి ప్రయత్నాలు చేయడానికి భయపడ్డాడు. చివరకు సుజాతను చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ముహూర్తం పెట్టేసరికి సుజాతకు టైఫాయిడ్ వచ్చేసింది. ఇది అతన్ని చాలా కలవరపెడుతోంది. ఏడాదివరకూ మళ్ళీ పెళ్ళి సంగతి తలపెట్టదల్చుకోలేదతను

"నీ నిర్ణయం సంగతి బాగానే ఉంది. కానీ ముహూర్తం నిశ్చయించిన సంబంధం తప్పిపోయిందంటే దానికి మళ్ళీ పెళ్ళికావడమెంతకష్టమో ఆలోచించావా" అన్నారు బాధగా హరినారాయణగారు.

"బాధ పడకండి. మీ అమ్మాయి నిజంగా చాలా అదృష్టవంతురాలు. దురదృష్టం నాది." అని సుబ్బారావు వెళ్ళిపోయాడు.

హరినారాయణగారు నవ్వుకున్నారు. సుబ్బారావుకి సుజాత మీద చాలా ప్రేమ ఉంది. ముహూర్తం తప్పిపోయినందుకతను బాగా నిరుత్సాహపడ్డాడు. అందువల్లనే అలా మాట్లాడాడు. సుజాతకు నయమయేక తప్పక ఇద్దరకూ వివాహమవుతుంది, అనుకున్నాడు.

* * *

వారం రోజుల అనంతరం బజార్లో హరినారా

యణగారికి పరధామయ్య కనిపించాడు. పరంధామయ్య ముఖంలో కొత్త కళా, ఉత్సాహమూ ఆయనకు గోచరించాయి. పరంధామయ్య ఆయనకు చిన్ననాటి స్నేహితుడు.

హరినారాయణగారు పరంధామయ్యను పలకరించాడు. ఇద్దరూ కాస్సేపు పిచ్చాపాటి మాట్లాడుకున్నారు. హరినారాయణగారికి పరధామయ్య ఉత్సాహానికి కారణం తెలిసింది. ఆయన కూతురి పెళ్ళి చేశాడు.

"మమ్మల్నెవర్నీ పిలవకుండా ఉషకు పెళ్ళి చేసేస్తావా!" కొంచెం నిష్ఠూరంగా అన్నాడు హరినారాయణగారు.

"ఏం చేయను హరీ! అన్నీ అలా కలిసొచ్చాయి. పెళ్ళి కొడుకు బుద్ధిమంతుడు. మంచి ఉద్యోగంలో ఉన్నాడు. ఉష అతనికి నచ్చింది. పెళ్ళి వీలైనంత రహస్యంగా జరిగి పోవాలన్నాడు. అతనికో మేనమామ ఉన్నాడట. తన కుంటి కాలి కూతుర్ని అతనికి అంటగట్టాలని ఆయన ప్రయత్నిస్తున్నాడట. చిన్నప్పట్నించీ మేనమామ దగ్గరే పెరగడంవల్ల, అతనికి ఆయనంటే భయమూ, గౌరవమూ కూడా ఉన్నాయి. అందువల్ల ఆయనకు తెలియకుండా పెళ్ళి చేసేసుకుందామనుకుంటున్నాడట. ముహూర్తం కూడా అతనే పెట్టించి తీసుకు వచ్చాడు. మంచి సంబధాన్ని కట్నమక్కరలేకుండా వెతుక్కుంటూవస్తే వదులుకో బుద్ధి కాలేదు. అతని షరతుల మేరకు వివాహం జరిపించేశాను."

"బాగుందితేకానీ అల్లుణ్ణి చూడవచ్చా. అదీ రహస్యమా?"

"నీ నిష్ఠురానికి తగ్గట్టే ఉంది కథ. మొన్నే

మీకు తెలుసా?

1. విమానాన్ని 1908వ సంవత్సరంలో అమెరికా దేశస్థులైన 'రైట్ సోదరులు' కనుగొన్నారు.

2. అటమిక్ సిద్ధాంతమును అమెరికా దేశస్థుడైన జాన్ డాల్టన్ 1945 లో కనుగొన్నాడు.

3. బెలూన్‌ను 1788 లో మూంట్ గోల్ఫర్ అనే ఫ్రాన్స్ దేశస్థుడు కనుగొన్నాడు.

4. సైకిలును 1940 లో స్కాట్లండ్ దేశస్థుడు, మెక్‌మిలన్ కనుగొన్నాడు.

5. డీసిల్ అనే జర్మనీ దేశస్థుడు 1898 లో 'డీసిల్ ఇంజన్'ను కనుగొన్నాడు.

6. సబ్ మెరైన్ (జలాంతర్గామి) ను 1900 లో, హోలెండ్ అనే అమెరికా దేశస్థుడు కనుగొన్నాడు.

7. టెలివిజన్‌ను ఇంగ్లండుకు చెందిన 'బెయిర్డ్' అను నతడు 1926 లో కనుగొన్నాడు.

8. టెలిఫోన్‌ను 1876 లో అమెరికా దేశస్థుడైన బెల్ కనుగొనెను.

9. 'వైర్‌లెస్'ను ఇటలీ దేశస్థుడైన మార్కోనీ 1895 లో కనుగొన్నాడు.

—సేకరణ: రంకిరెడ్డిరాము.

అల్లుడూ, కూతురూ రాజమండ్రి వెళ్ళిపోయారు."

"అదేం?"

"అతనికి రాజమండ్రి ట్రాన్స్ఫరయింది. అందుకే అతను ముహూర్తం ముందుగానే పెట్టించేమన్నాడు. పెళ్ళికాగానే అమ్మాయిని తీసుకు వెళ్ళిపోతానన్నాడు. అందులో కాదనడానికేముంది పరేనన్నాను. కాని శ్రావణ మాసానికి మాత్రం తప్పకుండా అమ్మాయిని పంపాలని చెప్పాను. అలాగేనన్నాడు"

"బాగుందయ్యా. ఇంతకీ అల్లుడెక్కడ పనిచేస్తున్నాడేమిటి?"

"యునైటెడ్ బిజినెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో"

హరినారాయణగారు ఉలిక్కిపడ్డారు. "వాడి పేరు?"

"సుబ్బారావు!"

హరినారాయణగారికి కళ్ళు తిరిగినట్లయింది. ఆయన మరేం మాట్లాడకుండా స్నేహితుడి వద్ద సెలవు తీసుకున్నారు.

అక్కణ్ణించి ఆయన సత్యనారాయణ ఇంటికి వెళ్ళేరు ఆ ఇంటికి తాళం వేసి ఉంది. ఇంటి ముందు టులెట్ బోర్డు ఉంది.

హరినారాయణగారి ఒళ్ళు ఉడికిపోతోంది. స్నేహితులిద్దరికీ ఒకేసారి ట్రాన్స్ఫరయిందా? ఆయన ఆ చుట్టుపక్కల వాకబు చేయగా తెలిసినదేమంటే ఆ ఇంటికి టులెట్ బోర్డు చాలా కాలంగా ఉంటోందనీ, ఇటీవల ఒక పది రోజుల కాలం మాత్రం ఒక స్త్రీ, ఇద్దరు యువకులూ అందులో ఉన్నారనీ.

హరినారాయణగారికి వెంటనే ఏ విషయమూ

బోధపడ లేదు. కానేపు ఆలోచించేక ఆయనకు తెలిసింది. సత్యనారాయణా, సుబ్బారావు పూర్వమెక్కడో ఏదో చిన్న రూములో ఉండి ఉంటారు. తల్లి వస్తుందని తెలి యగానే ఇక్కడీ ఇల్లు తీసుకుని ఉంటారు. అయితే ఇద్దరికీ ట్రాన్సఫరవుతుందని ముందుగా తెలియదా? తెలిసి కూడా ఇల్లు తీసుకున్నారా!

మర్నాడు హరినారాయణగారు 'యునైటెడ్ బిజినెస్ ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరో'కి వెళ్ళారు. అక్కడ ఆ ఆఫీసు లేదు. అందులో ఇప్పుడొక బట్టల దుకాణం ఉంది. ఆయన ఆశ్చర్యంగా ఆ బట్టల దుకాణం యజమా నిని అడిగారు. "ఎన్నాళ్ళయిందీ ఈ షాపు ఓపెన్ చేసి" అని

"నిన్ననే ప్రారంభించాం. ఇంకా పది రోజుల ముందే ప్రారంభించాల్సింది. కానీ ఎవరో యునైటెడ్ బిజినెస్ ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరో వాళ్ళట. ఓ పది రోజుల పాటు తాత్కాలికంగా ఇందులో ఆఫీసు పెట్టుకుంటా మన్నారు. పది రోజులకూ వాళ్ళు హెచ్చు అద్దె ఇస్తానన డంవల్ల దీని ఓనర్ నన్నో పది రోజులు ఆగమని రిక్వెస్టు చేశాడు. నేనూ ఒప్పుకున్నాను."

హరినారాయణగారు తెల్లబోయి "మరి ఆ ఆఫీసే మయింది?" అన్నాడు.

"ఈ ఊళ్ళోనే ఎక్కడో వాళ్ళ సొంత బిల్డిం గున్నదట అందులోకి మార్చేశారు"

"మీకు ఆ అడ్రస్ తెలుసా?"

"తెలియదు."

హరినారాయణగారికి అంతా అయోమయమై పోయింది. చిరాగ్గా ఆయన ఇంటి దారి పట్టారు.

5

పరంధామయ్య ఒకరోజు విచారంగా కనిపించాడు "నాకేమిటో భయంగా ఉంది హరీ" అన్నాడు.

"ఏం జరిగింది?"

"అమ్మాయిని తీసుకువద్దామని నిన్న రాజమండ్రి వెళ్ళాను. అల్లుడిచ్చిన ఇంటి నెంబరు ఎక్కడా దొరకలేదు. నిన్న రోజల్లా వాకబు చేశాను. ఆ ఊళ్ళో యునైటెడ్ బిజినెస్ ఇన్‌వర్‌మేషన్ బ్యూరో అనే పేరుతో రిజిస్టరయిన ఆఫీసేలేదట"

"వ్వాట్?" ఆశ్చర్యపడ్డారు హరినారాయణగారు.

పరంధామయ్యకు కాళ్ళూ చేతులూ ఆడడంలేదు.

"ఏమిటో నాకంతా అయోమయంగా ఉంది. మంచి సంబంధమని ఆశపడి నా చిట్టితల్లిని ముక్కూ మొగం ఎరగని వాడి చేతిలో పెట్టాను. కానీ ఇప్పుడు నాకేదో భయంగా ఉంది"

"కంగారు పడకు. అమ్మాయినించి నీకు ఉత్తరాలు వస్తూండేవి కదా?

"వస్తూండేవి కానీ........"

"ఊఁ... కానీ......."

"ఆ అడ్రసున్న వీధిలో ఉన్న పోస్టాఫీసులో ఎంక్వయిరీ చేశాను. నేను రాసిన ఉత్తరాల చిరునామా తెలియక ఆ ఉత్తరాలను బట్వాడా చేయలేదుట. వెనక్కు తిప్పి పంపడానికి ఉత్తరం మీద నా అడ్రస్ లేదు. నేను బయల్దేరి వస్తున్నట్టు రాసిన ఉత్తరం కూడా పోస్టాఫీసులోనే ఉంది".

"చాలా ఆశ్చర్యంగా ఉందే?"

ఇరువురు ఎందుకైనా మంచిదని పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి కంప్లైంట్ చేశారు.

6

పోలీసులు రంగంలో ప్రవేశించాక కొన్ని విష యాలు బయట పడ్డాయి.

ఉషకు జరిగినలాంటి పెళ్ళిళ్ళు అదే రోజున ఆంధ్ర ప్రదేశ్‌లోని చాలా పట్టణాల్లో జరిగాయి. యునైటెడ్ బిజినెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో దేశమంతటా ఆ పది రోజులు మాత్రమే పని చేసింది. అందరూ పరంధామయ్య లాగే మోసపోయారు.

ఎంత ప్రయత్నించినా ఆ బ్యూరో తాలూకు మనుషులెవ్వరూ పోలీసులకు దొరకలేదు. అయినా పోలీ సులు ప్రయత్నాలు మానలేదు. ఆ బ్యూరోలోని మను షుల్ని చూసినవాళ్ళూ హరినారాయణా, పరంధామయ్య లలా బాగా గుర్తు పట్టగల వాళ్ళు కూడా ఉన్నారు. కాస్త అనుమానించ దగ్గ మనిషి ఎవడు కనబడ్డా అతని ఫోటో తీసి అలాంటి వ్యక్తులకు పంపించేవారు పోలీసులు. కానీ ఆ ముఠా ఎంత పకడ్బందీగా ఈ ఏర్పాట్లు చేసిందో ఏమో ఎవ్వరి ఆచూకీ కూడా దొరకలేదు. బ్యూరోకి సంబంధించిన మనిషి ఒక్కడంటే ఒక్కడు దొరికితే ఎంతో బాగుండేది!

అసలు ఈ పెళ్ళిళ్ళ వెనుక ఉన్న మర్మమేమిటి? వివాహానంతరం వధూవరుల అంతర్ధానం కావడానికి కారణ మేమిటి? ప్రస్తుతం బ్యూరో ముఠా ఏం చేయ బోతోంది?

ఈ విషయం అంతుబట్టడం లేదు. ముఠా వ్యక్తులు

చాలా తెలివి తేటలతో వ్యవహారించారు. బ్యూరోని వివాహామైన తక్షణం ఎత్తేసినా ఆ విషయం అందరికీ తెలియనివ్వ లేదు. ఆఫీసు చిరునామా మారిందనే భ్రమంలో ప్రజలనుంచారు. వివాహానంతరం వధువుతో సహా మాయమై పోయినా తామెక్కడో ఉంటున్నామన్న భ్రమ వధువు బంధువులకు కలిగించేరు ఉత్తరాల ద్వారా! ఆ ఉత్తరాలన్నీ వధువు చేత ముందుగా రాయించి ఉంటారు. వాటిని తెలివిగా వారాని క్రొక్కటిగా పోస్టు చేయించారు. ఇక్కడ కూడా వారెంతో జాగ్రత్తతో వ్యవహారించారు. ఉత్తరాలన్నీ ఒక ఊళ్ళోంచే పోస్టయినా అన్నీ ఒకే పోస్టాఫీసులో పోస్టు కాలేదు.

ఉత్తరాలు క్రమం తప్పకుండా వస్తూండడంవల్ల ఎవ్వరికీ ఏ అనుమానం రాలేదు. ఈలోగా వాళ్ళకు తమ కార్యాక్రమాలను సక్రమంగా నడిపించుకుందుకు కావలసినంత వ్యవధి చిక్కింది.

కానీ ఏది ఎలా జరిగిందో తెలుసుకునేందుకు ఒక్క మనిషి కూడా దొరకలేదు. అన్నీ విషయాలూ కేవలం ఊహాలోనే తెలుసుకోవలసి వస్తోంది.

ఈ విషయానికి హఠాత్తుగా అనుకోకుండా క్లూ దొరికింది

పరంధామయ్యగారి పెద్దన్నగారబ్బాయి కామేశ్వర్రావు కెయిరోలో ఇండియన్ ఎంబసీ ఆఫీసులో పని చేస్తున్నాడు. అతను అనుకోకుండా ఆ పట్టణంలో ఉషను ఒక షాపులో చూశాడట. ఆమెతో మాట్లాడుదామనుకునేలోగానే ఆమె కారులో ఎవరితోనో వెళ్ళిపోయిందట. ఉష కెయిరో ఎలా వస్తుందని అతనికి అనుమానం కలిగింది. ఒకవేళ తన కళ్ళే తనని మోసం చేశాయేమోననే అను

మానంతో ఉష క్షేమసమాచారాలు తెలుపమని ఇంటి కతను ఉత్తరం రాశాడు.

ఈ ఉత్తరం పరంధామయ్యగారిలో ఎటువంటి సంచలవాన్ని కలిగించినప్పటికీ ఉష అంతర్ధానం వివరాలు జవాబుగా రాశాడు.

కామేశ్వరరావు కైయిరోలో పరిశోధన ప్రారంభించాడు. ఉష కనబడ్డ రోజునే అతను ఆమె గురించి ఆ షాపులో అడిగాడు. ఆమె వివరాలు తెలియలేదు కానీ ఆమెతో ఉన్న వ్యక్తి చిరునామా దొరికింది. చిన్నాన్న మంచి జవాబురాగానే అతను ఆ వ్యక్తిని కలుసుకున్నాడు. కామేశ్వర్రావు చెప్పిన పోలికలూ తేదీ వగైరాలు విని ఆ వ్యక్తి ఆమె పేరు షబ్నమ్ అనీ, ఆమె వేశ్య అనీ చెప్పాడు. కామేశ్వర్రావు నిరుత్సాహ పడకుండా ఆ షబ్నమ్‌దే చిరునామా ఇమ్మన్నాడు. ఆ చిరునామాకు వెళ్ళి చూస్తే షబ్నమ్, ఉష అని తెలిసి పోయింది. అంతేకాదు. ఇంకా చాలావివరాలు తెలిశాయి,

వివాహం పేరిట మోసగించి అందమైన ఆడ, పిల్లల్ని సేకరించి మనిషికి పదిపేల చొప్పున అరేబియన్లకి అమ్ముతున్న ముఠా సంగతి, వివరాలు ఆమె చెప్పింది. అన్నీ చెప్పి అన్న దగ్గర ఆమె ఏడ్చింది. ఆమె ఇష్టానికే మాత్రమూ సరిపడని జీవితం గడుపుతోంది. అప్పటి కప్పుడు ఆమెను రక్షించే పరిస్థితిలో లేడు కామేశ్వ ర్రావు. అతను ఇండియన్ ఎంబసీ ఆఫీసులో ఒక సామాన్య ఉద్యోగి. అతను విషయాలను వివరిస్తూ చిన్నాన్నకు ఉత్తరం రాశాడు. ఆ ఉత్తరంలోని వివరాలు పోలీసులకు బాగా ఉపయోగించాయి. ముఠా వ్యక్తులుదొరకసాగారు.

ముఠా వ్యక్తులు దొరకడం ప్రారంభించేక పోలీ

మలకు చాలా సందేహాలు తొలగి పోయాయి. విశాఖ పట్నంలో బ్యూరోలో ఉద్యోగస్తులుగా నటించిన వ్యక్తులు హైదరాబాదు ప్రాంతంలోనివారు. రాజమండ్రి లోని బ్యూరో ఉద్యోగస్తులు బరంపురం ప్రాంతం మనుష్యులు తమ కార్యక్రమం ముగిసిన అనంతరం ఎవరి ప్రదేశాలకు వాళ్ళు వెళ్ళి పోయి హాయిగా ఉంటున్నారు. అందుకే వాళ్ళను పట్టుకోడం సాధ్యపడలేదు. ఒక నిర్ణీతమైన తేదీకి వారి కార్యక్రమం ముగిసి పోవాలి. అందుకే సుబ్బారావు, సుజాతను వదిలి ఉషను వెతుక్కోవలసి వచ్చింది.. మిగతా విషయాల్లో పోలీసుల ఊహలన్నీ కరెక్టే!

పరాయి దేశంలో చిక్కుకు పోయిన ఉష వంటి అమాయకురాండ్రను రక్షించి వెనక్కు తీసురావాలని పోలీసులు నిశ్చయించుకున్నారు ఈ విషయంలో వారు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు మొదలెట్టారు.

ఈ విశేషాలను శ్రద్ధగా ఫాలో అవుతున్న సుజాత ఒకరోజు తనతో తానే ఇలా అనుకుంది "ఉషను ప్రభుత్వం తిరిగి దేశానికి తీసుకు రాగలదు. కానీ ఆమె భవిష్యత్తు ఏమిటి? ఆమెను సానుభూతితో అర్థం చేసుకుని సహాకారాన్నిచ్చేస్థాయికి భారత దేశంలోనిమగవాళ్ళింకా చేరుకోలేదు. ఆవిధంగా చూస్తే నేను చాలా అదృష్టవంతురాల్ని. సుబ్బారావు నన్నే వివాహం చేసుకుని ఉంటే?" ఈ ఆలోచనే ఆమెను వణికింప చేసింది.

అవును. నిజమే! సుజాత అదృష్టవంతురాలు! అదృష్టం కొంత మందిని ధనరూపంలో వెతుక్కుంటూ వస్తుంది. మరికొంత మందిని కీర్తి రూపంలో వెతుక్కుంటూ వస్తుంది. సుజాతను అదృష్టం టైఫాయిడ్ రూపంలో వెతుక్కుంటూ వచ్చింది మరి!

*

ఈనెల జోక్స్

—బద్దిగం పాండురంగారెడి.

ఒక ఊళ్ళో ఒక పెద్దపులి నానా బీభత్సం చేస్తుంటే, దాన్ని పట్టుకోటానికి పోలీసు ఇనస్పెక్టరూ, కొందరు పోలీసులు బయలు దేరారు. వారు వెళ్ళే ముందు (మత్తు) పానీయాలు పుచ్చుకొన్నారు. అందులో ఒక భయస్తుడైన పోలీసు ఏమీ త్రాగకుండా ఊరుకొన్నాడు. అతనిని చూచి ఇనస్పెక్టరు "నీవు కూడా త్రాగవోయ్?" అన్నాడు.

"నాకు వద్దండీ! త్రాగితే నాకు ధైర్యం వస్తుందేమోనని భయం వేస్తుందండీ!" అన్నాడు పోలీసు.

X X X

ఖైదు నుండి పారిపోయిన నేరస్తున్ని పోలీసులు తిరిగి పట్టుకొన్నారు. జైలు అధికారి నేరస్తుడిని చూచి ఇలా అన్నాడు.

"ఏరా! మళ్ళీ పారిపోయావ్!"

"లేదండి బాబూ! (జైళ్ళ) డాక్టరుగారి దగ్గరకు మందు కోసం వెళ్ళినప్పుడు ఆయన నన్ను చూచి, అవతల అకుపో! అన్నారండి. అంచేత వెళ్ళి పోయానండి." అన్నాడు నేరస్తుడు.

X X X

ఆమె:–ఈ ఫోటోలు నా కక్కరలేదు. మా ఆయన మరీ బోండాంలా ఉన్నాడేం?

ఫోటోగ్రాఫర్:–అది నా తప్పు కాదమ్మా! పెళ్ళికి ముందే మీరా విషయం ఆలోచించి ఉంటే బాగుండేది.

X X X

భార్య:- ఇవాళ వాతావరణం బాగుంటే షాపింగ్‌కు వెళ్ళాలి. ఇంతకీ రేడియోలో వాతావరణాన్ని గూర్చి ఏం చెప్పారండీ?

భర్త:–వర్షం, ఈదరగాలి, మంచు, తుఫాన్, పిడుగులు, మెరుపులు.

X X X

రామయ్య:–మా అబ్బాయికి ఎంత పొగరెక్కిందో చూశారా? ఈ మధ్య సిగిరెట్లు తెగ పీల్చేస్తున్నాడు.

సోమయ్య:–నయంకదూ? మా అబ్బాయిని సిగిరెట్లే పీల్చేస్తున్నాయి.

X X X

భర్త:–నా క్లాస్‌మేట్ శంకర్రావ్ నిన్న కని

పించాడు. వాడికి పెద్ద ఉద్యోగమయింది కదూ, అందుకని నా కన్నా గొప్ప వాడినని కాబోలు, నేను పలకరించిన పలక్కుండా వెళ్ళి పోయాడు.

భార్య:-ఏడిశాడు. వాడి మొహం, చవట, వెధవ, పెళ్ళాం చేతిలో కీలుబొమ్మ. వాడు మీకంటె గొప్పవాడని ఎలా అనుకుంటాడు?

X X X

నిర్మాత:-ఏమిటి, మన హీరో హీరోయిన్లు ప్రేమ దృశ్యాల్లో అలా చప్పగా నటిస్తున్నారేం?

దర్శకుడు:-వాళ్ళిద్దరూ కిందటి వారమే పెళ్ళి చేసుకున్నారండి.

X X X

కూతురు:-అమ్మా! ఎప్పుడూ నన్ను వంట చెయ్యనియ్యవు. ఇవాళ నేను చేస్తాను చూడు!

తల్లి:-వద్దులే తల్లీ! అసలే కూరల ధరలవీ మండి

పోతున్నవి. కాస్త ధరలు తగ్గాక వంట మొదలు పెడుదువులే!

X X X

తండ్రి:—నీవు ప్రేమించిన యువకుడు నా వద్దకు వచ్చి, నన్ను పెళ్ళాడుతానని చెప్పాడు. దానికి నేను అంగీకరించాము.

కూతురు:—నాన్నా! నేను అమ్మను వదిలి ఉండలేను.

తండ్రి:—అవునమ్మా. నాకు పూర్తిగా తెలుసు. అమ్మను కూడా నీతో తీసుకు వెళ్ళు.

X X X

భార్య:—ఆ తరంగాలు ఒకదానిపై ఒకటి కలిసి ఎలా కట్టకట్టుకు వస్తున్నాయో! ఎంతో బాగుంది కదండీ?

భర్త:—ఆఁ! వాటిని చూస్తుంటే ఇంటికి వచ్చే బిల్లులు జ్ఞాపకం వస్తున్నవి.

X X X

కొడుకు:—మన తలుపు మీద 3/8 అని ఉందేమిటి నాన్నా?

తండ్రి:—అదా, అది ఇంటి నెంబరు.

కొ:—ఇది వేసే వాళ్ళకు లెక్కల్లో సున్నా వస్తుంది నాన్నా!

తం:—ఏం?

కొ:—ఆ భిన్నంతో మూడు 'కామన్' కొట్టేసి 1/8 వెయ్యాలి.

X X X

సుందరమ్మ ప్రక్కింట్లో వస్తువులు బదులు తెచ్చి త్వరగా ఇచ్చేది గాదు. అందుచేత ప్రక్కింటావిడకు ప్రతీతీ లేదనటం పరిపాటయింది. ఒకసారి—

సుందరమ్మ:- ఏమండీ, ప్రొద్దున వచ్చిమిరప కాయలు అమ్మకానికి వచ్చేయా?

ప్రక్కింటావిడ:- ఆఁ! ప్రొద్దున వచ్చినయ్యే ! —

సుం:- మీరు కొన్నారా?

ప్ర:- ఆఁ! మా ఇంట్లో ఉన్నవి లెండి...

సుం:- అయితే నాలుగు కుర్చీలు బదులివ్వండి!?—

X X X

"మీ అబ్బాయి పెళ్ళి ఎప్పుడవ్వారు?"

"మొన్ననే అయిందండి."

"అదేమిటి? 16 తేదీ అని అచ్చు వేస్తిరిగా?"

"ఆరో తేదీ అనటానికి పొరపాటున పదహారని వచ్చిందండి అందుకే నేను నాలుగో తేదీకల్లా అందరికీ శుభలేఖలు చేరేటట్లు పంపించాను."

X X X

భర్త త్రాగుడు మరింత జోరు చేశాడు. భార్య మందలించింది.

"అబ్బే! నేను ఎక్కువగా త్రాగటం లేందే!" అన్నాడు భర్త.

"మరి ఆ మూలకు అన్ని ఖాళీ సీసాలు ఎట్లా వచ్చాయంటారు?"

"నేను తెచ్చాననుకున్నానా ఏమిటి కొంప తీసి? నా చేతులతో నేను ఒక్క ఖాళీ సీసా పట్టుకురాలేదు.

తెలుసా?"

X X X

ప్రేక్షకుడు:-ఏమండీ! మీకు ఇంత నటన ఎలా అలవడిందండీ?

సినీ నటి:— నన్ను చిన్నప్పటి నుండి పెంచిన తల్లిదండ్రులకు బ్రహ్మ చెముడు.

X X X

వంటలక్క పని మీద పొరుగూరు పోతూ, ఆ ఒక్క పూటకి వంట చేయటానికి కూతురిని పంపించింది. తిరిగి రాగానే ఆదుర్దాగా కూతురుని పిలిచి "ఏమమ్మా వంట బాగా చేశావా! భోజనం వద్ద వాళ్ళు ఏమన్నా అన్నారా?" అని అడిగింది.

"లేదమ్మా. బాగుందని కాని, లేదని కాని ఒక్క మాటైనా మాట్లాడ లేదు. కాని భోజనం చేసే ముందు మాత్రం ఒక నిమిషం సేపు కళ్ళు మూసుకొని దేవుణ్ణి

ప్రార్థించారు."

X X X

టెలిఫోన్ గణగణ మంది. ఏడేళ్ళ కుర్రాడు తీసి 'హలో' అన్నాడు.

"మీ నాన్న ఉన్నారా?"

"లేరండి."

"అమ్మగారు?"

"లేరండి."

"మీ అక్క, అన్న ఎవరూ లేరా ఇంట్లో?"

"నేను, మా తాతమ్మ, మా కుక్క పిల్ల ఉన్నామండి. తాతమ్మ చెముడు. కుక్క పిల్లకి మాటలు రావు.

X X X

న్యాయవాది:- (క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తి చేశాక) పాపం! నా ప్రశ్నల వర్షం మిమ్మల్ని చికాకు పరిచి ఉంటుంది.

సాక్షి:- అబ్బే లేదండి. మా ఆవిడకి అడ్డమైన ప్రశ్నలన్నీ అడగడం సరదా. వారు అలవాటే లెండి.

X X X

డాక్టరు:-నేనిచ్చిన మందు ఎలా పని చేసిందండి?

రోగి:-క్షేమంగ్గానండి. మీరిచ్చిన పొడుముతో నా జ్వరం, మా అత్తగారి కీళ్ళ నొప్పులు, అమ్మాయి జలుబు నయమై పోయాయి. మిగతా పొడుం పెట్టి ఇవాళ మా ఆవిడ కాఫీగిన్నెలు తోముతోందండి.

X X X

బజారులో హడావిడిగా పోతున్న స్నేహితుణ్ణి

నిలవేసి ఒక ఆసామి "విన్నావుటోయ్," అన్నాడు.

"ఏమిటి స్వామీ!" అన్నాడు స్నేహితుడు.

"హార్ని, ఇంకా తెలియలేదన్న మాట!"

"చెప్పవయ్యా చప్పున."

"ఏం లేదు. నిన్న రాత్రి మా ఇంట్లో దొంగ పడాడు ఆ మటున వాణ్ణి పట్టుకొని ఎడా పెడా వాయించి 'నీకు బుద్ధుందా, లేదా? దొంగ తనం చేయటం పాపమని తెలీదా? కష్టపడి పనిచేసి బ్రతకాలి గాని, దొంగతనం చేస్తావా?' అంటూ రెండు గంటలసేపు ఏక్ ధమ్మున ఉపన్యాసం ఇచ్చాను."

"మంచి పని చేశావు ఇక వాడికి జైలు శిక్ష కూడా అనవసరం," అంటూ స్నేహితుడు తిరిగి చూడకుండా పరుగెత్తుకు పోయాడు.


మరేం లేదు - మీవారి శరీరంలోని
'ఆల్కహాల్' లో రక్తం మరీ తక్కువైందంతే!

అబ్బబ్బ - ఛీ ఛీ: బాబు - ఈ ఎదురింటివాళ్లకెంత
సిగ్గులేదండీ - కనీసం - తలుపైనా వేసుకోకుండా
సరసాలాడుకుంటున్నారు -

. K. GUPTA CIRCULATION LIB...
1020/1, 7th Main Road,
Srirampuram, Bangalore-21

Phone ...
... GUPTA CIRCULATION LIBRARY
10... 7th Main Road,
Srirampuram, BANGALORE-21

ఇక జేబులో ఆరవై పైసలు మిగిలాయి. ఈ రాత్రి భోజనం వాటితోనే. రేపటి గతి?

కలలు కంటూ, రేపు మీద విశ్వాసంతో బ్రతికే వాడికా ప్రశ్న బోర్ కొడ్తుందేమో! కాని నాలా సోమరి పరాన్న భుక్కు, మోసగాడు, ఇతర్ల బలహీనతల్ని తన మేలుకి మార్చుకునే వాడికా ఆలోచన రాదు.

ఛ! వెధవాలోచన్లు! ఎన్నడూ లేనిది, ఈవేళ రేపటి చింతేమిటి నాకు? గోడ కమ్మీ మీద మోచేతు లాన్చి సిగరెట్ తీసి నోట్లో పెట్టుకున్నాను. అగ్గిపెట్టె లేదు. అటుఇటూ చూచాను.

ప్రస్తుతం నేను నిల్చునున్న ప్రదేశం 'కడప'లో ఎత్తైన 'టవర్ క్లాక్.' సాయంత్రం చల్లని గాలి కటు రావడం ఎడ్వొకేటెడ్‌లా బోటు లివ్వడం, ఇక్కడయ్యే పరిచయస్తులతో ఆ తర్వాత తర్వాత కాఫి, టిఫిన్లతో భాగస్వామి నవడం, ఆపైన అరువులు, అప్పులూ చేయడం మొహం చాటుచేసి తిరగడం నా పని. డబ్బున్న వాళ్ళకి ఎన్నో బలహీనతలుంటాయి. వాళ్ళకి కావాల్సింది మందో, పిల్లో తెచ్చిచ్చి నా పబ్బం గడుపు కోవడం నా వృత్తి లేదా సంపాదన. ఇలాటి సంపాదనని పాపి సొమ్మని మీరనవచ్చు కాని... నేనీ సంపాదనతోనే ఖుషీగా వుంటున్నాను.

సిగరెట్‌ని స్టైల్‌గా వేరాల మధ్య పట్టి, అగ్గిపుల్ల కోసం అటుఇటూ చూచాను. సమీపంలో అలగా జనం కాలూకు పిల్లలెవరో ఆడుకుంటున్నారు. నాలుకు గంటల ప్రాంతంలో అక్కడ సాధారణంగా ఎవరూ రారు, గాలి కని.

అటుఇటూ చూస్తున్న నాకు మెట్లెక్కి వస్తున్న ఓ వ్యక్తి దృష్టిలో పడ్డాడు. అతని కళ్ళు దేన్నో వెదుకుతున్నాయి. ఎవరో ఈ వూరికి కొత్తలా తోచాడు నాకు.

"హలో దేర్.... గుడీవినింగ్" అన్నాను, పలకరింపుగా, చిర్నవ్వుతో. "అగ్గిపెట్టె వుందా?" అడిగాను.

"హల్లో" అన్నాడతను. నాతో ఏదో పరిచయం వున్న భావం మొహంలోకి తెచ్చి, దగ్గరికొస్తూ.

అగ్గిపెట్టె తీసి ఇచ్చాడు.

కొత్త మనిషి. అతన్తో పరిచయం ముఖ్యం నాకు. సిగరెట్ పాకెట్ తీసి, అతని వైపు చాపాను. "హేవ్ ఎ స్మోక్." అన్నాను.

ఒక సిగరెట్ తన నోట్లో పెట్టుకున్నాడు. రెండూ అతని అగ్గిపెట్టెతోనే వెలిగించాను. అగ్గిపెట్టె వాపసు చేశాను.

"మీ పేరు," అడిగాడతను." మగ్బూల్ కదూ?"

ఇప్పుడీ మనిషన్న మగ్బూల్ ఎవరో నాకు తెల్సు. గంజాయి చందనం మొదలైన వాటిని మద్రాస్‌కి సరఫరా చేస్తుంటాడు. మునీర్ గ్యాంగ్ మనిషి మగ్బూల్. అంటే ఈమనిషి మద్రాస్ నుంచి వచ్చివుండాలి. మునీర్‌కి ఈ కడపలో ఓ పెద్ద లాడ్జీ వుంది. ఈ మనిషి అక్కడికి వెళ్ళకుండా ఇక్కడికి రావడానికి కారణ మేమిటి?

పాంట్ జేబులో నుంచి కవరు తీశాడు. బ్రౌన్ కవరది. దాన్ని నావైపు చాపాడు. మనసులోని ఆశ్చర్యాన్ని మొహం మీదికి తేకుండా సాధారణంగా దాన్నందుకున్నాను

"పదివేలు." అన్నాడు.

ఏమీ అనకుండా ఆ కవర్‌ని జేబులో వుంచు

కున్నాను.

బహుశా, మునీర్ ముఠాపై పోలీసుల దృష్టి పడి వుండాలి దానికి భయపడి ఈ మనిషిని ఇక్కడ టవర్ క్లాక్ వద్ద కలుసుకునే ఏర్పాట్లు చేసుకునివుండాలి వాళ్ళు. మరి మగ్బూల్ ఇక్కడికెందుకు రాలేదు?

"మెటీరియల్స్ ఎలా పంపిస్తారు?" అడుగుతున్నాడతను.

"దాని విషయం మీరేమీ గాభరా పడనక్కర లేదు." అన్నాను నమ్మకంగా. "దాని విషయం మీరేమీ గాభరాపడనక్కర్లేదు. మన సంబంధం ఈనాటిదా చెప్పండి? మా మునీర్ కొత్త కొత్త వాళ్ళని పడుతున్నాడు మీకు సరుకు పంపడానికి."

"అక్కడ మద్రాస్‌లో కూడా మాపై నిఘా వుంది"

"కొన్నాళ్ళు పోతే అవన్నీ చక్కబడ్తాయి."

"అదే ఆశతో ఈ పదివేలు పంపాడు మా సేఠ్ షాజహాన్."

"మనమిక్కడ" అన్నాను తొందర నటిస్తూ. "ఎక్కువసేపు వుండటం మంచిది కాదు ఇక్కడా మా మీద పోలీసుల నిఘా వుందని మీకు తెల్సుగా?"

"అవును" అన్నాడు.

"మీరు ఇలా రోడ్ మీదుగా నేరుగా వెళ్తే పడు రోడ్లు వస్తాయి. నేరుగా ఆ కొసన 'హోటల్ ది ఆంధ్రా' వుంటుంది ఫామిలీ రూంలో కూచుని ఏమన్నా తింటూ వుండండి. నేని కవర్ మునీర్‌కిచ్చి పది నిముషాల్లో వస్తాను."

"సరే" అన్నాడు. "మళ్ళీ నాకు మద్రాస్‌కు

క్లైబ్ ఎప్పుడుంది?"

"మీరు 3 గంటల క్లైబ్‌కి వచ్చారుకదా?" అన్నాను. "ఇక రాత్రి 11 గంటలుకే. హోటల్లో తిన్నాక ఫస్ట్‌షో లీదన్నా సినిమా కెళ్దాం. ఆపైన మిమ్మల్ని క్లైబ్‌కెక్కిస్తాను."

"సరే" అన్నాడు. ఆగి "మరినా..."

అర్థమైంది. "మీకెంతిశ్వాలో మా మునీర్ చెప్ప లేదు అదీ కాక ఇక్కడ మనం కవర్ తీయడం మంచిది కాదు. కాబట్టి నేనే వెళ్ళి అతనికి డబ్బిచ్చి, మీకని యిచ్చే పైకం తెస్తాను."

"సరే!" అన్నాడు "ఆ హోటల్‌లో వుంటాను." అనేసి మెట్లు దిగి వెళ్ళి పోయాడు.

నాలో ఆలోచనలు ప్రారంభమయ్యాయి.

మునీర్ గ్యాంగ్ మనిషి మగ్బుల్. మద్రాస్ నుంచి వచ్చిన ఈ మనిషిని ఇక్కడ కల్సుకునే ఏర్పాట్లు చేసుకుని వుండాలి. ఒకరికొకరు అపరిచితులు. పరస్పరం తెల్సుకోడానికి అగ్గిపెట్టె సంభాషణని నిర్ణయించుకుని వుండాలి. ఏ కారణాలవల్లో మగ్బుల్ రాలేక పోయాడు. కాకతాళీయంగా అగ్గిపెట్టెడిగిన నన్ను మగ్బుల్ అను కుని ఆ మనిషి పదివేలు నాపరం చేశాడు.

హే లక్కీ ఐయాం! అయితే....

మగ్బుల్, వాడు పని చేస్తున్న గ్యాంగ్ గూర్చి నాకు పూర్తిగా బాగా తెల్సు. నేనింత పని చేశానని వాళ్ళకి తెలిస్తే, నా ఎముకల్లో సున్నం లేకుండా తన్న గలరు. అంత క్రూరులు వాళ్ళు. అదృష్టవశాత్తు నా చేతి లోకి వచ్చిన యీ పదివేలూ నావి కావాలి. ఎలా?

ఆలోచిస్తూ టవర్ క్లాక్ మీంచి క్రింది కొచ్చాను.

దానికి ఎడమ వైపున అనుకుని ఓ సోడా బంక్ కం సైకిల్ షాప్ వుంది. ఎప్పుడూ రష్‌గా వుంటుందది. ఆ బంక్ ముందు నిల్చుని సిగరెట్లు వరుసగా పీలుస్తూ నిల్చున్నాను, ఆలోచిస్తూ.

మునీర్ వాడి మనుషులు ఖదీర్, మక్బూల్, నాయబ్, ముంతాజ్‌ల గూర్చి నాకు తెల్సు. ఉత్తపుణ్యానికే మనుషుల్ని చావబాదే రౌడీమనస్తత్వం వాళ్ళది. వాళ్ళతో తలపడ్డం నాలాటి వాడికి అసంభవం? మరి ఈ పదివేలు?

గుండెల్లో దడ ప్రారంభమైంది. పదివేలు! అంత డబ్బు ఎప్పుడూ నాదని ఎంచలేదు. ఎలాటి సిచ్యుయేషన్స్‌లోనూ నా చేతులోకి రాలేదు. కనీసం నేను చూళ్ళేదు. ఏ సినిమాల్లోనో తప్ప.

కిరాతకుల సొమ్మది. ఏం చేయాలి? ఏలా ఈ కలిసొచ్చిన అదృష్టాన్ని కాపాడుకోవాలి?

మరి కొన్ని నిమిషాల్లో ఓ ప్లాన్ తట్టింది.

ఈ పదివేలూ పట్టుకుని ఎక్కడైనా పారిపోవచ్చు. మునీర్‌లో ప్రతీకార వాంఛ అధికం. మనుషుల్ని పెట్టి వెదికిస్తాడు. వాళ్ళు ప్రాణాలు తీస్తారు. పైగా వాడికి దాదాపు అన్ని చోట్ల సంబంధాలున్నాయి. పైగా అంత డబ్బు నావద్ద వుండటం ఎక్కడైనా ప్రమాదమే! కాబట్టి...

మొత్తం డబ్బు ఎక్కడైనా దాయాలి. ఆ చోటు నాకు తప్ప మరెవరికీ తెలీకూడదు. అంత రహస్యంగా దాయాలి.

ఆ సిగరెట్ అయిపోయింది. మరోటి ముట్టించాను, బంక్‌లో అగ్గిపెట్టె ఇప్పించుకుని.

ఓ థిక్ కవర్ కొవాలి. కొన్ని వైట్ పేపర్స్‌తో కలిపి ఈ పదివేలనీ అందులో వుంచి గమ్ చేయాలి. ఆ కవర్‌ని ఈ బంక్‌లో ఇవ్వాలి. వారం పది రోజులైనా ఈ బంక్ టవర్ నాగేశ్వరరావు దాన్ని భద్ర పరుస్తాడు.

ముఫీర్ నన్నెలాగూ పట్టుకుంటాడు. వాడికేదన్నా కల్లబొల్లి కబురు చెప్పాలి సగం ప్రాణం తీస్తారు వాళ్ళు. అయినా భరించాలి. ఆపైన ఈ పదివేలూ నావవు తాయి.

ఆ నిశ్చయంతో వై. పి. స్ట్రీట్ వైపు అడుగు వేశాను, కవర్ కోసం. యమస్పీడుగా సైకిల్ మీద వస్తూ ముఫీర్ అగుపించాడు. సైకిల్ ఆపి తాళమన్నా వేయకుండా కొంపలంటుకున్నట్లు టవర్ క్లాక్ పైకి వెళ్ళాడు.

అదృష్టవంతుణ్ణి! మరో 10 నిమిషాలు ఆలస్యంచేసి వుండుంటే నన్ను వాడిప్పుడే అనుమానించే వాడేమో!

అనుకున్నట్లు కవర్‌ని భద్రంగా ప్యాక్ చేసి తెచ్చి నాగేశ్వరరావు కిచ్చాను.

"నాగేశ్వరరావ్" అన్నాను "అప్లికేషన్ ఫామ్స్ ఇవి. భద్రంగా పెట్టు. వూరెళ్తున్నాను. వచ్చాక తీసుకుంటాను."

"దేనికి అప్లై చేస్తున్నావు?"

"ఇన్‌కం టాక్స్ ఆఫీసుకి... క్లెర్కు పోస్ట్‌కి."

అతనికి నేను అంతో ఇంతో ఇవ్వాలి. వినుగుని ప్రదర్శిస్తూ కవర్‌ని జాగ్రత్త చేశాడు. ఒక పాకెట్ ఛార్మినార్ తీసుకున్నాను, అరువు క్రింద. గొణుగుతూ ఇచ్చాడు.

ముట్టించుకుని అక్కణ్ణుంచి కదిలాను.

టవర్ క్లాక్ పైన ఆ మద్రాస్ మనిషి నా చేతికా కవర్ ఇచ్చినప్పుడక్కడ ఎవరో పిల్లలువున్నారు. వివరాలడిగితే వాళ్ళు నన్ను చూపగలరు. మరి మద్రాస్ మనిషి నా ఆకారం వివరించ గలడు. బహుశా ఈపాటికి ఆ మద్రాస్ మనిషి తను రాంగ్ డెలివరీ చేశానని గ్రహించి వుంటాడు. అతని వద్ద మునీర్ లాడ్జి అడ్రస్ వుండి వుంటుంది. ఆ లాడ్జికి తప్పకుండా వెళ్తాడు. ఆపైన నా వివరాలు తెల్సుతాయి. చాలు. ఆ క్షణం నుంచి నా వేట ప్రారంభమౌతుంది.

నూటికి నూరువంతులూ వాళ్ళు నన్ను పట్టుకుంటారు. కిరాతకుడు మునీర్. వాడికి దీటైన వాళ్ళు అతని శిష్యులు. ఎముకలు విరిగేట్లు కొడ్తారు. పెదవి విప్పకపోతే కాలో చెయ్యో విరుస్తారు. అప్పటికీ చెప్పకపోతే చంపేయవచ్చు. వాళ్ళ గూర్చి నాకు తెలుసు. కొన్ని చూశాను.

ఆ పదివేలనీ ఎక్కడో ఓ చోట భద్రపరచాను. ఇక నన్నెలాగూ మునీర్ పట్టుకుని చిత్రహింసలు పెడ్తాడు. నాలుగు తిన్నా అతని బారి నుంచి తప్పించుకునే మార్గం ఏదన్నా వుందా?

సిగరెట్లు వరుసగా తాగుతున్నానేమో కడుపులో తిప్పుతూంది. విపరీతమైన ఆలోచనల్తో ఒళ్ళంతా చెమట పట్టి బలహీనమైనట్లు తోస్తూంది. టీ స్టాల్లో వేడి వేడి టీ త్రాగాను. మరో సిగరెట్ ముట్టించాను.

"రైట్! ఇలా చేస్తే...?"

నా ప్రాణాలకి ధోకా వుండదు. మునీర్ గ్యాంగ్ ఆటా కట్ చేయచ్చు. ఆపైన పదివేలూ నాపరం అవు

తాయి. ఆ తర్వాత ఎక్కడైనా వెళ్ళిపోవచ్చు. ఆ కొత్త చోట ఆ డబ్బులు....నో ఆ కధ వేరు. ముందా పదివేలూ నావవాలి. ఓ షాప్‌లోంచి ఓ తావు తెల్ల పేపర్ కొన్నాను మరో చోట 27 పైసలకి ఓ కవర్ కొన్నాను. గబగబా రూంకేసి సాగాను.

అప్పటికి చీకటి ప్రవేశిస్తూంది. రోడ్డంతా కరెంట్ దీపాలతో పట్ట పగల్లా తయారవుతూంది. జనం, రిక్షాలు, తదితర వాహనాలూ...గజిబిజిగా వుంది రోడ్డంతా.

మున్సిపల్ హైస్కూల్‌కి ఎదురుగా వుంది నా రూం. దొంగ బుద్ధులు, కొంపలు కూల్చే తత్వం వున్న నాలాంటి వాడికి ఆప్తులెవరూ వుండరు. ఒంటరిగాణ్ణి. మోసాలు, నమ్మక ద్రోహాలు చేసి పబ్బం గడుపుకునే నాకు అలసట వస్తే ఆ రూం చేర్తాను.

తాళం తెర్చి లోపలి కెళ్ళాను. లైట్ వేశాను. తలుపుకి గొళ్ళెం వేసి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గారికి వుత్తరం రాయడం ప్రారంభించాను.

ఆ వుత్తరంలో మునీర్ దొంగ రవాణా గూర్చి వివరాలు నాకు తెల్సినంతవరకూ ఇచ్చి, అవి నాకు తెలిసాయనే అభిప్రాయంతో అతను నన్ను చంపడానికి తన మనుషుల్ని నియమించాడని, వాళ్ళు రెండుమార్లు నాపై హత్యా ప్రయత్నం చేశారని, రెండు రోజుల్లో నా ఆచూకీ వాళ్ళకి తెలియకపోతే, నా అంతర్ధానానికి మునీరే కారణమని, నన్ను మునీర్ చంపేసినట్లో, లేక బంధించి పెట్టినట్లో గ్రహించాలని, నన్ను ఆ రాక్షసుల బారి నుంచి ఎలాగైనా కాపాడమనీ ఆ వుత్తరం సారాంశం...మరోమారు చదివాను. తృప్తి ఏర్పడ్డాక ఆ కాగితంలో ఓ మూల నా అడ్రసు, నా పేరు తదితర

వివరాలు విపులంగా ఇచ్చాను. ఆపైన ఆ కాగితం కవర్‌లో వుంచి గమ్ చేశాను పైన సర్కిల్, వన్ టౌన్, కడప, అర్జంట్ అని రాసి, రూంలోంచి వెలుపలికి వచ్చాను. రూంకి కుడివైపున ఓ పోస్ట్ బాక్స్ వుంది. తీసుకెళ్ళి ఆ బాక్స్‌లో వేశాను కవర్ని. బరువు తీరినట్లు శ్వాస వదలాను.

ఇక చేయాల్సిందేమీ లేదు. మునీర్ వాళ్ళ కోసం వేచుకునుండటం తప్ప. రూం చేరాక, రాత్రి భోజనం ఇంకా చేయలేదనిపించింది. అయినా డబ్బుల్లేవు. కూజా లోని నీళ్ళు ఏ రెండ్రోజులవో ఒంపుకుని త్రాగి, చాప మీద వాలాను ఎప్పుడు నిద్ర పట్టిందో నాకే తెలీదు...

నిద్రలో ఏదో ఎక్కడో బ్రద్దలవుతున్నట్లనిపించింది. కళ్ళు తెర్చాను. తలుపు బాదుతున్నారెవరో. కొన్ని క్షణాలు ఏమీ గుర్తుకు రాలేదు. మునీర్, మగ్బూల్, పది వేలూ...గుర్తుకొచ్చి గుండె అదిరాయి. బహుశా వాళ్ళే వుంటారు. మనసు గట్టి పరచుకుని వెళ్ళి తలుపు తెర్చాను.

మొహం బ్రద్దలయ్యేలా బయటి నుంచి ఎవరో చేయి విసిరాడు. చేయి రాయి పట్టుకుని మొహం మీద గుద్దినంత నొప్పి. కెవ్వున అర్చి వెనక్కి పడి పోయాను ఆ వెంటనే ఇద్దరు మనుషులు లోపలి కొచ్చారు. వాళ్ళ వెనక తలుపు శబ్దం కాకుండా మూసుకుంది.

ఆ దెబ్బకే ఇంకా నక్షత్రాల్ని చూస్తున్న నాకు డొక్కలో బూటు మకిమి స్పీడుగా బలంగా వచ్చి పడింది. మూల్గుతో ముడుచుకు పోయాను.

"ఖదీర్." స్థిరమైన గొంతుతో అంటున్నాడు. ఆ కంఠం మగ్బూల్ ది. "అగ్గిపుల్ల గియ్."

రెండోవాడు ఖదీర్ అగ్గిపుల్ల గీశాడు. ఆ వెల్తుర్లో

వాళ్ళ మొహాలు చూశాను. మగ్బుల్, ఖదీర్! విపరీత మైన కోపంతో చూస్తున్నారు. లేవబోతే మరోమారు తంతారని వాకు తెల్సు. మూల్గుతూ అలానే పడివున్నాను.

"ఆ వెల్తుర్లో స్విచ్ కనపడి వుండాలి. మగ్బుల్ లైట్ వేశాడు. నొప్పి బాధని మొహంలోకి తెచ్చుకుని వాళ్ళ వైపు చూశాను, జాలిగా. ఖదీర్ నా ప్రక్క మోకాళ్ళ మీద కూచున్నాడు.

"మాతో నా దిల్లగీలు." అంటున్నాడు, ఖదీర్ కసిగా నవ్వుతూ "ఎక్కడ పెట్టావ్ ఆ పదివేలూ?"

"ప...పది" కడుపులో నొప్పికి నోరు పెగలడం లేదు. "వేలు."

"ఛట్! రాస్కెల్!!"

అతని మాటలకన్నా చేతి స్పీడెక్కువ. ధన్‌మన్న శబ్దంతో అతని పిడికిలి నేరుగా మూతి మీదే పడింది.

"మీ...మే "అర్వలేక పోయాను. నోరంతా ఉప్పు రుచి పొందింది. ముందు పళ్ళవో బాగా కదిలిపో యుండాలి.

"మగ్బుల్" అన్నాడు ఖదీర్ "ముందు రూం వెదుకుదాం. డబ్బు దొరికినా దొరక్కపోయినా వాణ్ణి వెంట తీసుకెళ్ళి శాల్పు నరికేద్దాం."

మగ్బుల్ తలూపి నా పెట్టె మీద పడ్డాడు. ఖదీర్ పుస్తకాలు, దళ్ళాలు, వంకీ కున్న నా గుడ్డలూ, సూరు, గోడలూ... అన్నీ పరిశీలించ సాగాడు. ఆ పది నిమిషాల్లు అసహాయంగా మూల్గుతూ పడి వున్నాను. నోట్లో వూరిన రక్తం ఓ ప్రక్కగా నేల మీద జారి పాగింది.

నా అంచనాలు తప్పు కాదు. మద్రాస్ మనిషి వీళ్ళని కలిశాడు. అతనిచ్చిన నా ఆకారం, వర్ణనల్ని బట్టి

వీళ్ళు నన్ను చేరుకున్నారు ఇప్పుడు తిన్నవి కాంపిల్ అవుతుంటే అసలువి ముందున్నాయి. ఎంత బాధని ఓర్చాలో.

రూంలో వుండిలేవి ఆ కొంత పరంజామానివాళ్ళు చిందర వందర చేసేశారు. ఇక ఆ డబ్బు రూంలో లేదని నిశ్చయించుకున్నాక నావైపు తిరిగారు వాళ్ళు, భస్మం చేసే చూపుల్తో.

"ముందు జాగ్రత్త పడ్డావన్న మాట." క్రూరంగా చూస్తూ అన్నాడు మగ్బుల్. "లే. పద మాతో."

జాలిగా చూస్తూ లేవబోయాను. నాకా అవకాశం ఇవ్వలేదు. వాడు జుట్టు పట్టి పైకి లేపాడు. తూలుతూ లేచి నిల్చున్నాను.

"మగ్బుల్..." అన్నాను బలహీనంగా "ఆ డబ్బుని నా నుంచి ఎవడో కొట్టేశాడు."

ఖదీర్ బలమైన వేళ్ళతో నాగొంతు పట్టుకున్నాడు. "చంపేస్తాను." అనరుస్తూ.

ఆ క్షణం ఊపిరాడలేదు. శ్వాసకి గింజుకున్నాను. పట్టు వదిలాడు. మగ్బుల్ అందించిన నా పాంట్, షర్టూ వేసుకున్నాను, లుంగీ వదలి.

"రూంకి తాళం వేసి పద." అన్నాడు ఖదీర్.

వాళ్ళనడిగే ధైర్యం లేదు నాకు, ఎక్కడికని.

తాళం కప్ప, చెవి తీసుకున్నాను. వాళ్ళతో పాటు బయటికి వచ్చాను. రూంకి తాళం వేశాక వాళ్ళిద్దరూ చెరోవైపు చేరి నన్ను నడిపిస్తూ తీసుకెళ్ళారు.

మున్సిపాలటి ఎలెక్ట్రిక్ పోల్ క్రింద పోస్ట్‌బాక్స్ ఎర్రగా రక్తంలా నిల్చుంది. అదే ప్రస్తుతం ఆశాకిరణం.

ఖదీర్ పిడికిళ్ళు పొట్లకి కంటి క్రింద, మూతి

శాగా వాచి పోయాయి. మగ్బుల్ తన్ను నొప్పి డొక్కలో వుండుండి రెచ్చుతూంది, నడకకి. తులుతూ వారి వెంట నడుస్తున్నాను.

5 నిమిషాలు శాడిగార్డ్స్ వెంట నడిచాము. కృష్ణా థియేటర్ దగ్గర వున్న 'ఓ' హోటల్ రాత్రంతా వుంటుంది. దాని ముందు బార్ లైట్ వెల్తుర్లో మునీర్, ఆ మద్రాస్ మనిషి నిల్చునున్నారు. దూరం నుంచి మమ్మల్ని చూచి వాళ్ళిద్దరూ మావైపు వచ్చారు

"వీడే....వీడే." అంటున్నాడు కోపంగా, ఆ మద్రాస్ మనిషి.

మునీర్, మగ్బుల్‌ని అడిగాడు." ఏమైంది?"

"చెప్పడం లేదు." అన్నాడు ఖదీర్ "రూమంతా వెదికాం."

"ఏరా?" అన్నాడు మునీర్ నమిలేలా చూస్తూ. "చావాలనుందా? చెప్పేయ్. వదిలేస్తాను."

"మునీర్." అన్నాను దీనంగా చూస్తూ. "ఆ డబ్బు నేను తీసుకున్నాను. సంతోషంతో వెళ్తూంటే ఎవడో పిక్ పాకెట్ కొట్టేశాడు."

దిట్టమైన పిడికిలితో చొక్కా పట్టి ముందుకి లాగాడు. మొహం ముందు మొహం పెట్టి చింతనిప్పు ల్లాంటి కళ్ళతో అన్నాడు. "నిన్ను ముక్కలుగా నరికి చంపుతాను. నా గూర్చి నీకు తెలీదు." పట్టు వదిలాడు. "రేయ్! వీణ్ణి మన అండర్ గ్రౌండ్‌కి తీసుకెళ్ళండి. చెప్పే నంతవరకూ కొడ్తునే వుండండి. చచ్చినా ఫర్వాలేదు."

మునీర్ గూర్చి తెల్సినవాళ్ళు అతనన్న పై మాటల్లో ఎంతో సత్యం వుందని గ్రహిస్తారు. మునీర్ అంత కరుకు గుండెవాడు. డబ్బుకి హత్యలైనా చేసే

రకం. తన సొమ్ముకి ఏమైనా చేస్తాడు.

అంతా తెలిసీ నేనింత మొండిపట్టు పట్టావంటే ఆ పదివేలపైన ఆశే! అది నిజం చెప్పనీదు. నాకూ తెల్సు. ఇప్పటికి తిన్న నాలుగు దెబ్బలు చాలనుకుని నిజం చెప్పేస్తే వీళ్ళు నన్ను వదిలేయ వచ్చని ఆశ! ఆ డబ్బు నన్ను ఇంకా ఎన్ని తన్నులకైనా సిద్ధ పర్చింది.

మునీర్. ఆ మనిషీ అక్కణ్ణుంచి వెళ్ళి పోయారు. బహుశా, లాడ్జికేమో! మక్బూల్, ఖదీర్ నన్ను ఆ అండర్ గ్రౌండ్‌కి నడిపించుకు పోసాగారు. మునీర్‌కి లాడ్జేకాక, ఓ జూద గృహం, ఖాళీ కిరోసిన్ డబ్బాల బిజినెస్ వున్నాయి. అతనిప్పుడన్న ఆ అండర్ గ్రౌండ్ కిరోసిన్ డబ్బాల స్టోర్ రూమే. అది రహత్ థియేటర్ వెనక వుంది.

మరైదు నిమిషాల్లో అక్కడికి చేరాం. చుట్టు ప్రక్కల గుడిసెలున్నాయి కొన్ని. ఈ డబ్బాల ఇల్లు పొడవైన ఓ కొట్టం. దాని ముందు ముంతాజ్ నిల్చు న్నాడు. నిషా కళ్ళు వాడివి. వాడేమో అడగ బోయాడు.

కాని మక్బూల్. "ఆ డబ్బు ఎవరో కొట్టేశారంటు న్నాడు." అన్నాడు ఉర్దూలో. "చచ్చిందాకా కొట్టమని మునీర్ అన్నాడు. ఆ రూం ఖాళీగానే వుంది కదా?"

"లేదు" అన్నాడు ముంతాజ్. నావైపు వెలుగు తున్న మొహంతో చూస్తూ "సరోజ వుంది."

"ఏం దాన్ని సాయంత్రమే వదిలేద్దాం అన్నాడు మునీర్."

"వదల్లేదు. కే. డి. ఆడది అది. వదిలితే ఈమారు పోలీసుల్ని తేవచ్చు అది. అందుకని వదల్లేదు."

నలుగురం లోపలి కొచ్చాం ముందు గదిలో నిండా ఖాళీ డబ్బాలున్నాయి. దాని వెనక రెండు గదు లున్నాయి. పెద్ద గదిలో నన్ను నిలబెట్టారు వాళ్ళు నాకు మూడు వైపులా నిల్చున్నారు, మూడు వాలుగేసి అడు గుల దూరంలో.

నాకు తెలుసు. 'హాథీ మేరీ సాథీ' లో ఆ ఏను గుతో బంతాట ఆడినట్లు వీళ్ళు నన్ను బంతిని చేసి ఫుట్ బాల్ ఆడ్తారు ఖదీర్ చేతుల్ని పైకి ప్రక్కలకూ త్రిప్పు తున్నాడు, అదనం బలం కోసమేమో, మగ్బూల్ చెమట మొహంతో నన్నే చూస్తున్నాడు. ముంతాజ్ కాళ్ళు జాడిస్తూ నిల్చునున్నాడు. వాళ్ళు ముగ్గురూ సిద్ధమైనట్లు స్థిరంగా నిల్చున్నారు.

మగ్బూల్ అడిగాడు. "ఎందుకు చస్తావ్, చెప్పేయ్. నీ ఒంటి మీద ఒక దెబ్బ పడకుండా వదిలేస్తాం.''

"అంతే మగ్బూల్." అన్నాను "ఆ కొద్దీ ఆ పది వేలు ఏ మనిషి నుంచి తీసుకున్నానో కాని వరో 5 నిమి షాల్లో దాన్ని ఎవరో కొట్టేశారు ''

వాళ్ళు బిగ్గరగా నవ్వారు.

చిన్నగా ఒణుకుతూ వాళ్ళని మార్చి మార్చి చూస్తున్నాను.

ముందు అందరి కంటె ముందు ఖదీర్ కొట్టాడు నన్ను, కడుపులో.

వాడు అమెరికాలో పుట్టి వుంటే బాక్సింగ్ ఛాంపియన్ అవాల్సిన మనిషి. ఆ పిడికిల్లోని ఉక్కుకి తట్టుకోగల బలం నాలో లేదు. బిగ్గరగా కేకేసి ముందుకి పడి పోయాను, పొట్ట పట్టుకుని.

ప్రేగులు తెగిపోయిన బాధ, నొప్పి. మెడ మీద

ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ

(బహుమతి రు. 20/-లు)

ఈ నెల ముఖచిత్రాలను (1. అట్టమీది బొమ్మ, 2. అట్ట చివరి బొమ్మ) పరిశీలించండి. రెండు ముఖచిత్రాలకు సంబంధం వుండేటట్లుగా ఒక్క మాటలో గాని, చిన్న వాక్యంలో గాని వ్రాసి, యీనెల 15 వ తేదీలోగా "అపరాధ పరిశోధన, నారాయణ గూడ, హైద్రాబాద్-500029" చిరునామాకు చేరేటట్లు పంపండి.

ఒక్కొక్కరు ఎన్ని వ్యాఖ్యలైనా పంపవచ్చును.

మాకు వచ్చిన వ్యాఖ్యలలో, అత్యుత్తమమైన వ్యాఖ్యకు రు. 20-00లు నగదు బహుమతిగా పంపుతాము.

ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరప బడవు. వ్యాఖ్యలు పోస్టు కార్డు పైన వ్రాసి పంపాలి. తుది నిర్ణయం సంపాదకులదే. ఫలితాలు వచ్చే సంచికలో ప్రకటిస్తాము.

—):O:(—

గతనెల పోటీ ఫలితాలు :

సెప్టెంబర్, 1978 నెల "అపరాధ పరిశోధన" ముఖ చిత్రాలకు బహుమతి పొందిన వ్యాఖ్య:

మరులు గొల్పు యౌవ్వనం!

భయం గొల్పు మరణం!!

పంపినవారు: శ్రీ బి. వి. రవికుమార్, 11-2-17/1, శివాలయం వీధి, బాపట్ల—522101. (గుంటూరు జిల్లా.)

పై విజేతకు, యీ నెలాఖరులోగా బహుమతి పైకం రు 20/-లు అందజేయ బడుతుంది.

GUPTA CIRCULATION LIBRARY
7th Main Road,

చొక్కా కాలర్ పట్టి లేపాడు మగ్బుల్. ఆ వెంటనే మొహం బ్రద్దలయేటట్లు కొట్టాడు. అరుస్తూ వెనక్కి గాల్లో లేచి పోయాను గాల్లోంచి క్రింద పడిందే వెనక వున్న ముంతాజ్ రెండు పిడికిళ్ళని ఒకేమారు పొడి చాడు వీపులో. మరో అడుగు పైకి లేచి నప్ప క్రింద మీద తద్దాము, నేల మీద. ఈమారు మగ్బుల్, ఖదీర్ ఇద్దరూ ఒకేమారు లేపి తల మీద, గొంతు మీద పిడికిళ్ళు విసిరారు. విసురుగా వెళ్ళి ఆ ఖాళీ డబ్బాల మీద పడ్డాను

ధన్...థణాల్ మన్న శబ్దాలతో వాటిని దొర్లు కుంటూ క్రిందికి చేరాను. అవన్నీ నాపైన బడి నన్ను కప్పేశాయి. లేవబోయాను సాధ్యం కాలేదు.

మనుషులు కాదు వాళ్ళు. ఇనుప గుళ్ళు. వాళ్ళ పోట్లకి తట్టుకునే శక్తి నాలో లేదు. తల, గొంతు, కడుపు, మొహం, నోరు. దవడలూ అన్నీ విపరీతంగా నొప్పి పెట్ట సాగాయి. కళ్ళకేదో మైకం క్రమ్మ సాగింది. ఎంతో ప్రయత్నించీ విఫలుణ్ణై స్పృహ కోల్పోయాను.

స్పృహలో లేనప్పుడు నన్ను వాళ్ళేం చేశారో నాకు తెలీదు. స్పృహ వచ్చాక కళ్ళు విప్పాను. నల్లటి బూజుతో పై కప్పు కనిపించింది ప్రక్కకి తల త్రిప్పాను.

ఇరుకైన చిన్న గది అది. మట్టినేల. ఓమూల చీకట్లో ఎవరో గోడ కానుకుని కూచుని వున్నారు. స్త్రీ! మగాడు కాదు. నేను తల త్రిప్పటం గమనించి లేచి నా వద్ద కొచ్చింది.

నిద్రలేని గుంట కళ్ళు, కణతల వద్ద గుంతలు కని పిస్తున్నాయి. ఆమె చీర, మొహం, జుత్తు అన్నీ అపరి శుభ్రంగానే వున్నాయి. నాకో అడుగు దూరంలో వచ్చి

నిల్చుంది. అంత దూరంగా ఆమెని చూశేక ఈ మధ్యగా ఆమె నిద్రహారాలు లేకుండా బ్రతుకుతూంటదనిపించింది.

అప్పుడే నాకూ ఆకలి అనిపించింది. అవును. మగ్బూల్ వాళ్ళు నన్ను ఇక్కడికి తెచ్చిన రాత్రి నేనన్నం తిన్లేదు. ఇలా ఇక్కడ పడి ఎంత కాలమైందో!

"ఏం" అందామె. "లేవలేవూ?" అడిగింది నన్ను.

అతి ప్రయత్నంతో మోచేతుల మీద లేచి కూచున్నాను మొహం, వీపు, తల, కడుపూ. నోట్లోని దవడలూ ఆ కదలికలకి జుమ్ ఝుమ్మని పీక సాగాయి. చతిగా పిలయ్యాను. మొహం తడుముకున్నాను ఎడమ కన్ను పైన క్రిందా, పెదాలు, దవడలూ వుబ్బి వున్నాయి. ఉబ్బిన ఆ భాగాలతో నా మొహం ఎలా వుంటుందా?! నోట్లోంచి గడ్డం మిదుగా కారిన నా రక్తం గొంతు మిదా ప్రక్కలా అట్టకట్టి నిల్చుమంది.

నా చర్యల్ని పరికిస్తూ ఆమె ఎండిన పెదాల్తో మందహాసం చేసింది ముంతాజ్, మగ్బూల్‌తో చెప్పిన సరోజ ఈమేనా?

"వాళ్ళు నిన్నెంత క్రూరంగా కొట్టారో చూసుకుంటున్నావా?" అందామె ఎండిన మొహంతో నవ్వుతూ. "రాత్రి స్పృహ లేని స్థితిలో నిన్నిక్కడ తెచ్చి పడేసి పోయారు. రాత్రి వాళ్ళు ముగ్గురేనేమో నిన్ను కొట్టింది ఈ రాత్రికి అంతా వుంటారు."

నేనేమీ సమాధానం చెప్పలేదు.

సర్కిల్‌కి నేను వ్రాసిన వుత్తరం ఎప్పుడు చేర్తుంది? చేరేక నా విషయం ఆరాతీసి మునీర్‌ని నిర్బంధిస్తారా? ఎప్పుడూ ఈ పహిల్వాన్‌ల నుంచి విముక్తి?

ఆమెని అడిగాను. "ఈ దినం ఏ వారం?"

"ఏం" అందామె బిగ్గరగా నవ్వుతూ. "ఎక్కడవ్వా విందుకెళ్ళాలా?''

మొహం మాడ్చుకున్నాను.

నవ్వు మధ్యే అంది ''ఆదివారం''

ఆదివారం! పోస్టల్ క్లియరెన్స్ వుండదు. సోమవారం ఎప్పుడో ఆ డబ్బాని తెరుస్తారు. అంటే ఆ కవర్ సర్కిల్‌కి రేపంపుతుంది. ఆపైన నా జాడ కనుక్కొని నన్ను వీళ్ళ బారి నుంచి కాపాడడానికెంత టైం పడుతుందో వాళ్ళకి?

ఆమె అడిగింది. "నాగేశ్వర్రావెవరు?"

ఉలికిపాటుని ఆపుకోలేక పోయాను. "ఏ... నాగేశ్వర్రావు"

"నిద్రలో నువ్వు కలవరించావ్'' అంది సూటిగా కళ్ళల్లోకి చూస్తూ "ఆ నాగేశ్వర్రావు."

కలవరించానా? "ఏమో? తెలీదు."

"చూడు" అందామె అనునయంగా. "నువ్వు కలలో కలవరించిన ఆ నాగేశ్వర్రావెవరో నాకు చెప్పొద్దులే. కాని తెలివిలేనపుడు నువ్వెవరి పేరో కలవరించావని మునీర్ వాళ్ళకి తెలిస్తే ఆ వ్యక్తికి నీకూ వున్న సంబంధం ఏమిటో వాళ్ళర్థం చేసుకుంటారు. ఇప్పుడు చెప్పు ఆ నాగేశ్వరరావు గూర్చి నాకు చెప్పడం మంచిదా లేక, నేను వాళ్ళకి ఆ పేరు తెలియపర్చడం మంచిదా!"

ఆమె వుద్దేశ్యం నాకర్థమైంది. బెదిరిస్తూంది. నాగేశ్వరరావెవరో అతనికి నాకూ వున్నా సంబంధం ఏమిటో ఈమెకి చెప్పాలి చెప్పకపోతే మునీర్ వాళ్ళతో చెప్తుంది చెప్తే? వాళ్ళు సులభంగా కనుక్కుంటారు, ఆ నాగేశ్వర్రావెవరో? మగ్బుల్ నన్ను ఆ బంక్ వద్ద

చూశాడు కూడా! ఆ పేరు వాళ్ళకి తెలియడమే తరువాయి పదివేల కవర్ వాళ్ళ చేతుల్లో పడ్డట్లే.—ఇప్పుడేం చేసేది.

సస్పెన్స్ చూపుల్తో ఆమె నా మొహంలోకే చూస్తుంది. మొహ భంగిమల్ని చదువుతున్నట్లు.

నెమ్మదిగా అడిగాను. "నువ్వెవరు? వీళ్ళు నిన్నెందుకు ఈ రూంలో పెట్టారు?"

నాగేశ్వర్రావు గూర్చి వివరాలు చెప్పడానికే ఆమె గూర్చి అడిగాననీ ఆమె గ్రహించినట్లుంది. నవ్వి, "నేను గ్యాంగ్ మనిషినే." అందామె "రాజం పేట వాడి. మనుష్ల్ని పెట్టి అక్కడి అడవుల్లోంచి టేకు, చందనం కర్రలు, గంజాయి వీళ్ళకి సరఫరా చేసేదాన్ని. అంటే వీళ్ళ ఏజెంట్ని అక్కడ నేను." ఆమె కళ్ళలో నీరు తిరిగాయి. "నేనొకతణ్ణి ప్రేమించాను. మునీర్ అసాములకి ఇవ్వమని పంపిన డబ్బు నాలుగు వేలతో అతన్తో వుడాయించాలని ప్రయత్నించాను. వాళ్ళకి ఎలా తెల్సిందో ఏమో, ఆఖరి క్షణాల్లో వీళ్ళ చేతుల్లో పడిపోయాను. నా ప్రియుణ్ణి చావబాది, తరిమికొట్టి నన్నిక్కడ తెచ్చి పడేశారు. "ఎండిన చిన్న కళ్ళలోంచి కన్నీరు ఆమె చెక్కిళ్ళ మీదికి జారింది. "నన్నిక్కడికి తెచ్చాక నన్ను వీళ్ళు ఏం చేసి వుంటారో వూహించు. నన్నంత క్రూరంగా, నిర్దయంగా తిన్నారు వీళ్ళు" గద్గదంలోంచి ఆమె గొంతు పెళ్ళున మారు మ్రోగింది. ఆ కళ్ళల్లో జ్వాల వుంది. అది ప్రతీకార వాంఛ జ్వాలేమో!

అక్రమంగా సంపాదించడం, తినడం, తాగటం, సింహాలా బ్రతకడం ఈ గ్యాంగ్ మనుషుల పని వీళ్ళ

మధ్య ఓ స్త్రీ—అమె ఎలాటిదైనా వుంటే ఏం చేస్తారు? ఆమె ఒంట్లోని ఏభాని కాభాగం కోసుకొని తింటారు.

ఆవేశంగా చెప్పుకు పోతూంది. "వీళ్ళపై ప్రతీకారం తీర్చుకోవాలి నేను. నువ్వు మంచి పనే చేశావు. నీకు నేనూ తోడవుతాను. వీళ్ళవంజాలోంచి తప్పుకున్నాక నేరుగా స్టేషన్ కెళ్తాను. వీళ్ళని జైలుకు పంపే వరకూ నిద్రపోను. వీళ్ళ సర్వనాశనం కళ్ళ చూస్తాను."

నేనేమీ అన్లేదు. ఈ పరిస్థితిలో ఈమె నెంతవరకు నమ్మొచ్చు?

"నన్ను నమ్ము" స్థిరమైన కంఠంతో అంటూందామె నీ కెలాటి నష్టం కలుగ నివ్వను. వీళ్ళంకాసేపట్లో నన్ను వదిలేస్తారు. నేరుగా నువ్వుదాచిన ఆ పది వేలు నేను తీసుకుంటాను. ఆ పైన నేరుగా పోలీసుల వద్ద కెళ్ళి నీ కోసం పోలీసుల్తో వస్తాను. నిన్ను ఈ చెరనుండి విడిపిస్తాను. వాళ్ళని పోలీసులెలాగు పట్టుకు పోతారు. ఆ పదివేలని చెరి సగం తీసుకుందాం. ఏమంటావ్?"

చెప్పడంతప్ప గత్యంతరం లేదు. ఈమె బయటి కెళ్ళి నాకోసం కాకున్నా వీళ్ళని జైలుపాలు చేయడానికి తప్పకుండా పోలీసుల వద్ద కెళ్తుంది. రాత్రి కాకముందే తప్పించుకోవచ్చు. రాత్రికి వాళ్ళంతా కలిసి తంతారు. ఇప్పటికే నా ఒళ్ళంతా హూనమై పోయింది.

"ఏం? ఆలోచిస్తున్నావ్?" ఆత్రంగా చూస్తూ అంది. "నువ్వు తిన్న తన్నులకి ఐదువేలు చాలవూ?"

చెప్పేయాలి.

"చెప్పకపోతే పూర్తి నష్టం నీకు. చెపితే సగం లాభం."

"నాగేశ్వర్రావ్! బుక్‌స్టాల్ అతను."

ధతేల్నా వాకలి తెర్చుకుంది. మునీర్ లోపలికి అడుగేశాడు.

విన్నాడు! మునీర్ వినేశాడు! అంతా వినేశాడు!! పెద్ద ఫూల్‌ని నేను. గోడలకి చెవులుంటాయని తెలిసీ వాగేశాను. బుద్ధిలేని మనిషిని.

"షుక్రియా సాబ్!" అన్నాడు మునీర్ పర్వతం లాంటి ఆకారాన్ని నవ్వుల్తో కదుపుకుంటూ "షుక్రియా!"

నాలో అంత ఆవేశం, ఆ వుద్రేకం ఎక్కడిదో, ఏమో నాకే తెలీదు. నాబంటి నొప్పులు అన్నీ మర్చాను. వాడు వినేశాడు. పదివేలు! తెలీని ఆత్రం! భయం, రాకెట్‌లా లేచాను. బుల్లెట్‌లా వెళ్ళి వాణ్ణి ఢీ కొట్టాను. వాడు వూహించినట్లు లేదు. సిద్ధంగా లేడు. మహాకాయం వాడిది ఇద్దరం "ధతేల్నా" వాకిట్లోంచి అవతల పడ్డాం.

తలపడి సాహసం చేస్తానని అతనూహించ లేదు. నేల తలకి గట్టిగా తగిలివుండాలి. కదులుతూ లేవబోయాడు అవని ప్రక్కనే వడ్డ నేను అతనికా అవకాశం ఇవ్వకుండా స్ప్రింగ్‌లా ఛాతీ మీద కూచున్నాను. ఆ మరుక్షణమే అతని గొంతు నా చేతిలో వుంది. పిచ్చి కోపం, వెర్రి ఆవేశంతో ఆ గొంతు నొక్కేస్తున్నాను.

సరోజ ఆ గదిలోంచి నా వెనగ్గా దూకి బయటి వాకిలి వైపు పరిగెత్త సాగింది. ఆమె దాటిపోతే?? ఫూల్‌ని. ఆమెకు నాగేశ్వర్రావ్ గూర్చి చెప్పకుండా వుండాల్సింది.

మునీర్‌ని వదలి ఆమె వెనక పడ్డాను. గొళ్ళెం తీస్తున్న ఆమెని పిచ్చిగా జుత్తుపట్టి వెనక్కి లాగి గోడకేసి కొట్టాను. గోడకు గుద్దుకుని తమాయించుకుని నిల్చుంది.

చేతులు చాపి, మృత్యువులా ఆమెవైపు పాగాను,

"వద్దు...వద్దు" హీనంగా అరుస్తూందామె.

నాకేమీ వినిపించడం లేదు.

పదివేలు...పదివేలు...పదివేలు...అంటూంది విపరీతంగా కొట్టుకుంటున్న నా గుండె.

ఆమె కంఠం నా చేతుల్లో వుంది రాక్షసుడిలా ఆమె గొంతు నొక్కేస్తున్నాను. భయంతో నిండుకున్న ఆ కళ్ళు మెల్లి మెల్లిగా వెలికి రాసాగాయి. నాలుకా చిన్న నోట్లోంచి క్రమంగా తన్నుకు రాసాగింది.

వెనక ఏదో శబ్దం. 'ధన్' మని తలమీద ఏదో బరువుగా పడింది. నా కళ్ళు గిర్రున తిరిగాయి.

ఆమె గొంతు మీద వ్రేళ్ళు నిలబడ లేక పోయాయి. తల మీది దెబ్బతో ఒళ్ళు బలహీనమై పోయింది. ఆమె నోటిలోనాను అలాగే కట్టేలా ప్రక్కకి వ్రాలి పోయింది.

వెనక్కి తిరిగాను. ఖదీర్! అతని చేతిలో ఏదో ఇనుప వస్తువు!

దాంతో నా తల మీద కొట్టాడు. ఒళ్ళు స్వాధీనం తప్పుతూంది. విఫల ప్రయత్నం చేస్తూ....కూలిపోయాను,

తిరిగి నాకు స్పృహ వచ్చే వరికి నేను పోలీస్ కస్టడీలో వున్నాను. రెండు హత్యలు చేసిన నేరానికి నన్ను అరెస్టుచేశారు. మునీర్ వరోజులు చనిపోయారని తెల్సింది. నాకు దుఃఖం ముంచుకు వచ్చింది. అనుకున్న పదివేలు సాధించలేక పోయాను. పైగా రెండు హత్యా నేరాలకు శిక్షో, యావజ్జీవ ఖైదో పడవచ్చు.

జైలు గది గోడలకేసి చూస్తూ వుండిపోయాను నిర్లిప్తంగా.

పాఠకుల పరిశోధన పోటీ

—సి. హెచ్. దుర్గావరప్రసాద్.

43. హంతకుడి తప్పటడుగులు?

(బహుమతి రు. 30/—లు నగదు.)

సమయం ఉదయం పదకొండు గంటలయింది. అది కంట్రాక్టర్ నాగభూషణం మేడ. మేడ చుట్టూ కాంపౌండు గోడ వున్నది.

అగంతకుడు ఆ యింటి ముందు ఆగాడు. అటు ఇటూ చూసి నెమ్మదిగా గోడ దాటాడు. నాగభూషణం గది వైపు నడిచి చిన్నగా తలుపు తట్టాడు. కొన్ని క్షణాల తరువాత తలుపు తెరచుకొంది. అగంతకుడిని చూసి కొన్ని క్షణాలు నిశ్చేష్టుడయి పోయాడు నాగభూషణం. అగంతకుడు లోనికి ప్రవేశించి, తలుపు మూసి, గడియ పెట్టాడు.

"నువ్వా?"

"అవును నేనే!"

"ఎందుకు వచ్చావ్?"

"నాక్కావాలిసినవి ఏమిటో నీకు తెలుసు. మర్యాదగా వాటిని నాకిచ్చేసెయ్. నా దారిన నేను పోతాను"

"నా బొందిలో వూపిరుండగా వాటిని నీకివ్వను"

"అయితేనీ వూపిరి తీసే,నా పని చేసుకుపోతాను"

అంటూ జేబులోంచి రివాల్వర్ తీసి, నాగభూషణం గుండె లకు గురి పెట్టి కాల్చాడు అగంతకుడు. నాగభూషణం నేల కూలాడు.

అగంతకుడు తన పని ప్రారంభించాడు. బీరు వాలు, సొరుగులు అన్నీ తుణ్ణంగా వెదికాడు. కానీ అత నికి కావలసినవి కనిపించ లేదు. ఐదు నిముషాలు నిశి తంగా ఆలోచించిన మీదట అతని మెదడులో ఏదో మెరి సింది. నాగభూషణం పడక మీద వున్న పరుపు క్రింద, దిండ్ల క్రింద వెదికాడు. అతనికి కావలసినవి దొరికాయి.

అని అగంతకుడికి నాగభూషణం వ్రాసిన బెది రింపు లేఖలు, నాగభూషణం డైరీ! సంతోషంతో వాటిని జేబులో వేసుకొన్నాడు. జేబులోంచి బటన్ నైఫ్ బయ టకు తీశాడు. గట్టిగా పళ్ళు బిగించాడు. కళ్ళు మూసు కొన్నాడు. కత్తితో ఎడమ జబ్బలో గట్టిగా గుచ్చు కొన్నాడు. వేడి రక్తం విరజిమ్మింది.

శరీరంలోని నవనాడులు చివుక్కుమన్నాయి. కత్తిని బయటకు లాగి, మృతుడైన నాగభూషణం కుడి చేతిలో బిగించాడు. చేతికున్న గ్లవుస్‌ను తీసి వేసి ప్రక్కనే మండు తున్న ఫైర్ ప్లేస్ (నిప్పు గూడు) లో పడేశాడు. ఇక తన పని పూర్తయిందన్నట్లు సంతృప్తిగా నిట్టూర్చాడు. గాయం నుండి రక్తం విపరీతంగా కారుతోంది. ఏదో కట్టి సొరుగు వైపుకు నడిచాడు.

* * *

ఇన్‌స్పెక్టర్ జయరాజ్ తన సిబ్బందితో సహా నాగభూషణం ఇంట్లోకి ప్రవేశించాడు. నాగభూషణం గదిలో కుడి చేత్తో ఎడం జబ్బ పట్టుకొని కూర్చుని వున్నాడు ఒక వ్యక్తి. అతని ఎడమ జబ్బకి చిన్న టవల్ తో కట్టు వుంది.

టవలంతా రక్తసిక్తమయి వుంది ఎర్రగా. అతని ప్రక్కనే మరో వ్యక్తి కూర్చుని వున్నాడు సోఫాలో.

జయరాజ్ తన సిబ్బందిని వారి వారి పనులకు పురమాయించి, కూర్చుని వున్న ఆ వ్యక్తుల వైపు నడి చాడు.

"మీలో నాకు ఫోన్ చేసింది ఎవరు?" అని అడి గాడు. వారికి ఎదురుగా మరొక కుర్చీలో కూర్చుంటూ.

"నేనే"

"మీ పేరు?"

"సంపత్ కుమార్"

"అసలు ఏం జరిగిందో వివరంగా చెప్పండి!"

"నాకు ఒక సంవత్సరం క్రితం వివాహం జరిగింది. నా వివాహం జరిగిన ఆర్నెల్లకే నా భార్య ఆత్మహత్య చేసుకొన్నది. కారణం ఆమెకు కేన్సర్ వ్యాధి వున్న దట. ఆ విషయం మాకు వివాహం ముందుగా చెప్పకుండా దాచారు మా మామగారైన నాగభూషణం.

పెళ్ళి చేసుకోవటం తన కిష్టం లేదనీ, తల్లి తండ్రుల బలవంతం మీద చేసుకొన్నాననీ, నాకు మోసం జరిగిందనీ నా భార్య ఎప్పుడూ బాధ పడుతుండేది. ఒక్కొసారి తనకు విడాకులిచ్చి మరొకరిని వివాహం చేసుకోమని నన్ను ప్రాధేయపడేది. కాని ఆమె సలహా నా కిష్టం లేక పోయింది. ఆర్నెల్ల క్రితం ఒక రోజు ఆమె వురి పోసు కొని చనిపోయింది.

ఆమె ఆత్మహత్యను మా మామగారైన నాగ భూషణం అపార్థం చేసుకొన్నారు. నేను ఆమెని రాసి రంపాన పెట్టాననీ, అందుకే ఆమె ఆత్మహత్య చేసు కొందనీ నా మీద అపవాదు పులిమి, నన్ను అనేక విధా

ులుగా నిందించారు

మా తల్లి తండ్రులు నాకు మళ్ళీ పెళ్ళి చేయాలని నిశ్చయించుకున్నారు ఆ విషయం గురించి నాగభూషణం గారితో మాట్లాడటానికి ఈ రోజే విశాఖపట్టణం నుండి వచ్చాను.

ఆయన నన్ను చూడటం తోనే తన ఒక్కగా నొక్క కూతుర్ని అన్యాయంగా నేను చంపాననీ, నా సుఖం కోసం ఆమెను అడ్డంతొలగించుకొన్నాననీ తిడుతూ ఉద్రేకంగా మాట్లాడారు నాకు చాలా కోపం వచ్చింది. అనవసరంగా నన్ను నిందించవద్దనీ, మీ అమ్మాయి చావుకి నాకు ఎటువంటి బాధ్యత లేదనీ చెప్పాను

దాంతో మా యిద్దరి మధ్యా ఘర్షణ పెరిగి పోయింది. ఆయన రెచ్చిపోయి నీ అంతం చూస్తానంటూ జేబులోంచి బటన్ నైఫ్ తీసి, నా మీదకు వురికారు నేను తప్పించుకొని, తొందరపడవద్దని వారించాను. అప్పటికి ఆయన వినక కత్తితో నన్ను పొడిచారు. తప్పించుకోవాలని ప్రయత్నించాను. అదృష్టవశాత్తు కత్తి నా జబ్బలో దిగబడింది.

దాంతో నా గుండెలు కంపించి పోయాయి. నా ప్రాణాలు పోతాయేమోనన్న భయంతో శరీరంలోని అణువణువూ చలించి పోయింది జేబులోంచి రివాల్వర్ తీసి, మీదకు రావద్దనీ, వస్తే చంపుతాననీ బెదిరించాను. అప్పటికీ ఆయన వినకుండా ఉద్రేకంతో మళ్ళీ నా మీద పడబోయాడు. ఆత్మరక్షణార్థం రివాల్వర్ ప్రేల్చాను. కానీ ఇలా జరుగుతుందని ఊహించ లేదు...''

చెప్పటం పూర్తి చేశాడు సంపత్‌కుమార్.

''మీ రివాల్వర్ ఇలా ఇవ్వండి'' అని అడిగాడు

జయరాజ్. సంపత్‌కుమార్ ఇచ్చాడు. 48 వెచ్‌స్టర్ రివాల్వర్ అది.

"ఇలా జరుగుతుందేమోనని ఊహించి మీరు రివాల్వర్ తెచ్చుకొన్నారా?''

''లేదు. నా జేబులో ఎప్పుడూ రివాల్వర్ వుంటుంది. అది నా అలవాటు. నా రివాల్వర్‌కి లైసెన్స్ వుంది.''

''ఆల్ రైట్. మీరు నాగభూషణంతో మాట్లాడటానికి వచ్చినప్పుడు టైం ఎంత అయింది?''

''అరగంట క్రితం. అంటే పదకొండు గంటలకి!"

మరేమీ అడగలేదు జయరాజ్. రెండు క్షణాలు మౌనంవహించి,కుమార్ ప్రక్కనున్న వ్యక్తి వేపు తిరిగాడు

"మీ రెవరు?"

"నా పేరు ధర్మారావు. నాగభూషణం మా అన్నయ్య" జయరాజ్ అతనిని పరీక్షగా చూశాడు అతనిలో త్రాగుబోతు లక్షణాలు స్ఫుటంగా కనిపిస్తున్నా, మొహంలో విచార రేఖలు పొడ సూపుతున్నాయి.

''మీరు చెప్పవలసిందేమయినా వుందా?"

"అంతా కుమార్ చెప్పాడు. నేను చెప్పవలసిందంటూ ప్రత్యేకించి ఏమీ లేదు. ఈ ఇంట్లో నేను. మా అన్నయ్య. ఇంటి నౌకరు సీతయ్య వుంటున్నాము. మా అమ్మాయి శారద చని పోయిన మూడు నెలలకి నా భార్య చనిపోయింది. కూతురు ఆత్మహత్య చేసుకుందన్న దిగులుతో అప్పట్నించీ మా యింటికి అడ ఒక్కు లేకుండా పోయింది. బ్రహ్మచారిగా లైఫ్ లాంగ్ ఉండాలన్న నా వుద్దేశ్యాన్ని మార్చుకొని, మళ్ళీ పెళ్ళి చేసుకోవాలను కుంటున్నాను"

అంతలో పోలీసులు ఒక వ్యక్తిని తీసుకు వచ్చి జయరాజ్ ముందు నిల్చో బెట్టారు.

"నువ్వు ఈ యింటి నౌకరు వనుకొంటాను"

"ఔనండి. నా పేరు సీతయ్య"

"ఎక్కణ్ణించి వస్తున్నావు?"

"నేను పదిన్నరగంటలకు వైన్ షాపుకి వెళ్ళా నండి. చిన్నయ్యగారు సరుకు తెమ్మని పంపించారు"

"అలాగా. ఈ మధ్య యీ యింట్లో గొడవలేమ యినా జరిగాయా?"

"ఒక వారం రోజుల క్రితం ఇంట్లో ఒక పద్దివేల రూపాయలు దొంగిలించ బడ్డాయండి. అయ్యగారు ఏదో పనికి కావలసి వచ్చి, బ్యాంకు నుండి తెచ్చుకొని మేజా బల్ల సొరుగులో పెట్టారట. ఒక గంట తరువాత చూస్తే కనిపించ లేదట. అయినా అయ్యగారు పోలీసులకు రిపోర్టు చేయలేదు. ఇంతకన్నా ఏమీ జరగలేదండి"

"సరే. అవసరమయితే పిలుస్తాను. నువ్వెళ్ళు!"

ఫింగర్ ప్రింట్స్ ఎక్స్‌పర్ట్స్ రిపోర్టు తీసుకు వచ్చారు. బట్టల బీరువా మీద, మేజా బల్ల సొరుగు మీద, సంపత్ కుమార్ కుడి చేతి వేలిముద్రలున్నాయి. అదే బట్టల బీరువా మీద, మేజా బల్ల మీద, సొరుగు మీద ఇంకా కొన్ని చోట్ల నాగభూషణం, ధర్మారావుల కుడి, ఎడమ చేతి వేలి ముద్రలున్నాయి.

రిపోర్టు చదవటం పూర్తి చేసిన జయరాజ్ సంపత్ కుమార్ వైపు తిరిగి,

"మీ రిప్పుడే వచ్చారని చెపుతున్నారు. అయితే మీ వేలిముద్రలు బట్ట బీరువా మీద, మేజా బల్ల సొరుగు మీద ఎందుకున్నాయి?"

"నాగభూషణం చేసిన గాయం నుండి రక్తం విపరీతంగా కారుతుంది. కట్టు కట్టటానికి గుడ్డ కావలసి వచ్చింది. తాళం చేతులుంటాయేమోనని మేజా బల్ల సొరుగు తెరిచాను. దానిలో తాళం చేతులున్నాయి. వాటితో బట్టల బీరువా తెరచి టవల్ తీసుకొని కట్టుకొన్నాను" అని చెప్పాడు

* * *

[ఇదీ కథ. దీనిలో సంపత్ కుమార్ ఒక ప్లాను ప్రకారం హత్య చేశాడు. అయితే అతను చేసిన కొన్ని పొరపాట్లు అతడిని హంతకుడిగా నిరూపిస్తున్నాయి. ఆ పొరపాట్లు ఏమిటి? అతడిని హంతకుడిగా నిరూపించే ఆధారా లేమిటి?

మీ సమాధానాలను ఒక (పోస్ట్) కార్డుపైన వ్రాసి, యీ నెల 15 వ తేదీలోగా మాకు చేరేటట్లు పంపండి. హంతకుడిని చక్కగా నిరూపించిన వారి పేర్లను డిసెంబర్ 73 నెల సంచికలో ప్రకటిస్తూ, అత్యుత్తమ పరిశోధన చేసిన ముగ్గురు పాఠకులకు ఒకొక్కక్కరికి రు. 10/-లు చొప్పున బహుమతి పంపగలము. తుది నిర్ణయం సంపాదకులదే.

పోటీ నెం-42 ఫలితాలు వచ్చే సంచికలో ప్రచురించ బడతాయి.

—ఎడిటర్.]

మాష్టర్: రాము! నీవు ఇంటిలో చెప్పినమాట వినటం లేదని మీ నాన్నగారు నాతో చెప్పారు?

రాము: వొట్టిదండి. ఇంకా మా నాన్నగారే నేను చెప్పిన మాట వినరు!

—యు. వినాయకరావు

ఛేజింగ్

A. M. R. GUPTA CIRCULATION LIBRARY
1020/1, 7th Main Road,
Srirampuram, Bangalore-21.

మల్లాది వెంకట కృష్ణమూర్తి

ఆ రోజు చాలా హుషారుగా వున్నాడు తంగవేలు. ఆ రోజు తంగవేలు పుట్టిన రోజు. హైద్రాబాద్ వచ్చి మూడేళ్ళు దాటుతోంది. ఇంత వరకూ పోలీసుల దృష్టిలోకి వెళ్ళకుండా, చాకచక్యంగా తన వృత్తి కొనసాగిస్తూ, దర్జాగా బ్రతుకుతున్నాడు.

మద్రాస్‌లో నాలుగేళ్ళు పైనే వున్నాడు. అక్కడ పోలీసులకు బాగా నోటెడ్ అవటంవల్ల ఇక మద్రాస్‌లో వుంటే తన వృత్తి కొనసాగించటం కష్టమని గ్రహించి, ఓ మిత్రుడి సలహా మీద హైద్రాబాద్ వచ్చాడు.

వచ్చిన వేళావిశేషం ఎలాంటిదో కాని, సత్రం లోంచి అద్దె గదిలోకి మారగలిగాడు. మంచి బట్టలు కట్టుకో గలుగుతున్నాడు. ప్రతి నెల రోజులకో, రెండు నెలలకో, మద్రాస్‌లో తండియార్ పేటలోని, తన ప్రియురాలి దగ్గరికి వెళ్ళి రాగలుగుతున్నాడు, టిక్కెట్టు లేకుండా, పట్టుపడకుండా.

తంగవేలుకు స్నేహితులు లేరు హైద్రాబాద్‌లో. ఎప్పుడయినా వెళితే మెహంది బజార్ వైపు వెళ్తాడు, ఖులాసా కోసం. లేదా, మలక్ పేట వెళ్తాడు రేసులు చూడ్డానికి. లేకపోతే గదిలో పే గడిపేస్తాడు.

ఆ రోజు మూడో తారీకు. జీతాలు అందరి జేబుల్లో గలగల లాడే రోజులు. తన పుట్టిన రోజు కాబట్టి, ఆ రోజు పాడుపని, తను రోజు చేసే పాడు పని-పిక్ పాకెటింగ్—చేయదలచుకో లేదు.

కాని తంగవేలు అనుకున్న విధంగా జరగ లేదు. పబ్లిక్ గార్డెన్ దగ్గర వున్న ఓ ఇరానీ రెస్టారెంట్‌లో చికెన్ బిర్యానీ తిని, నాంపల్లి దాకా నడిచి వచ్చాడు.

బస్ కోసం నిలబడ్డాడు అందరి లాగానే. సాయింత్రం అయిదు ముప్పావు దాటుతోంది. సినిమాకి వెళ్దామా, మెహందీ బజార్ కి వెళ్దామా అనే విషయం తెముల్చుకోలేక పోతూంటే, బస్ వచ్చి ఆగింది.

నూట ఇరవై ఏడు నంబర్ బస్.

పంజగుట్ట నుంచి బంజారా హిల్స్ మీదుగా కోటి వెళ్ళే బస్.

అలవాటు ప్రకారం తంగవేలు బస్ వైపు పరిగెత్తాడు. అర్జెంట్ పని వున్న వాడిలాగా, ఆ బస్ తప్పితే మరో బస్ తిరిగి వచ్చేదాకా ఆగలేని వాడిలాగా, ఆ బస్ వైపు పరిగెత్తాడు.

ఆగిన బస్ లోంచి దిగుతున్నారు కొందరు. బస్ గుమ్మం దగ్గర నిలబడి వున్నారు చాలా మంది గుంపుగా. వాళ్ళలో చాలా మంది ఆఫీస్ లో పనిచేసే వాళ్ళు జీతాలు అందుకుని, డబ్బుతో త్వరగా ఇళ్ళకు చేరుకోవాలనే ఆత్రుతతో వున్నవాళ్ళు.

తంగవేలు అలవాటయిన కళ్ళతో ఓసారి అందరి వంకా, అందరి జేబుల వంకా చూసాడు కొన్ని క్షణాలు.

దిగేవాళ్ళు దిగి పోయారు. అందరూ తోసుకుని ఎక్కుతున్నారు బస్ లోకి. తంగవేలు క్షణం కూడా వృథా చేయలేదు. అందరితో పాటు తనూ తోసుకుని ఎక్కాడు బస్ లోకి.

ఆ దురదృష్టవంతుడెవరో చూడలేదు తంగవేలు. సరిగ్గా చూసేందుకు అవకాశం లేకపోయింది. కాని తంగవేలు చేతులు అతి లాఘవంగా పని చేసాయి. బస్ ఎక్కుతుండగా ఎవరో పాసెంజర్ జేబులోని పర్స్ ని, నల్లటి తోలు పర్స్ ని కొట్టేసాడు.

తను ప్రత్యేకంగా కుట్టించుకున్న చొక్కా లోపల వున్న జేబులోకి తోసేసాడు దాన్ని. వెంటనే ముందుకు వెళ్ళి పోయాడు బస్‌లో.

చాలా మందే ఎక్కారు. కండక్టర్ రెండు బెల్స్ కొట్టేశాడు. బస్ కదిలింది. చాలా మంది ఫుట్ బోర్డు మీద వేలాడు తున్నారు.

తంగవేలు బస్ తర్వాత స్టాప్‌లో ఆగేదాకా చెవులు రిక్కించుకుని విన్నాడు, ఎవరయినా పర్స్ పోయిందని గొడవ పెడతారేమోనని. చడీ చప్పుడు లేదు.

తర్వాత స్టాప్ రెవెన్యూ బోర్డ్. బస్ ఆగగానే, దిగి పోయాడు ఆ రష్‌లో టిక్కెట్ కొనకుండానే. బస్‌కి కొంచెం దూరంలో నిలబడ్డాడు కదలకుండా.

బస్ మళ్ళీ బయలు దేరగానే, చకచకా అబిడ్స్ వైపు అడుగులు వేస్తూ, తను రహస్యంగా ఏర్పాటు చేసుకున్న జేబులోంచి పర్స్ తీసాడు.

చిన్న పర్స్.

- చాలా పాతది నలిగిపోయి, చమటకి ముడతలు పడి వుంది, కొంచెం అసహ్యంగా. ఏ అయిదో కంటె ఎక్కువ వుండదు. అనుకున్నాడు తంగవేలు.

పర్స్ తీసి చూసాడు.

తంగవేలు అనుకున్న దానికన్నా ఎక్కువే వుంది, ఎన్నో రెట్లు.

నలభై రెట్లు.

రెండు వంద రూపాయల కాగితాలు నాలుగు మడతలు పెట్టి వున్నాయి. సరికొత్త నోట్లు ఆ రెండూ.

తంగవేలు మనసు సంతోషంతో గంతులు వేసింది.

ఎగిరి దూకాలనుకున్నాడు సంతోషంగా అరుస్తూ.

పర్స్‌లో రెండు రెవెన్యూ స్టాంప్‌లు, రెండు బిల్లులు, నాలుగయిదు చింపిన తెల్ల కాగితం ముక్కలు. ఇంటి అడ్రసు వున్నాయి. తంగవేలు తనకి పని వచ్చే వస్తువు లేమన్నా వున్నాయేమోనని మళ్ళీ వెతికాడు పర్సంతా. ఓసారి ఇలాగే పర్స్‌లో బంగారు బరువు దొరికింది. శ్రద్ధగా వెతికితే కాగితాల మధ్య.

ఇంక విలువయినవి ఏవీ లేవని నిర్ధారణ కాగానే పర్స్ జేబులో వేసుకున్నాడు. అయిదు నిముషాల్లో అబిడ్స్ సర్కిల్ దగ్గరకి చేరుకున్నాడు తంగవేలు.

యురినల్ ప్లాట్‌లో, పర్స్ ఎవరూ చూడకుండా దూరంగా విసిరేసాడు తర్వాత ఈలవేస్తూ దగ్గరేవున్న ఓ ఇరానీ రెస్టారెంట్‌లోకి వెళ్ళాడు.

టీ తాగుతూ ఆలోచించాడు, ఆ రెండు వందలు ఏం చేయాలా అని. పుట్టిన రోజున కాబట్టి ఓ వంద తనది కాదనుకుంటే, జల్సా చేయవచ్చు. శ్రీ ఏసెస్ రెండంగల్లో వుంది. కేబరే చూడచ్చు.

లేదా మద్రాస్‌కి మనిఆర్డర్ చేయచ్చు. సంతోషిస్తుంది తల్లి. అసలే ఇబ్బందుల్లో వుంది.

కేబరేకి వెళ్ళటమా, లేక ఇంటికి, తన ముసలి తల్లికి మనిఆర్డర్ చేయటమా, అని కాస్సేపు ఆలోచించాడు తంగవేలు. రెస్టారెంట్‌లోంచి బయటకి వచ్చాడు.

ఇటువైపు నడిస్తే శ్రీ ఏసెస్. అటువైపు నడిస్తే జనరల్ పోస్ట్ ఆఫీస్. ఆ డబ్బుతో ఎటయినా పోవచ్చు.

ఆ రోజు పుట్టిన రోజు అవటంవల్ల, కళ్ళు కనపడని ముసలి తల్లి మీద ఇంకా కొంచెం ప్రేమ మిగిలి వుండటం వల్లా, పోస్టుఆఫీస్ వైపే నడిచాడు తంగవేలు, చేతిలో

సిగరెట్ తో, తల్లికి ఆ రెండు వందలు మనిఆర్డర్ చేసేంతుకు.

సిగరెట్ చివరిదాంకా పోస్ట్ ఆఫీస్ బయటే నిలబడి కాల్చి, ఆర్పేసి, పోస్ట్ ఆఫీస్ లోకి వెళ్ళాడు తంగవేలు.

అంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తానికి పెద్ద పోస్టాఫీస్ అది జనరల్ పోస్టాఫీస్ ప్రతీ రాష్ట్రంలో ఒకటే వుంటుంది, ఆ రాష్ట్ర రాజధానిలో.

చాలా పెద్ద హాల్ అది. అక్కడక్కడా, బెంచీలు బల్లలు వేయబడి వున్నాయి, రాసుకునేందుకు. చాలా మంది వాటిని వుపయోగించు కుంటున్నారు.

ఎదురుగా రెండు క్వాంటర్స్ లో స్టాంప్స్ అమ్ము తున్నారు. తంగవేలు వెళ్ళి ఓ కౌంటర్ ముందున్న క్యూలో నిలబడ్డాడు. కొన్ని నిముషాల తర్వాత తంగ వేలు వంతు వచ్చింది.

కౌంటర్ లోని స్టాంప్స్ వెండర్ అందించిన మని ఆర్డర్ ఫారమ్ అందుకుని తంగవేలు ఓసారి ఆ హాల్ లో వున్న అందరి వంకా చూసాడు.

ఎవరూ ఖాళీగా లేరు. ప్రతీ ఒక్కరూ ఏదో ఒక పని చేస్తునే వున్నారు. కూర్చునేందుకు ఒక్క బెంచీ కూడా ఖాళీ లేదు. కొందరు నిరుద్యోగులు ఓపికగా ప్రింటెడ్ అప్లికేషన్ ఫారాలు నింపుతున్నారు, పక్క పక్కనే కూర్చుని. కొందరు కార్డుల మీద, ఇన్ లాండ్ కవర్లు మీద వుత్తరాల రాస్తున్నారు.

ఎవరూ వూరికే కూర్చుని లేరు.

తంగవేలు ఓ మూలగా నేల మీద కూర్చుని, ఆలో చిస్తూ నెమ్మదిగా ఓ ఇన్ లాండ్ కవరు మీద వుత్తరం రాస్తున్న ఓ అరవై ఏళ్ళ ముసలాయన వంక చూసాడు.

ఖద్దరు బట్టలు. బట్టతల. కళ్ళద్దాలు. ముఖంలో కొద్దిగా అమాయకత్వం. విసుక్కోడు అనుకున్నాడు తంగవేలు.

అతని దగ్గరకి నడిచి,పక్కనే ఆగి, తటపటాయిస్తూ ఆ ముసలాయన ప్రక్కనే నిలబడ్డాడు తంగవేలు

తల వంచుకుని వుత్తరం రాసుకుంటున్న ఆ ముసలాయన, ఎంతసేపటికి తన పక్కన నిల్చుని వున్నతను కదలక పోవడంతో తల ఎత్తి చూశాడు, పక్కనే నిలబడి వున్న తంగవేలు వంక.

తంగవేలు ఆ ముసలాయన పక్కనే కూర్చున్నాడు,మోకాళ్ళమీద. ఏం కావాలన్నట్లుగా చూసాడు ముసలాయన, తంగవేలు కళ్ళలోకి.

తంగవేలు ప్రాధేయపడుతున్నట్లుగా అన్నాడు.

"క్షమించండి. దయచేసి ఎడ్రసు రాసి పెడతారా?"

అన్నాడు చేతిలోని మని ఆర్డర్ ఫారం చూపిస్తూ.

అలాగే అన్నట్లుగా తల వూపాడు ఆ వృద్ధుడు, కొద్దిగా చిరాకుగా."మీ పెన్ ఇస్తారా ఒక్క నిముషం?"

ఆ వృద్ధుడు పెన్ అందించాడు అయిష్టంగానే. ఇవ్వను అనలేక పోయాడు బయటకి.

తంగవేలు పెన్ అందుకుని అడిగాడు మని ఆర్డర్ ఫారం వంక చూస్తూ ఆ వృద్ధుడిని.

"మనం రాయదలచుకున్న విషయం ఎటువైపు రాసేది!"

ఆ వృద్ధుడు చూపించాడు ఎక్కడ రాయాలో. తంగవేలు రెండు నిముషాలు చకచకా ఆ పెన్‌తో రాసాడు, వృద్ధుడు చూపించిన చోట, తన తల్లికి.

పెన్, ఆ మనిఆర్డర్ ఫారం అందించి, అన్నాడు నమ్రతగా.

"రాయండి. చెప్తాను."

జేబులోంచి చిన్న నోట్ బుక్ తీసి, పేజీలు తిప్పాడు. ఆ వృద్ధుడు తంగవేలు రాసిన వాక్యాల వంక చూసాడు.

తెలుగు కాదు. అరవం.

ఆ ముసలాయన ముఖంలో చిరాకు కొద్దిగా తగ్గింది. ఎడ్రసు చెప్పమన్నట్లుగా చూసాడు తంగవేలు వంక.

"రాయండి"

తంగవేలు ఎడ్రసు చెప్తూంటే, మనిఆర్డర్ ఫారంలో ఎడ్రసు రాసాడు ఆ ముసలాయన.

"మా అమ్మకి సార్. జబ్బుతో వుంది. ఇక్కడ ఓ ప్రయివేట్ కంపెనీలో పని చేస్తున్నాను. ఇంగ్లీష్ చదువుకో లేదు నేను. అరవం తప్ప మరేం రాదు. నా స్వంత చిరునామా రాయండి. చెప్తాను"

తంగవేలు తన ఇంటి అడ్రసు చెప్పాడు. ముసలాయన ఫ్రమ్ ఎడ్రస్ కాలంలో చిరునామా నింపి, ఎంత పంపుతున్నావన్నట్లుగా చూసాడు తంగవేలు మొహంలోకి.

"రెండు వందలు సార్"

చెప్పాడు తంగవేలు హుందాగా.

ఆ ముసలాయన తంగవేలు వంక మెచ్చుకుంటున్నట్లుగా చూసి, అక్షరాలలో, అంకెలలో రాసాడు ఆ మొత్తం.

"టెలిగ్రాఫ్ మనిఆర్డర్ సార్."

ఆ ముసలాయన టి. ఎం. ఓ అని రాసి, ఆ రోజు తారీఖు వేసి, తంగవేలు ఎక్కడ సంతకం పెట్టాలో అక్కడ ఇన్‌టూ మార్కు గుర్తు పెట్టి, పెన్నుతో సహా అందించాడు మనియార్డర్ ఫారాన్ని

తంగవేలు సంతకం పెట్టాడు అరవంలో.

పెన్ను తిరిగి ముసలాయనికి అందిస్తూ అన్నాడు.

"రొంబ థాంక్స్ సార్"

ఫర్వాలేదు. ఈ మాత్రం సహాయం చేయలేనా అన్నట్లుగా చిరునవ్వు నవ్వాడు ఆ ముసలాయన.

"టి.ఎం వో కి ఎంత కమీషన్ అవుతుందో చెప్ప గలరా!" అడిగాడు తంగవేలు ఆయనని.

తెలియదన్నట్లుగా తల వూపాడు ముసలాయన.

తంగవేలు లేచి వెళ్ళి టి. ఏం వో లు తీసుకునే కౌంటర్ ముందు క్యూలో నిలబడ్డాడు.

తంగవేలు ముందు క్యూ కరిగే దాకా, తంగవేలు వంతు వచ్చేదాకా ఆ ముసలాయన, మధ్యలో ఆపిన తన పుస్తకాన్ని మొదలు పెట్టకుండా తంగవేలు వంకే చూస్తున్నాడు, కొద్దిగా క్యూరియాసిటీతో.

తంగవేలు తన వంతు రాగానే, జేబులోంచి రెండు వంద రూపాయల నోట్లు, ఓ పది రూపాయల నోటు తీసి అందించాడు కౌంటర్ లోని క్లర్క్‌కి.

కౌంటర్ లోని క్లర్క్ తల వంచుకుని ఓ నిమిషం సేపు ఏదో రాసుకుని, చిల్లర తిరిగి ఇచ్చాడు రసీదుతో పాటుగా.

తంగవేలు చిల్లర లెఖ్ఖ చూసుకుని, జేబులో వేసు కుని, ఆ ముసలాయన పక్కనుంచే నడిచి వెళ్ళిపోయాడు

గమనించనట్లుగా.

ముసలాయన, తంగవేలు బయటికి వెళ్ళగానే తృప్తిగా నిట్టూర్చాడు. ఆయన మొహంలో సంతోషం వెలిగి పోతోంది.

ఓసారి చుట్టూతా చూసాడు. ఓ బెంచీ ఖాళీ అయింది. ఓసారి గుమ్మం దాకా వెళ్ళి, నడిచి పోతున్న తంగవేలు వంక చూసి, ఆ ఖాళీ బెంచీమీద కూర్చున్నాడు వెనక్కి వచ్చి

మళ్ళీ ఓసారి అందరి వంకా చూసాడు. ఎవరు ఆ ముసలాయనని గమనించడం లేదు. ఎవరి పనుల్లో వాళ్ళున్నారు,

ఆ ముసలాయన పొందికగా ఇన్‌లాండ్ లెటర్ తీసి, ఎదురుగా టేబిల్ మీద పరిచి, అంత వరకూ తను రాసింది చదవటం మొదలెట్టాడు.

"చిన్నాడికి సకల ఆయురారోగ్యాలతో దీవిస్తూ మీ తండ్రి వ్రాయునది ఏమనగా—

నువు కులాసాగా వున్నావని తలుస్తాను. క్వార్టర్లీ పరీక్షలు అయిపోయి వుంటాయని, బాగా రాసావని తలుస్తాను. నీ దగ్గర నుంచి అయిదు రోజుల క్రితం వుత్తరం వచ్చింది, అర్జెంటుగా డబ్బు పంపమని. ఆ వుత్తరంలో మీ అమ్మ గురించి రాయడం మరిచి పోయావు. మీ అమ్మ బాగా బాధ పడింది, మర్చి పొయ్యావని

నిన్ననే పెద్దాడి జీతం వచ్చింది. నా పెన్షన్, వాడిచ్చిన డబ్బు కలిపి, రెండు వందలకు మనిఆర్డర్ చేద్దామని అరగంట క్రితం బయలు దేరాను ఇంటి, నుంచి.

బాగా రష్‌గా వుంది బస్. ఆబిడ్స్‌లో దిగి, జనరల్ పోస్టాఫీస్‌కి వచ్చాను, అయిదు నిముషాల క్రితం.

తిరా నీకు డబ్బు మనిఆర్డర్ చేద్దామని జేబులో చూస్తే పర్స్ లేదు. ఎలా పోయిందో నాకు అర్థం కావేదు. జారి పోయి వుండదు. నా జేబులు ఎప్పుడూ లోతుగా కుట్టించు కుంటానని నీకు తెలుసుగా.

బహుశా, ఆ రష్‌గా వున్న బస్‌లో ఎవరో కొట్టేసి వుండి వుండచ్చనుకుంటాను. వుసురు మంటోంది ప్రాణం.

ఒకటి కాదు. రెండు కాదు. రెండు వందలు.

అయినా అంత రష్‌గా వున్న బస్‌లో రావటం నాదే తప్పు. తప్పు చేసిన తర్వాతే కదా తప్పు అని తెలుసుకునేది. ఏం చేయాలో తోచలేదు. జేబుల్లో చిల్లర కొంత వుంది. వెంటనే ఈ ఇన్‌లాండ్ లేటర్ కొని నీకు రాస్తున్నాను జరిగింది.

నువు ఇబ్బందిపడుతూ వుంటావని, ఇబ్బంది పడ కూడదనే వుద్దేశంతో, టెలిగ్రాఫిక్ మనిఆర్డర్ చెయ్యమని పెద్దాడు నన్ను పంపాడు పనివేళా. నాకు వచ్చిన బాగుండేది.

సరే. అయిపోయిన దానికి ఏం చేస్తాం! గత జల సేతు బంధనం కూడదని నేను చాలా సార్లు నా విద్యార్థు లకి బోధించాను కూడా.

ఇంటికి వెళ్ళి పెద్దాడితో జరిగింది చెప్తాను, పోలీ సులకి రిపోర్ట్ ఇచ్చినట్టే ప్రయోజనం వుండదనుకుంటాను. అయినా త్వరలో నీకు సొమ్ము పంపే ఏర్పాటు చేస్తాము కొంచెం ఆలస్యం అయినా ఓపిక పట్టు. వచ్చేయకు ఇక్క డికి....

ఆ ముసలాయన ముఖంలో చిరునవ్వు వెల్లి విరి సింది మళ్ళీ. ఓసారి మళ్ళీ వుత్తరం చదువుకుని, తిరిగి రాయటం ప్రారంభించాడు.

చిన్నా,

నీ వుత్తరం రాస్తూంటే మధ్యలో అంతరాయం కలిగింది. చిరాకు పడ్డాను బాగా. కాని చాలా అంద మయిన అంతరాయం అది. జరిగింది చెప్తే నువ్వే ఆశ్చర్య పోతావు.

నిజంగా చాలా పెద్ద తమాషా జరిగింది ఇప్పుడే. ఎవరో తంగవేలు అనే అతను నా దగ్గరకి వచ్చి ఎడ్రసు రాసి పెట్టమన్నాడు మనిఆర్డర్ ఫారం మీద. నా దగ్గర పెన్ అడిగి తీసుకుని స్పేస్ ఫర్ కమ్యూనికేషన్‌లో తన తల్లికి రాసాడు చిన్న వుత్తరం.

అదృష్టవశాత్తు ఆ రాసినది నా కంట బడ్డది అరవంలో రాసాడు, తమిళుడు గనక. మద్రాస్‌లో నేను పదకొండు సంవత్సరాలుండటంవల్ల నాకు అరవం చదవ డం, రాయడం వచ్చని తంగవేలుకి తెలియదు మరి.

ఇంకా జేబులు కొట్టే వృత్తిమాన లేదని, ఇందాక బస్సులో ఎవరి జేబులోనో రెండు వందలు రూపాయ లున్న నల్లతోలు పర్స్ కొట్టేసానని రాసాడు తల్లికి.

నిజంగా అద్భుతంకదూ? ఆ పర్స్ నా జేబులోంచి కొట్టేసిందే. నేను బస్ దిగి పోస్ట్ ఆఫీసుకు వచ్చాను. అదే పోస్ట్ ఆఫీసుకు వచ్చాడు తంగవేలు, నా దగ్గర దొంగి లించిన డబ్బు మనీఆర్డర్ జేయడానికి. అతని దురదృష్ట వశాత్తు నన్నే కోరాడు, ఆ మనిఆర్డర్ ఫారం మీద ఎడ్రసు రాయమని.

ఆ డబ్బు నాదేనని రుజువు చేయలేను. అడిగినా ఇవ్వడు. నన్ను బస్‌లో గుర్తించ లేదనుకుంటాను. అందుకే నా సహాయం కోరాడు. ఓ తెలివయిన పని చేసాను నేను. నన్ను నేనే మెచ్చుకోకుండా వుండలేక పోతున్నాను.

తంగవేలు చెప్పిన తల్లి ఎడ్రసు బదులు, నీ ఎడ్రసు రాసాను, ఆ మనిఆర్డర్ ఫారం మీద. తంగవేలు ఇంటి ఎడ్రసు బదులు పెద్దాడి ఆఫీస్ ఎడ్రసు రాసాను. కాబట్టి ఈ వుత్తరంతో బాటు నీకు డబ్బు కూడా అందుతుంది, దేముడి దయవల్ల.

తంగవేలు తల్లికి డబ్బు అందలేదని తెలుసుకుని కంప్లెయింట్ ఇవ్వడానికి వచ్చినప్పుడు అతన్ని పోలీసులు పట్టుకుంటారు 6 నెల రోజుల్లోనే. అప్పుడు ఇక్కడ నుంచి పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి జరిగింది రిపోర్ట్ చేస్తాను పోలీసులకి. మనిఆర్డర్ కూపన్, తంగవేలు అరవంలో స్వయంగా తను చేసిన తప్పు తల్లికి రాసినది, నాకు పోస్ట్ ద్వారా పంపు. పోలీస్‌లకి అందజేయడానికి.

నిజంగా ఇలా జరగడం అద్భుతం. నా అరవై ఏళ్ళ జీవితంలో ఇలాంటి అద్భుతం, మిరకెల్ ఎప్పుడూ జరగలేదు. అసలు ఎక్కడా జరిగి వుండదు కూడా.

ఇక్కడ అంతా కులాసా. వెంటనే మీ అమ్మకి వుత్తరం రాసి వేయి. బాగా చదువు. డబ్బు వృధా చేయకు. పెద్దవాడవయావు. నీకు వేరుగా మేము రాసేది ఏదీ లేదు.

డబ్బు ముట్టగానే వుత్తరం రాయి.

ఇట్లు,

—మీ నాన్న.

వుత్తరం చివర ఆ ముసలాయన సంతకం పెట్టకవట్టు మడిచి అతికించాడు. ఇన్‌లాండ్ లెటర్ మీద తన చిన్న కొడుకు అడ్రసు రాసి, పోస్ట్ డబ్బాలో వేసి ఇంటి దారి పట్టాడు ఆ ముసలాయన, తృప్తిగా నిట్టూరుస్తూ, మనిఆర్డర్ కమిషన్ ఛార్జెస్ మిగిలాయని సంతోషిస్తూ. ❁

వింత ప్రపంచం?

1. కోపెన్ హేగన్ పోలీసులు ఒక విచిత్రమయిన నేరస్థుడి కోసం వెదుకుతున్నారు. రాత్రి పూట రహస్యంగా 46 సంవత్సరాలు వయసుగల ఓ ఇల్లాలి పక్కకి చేరాడు ఆ నేరస్థుడు. ఆవిడ తన భర్తే అని భావించింది. కాని మంచం దిగి వెళ్ళేటప్పుడు తనతో గడిపింది తన భర్త కాదని గ్రహించి, కేకలు వేసింది. పక్కనే నిద్రపోతున్న భర్త లేచాడు గురకమాని. ఆవిడ 18 సంవత్సరాల కొడుకు ఆ నేరస్థుణ్ణి పట్టుకుందామని ప్రయత్నించాడు గాని, ఆ నేరస్థుడు అందకుండా కారులో పారి పోయాడు. పోలీసులు రేప్ కేస్‌గా నమోదు చేసుకొని, ఆ నేరస్థుని కోసం గాలిస్తున్నారు.

2. సింగపూరులోని డాక్ అమ్మాన్ అనే అతను ప్రపంచమంతటిలో పెద్ద అద్భుతం చేసి చూపి వున్నాడు. 88 సార్లు వివాహమాడి, విడాకులు యివ్వడమే ఆ అద్భుతం! 87 గురు భార్యల మీద నేరారోపణలు చేసి అతగాడు విడాకులిచ్చాడు. 88 వ భార్య అతగాడి మీద నేరారోపణ చేసి విడాకులిచ్చింది. అతని వయసు 88 సంవత్సరాలు!!

3. ఇప్పటి పురోభివృద్ధి చెందిన యీ ప్రపంచం తన పురోగమనంలో యెంత స్వాతంత్ర్యాని అనుభవిస్తుందో తెల్సుకో డానికి ఒక వుదాహరణ: 1920 లో ఒక పుస్తకం నిషేధించ బడింది కారణం యేమిటంటె ఆ పుస్తకంలోని ఒక అవశ్యకరమైన వాక్యం వాగ్వివాదాలకు గురి కావడమే! ఆ వాక్యం ఏమంటె, "ఆ రాత్రి వారిరువురు కానేపైనా దూరం కాలేదు."

4. ఎన్నో రకాల పన్నుల గురించి విని వున్నాం. కానీ వర్షానికి పన్ను గురించి వినలేదు! పశ్చిమ జర్మనీలో వర్షానికి పన్ను విధించబోతూ వున్నారు. వర్షపు నీరు దొర్లుకుని పోవడానికి చిన్న చిన్న కాల్వలను కట్టడానికగు ఖర్చును ప్రజల వద్ద నుండే వసూలు చేయడానికై వర్షానికి పన్ను విధించి వసూలు చేయబోతున్నారు.

పోటీ నెం 33

1 రాము, గోపీలు ఇంటర్ పరీక్షలు వ్రాసేటందుకు, వారికి 10 మైళ్ళ దూరంలో వున్న పట్నానికి సైకిళ్ళ మీద బయలు దేరారు. పది గంటలకు పరీక్ష. గంటన్నర ప్రయాణం పడుతుంది. ఇద్దరూ 8 గంటలకు ఇంటి దగ్గర బయలు దేరారు.

ఒక అరగంట ప్రయాణం చేశారో, లేదో రాము సైకిల్ టైర్ బర్స్ట్ అయింది. దారిలో ఎక్కడా సైకిల్ షాపు లేదు. వెనుకకు వెళ్ళి తమ ఊరిలో టైర్ బాగు చేయించుకుందామంటే టైం లేదు. పరీక్షకు నడిచి వెళ్దామన్నా 3 గంటలు ప్రయాణం పడుతుంది పరీక్ష టైం దాటిపోతుంది. డబుల్స్ వెళ్ళటానికి రెండో సైకిలు అంత అనుకూలంగా లేదు. టైర్లు బాగా పాతవి. గాలి కూడా వాటిలో అంతంత మాత్రంగానే వుంది

మరి, ఆ పరిస్థితిలో వారు పరీక్ష హాలుకు సకాలంలో చేరుటకు సాధ్యమవుతుందా? ఎలా? వారిని మీరు ఎలా పరీక్ష హాలుకు తీసుకు వెళ్తారో వ్రాయండి.

—'కరుశ్రీ', హైద్రాబాదు-44.

2 రాయ్ కొన్ని బంతులు కొందామని ఒక

షావుకు వెళ్ళాడు. షావు యజమాని బంతుల ధరలు ఈ విధంగా చెప్పాడు.

"ఒక ఎర్ర బంతి, ఒక నీలం బంతి, ఒక తెల్ల బంతి కలిసి రు. 2-25 లు అవుతుంది.

ఒక ఎర్ర బంతి, రెండు నీలం బంతులు, రెండు తెల్ల బంతులు కలిసి రు. 4-00లు అవుతుంది.

రెండు ఎర్ర బంతులు, మూడు నీలం బంతులు, రెండు తెల్ల బంతులు కలిసి రు. 5-25లు అవుతుంది"

కాని రాజుకు విడిగా ఏ బంతి ధర ఎంతో అర్థం కాలేదు. మీరైనా అతడికి వివరించ గలరా?

—*పానుగంటి బదరీ, విజయవాడ.*

3 "హఠాత్తుగా మీ గదిలో కరెంట్ పోయింది. గదిలో ఒక క్రొవ్వొత్తి, కిరోసిన్ దీపం, హరికెన్ లాంతర్ వున్నాయి. అయితే మీ దగ్గర ఒకే ఒక అగ్గిపుల్ల ఉంది. వాటిలో దేనిని ముందు వెలిగిస్తారు?"

—*జోకర్, గుడివాడ.*

4 రాజుకి—

'ఉరి' కథ చదివాను. చాలా బావుంది పుస్తకం పైన ముఖచిత్రంలో మనిషిని జాగ్రత్త పడమన్నట్లుంది. రెండు సీరియల్స్ తీస్తాను పత్రికమంది. వాటిని బైండు చేయించక తప్పదు రచనలు చేస్తావా? జాగ్రత్త రాయి, ప్రింటు చేయిస్తాము. —18, 1, 13, 21.

పై వుత్తరంలో మీకేదైనా రహస్యం తెలిస్తే చెప్పండి.

—మిస్. వి. విష్ణుకాంత, సికింద్రాబాదు-*25*.

[వీటి జవాబులు (పోస్ట్) కార్డు పై వ్రాసి 15-10-73 తేదీలోగా మాకు చేరేటట్లు పంపండి. —ఎడిటర్]

కె.శివరామ్

కిరాయి మనుషులు

సీరియల్

[జరిగినకథ: ఒక యువతిని తీసుకెళ్ళి రహస్యంగా గర్భం చేయాలి, అని చెప్పాడు విన్సెంట్, వినోదుకు. వినోదు అలాగే ఆ యువతి వివేకిని బీచ్ నుండి అపహరించి తీసుకెళ్ళి, ఒక గదిలో బంధించాడు. వివేకి తండ్రి విమలరావుగారు పాల్గొనే సభల్లో గందరగోళం సృష్టించడానికి రజాక్, ఆజాద్, సాహు, కిసన్ అనే కిరాయి మనుషులను నియమించాడు విన్సెంట్. డిటెక్టివ్ యువరాజ్, అసిస్టెంట్ సూరి పరిశోధనకు పూనుకున్నారు. రౌడీల ఆచూకీ తెలుసుకోవటానికి వెళ్ళిన డిటెక్టివ్ యువరాజ్‌ను రౌడీలు చుట్టుముట్టారు. వినోదు, వివేకిని అపహరించినట్లు డిటెక్టివ్‌లకు తెలియజేసాడు విన్సెంట్

—ఇక చదవండి.]

(గతసంచిక తరువాయి)

21

నెంబరు ఆరు ఇంటి ముందు అగర్వాల్ స్ట్రీట్‌లో కారు ఆపి దిగారు డిటెక్టివ్ లిరువురూ. ఆ యింటి తలుపు తాళం పెట్టి వుంది. ఇద్దరు డిటెక్టివ్‌లూ ప్రశ్నార్థకంగా ఒకర్ని మరొకరు చూసుకున్నారు.

ఆ యిరువురు సంధిగ్ధలో పడిపోయారు అటు యిటు చూశారు. ఎవరూ తమని గమనించడం లేదు. సూరి మెల్లగా మారు తాళపు చెవులతో ఆ తాళాన్ని తీయడం ప్రారంభించాడు. రెండే రెండు నిముషాల్లో తాళం తెరచుకునేసింది.

మెల్లగా తలుపు తెరిచారు.

ఆడిటెక్టివ్‌లిద్దరూ అతి జాగ్రత్తగా లోనికి అడుగు పెట్టారు.

ఏదో మూలుగు వినబడింది. అటు చూశారు. ఆశ్చ

ర్యం—

ఒక వ్యక్తి బంధితుడై వున్నాడు!!

ఆ ఇరువురు ఆశ్చర్యచకితులై, ఖంగారుగా అతని వద్దకు చేరుకున్నారు. సూరి కట్లు విప్పడంతో మునిగి పోయాడు.

"ఎవరండి మీరు?" అడిగాడు యువరాజ్.

"విన్సెంట్ ని నన్ను వినోద్ బంధించి, వివేకిని తీసుకెళ్ళి పోయాడు." చెప్పాడతను.

"అయితే మీ యింట్లో మాకు విన్సెంట్ లాగ టించిందెవరు?" ఆశ్చర్య పడుతూ అడిగాడు యువరాజ్.

"వినోద్! వాడు మీ దగ్గర నుండి తప్పుకోడా నికి అలా నటించాడు, నన్నిలా బంధించాడు." అని రొప్పుతూ చెప్పాడు విన్సెంట్

"వినోద్ యెవరు?" అడిగాడు యువరాజ్.

బంధవిముక్తుడైన విన్సెంట్ కాళ్ళూ, చేతులను సవరించుకుంటూ కూర్చున్నాడు. "స్నేహితుడు. ఓ పది రోజులు ఆశ్రయం యిమ్మని అడిగాడు. ఇచ్చాను. అందుకు నా భార్య కిరణ్ కూడా ఒప్పుకుంది. నా యింట్లో వుంటూ నాకే యెసరు పెట్టాడు." అని చెప్పాడు విన్సెంట్.

"వినోద్ అఖండుడులా గున్నాడే!" అనని యువ రాజ్ ఆలోచనలలో పడిపోయాడు

"ఈ విషయం మీ పనివాళ్ళు గూడా చెప్పలేదే?" అన్నాడు సూరి.

"వినోద్ మారువేషం వేయడంలో ఆరితేరినవాడు, మారు వేషాలలో వుంటూ కళ్ళుగప్పుతున్నాడు." చెప్పాడు విన్సెంట్.

"విన్సెంట్‌లా నటించిన వినోద్—వినోదే, వివేకిని యెత్తుకెళ్ళాడని చెప్పాడు. అంటె అతను నిజమె చెప్పాడు. మీ దగ్గర వుండడం మేము పసిగట్టామని వినోద్ తెల్సుకుని మేల్కొన్నాడు. అయితె కిసర్ యెందుకు నిజం చెప్పలేదు?" అనడిగాడు యువరాజ్.

"నేనే చెప్పవద్దని చెప్పాను. ఎట్టి పరిస్థితులలోను వినోద్, వివేకిల విషయం బయట పెట్ట వద్దని చెప్పాను. నా మాటను కిసర్ జవదాటడు." చెప్పాడు విన్సెంట్.

"వినోద్, వివేకిని లేపుకొచ్చాడని మీకు తెల్సు గదా! అటువంటపుడు అతను మీ యింటికి రాగానే, పోలీసులకో, విమలరాగారికో తెలియజేయలేదేందుకని?" అనడిగాడు యువరాజ్.

"స్నేహితుడు. అభయమిచ్చాను. ద్రోహం చేయలేక పోయాను. పైగా వివేకి యిపుడు గర్భవతి!!" చెప్పాడు విన్సెంట్.

"గర్భవతా!?" అని ఆశ్చర్యపోయారు డిటెక్టివ్ లిరువురూ.

22

"కర్తవ్యం యేమిటి?" అడిగాడు సూరి.

"వినోద్ చేతిక్కినట్లు చిక్కి మాయమయ్యాడు. వివేకి గర్భవతని విన్సెంట్ చెప్పాడు. గనక వివేకికి వినోద్‌తో వుండడం యిష్టమేనని విదితమవుతూంది. విన్సెంట్, కిసర్ వ్యవహారాలు నాకేదో అనుమానం కల్గుతూంది" అని చెప్పాడు యువరాజ్.

"వివేకి యిష్టపడి వినోద్‌తో వుంటుంది గనక, ఈ విషయం విమలరాపుకు చెప్పితే?" అడిగారు సూరి.

"అలాగే చెప్పుదాం! అయితే వివేకి ఏది అనడిగితే?"

"తొందరలో కనుగొంటామని చెప్పుదాం!"

"సరె ఆ విషయమే చెప్పుదాం" అనంటూ యువరాజ్ తన స్నేహితన్ కారుని విమలరావు యింటి ముందా పాడు.

ఆత్రుతగా శకుంతలమ్మ వస్తూ, "ఏమండి, మా వివేకి కనబడిందా?" అనడిగింది.

"లేదండి. వివేకి కనబడ లేదు. కానీ-వినోద్ అను యువకునితో లేచి వెళ్ళిందని తెలుస్తూంది." అని చెప్పాడు యువరాజ్.

"లేదు. నా తల్లి అలా యెన్నటికీ చేయదు. దానిని యెవరో మోసం చేసి వుంటారు." అనరిచింది శకుంతలమ్మ.

యువరాజ్ తను తెల్సుకున్న విషయాలన్నీ వివరంగా శకుంతలమ్మకు చెప్పాడు.

శకుంతలమ్మ ఆలోచనలలో పడిపోయింది.

"మీ అభిప్రాయ మేమిటి?" అనడిగాడు మూర్తి

"విన్సెంట్, రాజయ్ స్నేహితుడు. రాజయ్ విన్సెంట్ స్నేహం పొందిన తరువాతనే మనిషి మారాడు. రాజయ్ తప్పుడు పనులు చేయడం ప్రారంభించాడు. వాడి మూలంగా నాకూ, మా ఆయనకు తలవొంపులుగా వుంది" అనంటూ శకుంతలమ్మ తలొంచుకుంది.

"తప్పుడు పనులంటే?" అడిగాడు యువరాజ్.

"కంటికి నచ్చిన యువతులను తల్లిదండ్రులు లేకుండా వెళ్ళి అల్లరి చేయటం. మధు సేవించడం లాడ్జింగ్ లలో వెలయాలులతో గడపడం అలా గడిపేటపుడు పోలీసులు బంధించడం. కొందరి యువతులను వివాహ

మాడుతాననినమ్మించి వాళ్ళ జీవితాలను నాశనం చేయ డం...... ఇత్యాదివి. వాడి అల్లర్ల మూలంగా కన్న వారమైనమేము పినుకుకు ఛస్తున్నాం!" అని వాపోయింది శకుంతలమ్మ.

"ఇపుడు మీ యింట్లో రాజయ్ వున్నాడా?"

"లేదు. ఎక్కడికి కెళ్ళాడో నాకు తెలియదు."

"మీ ఆయన?"

"సర్కస్‌కు వెళ్ళాడు" చెప్పింది శకుంతలమ్మ.

"మీ వివేకి క్షేమంగానే వుంది. ఇక విమలరావు గారిని అల్లర్లు చేయునదెవరో తెల్సుకోవాలి," అని చెప్పాడు యువరాజ్.

"మా వివేకిని ఒక్కసారి చూపించండి. కన్న కడుపు తృప్తి పడుతుంది." అని శకుంతలమ్మ బావురు మనేసింది.

"తప్పక వివేకిని తీసుకొచ్చి మీకు అప్పగించి తీరు తాం!" అనంటూ యువరాజ్ సూరిలు వచ్చి తమ సిత్రవ్ కారెక్కాడు.

సిత్రన్ కారాగింది. ఎదురుగా సర్కస్ డేరా కన బడుతూ వుంది. ది గ్రేట్ సర్కస్ అది. గొప్ప ప్రదర్శన. ప్రపంచ ప్రసిద్ధి పొందిన సర్కస్ కంపెనీ అది! పెద్ద డేరా! డేరాపైన వెలుగు రంగు రంగులదీపాలు.చక్కగా అమర్చి వున్నారు.

సూరి వెళ్ళి రెండు టికెట్లు కొని తెచ్చాడు.

"సార్ ప్రదర్శన ప్రారంభించారు."

"ఫరవాలేదు. సర్కస్ ప్రదర్శన చూడడానికి కాదు మన మొచ్చింది. విమలరావుని కల్సుకుని కొన్ని విషయాలు చెప్పాలి." అన్నాడు యువరాజ్,

చాలా మంది జనం వచ్చి వున్నారు. గ్యాలరీలు నిండిపోయి వున్నవి. నేల భర్తీ అయిపోయి వుంది. మంచి కలెక్షన్!

యువరాజ్, సూరీలు విమలరావుని వెదుకుతున్నారు.? అదే సమయంలో—

నేల సీట్లల్లో ఒక మూలగ రజాక్ నిలబడి వున్నాడు. యువరాజ్ అతనిని గమనిస్తున్నాడు. రజాక్ నోట్లో రెండు వ్రేళ్ళు పెట్టి విజిల్ కొట్టాడు. ఆ ఈల సర్కస్‌లోని బ్యాండ్ ఈలతో మిళితమై పోయింది. అంతే!—

డేరా ఒకమూల మంటలు చెలరేగాయి. అక్కడక్కడ హఠాత్తుగా మంటలు లేచాయి. ప్రేక్షకులు భీతావహులై ఖంగారుగా లేచారు. స్త్రీలు, పురుషులు, బాలబాలికలు క్రిక్కిరిసి వున్నారు. ఎవరికి వారు లేచి అటు ఇటు పరుగులు తీయడం ప్రారంభించారు. ఆ పరుగులలో త్రొక్కిసలాట. హా, హా కారాలు, ఆర్తనాదాలు-వినబడుతూ గందర గోళం అయిపోయింది.

సర్కస్ డేరా తగులబడి పోతూంది. గ్యాలరీలో వున్న వారంతా వురుకుతున్నారు. వురకడంలో కొందరు పడిపోతున్నారు గ్యాలరీలు విరిగి పడిపోతున్నాయి. ఆ ప్రేక్షకుల చుట్టూ మంటలు ఆవరించుకుంటున్నవి. ఆ మంటలు పెట్రోలు మంటలని ఇట్టే తెల్సి పోతున్నవి.

సర్కస్ అంతా గందరగోళం అయిపోయింది అలజడి! త్రొక్కిసలాట! రభస.

అంత అలజడిలో యువరాజ్, సూరీలు రజాక్‌ని, తమ దృష్టినుండి తప్పనీయకుండా గమనిస్తూ జనాల మధ్య నల్గుతూ, త్రొక్కుళ్ళ మధ్యనుండి తప్పుకుంటూ

చెప్పుకోండి చూద్దాం?

(జవాబులు)

1. తెలుసుకోనవచ్చు.

2. నిజం తెల్పుకోవడానికి ఎవరినయినా సరే ప్రవేశ పెట్టవచ్చు.

3. కనుగొనవచ్చు.

4. ఎటువంటి 'సైకిల్'దో గుర్తించవచ్చు. కాని, అది ఏ సైకిల్ అయినది చెప్పడం కష్టం.

5. నిర్భయంగా ఎక్కించ వచ్చు.

6. తెల్పుకోనవచ్చు.

7. ఒక సెకండుకు సుమారు 45 నుండి 75 మైళ్ళ స్పీడుతో దూసుకు పోతుంది.

8. సుమారు మూడు నాలుగు అడుగుల దూరం నుండి కాల్చాలి. కాని ఆ వ్యక్తి దృఢమైన వాడయితే బుల్లెట్ శరీరంలోనే చిక్కుకుంటుంది,

9. బొంబాయి పట్టణములో.

10, చంపలేదు. పట్టు తప్పుతుంది.

(ప్రశ్నలు 107 వ పేజీలో చూడండి.)

చేరారు.

రజాక్ ప్రక్కనే, సాహు, ఆజాద్‌లు వున్నారు.

అప్పుడే గంటలు మ్రోగించుకుంటూ ఫైర్ ఇంజన్లు చేరినవి.

యువరాజ్ సూరీలను చూచిన ఆ ముగ్గురు జనం లోకి ప్రవేశించ జూచారు. ఇద్దరూ ఆపారు. కలియ బడ్డారు.

ఆ ముగ్గురు అతి బలశాలురు. ఆ ముగ్గురి ముందు డిటెక్టివ్‌ల బలం చాలడం లేదు.

ఒక్క గుద్దుకు యువరాజ్ శరీరం అదిరిపోతూంది. ఆ గుద్దును సమాళించుకుని తయారయ్యేలోపు మరో గుద్దు పడిపోతూంది. వాళ్ళ దెబ్బలను కాచుకోవడం తోనే యువరాజ్‌కు సరిపోయింది. వాళ్ళ బలాలకు యువరాజ్ ఆశ్చెరువు పడ్డాడు. తను చాలా విద్యలలో ఆరితేరినవాడు. ఎంత చాక చక్యంగా పోరాడ దలచినా ఆ గూండాల ముందు వీలు కావడం లేదు.

సాహు విరుచుకు పడబోతున్నాడు యువరాజ్ నేర్పుగా తప్పుకున్నాడు. తప్పుకున్న వెంటనే తన కుడి కాలిని,కుడి చేతిని స్టడీ చేశాడు. ఉక్కులా తయా రయ్యాయి. తనబలాన్ని కూడగట్టుకుని ఊడ్చి వీశకాలం లో డొక్కలో కాలుని,చేతిని మోదింప జేశాడు. సాహు తొణక లేదు బెణక లేదు. కిక్ మన లేదు. ఆ దెబ్బకు ఎటువంటి వాడైనా క్రింద కొరిగి తీరాలి. కాని సాహు ఒరగ లేదు.

యువరాజ్ ఆశ్చర్యపడి పోయాడు. కేరళ కళరి విద్యలో అరి తేరిన యువరాజ్ తన విద్యను ప్రదర్శింప బూనాడు. ఎదుటి మనిషి కొట్టబోయె దెబ్బను తప్పుకో

వాలి తిన కూడదు. ఆదే సమయంలో చేతితో కొట్టినట్టు నటిస్తూ, కాళ్ళతో ఎదుటి మనిషిని కొట్టాలి. కాలితో కొట్టినట్టు ప్రయత్నిస్తూ—చేతితో దెబ్బపడి పోవాలి. ఆ విధంగా చేస్తే మనిషిలో వుత్పన్నమగు దమ్ము అనే శక్తి తారుమారై, దెబ్బను ఓర్చుకోలేక తల్లడిల్లి పోతాడు

చేతితో కొట్టినట్టు కనబడుతుంది. ఆ కొట్టే దెబ్బను కాచుకోడానికి దమ్ము తయారుగా వుంటుంది. కానీ—

కాలితో దెబ్బ పడిపోతూంది. ఆ విధంగా యువరాజ్ సాహు, అజాద్ మీదికి విజృంభించాడు. తను ప్రత్యేకించి జపాన్ వెళ్ళి 'ఇకెసాటో' దగ్గర జూడో విద్యను అభ్యసించి వచ్చినవాడు. అటువంటి తను కేవలం గూండాల దగ్గర వెనకంజ వేయడం సిగ్గుచేటు! యువరాజ్‌లో రౌద్రం, రోషం పెనవేసుకు పోయాయి. దానికి తోడు అతని విద్యలు, బలం కూడగట్టుకున్నవి. యువరాజ్ శరీరం వజ్రంలా తయారై పోయింది. అజాద్, సాహుని తల్లడిల్లింప చేస్తున్నాడు.

సూరి రజాక్‌తో తలపడ్డాడు. రజాక్ దెబ్బ సూరి కాచుకోలేక పోతున్నాడు. అందుకని వెనకాడడం లేదు. అతని బలాన్ని కొలత వేసుకోలేక పోయాడు. మీది కొచ్చు రజాక్‌నుండి తప్పుకుంటూ ఉచ్ఛిడ్చి కుమ్మివదలి పెట్టుతున్నాడు. కాని రజాక్ లొంగడం లేదు. చివరకు రజాక్ చేతిలో సూరితట్టుకోలేక క్రిందకొరిగి పోయాడు.

అది చూచిన యువరాజ్ ఆగలేక పోయాడు. సాహు, అజాద్‌ల మీద అతి భయంకరంగా విరుచుకు పడ్డాడు. యువరాజ్ దాటికి తట్టుకోలేక సాహు, అజాద్ లు పలాయనం చిత్తగించారు.

డేరాముండిపోతూ మంటలు అంతటా వ్యాపిస్తున్నవి. ఆ అలజడిలో కొందరు మరణించారు. కొన్ని సర్కస్ జంతువులు కూడా అసువులు బాశాయి ఆ సర్కస్ అతి దారుణంగా తయారై పోయింది.

కొందరు పసిపిల్లలు–పెద్దలు త్రొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు. ఈ చనిపోయిన వారిలో విశారద ఒకతి!!

23

"సర్కస్‌ని ఎవరు, ఎందుకు గూండాలచే అల్లరి చేయించి వుంటారు?" అడిగాడు ధనార్జనరావ్.

ధనార్జనరావ్ కెదురుగా యువరాజ్, సూరి, విమలరావులు ఆసీనులై వున్నారు.

"నేను సర్కస్‌కు వెళ్ళానని అల్లరి చేశారేమో?" అన్నాడు విమలరావు.

"మీ వొక్కరి కొరకు అంతమందిని అల్లరిచేసి, సర్కస్ వాళ్ళను నష్టపరచి వుండవలసిన పనిలేదు. ఏదో కారణం వుంటుంది. మిస్టర్ ధనార్జనరావ్! మీరు సర్కస్ మేనేజర్ని, ఓనర్ని ప్రశ్నించారా?" అనడిగాడు యువరాజ్.

"వాళ్ళు శవాలతో సమానంగా వున్నారు. విలువైన జంతువులు కొన్ని మరణించాయి. చాలాసామాగ్రి ధ్వంసమై పోయింది. డేరా పూర్తిగా భస్మమై పోయింది. సర్కస్ యువతులు కొందరు చనిపోయారు. మేమడిగిన వాటికి సరైన సమాధానాలు ఇవ్వడానికి సతమతమయ్యారు." చెప్పాడు ధనార్జనరావ్.

"ఇంతకీ అల్లరికి మూల కారణం తెల్సిందా?" నడిగాడు సూరి.

"అది తెలిస్తే అనుకునేదేముంది!" చెప్పాడు ఇన్స్పెక్టర్.

"నేను ప్రాణాలతో బయట పడడానికి తల్లక్రిందులై పోయాను." అని విమలరావు చెప్పుకున్నాడు.

"ఈ అల్లరి యెందుకు జరిగిందో అంతుపట్టడం లేదు. విశారద చనిపోయింది. ఒక్క విశారద మరణానికని ఇంత అలజడిని లేపుతారా? ఏమో? అయితే విశారద మరణం మూలంగా యెవరెవరికి లాభం?" అడిగాడు యువరాజ్.

"ఏమో?" చెప్పాడు ధనార్జనరావ్.

"వివేకిని వినోద్ యెత్తుకెళ్ళాడు. విమలరావు గారిని యెవరో కిరాయి గూండాలనే అల్లరి చేయించడానికి ప్రయత్నిస్తున్నారు వినోద్ వివేకిని యెందుకెత్తికెళ్ళి వుంటాడో వూహా అందినా, నిజమా అబద్ధమా తెలియదు గనక, వినోద్ పట్టుబడిన తరువాత ఆ విషయం తెలియవచ్చు. తరువాత—గూండాలకు కిరాయి ముట్టజెప్పేదెవరో కనుగొంటె ఈ కేసు సంగతులు బయల్పడతాయి." అని చెప్పాడు సూరి

"అవును సూరీ, నీవు చెప్పిన విషయాలు నిజమే. అయితే గుండాలకు కిరాయిని ముట్టజెప్పే వ్యక్తిని పట్టుకునేదెలా? మా పోలీసులు గూండాలు నివసించు వాడకట్టును గాలించి గాలించి తిరిగి వచ్చారు." అని ధనార్జనరావు చెప్పాడు.

"నేనో పథకం ఆలోచించి పెట్టి వున్నాను." అని చెప్పాడు యువరాజ్.

"ఏమిటది?" ఆత్రంగా చూశాడు ధనార్జనరావ్.

"విమలరావుగారి చేత ఒక సభను యేర్పాటు

చేయించాలి. ఈ సభ పెద్ద హంగామాతో, అట్టహాసా లతో ఏర్పాటు చేయించాలి సభకు హాజరైన ప్రజల చుట్టూరా, వెలుపలకు రహస్య పోలీసులు కాపలా కాయాలి.అనుమాన మున్న వారిని బంధించాలి గూండాలు కనబడితే వెంటనే బంధించు యేర్పాట్లు చేయాలి" అని చెప్పాడు యువరాజ్.

"అందుకు ఏర్పాట్లు కొనసాగిస్తాను" అనన్నాడు ధనార్జనరావు.

"నా వుపన్యాసానికి తగిన ప్రసంగం తయారు చేసుకుంటాను.'' అనంటూ విమలరావు లేచాడు.

"ప్రసంగం తయారు చేసుకోవడం కాదు. బహి రంగ సభను ఏర్పాటు చేయాలి. మన మనుకున్న విష యం యెవరికి తెలియ కూడదు" అనన్నాడు యువరాజ్

అందుకు విమలరావు తలూపాడు

24

ఆ సభకు కొన్ని వందల మంది హాజరై వున్నారు. హాజరైన వారిలోను, వెలుపల—ఆ ప్రదేశాన్నంతా సి.ఐ. డీలతోను, రహస్య పోలీసులతోను నిండిపోయి వుంది. అందరూ అప్రమత్తులై వున్నారు.

విమలరావు మైక్ ముందు నిలబడడానికి జడుస్తు న్నాడు. కానీ ధైర్యం తెచ్చుకుని నిలబడ్డాడు

"ప్రస్తుతం మన దేశం నాయకుల అంతఃకలహాల్లో మధ్య యిరుక్కుని తహతహలాడి పోతూంది మన దేశాన్ని మనం కాపాడు కోవాలి. అందుకు మీరంతా పూనుకోవాలి. నాయకులు ప్రజలకు మార్గ దర్శకులుగా వుండాలి...." అనంటూ విమలరావు వుపన్యసిస్తున్నాడు

ఉపన్యాసము వింటూ, ఎవరైనా గూండాలు ఆ మీటింగుని అల్లరి చేయడానికి ప్రయత్నిస్తారేమోనని యువరాజ్, సూరిలు అతి జాగ్రత్తగా చూస్తున్నారు.

అల్లంత దూరంలో నల్లగా ఒక ఆకారం కనబడింది. యువరాజ్ సూరిలు ఆ ఆకారాన్ని చూచిచూడనట్లు నటిస్తూ నిలబడ్డారు. ఆ ఆకారం చీకట్లో నిలబడి వుంది. ఎవరైనది స్పష్టంగా గోచరించడం లేదు. అయితే భారీ విగ్రహమని తెలుస్తున్నది.

చీకటిలో దాగిన ఆ ఆకారం మెల్లగా కదులుతూ గుమి కూడి వున్న జనం వైపు వస్తున్నది. విమలరావు వుపన్యాసం మైక్‌లో ఖణుంగు మంటూంది

ఆ యిద్దరు డిటెక్టివ్‌లు ఆ ఆకారాన్ని దగ్గరకు రానిచ్చారు. హఠాత్తుగా విరుచుకు పడ్డారు. ఈ సంఘటనకు ఆ ఆకారం బెంబేలు పడిపోయింది. బెంబేలు పడ్డప్పటికి తతక్షణమే డిటెక్టివ్‌ల మీదికి విరుచుకు పడ్డాడు.

అతను రజాక్!

యువరాజ్ సూరిలను తిప్పికొడుతున్నాడు. అతనికి అంత బలం యెలా వచ్చిందో డిటెక్టివ్‌లకు అంతు పట్టడం లేదు.

మానవ శరీరంలో కొన్ని కొన్ని మర్మ స్థానాలున్నవి. ఆయా మర్మ స్థానంలో కేవలం వ్రేలితో కొట్టినా మనిషి మరణిస్తాడు. లేదా స్పృహ తప్పి పడిపోతాడు. శరీరం కొన్ని కొన్ని చోట్ల కొట్టితే కొన్ని వ్యాధులు సంక్రమిస్తాయి. కొన్ని మర్మ స్థానాలలో కొట్టితే నిర్ణీత కాలంలో మరణిస్తాడు. యువరాజ్ కళరి విద్య అభ్యసించునపుడు ఈ విషయాలు ఆయనకు తెల్సుకున్నాడు.

తను నేర్చిన విద్యలకు రజాక్ లొంగడం లేదు.

ఎటువంటి దెబ్బ కొట్టినా రజాక్ లొంగడం లేదు. యెందుకు? యువరాజ్ ఆలోచిస్తూ రజాక్‌తో పోరాడుతున్నాడు. సూరి కూడా విజృంభించి రజాక్‌ని యెదిరించుతున్నాడు. సూరి దెబ్బలు రజాక్‌కు దున్నపోతుకి మీద వర్షం పడినట్లుంది.

"సూరి! నువ్వు తప్పుకో" చెప్పాడు యువరాజ్ సూరి తప్పుకునేశాడు.

వెంటనే యువరాజ్ రెండు కాళ్ళను పంగజాపి గ్రిప్ అందుకుని నిలబడ్డాడు. రజాక్ విసురుగా మీదికి వస్తున్నాడు. యువరాజ్ స్ప్రింగ్‌లా గెంతి,తన తలతో రజాక్ గుండెల మీద మోదాడు. రజాక్ గుండెలు అదిరాయి. వెంటనే యువరాజ్ తన మోచేతిని వంచాడు. స్టీల్ రాడ్‌లా తయారైంది. ఈడ్చిపెడ్చి రజాక్ గుండెల మీద కుమ్మాడు. గుండెలు అదిరాయి. రక్తం చెల్లాచెదురయింది కాబోలు,రజాక్ నోట్లోనుండి రక్తం బొళుక్ బొళుక్ మని వచ్చేసింది. అలా వచ్చినా రజాక్ వెనుకంజ వేయక ఈడ్చి యువరాజ్ తల మీద గుద్దాడు

కళ్ళు బైర్లు కమ్మినట్లయింది సహించుకుని ఛివాలున వంగి రజాక్ రెండు కాళ్ళను పట్టుకుని లాగేశాడు భారీ శరీరాన్ని లాగడానికి యువరాజ్ శ్రమపడ్డాడనే చెప్పుకోవాలి.

రజాక్ వెల్లికిలా పడిపోయాడు. అతని రెండు పాదాలు యువరాజ్ చేతిలో వున్నవి. ఆ అదనుని వదిలితే అతనిని బంధించడం మళ్ళీవీలు కాదు. వెంటనే—

యువరాజ్, రజాక్ ఎడమ కాలిని,తన కుడి కాలి క్రింద తొక్కి పట్టి, వాడి కుడి కాలిని తన రెండు చేతులతో బలంగా పట్టుకుని పైకి లేపాడు. బాధకు రజాక్

భయంకరంగా మూల్గాడు.

పూర్వం భీమసేనుడు, జరాసంధుణ్ణి చీల్చినట్టు యువరాజ్, రజాక్‌ని చీల్చ బోయాడు. బాధను భరించ లేక రజాక్ లొంగి పోయాడు. వెంటనే——

సూరి,రజాక్‌ని చాలా బందోబస్తుగా బంధించాడు.

"వీడికి యింత బలం యెలా వచ్చింది సార్?"

"ఏ మొగికళరి విద్యలో మనిషిని యెక్కువగా మర్మ స్థానాలలో కొట్టుతారు. మర్మ స్థానాలలో దెబ్బ తగల గానె మనిషి కూలబడి పోతాడు. రజాక్‌ని, నేను నేర్చు కున్న విద్యలన్నీ వుపయోగించి-అతని కున్న మర్మ స్థానాలలో ఒక్కటీ వదలకుండా కొట్టాను. కానీ రజాక్ లొంగ లేదు." చెప్పాడు యువరాజ్ రొప్పుతూ.

"ఎందు కంటారు?"

"మనిషిలో మర్మ స్థానాలకు మార్పు శక్తి వుంది ఆ మార్పిడి శక్తి పిల్లి మాంసానికి వుంది. పిల్లి మాంసం తినే వారికి మర్మ స్థానాలు మాయమవుతవి. ఈ రజాక్ పిల్లిమాంసం తిని వుండాలని నా అభిప్రాయం! అందుకే మన విద్యలకు లొంగ లేదు." చెప్పాడు యువరాజ్.

సూరి ఆశ్చర్యకరంగా రజాక్‌ని చూశాడు.

అంత రగళ అక్కడ జరిగినా మరో వ్యక్తికి తెలియ లేదు. రజాక్‌ని బంధించిన డిటెక్టివ్‌లు తమ కారు వద్దకు ఈడ్చుకెళ్ళి కారులోకి యెక్కించారు.

విమలరావు మైక్ ముందు నిలబడి వుపన్యసిస్తూనే వున్నాడు.

25

"చెప్పు! ఎవరు మీకు కిరాయి యిచ్చి అల్లరి చేయ

మని చెప్పేది?'' అనడిగాడు సూరి. సూరి చేతిలో ఒక కొరడా వుంది. అతని కెదురుగా రజాక్ అన్‌డర్ వేర్‌తో నిలబడి వున్నాడు. రజాక్ బలమైన శరీరం సూరికి భీతి కల్గిస్తూనే వుంది.

"చెప్పను. అతని పేరు బయట చెప్పనని డబ్బులు పుచ్చుకుని వున్నాం. నమ్మక ద్రోహం చేయలేను." అని రజాక్ చెప్పాడు.

"మీరు చేసే ద్రోహాలు చేస్తూ ద్రోహం చేయననంటారేమిటి? ఊ చెప్పు ఎవరు? అతని పేరేమిటి?" అనడిగాడు సూరి కోపంగా.

"చెప్పను. మీరు నన్ను యెన్ని హింసించినా చెప్పను." అని ఖచ్చితంగా చెప్పాడు రజాక్. అంతే—

సూరి తన కొరడాతో ఈడ్చి రజాక్‌ని కొట్టాడు. కెర్‌మని అరిచేశాడు రజాక్. కొరడా తగిలిన చోట మాంసం చీరుకుని రక్తం చిందుల వస్తూంది.

"ఏం కొరడా అది? అంత చురుకు తగులుతూంది" అని రజాక్ కొరడా దెబ్బను తడుముకునేశాడు.

"మీ లోటివాళ్ళ దగ్గర నిజం కక్కించడానికి యువరాజ్, ఖడ్గమృగపు చర్మపుతో తయారు చేయించాడు. ఈ కొరడా ఖడ్గమృగపు చర్మంతో తయారు చేసింది. దీని దెబ్బ బాధను భరించ లేవు. కానీ చావవు. యమ బాధ. బాధ పడక నిజం చెప్పు. కిరాయి ముట్ట జెప్పేదెవరు?" అనడిగాడు సూరి.

రజాక్, సూరిని బిత్తరకపోయి చూశాడు. కానీ ధైర్యం తెచ్చుకుని, "చచ్చినా చెప్పను.'' అనన్నాడు రజాక్.

"చావక ముందు నీ నోట నుండి చెప్పిస్తాను." అవంటూ సూరి కొరడాతో రజాక్‌ని ఈడ్చిడ్చి కొట్టేశాడు.

రజాక్ ఆ కొరడా దెబ్బలకు తల్లడిల్లి పోయాడు. శరీరాన్ని కోసేసినంత బాధ నిప్పుకణం పెట్టినట్లయింది. బాధను భరించ లేక హాహాకారాలు చేసేశాడు.

సూరి దయదలచ లేదు. మళ్ళీ కొట్టాడు. రజాక్ ఆ నరక బాధను తట్టుకోలేక "చెప్పుతాను'' అనరచాడు.

"ఊం...చెప్పు!" ఉరిమి చూశాడు సూరి.

"చెప్పితే వదిలేస్తారా?" ముక్కుతూ మూల్గుతూ అడిగాడు రజాక్.

"నువ్వు చెప్పిన తరువాత ఆలోచించ వల్సిన విషయం!" అనన్నాడు సూరి,

"అయితే చెప్పను." అన్నాడు రజాక్. అనిందే తడవు సూరి కొరడా దెబ్బలు రజాక్ శరీరాన్ని చుట్టుముట్టాయి రజాక్ శరీరం నెత్తురు మయమై పోయివుంది.

"చెప్పేస్తాను. మాకు కిరాయి ముట్ట చెప్పింది విన్సెంట్" అని చెప్పేశాడు రజాక్.

"విన్సెంటా?!!...." సూరి నిశ్చేష్టుడై నిలబడిపోయాడు. విన్సెంట్ యెందుకు గూండాలను పురికొలిపి విమలరావుని అల్లరి చేయిస్తున్నాడు? ఏ వేసి యెత్తు వేస్తోంది వినోద్. ఆ వినోద్, విన్సెంట్‌లు స్నేహితులు. ఏమిటీ గందర గోళం? సూరికి తికమక అయిపోయింది.

"సూరి!" అనంటూ యువరాజ్ ఆ గదిలోకి ప్రవేశించాడు.

యువరాజ్‌ని విచిత్రంగా చూస్తూ, "సార్! విన్సెంట్ కిరాయిని ముట్టచెప్పుతున్నాడట!" అన్నాడు సూరి.

"అలాగా! వివేకి మాయం కావడానికి, విమల రావు అల్లరి చేయబడడానికి కారకుడు విన్సెంట్ అన్న మాట!"

"అదెలా సార్?"

"రా చెప్పుతాను" అనంటూ యువరాజ్ అటు తిరిగాడు.

రజాక్ లేచి, పక్క పురుకులో ఆ యిద్దరి డిటెక్టివ్‌లను ఒక్క నెట్టివేసి యింటి నుండి బయట పడ్డాడు.

వాడి బలానికి, తెగింపుకు, ధైర్య సాహసానికి యువరాజ్ సూరీలు అబ్బుర పడిపోయారు.

26

"మీలో యెవరో డిటెక్టివ్ యువరాజ్‌కు చిక్కారట! ఎవరది?" ఆదుర్దాగా ప్రశ్నించాడు విన్సెంట్.

"ఎవరూ చిక్కలేదు." చెప్పాడు సాహు.

"మమ్ములను పట్టడానికి ఆ బ్రహ్మ తరమూ కాదు." అని చెప్పాడు ఆజాద్.

"మేము పట్టు పడ్డామంటె మీరెలా నమ్మారు?" అన్నాడు రజాక్.

"రేపు మీరు విమలరావు యింటి మీద దాడి సల్పి అల్లరి చేయండి." అనంటూ వాళ్ళకు డబ్బులు అందించాడు విన్సెంట్.

—(ముగింపు వచ్చే సంచికలో.)

పాఠకుల ప్రశ్నలు

అక్కినపెల్లి గంగాధర్, జగిత్యాల.

శ్యాంజీ! మీరు క్రొత్త క్రొత్త శీర్షికలను ప్రవేశ పెడ్తూ బుట్టయ్యకు ఎక్కువగా పని కల్పించటము ఏమీ బాగా లేదు-?

అవునండి. బుట్టయ్య కూడా పనిభారం మోయలేక ఒక అసిస్టెంట్ కావాలంటున్నాడు. మీరేమైనా...?

మండి సుబ్బారావు, మండి.

ఎడిటర్ గారూ! నేను ఇంతకు ముందు చిన్న చిన్న ఆర్టికల్స్ చాలా పంపాను. కానీ ఒక్కటి ప్రింట్ కాలేదు. కారణమేమిటో నాకు గోచరించలేదు. శైలి లోపమా? లేక వస్తువులో లోపమా? లేక మీలో పక్షపాతమా?

అది ముమ్మాటికీ మీ రచనల లోపమే! ఉదాహరణకు-మీరు 'దెయ్యాలున్నాయి' అనే కథ ఒకటి పంపారు. ఆ కథ ప్రతి చిన్నపిల్లవాడికీ తెలుసు. అటువంటి కథను మళ్ళీ పత్రికలో ప్రచురించటము ఏలా వీలుపడుతుంది. మంచి కథలకు, రచయితలకు మా ప్రోత్సాహం ఎప్పుడూ వుండనే వుంటుంది. పక్షపాతం చూపడమనేది మన పత్రికలో ఇంతవరకు జరుగలేదు. ఇకపైన జరుగదు కూడా.

బి. నసీర్ ఖాన్, ప్రొద్దుటూరు.

డిటెక్టివ్ కథలు వ్రాయుట సులభమా? లేక డిటెక్షన్ చేయుట సులభమా?

చెప్పుటలో వున్న సులభం చేతల్లో ఎక్కడుంటుంది?

ఎస్. వాహిద్, కడప.

రెడ్డిగారూ! ఓ హత్యాయుధంపై ఇద్దరు వ్యక్తుల వ్రేలిముద్రలు వున్నాయి. వాటి పొజిషన్‌ను బట్టి హంతకు డెవరో తేల్చుటకు సాధ్యమవుతుందా?

సాధ్య మవుతుంది.

వి. గణేశ్, కోరుట్ల.

శ్యామ్‌గారూ! 'మీ తీర్పు ఏమిటి'? శీర్షికకు రు. 50-00లు బహుమతి ఇస్తున్నారు. ఇంత మొత్తాన్ని ఒక్కరికి ఇవ్వడానికి బదులుగా, ఇద్దరు ముగ్గురికి పంచితే బాగుంటుంది కదా?

బహుమతిని ఇద్దరు ముగ్గురికి పంచుతున్న శీర్షికలు చాలా వున్నాయి. అందువలన దీనికి పెద్ద మొత్తంలో బహుమతి ఒక్కరికే ఇవ్వడం జరుగుతుంది.

వాలి లక్ష్మణరావు, హన్మకొండ.

ప్రపంచంలో అన్నిటికంటె అమూల్యమైనది ఏది?

మాట విలువ.

జి. క్రిష్ణారావు, అశ్వారావుపేట.

క్రితం నెల ముఖచిత్ర వ్యాఖ్యల ఎన్నిక సరిగా లేదు. అట్ట మీది బొమ్మకు మొదటి వ్యాఖ్య సరిపోయింది. కాని అట్ట చివరి బొమ్మకు "కౌగిలిలో అమర సుఖం" పిస్టల్ పట్టుకున్న వ్యక్తికి ఎట్లా సరిపోతుందో వివరిస్తారా?

జాగ్రత్తగా ఆలోచిస్తే మీకే అర్థమవుతుంది. అమర సుఖం-ద్వంద్వార్థం. ప్రేమికుల కౌగిలి అమర సుఖం. ఆ కౌగిలిలో మూడోవ్యక్తి పిస్టల్‌కు వారు బలైనా, అదీ అమర సుఖమే!

లేఖలు

మీరు ఎన్నుకుంటున్న కథలు సెక్సు లేకుండా మంచి ఇతివృత్తాన్ని కలిగి వుంటున్నాయి. కాని ముఖ చిత్రాలు మాత్రం సెక్సు బొమ్మలు వేస్తున్నారు దానితో ఎవరి ఎదురుగానైనా పుస్తకం చదవాలంటే ఇబ్బందిగా వుంటున్నది. దయచేసి అటువంటి బొమ్మలు ముఖచిత్రాలకు వేయవద్దని మా ప్రార్ధన. సెక్సు బొమ్మలు వేయనంత మాత్రాన పత్రిక అభివృద్ధి ఆగిపోదు. మీ పత్రికలోని మంచి కథలు, మంచి శీర్షికలే చాలు, అందర్నీ ఆకర్షించడానికి. ప్రతి నెలా "అపరాధ పరిశోధన" ఎప్పుడూ వస్తుందా అని మేము ఎంతో ఆత్రుతతో ఎదురు చూస్తున్నాము.

—వి. మైథిలీ, అకివీడు.

రసవత్తరమైన కథలతో, మానసిక విశాసము కలిగించే శీర్షికలతో మమ్మల్ని అందరినీ ఆనంద డోలికలలో ముంచిన సెప్టెంబర్ నెల అ.ప.ను అందించిన మీకు మా కృతజ్ఞతలు.

—ఆరాధన, కాకినాడ—3.

ఈనెల కథలన్నీ బాగున్నాయి. 'పారిపోయిన ఖైదీలు' చదవగానే మళ్ళీ నెలవరకూ ఆగవలెనే? అని బాధ కలుగుతోంది. కె శివరామ్, ఎస్. వాహిద్ గారల జోక్సు తియ్యగా ఉన్నాయి.

—ప్రభు, బనగానపల్లె.

మొదటి పేజీ నుంచి చివరి పేజీ వరకు విడువ

కుండా చదవాలనిపించే ఏకైక పత్రిక "అపరాధ పరిశోధన"! ఎందులోనూ ఇంట్రస్ట్ లేని నాలాంటి వాళ్ళతో కూడా ఉత్తరం వ్రాయించగలిగిన అ.ప నకు నా జోహార్లు. ప్రతి పేజీలోను ప్రతి లైనులోను ఎడిటర్ గారి కృషి, ప్రతిభ ద్యోతకమవుతోంది. కన్నె తన హృదయాన్ని భర్తకే అర్పిస్తుందంటారు. కాని నేను మాత్రం నా హృదయాన్ని "అపరాధ పరిశోధన" కే అంకిత మిచ్చేస్తాను.

—కుమారి ఆర్. మీనా, కాకినాడ–3.

ఈనెల అ.ప.నలో కొన్ని పేజీలు తగ్గాయి. చాలా బాధ పడ్డాము. నిజంగా పేపరు కొరత, అధిక ధరలు మీరూ భరించటం కష్టమే. కాని అలాంటప్పుడు మీరు పత్రిక ధరని పెంచండి. అంతేగాని దయచేసి పేజీలు మాత్రం తగ్గించ వద్దు.

సీరియల్స్ రెండూ ఎక్స్‌ప్రెస్‌ల్లా శరవేగంతో పరుగిడుతున్నాయి. కథలు గురించి చెప్పాలంటే, ప గనిలో దొరకని రత్నాలు అవి. ఈనెల 'తొలిమాట' లేక పోవటం మాకు చాలా విచారాన్ని కలిగించింది. మా ఉద్దేశ్యంలో 'తొలిమాట' పాఠకులకి పత్రికాపరంగా మీరు వ్రాసే లేఖ అన్నమాట. శివరామ్, వాహిద్ గారల జోక్స్ యీ నెల పోటీ పడి నవ్వించాయి.

—మిస్. వి విష్ణుకాంత, సికింద్రాబాద్.

'రైలు దోపిడి' కథలో, ఒక అమ్మాయి చేతిలోని సూట్ కేస్‌ను ముగ్గురు దొంగలు–అందునా కసాయి వాళ్ళు తీసుకోలేరా? గోపీ కార్టూన్లు మాకెంతో నచ్చుతున్నాయి. అయితే 45, 50 సం.ల భార్యాభర్తలకు 5, 6 సం. లలోపు పిల్లలు ఉంటున్నారు. ఇదే మంత సహ

జంగా ఉండటం లేదు.

—సి. హెచ్. విజయ, నెల్లూరు.

"వి. ఎస్. చెన్నూరి గారి 'నన్ను దోషిగా నిరూపించ లేరు' కథ చాలా బాగున్నది. జాకబ్, రీటాను చంపి, తన సెల్ తెరచి, తాళం వేసుకొని, గుత్తిని బయటికి విసిరిన తరువాత, తాను చిక్కుకున్న ఆపద తెలుసుకున్నప్పుడు, రీటా తనను నిజంగా నిర్దోషి అని నమ్మినట్లుగా తెలుసుకొన్నప్పుడు, అతను హంతకుడైనా అతను వున్న పరిస్థితిని తలచుకొన్న పాఠకులకు 'అయ్యో' అని, అనిపించక మానదు. చెన్నూరి గారికి నా అభివందనలు తెలుపగలరు.

—వి. ఆనంద స్వరూప్, హైదరాబాద్-9.

చిన్ననవల 'రైలు దోపిడి' యీ నెల ప్రత్యేకాకర్షణ. అబ్బా! ఏమి రాశారండీ! మంజుల మోసం చేస్తుందనుకున్నాను. అంత సహాయం చేస్తుందనుకోలేదు. ఏది ఏమైనా యీ చిన్న నవలను సినిమా తీస్తే బావుంటుందేమో అనిపించింది. రచయిత శివరామ్ గారికి నా ప్రత్యేక అభివందనములు అందజేయండి. ఉప్పలూరి ఉషారాణి గారి రచన లేకపోవడం నాకు విచారాన్ని కల్గించింది

—కాంతం చంద్రశేఖర్, ఇల్లంపల్లి.

సెప్టెంబర్ '73 నెల సంచికలో 'నన్ను దోషిగా నిరూపించ లేరు'. 'రైలు దోపిడి' కథలు చాలా బావున్నాయి. ఆణిముత్యాలవంటి మీ తొలిమాటలు లేని లోటును మాకు మరోసారి కల్గించ వద్దని మనవి. వాహిద్ గారి జోకులు తెగనవ్వించాయి.

—ఎస్. కె. గౌస్ బాష, నెల్లూరు.

"మీ (మా) "అపరాధ పరిశోధన" నెల నెలా రసవత్తరంగా తయారవుతోంది. కడకు అది ... 'రసగుల్లా' కంటే అమిత ప్రియంగా మారిందంటే అతిశయోక్తి కాదు. ఈ ప్రపంచ మున్నంత వరకు మీ "అపరాధ పరిశోధన" వర్ధిల్లాలని దేవుని ప్రార్థిస్తున్నాను.

—పి. సురేష్‌కుమార్, కిరికెర.

ఈ నెల మీరు, మాతో మాటాడ లేదు కాబట్టి, మీ మీద చాలా కోపం వచ్చింది. వి.ఎస్. చెన్నూరి గారి కథ. యీ నెల కథలన్నింటిలో మేలిముత్యం అనడంలో సందేహం లేదు.

—ఎర్రగులాబీ, నాగిరెడ్డిపల్లె.

సీరియల్స్ రెండూ, మమ్మల్ని అడుగడుగునా సస్పెన్స్‌తో ముంచెత్తుతున్నాయి. శివరాం గారి 'కొత్త జీవితం' కొత్త మలుపుతో ఉంది. ముఖచిత్రాలు చాలా నెక్సగా వుంటున్నాయి. చక్కటి కార్టూన్‌లు అందిస్తున్న గోపి గారికి మా థేంక్స్.

—పి గణేశ్, కోరుట్ల

సెప్టెంబర్ నెల అ.ప నలో కథలన్నీ బాగున్నాయి మల్లాది గారి 'పారిపోయిన ఖైదీలు' సీరియల్ ఎంతో ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఎన్నో రకాల శీర్షికలను నిర్వహిస్తున్న పత్రిక ఒక్క "అపరాధ పరిశోధన" యేనేమో! 'రైలు దోపిడి' చిన్న నవల చదువుతుంటే సినిమా చూస్తున్నట్లుగా ఫీలయ్యాము. రచయిత కె. శివరామ్ గారికి నా ధన్యవాదాలు అందజేయండి.

—సి. రామకృష్ణ, నెల్లూరు.

Edited and Published by S. DAMODAR REDDY (Phone: 36959), 3-4-554, Narayanaguda, Hyderabad-500029. and Printed at Swaarajya Printing Inst. (Phone-62415) Padmanagar, Secunderabad-500025.

Blank Page


Regd. no. H. 584